THE BOOK WAS DRENCHED

UNIVERSAL LIBRARY
OU_204695
UNIVERSAL LIBRARY

Osmania University Library

Call No. T81·6 Accession No. T1041

Author S94KS

Title శ్రీ కౌసల్యాపరిణయము

This book should be returned on or before the date last marked below.

శ్రీరామాయనమః.

శ్రీకౌసల్యాపరిణయము.

వావిలికొలను సుబ్బారాయ ప్రణీతము.

ఇది,

శ్రీమద్వినగడప, చంద్రాజపురము లోనగు తాలూకాల జమీందారులైన

మహారాజరాజశ్రీ

శ్రీరాజా వెల్లంకి వేంకట రామారావు బహద్దరు గారిచే

గౌరవవశంబునఁ దొలుతఁ బ్రకటితమై

చెన్నపురి,

నోబుల్ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడినది.

మూడవ కూర్పు.

1929.

[*All rights reserved.*]

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

292, ఎస్ప్లనేడ్, చెన్నపురి.

మొదటికూర్పు పీఠిక.

శ్రీకౌసల్యాపరిణయ మను నీకావ్యమును హూణశకాబ్దము ౧౮౯౪-వ సంవత్సరము మార్చినెల ౧౬-వ తేదికి సరియైన విజయ సంవత్సర ఫాల్గున మాస శుద్ధపక్ష ౧౦ శుక్రవారంబున గడపమండలమందలి రాజంపేటతాలూకా మోబ్బలి గ్రామము గణకవరుండగు బ్రహ్మశ్రీ గౌరవరము చెంచయార్యుచే నిర్దిష్టమైన శుభ ముహూర్తంబున మాతృప్రేరణంబునను మిత్రబోధంబునను బ్రారంభించి, ౧౮౯౪-వ సంవత్సరము నవంబర్ నెలకు సరియైన జయసంవత్సర కార్తికమాసంబున సాంతంబుం గావించితి. ఇది యస్మన్మిత్రులకు విదితమే. అప్పుడు కడపమండలమునందలి రాజంపేట తాలూకాలోని పొత్తపి నాటిలోఁ జేరిన టంగుటూరను గ్రామమునందుఁ బ్రథమరైవిన్యాసపరీక్షకుఁడు (రివిన్యూ ఇన్‌స్పెక్టర్) గ రాజకీయోద్యోగంబున నుంటిని. దీని వ్రాఁతప్రతిని గృతిపతియగు భద్రాచలరఘుపతికి సమక్షంబున సమర్పించి పదంపడి ప్రకటింప నెంచి వెంటనె ముద్రింపఁ బూననైతిని. అనంతరము సంప్రాప్తమైన ప్రభూతప్రత్యూహావశంబునను, క్షయథుపీడాజనితజీవనవిఘ్నవ్యాసంగంబులనను, నాకోరిక నెఱవేఱదయ్యె. "అన్యథాచిన్తితం కార్యం, దైవమన్యత్ర చిన్తయే" త్తనుట సుప్రసిద్ధమే కదా. ఇట్లుండ భగవదనుగ్రహమువలనను, మ-రా-రా-శ్రీ, సమర్థి రంగయ్య శ్రేష్ఠి బి.ఏ., ఎఫ్. యస్. యు, గారి సాహాయ్యమువలనను, నీ తిరువల్లిక్కేణియం దుండు హిందూపాఠశాలా యధ్యక్షుల కరుణను, నేనీ యుపాధ్యాయోపజీవికను సారి నైతినిగాని ప్లవ యంతయు నా కుపప్లవకారియ యయ్యె. ఎక్కువమాటలేల. నాజీవుం డెన్నివారంబులో నాకద్వారకవాటనోద్ఘాటనపరుం డయ్యెంగాని తద్ద్వారరక్షకులచే విఫలీకృత ప్రయత్నుండయ్యె. ఎక్కటి నిటు నిట్టి యిక్కట్ల నుండ "మిత్రమాపత్సుజానీయా" త్తనునానుడి సరిదాఁక నస్మన్మిత్రులగు బ్ర॥శ్రీ మ-రా-గా-శ్రీ, లంకలపల్లి వేంకట సుబ్బయ్య ఎం. ఏ. గారును బ్ర॥శ్రీ. మ-రా-రా-శ్రీ, కొత్తపల్లి వేంకట పద్మనాభశాస్త్రిగారును నొనర్చిన నిర్నిద్రసాహాయ్యంబునన యొడలఁ బ్రాణంబు లెట్టెట్టో చిక్కంబట్టియుండితింగాని తుదకది దుస్సాధమని యెంచి యవివాహితకన్యవోలెనున్న యీకావ్యకన్యం గాంచి దైవకృపరాదాయె దీని ముద్రించి కనులారఁగాంచు భాగ్యంబు లేదాయె, నని చింతించి మీదఁ బేర్కొనిన మిత్రులకు దీని మీరు మైత్రికారణంబునన నాయనంతరము ముద్రింపించి ప్రకటింపుఁ డని యప్పగించి జీవజీవనంబులపై నాశ చాలించి నాయభిజనం బగుకడపకుఁ బోయితి. ఆహా! దైవతంత్రము!!

"యచ్చిన్తితం తదిహ దూరతరం ప్రయాతి
యచ్చేతసా నగణితం తదిహాభ్యుపైతి."

కం. సుళువుగ నగు నని యొయ్యది
దలఁతుమొ యది యేగు మిగుల ♦ దవుదవ్వగుచుం
గలలోనే నెది యగు నని
తలఁపమొ యది యప్పు డగును ♦ దైవవశమునన్ !

అచ్చటఁ దురుషోత్తమకులసంభవుండును, శాంత్యౌదార్యాది సుగుణగణ విభవుండును, ప్రతిఫలాపేక్షారహితమనీషాభేషజప్రదానకళామాననీయభిషగ్వరుం డును, నగు నన్నేమియ్యా నాపాలి జియ్యగ నెయ్యంబున నన్నుఁ గ్రమంబునఁ బున ర్జీవితుం గావించె.

నేనిట్టి యాపన్నదశ నుండ నిట బ్ర॥ శ్రీ. వేంకటపద్మనాభశాస్త్రులుగా రీకృతిఁ, సాంతంబుగఁ బఠింప నెంచి యెడపాడడపా చదువుచు నా సమయమున నీ పట్టనము నకు విజయము చేసియుండిన వీరిప్రభువురాలును, శ్రీమచ్ఛోడంక వీరవరములోనగు తాలూకాల జమీందారురాలును, నగు మహారాజరాజశ్రీ శ్రీరాజారావు చెల్లయ్య మ్మారావు బహద్దరువారి దర్శనార్థమై వారి సన్నిధానమునకు వెళ్లుచు దీని వెంటం గొని చనిరఁట. అప్పు డచ్చట శ్రీరాజా రావు చెల్లయ్యమ్మారావు బహద్దరువారి సోదరులును, శ్రీమద్వినిగడప ఉండ్రాజవరములోనగు తాలూకాల జమీందారులును నగు మహారాజరాజశ్రీ. రాజా వెల్లంకి వేంకట రామారావు బహద్దరువారును, వారి భాగినేయులును శ్రీమత్పిఠికాపురసంస్థానప్రభువులును నగు మహారాజరాజశ్రీ శ్రీరాజా రావు వేంకట కుమార మహీపతి సూర్యారావు బహద్దరు జమీందారువారును నుం డిరఁట; ఆప్రభుయుగం బది యేమి గ్రంథంబని యడిగెనఁట. శ్రీకౌసల్యాపరిణయం బనుదానిఁ గొంత చదువుఁ డనియన వేంకటపద్మనాభ శాస్త్రులుగారును గొంత చదివి రఁట. పిమ్మట రాజా వెల్లంకి వేంకటరామారావు బహద్దరువారిది యెక్కడఁ గొన నగునని యడిగి యముద్రితంబని తెలిసికొనిరఁట పదపడి యొకనాఁడు వారు నైలా పురిలోనుండు తమవసతికి శాస్త్రులవారిని బిలిపించి యీగ్రంథము సాంతంబుగఁ జది వించి విని డీనికి ముద్రాభృతి మే మొసఁగెదము దీనిముద్రింపఁ బ్రయత్నింపుఁ డన నిది జీవత్కవికృత మనియు, నాకవిగారి సమ్మతి నొందెద ననియు శాస్త్రిగారు చెప్పిరఁట. ఈవిషయమంతయు ౧౯౦౧-వ సం॥ అక్టోబరునెల ౧౯-వ తేది గల లేఖామూలక ముగ శాస్త్రులవారు నాకుఁ దెలియపఱిచిరి. నేనును శుభోదర్కంబున కిది యంకు రార్పణంబుగ నెంచి యట్ల కావింపుఁడని ప్రత్యుత్తర మిడితి. వారును దీనిని బహు ప్రయాసమున కోర్చి ముద్రింపించిరి. మహారాజరాజశ్రీ రాజా వెల్లంకి వేంకట రామారావుబహద్దరు జమీందారువారిని నాపాలివేల్పు పురిగొల్పెనని నెమ్మది నమ్మెద. కాకున్నచోఁ గడపమండలవాసి నే నెక్కడ? కృష్ణామండలస్థులగు నీప్రభువుగారె క్కడ? ఎన్నియో యుత్తమగ్రంథములం బఠించిన వీరికి నాకృతి రుచించు టెట్లు? నేఁటికాలపుఁబ్రభువులకు నాంధ్రవిద్యాభిమానముండు టెట్లు? ఉండెఁబో దానికై

ధనవ్యయముచేయ సాహసికు లగుటెట్లు? అయినిపో యయాచితంబుగ నన్యులకృతికి ముద్రాభృతికై వందలు వెచ్చించు నుదారు లగు టెట్లు?

ఈ కావ్యకన్య జన్మప్రభృతి శ్రీరామచంద్రునకు మన్మనోదత్తయయ్యు నష్టమ వర్షంబునఁ గాని వివాహయోగ్య గాదని కాఁబోలు నేఁటివఱకు నావేల్పు బాహిరంబుగ దీని నంగీకరింపక యుండె నని తోఁచెడి.

ఇంతకాలము నన్ను సెలవుపైనుంచి యిప్పుడు నాదేహంబు స్వస్థతఁ గాంచుట వలన మరల హిందూపాఠశాలాధ్యక్షులు నాయం దుదయగలిగి నన్ను నీకొలువునఁ బ్రవేశపెట్టిరి.

ఇట్టి మహోపకృతులు నాకొసరఁచిన వైసుకృతుల కొక్కరికేని నే నెట్టి ప్రతికృతియుఁ జేయఁజాల. ఇన్నిచమత్కారంబుల సుకరంబులుగ నొనర్చిన యఘటన ఘటనాచాతుర్యధురీణుం డగు శ్రీరామచంద్రుఁడే వారి యోగక్షేమభారంబు వహింపఁ బ్రోచెం బోరి నాదైవంబుఁ బ్రార్థించుచున్నవాఁడ.

ఆ. వె. దైవకృతము లిపుడు ♦ భావింప విష మయ్యు
మీఁద నామతమున ♦ మేల యిచ్చు.

అని నే నేనాఁడో వ్రాసిన దానికి శ్రీకౌసల్యాపరిణయము కరణి శ్రీకౌసల్యాపరిణయంబు లక్ష్యమై పరిణమించెను. రాల నీటఁ దేలించిన మేటి కసాధ్య మెయ్యది?

శ్రీకుమారాభ్యుదయము వ్రాసి ముగించిన పిమ్మట నొక్కనాఁడు రాజంపేఁటలో నేను "శిరస్తాదార్" పదవియందు నుండుతఱి నాజనయిత్రి తాను గోటటికి మానకు వచ్చిన క్రొత్తలోఁ బిన్నవయసున నున్న నాపితృవ్యులు మహారాష్ట్రభాష లోని కౌసల్య పెండ్లికథను జదువుచుండఁ దాను వింటిననియుఁ, జిరకాలమున వినికి యగుటఁ గథయంతయు మఱచితి ననియు, దానిం గృతిగా నొనర్పు మని యందదుకులుగఁ గొంతకథ చెప్పెను. విన్నంతవఱకు నది వింతగ నుండుట సంపూర్ణంబుగ దాని నెఱుంగఁగోరి యప్పుడు నాయెఱింగిన మిత్రులకును, బండితులకును, సంస్కృతాంధ్ర పుస్తకవిక్రేతలకును, వ్రాసితిఁగాని మనోరథము మాత్రము సఫలము గాదయ్యె. ఇట్లుండ ౧౮౯౩-వ సంవత్సరమున శ్రీకుమారాభ్యుదయముం బ్రకటించితి. తదనంతరము వేంకటగిరిలోనున్న బ్రా॥శ్రీ. మ-రా-రా-శ్రీ లంకిలపల్లి వేంకటసుబ్బయ్య గారు లేఖాపరిచితులగుట వారికి నాసంకల్పం బెఱింగింప వారు దామామహారాష్ట్ర గ్రంథంబుఁ బఠించితిమని యాకథాంశంబు లేఖామూలకమున నెఱింగించిరి. ఆ యుత్తరమును మాతృకగాఁ గొని నే నీకృతి రచియించితి.

ఇందలి కొన్నివర్ణనములం దిప్పుడు కొంచె మప్రస్తుత మగపడుచున్నదని తోఁచెనేని యవిగ్రంథ విరచనకాలమునకు ప్రస్తుతములుగా నుండెనని చదువరులు గ్రహింతురుగాక.

నా వ్రాతప్రతిలోని రమారమి ౧౦౦ పద్యములు క్లిష్టముగ నుండుటచేతను పూర్వాపర్ణానాసామ్యము నొందియుండుటచేతను నీముద్రితప్రతియందుఁ దొలఁగించితిని గాని యాఱవ యాశ్వాసమునఁ గడపటఁ గొన్నిపద్యము లెక్కువగఁ జేర్చితి.

౩-వ యాశ్వాసంబున * గుర్తుగల పద్యముల కన్నింటికి నప్రస్తుతంబున రామాయణార్థము గలదు.

ప్రత్యాశ్వాసాంతపద్య ప్రథమపాదప్రాసాక్షరంబులఁ గ్రమంబుగఁ జూచినచో "కౌసల్యావివాహం" "రామార్పణమస్తు" అని యేర్పడును.

శ్రీకుమారాభ్యుదయంబునకు మత్కర్తృత్వము నొకానొకఁడు సందేహించిన కారణముననట్టిశంకల కెడమీయకుండుటకై ౧౨-వ పుట ౧౮౫-వ పద్యంబునను, ౩౦-వ పుటలో ౧౯౭ చక్రబంధపద్యంబునను, ౫౩-వ పుట ౧౧౩-వ పద్యంబునను, ౧౧౩-వ పుట ౫౧-వ పద్యంబునను, నింకఁ గొన్నిపద్యంబులను నా పేరిమిడ్చితి. ౫౦-వ పుట ౭౩, ౫౧-వ పుట ౭౮, ౭౯, ౯౨-వ పుట ౭౫, ఇట్టిపద్యముల కర్థము కాదినవేత్యాది సంఖ్యా సూత్రంబులంబట్టి గ్రహింపవలయును.

ఆంధ్రభాషాస్థితి యిప్పుడు కొంచె మభ్యుదయోన్ముఖ మగుచున్నట్లు తోఁచుచున్నది గాని

"కం. వెలయాంధ్రు లెందఱైనను
గులకాంతకు నీడుగారు కువలయమందున్
బలువిద్య లెన్నియైనను,
గులవిద్యకు సాటి రావు ♦ కువ్వలచెన్నా"

యన్న యుపమానవాక్యము ను మఱవక తమదేశము నభ్యుదయంబునకును, నమస్తైహికాముష్మిక లాభంబులకును, నిదానమైన మాతృభాషకు, సంపూర్ణగౌరవముఁ జూపుబుద్ధి భగవంతుఁ డెప్పు డాంధ్రుల కొసంగునో.

నే నీకృతి రచియించిన పిమ్మట నాపరిచితు లొకరు, శ్రీపాద వేంకటాచలకవి ప్రణీతమైన శ్రీకౌసల్యాపరిణయంబను ౫-వ ఆశ్వాసముల గ్రంథమొండు వెలువడి కేయున్నదని యొకముద్రితప్రతి నంపిరి. దానింజూడ దానికిని దీనికినిం గృతిపేరునను, నాయికా నాయకనామములను, మాత్రము సామ్యముండెనుగాని కథావిషయంబున నించుకంతయు సంబంధములేదు. మఱియొక కౌసల్యాపరిణయ మనుయక్షగాన ప్రబంధము ప్రకటనమును వార్తాపత్రికలంజూచి దానిం గొని చదివితిని గాని యది కథయందు మాత్రము కొంచెము సామ్యము గలదై యుండెను.

శ్రీకుమారాభ్యుదయమును బ్రకటించినపిమ్మట దానిం జదివిన పరిచితాపరిచితులగు పండితమిత్రులు నది మిక్కిలి కఠినశైలిఁ బండితైకవేద్యంబుగ వ్రాయఁబడినదనియు, నీతూరి వ్రాయంబడు గ్రంథమును గాలానుగుణముగఁ గొంచెము సులభశైలి రచియింపుమనియు, బోధించిరి. వారి హితబోధ ననుసరించి సులభశైలిని నీకృతి నిర్వహించితిని. ఇంతకు సులభశైలి కావ్యములకు గుచింపదని తలంచెదను.

అయినను దీనిపై సజ్జనాభిప్రాయ మెట్లుండునో యారసి వలసినచో నికమీఁద దాని ననుసరించెద.

వర్ణనాంశములయందు సాధ్యమైనంతవఱకుఁ బ్రకృతి ననుసరింపఁ బ్రయత్నించితిఁ గాని యాయుద్యమ మెంతవఱకు సఫలమయ్యెనో చదువరులకే యెఱుక. యువతి ప్రత్యంగవర్ణనాదుల కెందు వలసినంత యవకాశ మున్నను బ్రకృతికాలమునం దవి రుచింపకుండుట యటుండ నవి పాపావహంబనియు నెంచి వానిని మానితి.

ఈకావ్యమునకు మూలగ్రంథం బేపేర నెసఁగుచున్న దని వినుటచేతను, బరిణయమే దీని కంతకును బీజభూతంబగుటను, దీనికి శ్రీకౌసల్యాపరిణయం బను పేరిడినను బరిణయభాగము మాత్రము మిక్కిలి యల్పమైయున్నది. (మృచ్ఛకటికవలెనిది యెంచంబడుం గాక.) కావునఁ బరిణయనామమాత్రమున శృంగారవర్ణనాభూయిష్ఠ మని తలఁచి యెవ్వరేని గ్రహింపకుందురు గాక.

పూర్వకవీశ్వరులు త్రొక్కనిత్రోవలును, నూహింపనివిషయములును, లేవు. అయినను సాధ్యమైనవఱకు నూతనవర్ణనములే వ్రాయఁ బ్రయత్నించితి. నేను గ్రొత్తగ నూహించి వ్రాసినాఁడ ననియనుకొన్న వర్ణనములు కొన్ని పదపడి సంస్కృతాంధ్ర కావ్యములంజూచి యట్టివానినెల్లఁ దొలఁగించితి. ప్రమాదంబున నింకను నట్టివి తప్పి యుండిననుండవచ్చును. ఈనియమమును పద్యశైలియందును నవలంబింప సాధ్యమైనంత వఱకుఁ బ్రయత్నించితిని గాని గుణపక్షపాతంబును దుర్భేద్య చిరతరపఠనాపరిచయ బలకారణంబునను గొన్ని యెడల దీనిం బాటింపమి నెఱుంగుదు.

ఈగ్రంథమునందలి గుణాగుణవిమర్శలకు సమచిత్తులగువిపశ్చిత్తులే శరణము. సజ్జనులు స్వభావముగ గుణగ్రహణపరాయణులగుట వారిప్రార్థితు లయ్యు గుణమునే గ్రహింతురు. అట్టివారికి విధేయుఁడనై నమస్కరించుచున్నాఁడను. "ప్రమాదో ధీమతా మపి" యనియుండ నికనాయట్టి కించిజ్జ్ఞునకాప్రమాదము లేక యుండునె.

ఈగ్రంథమును బ్రకటింపఁగలుగుటకై ధనసాహాయ్యమొనర్చిన మహారాజరాజశ్రీ రాజా వెల్లంకి వేంకటరామారావు బహద్దరుజమీందారుగారికి నాయురారోగ్యైశ్వర్యాద్యభ్యుదయంబు లొసంగ భగవంతునిఁగూర్చి యిట్లు ప్రార్థించుచున్నాఁడ.

పంచరత్నములు.

సీ. శ్రీకరుణామధు♦శ్రీమిళత్పుష్పవ♦ద్విస్ఫురన్నేత్రాబ్జ♦విలసితుండు
పూతధీనిత్యవి♦భూతిదానవినిద్ర, పద్మానిమేషాక్షి♦ప్రాణవిభుఁడు

మారుతసుతసర♦మానవల్లభులకు సామర్థ్యత్వ మొసఁగిన♦మానధనుఁడు
గౌతమప్రియవధూ♦ఘనజాడ్యహారుఁడగు, నతిభవామయతాప♦హారిచరణుండు
రాజు వెల్లంకి వేంకట♦రామరాయ, బహాదరంకితుఁ బెంపాల♦బహుళగోత్రు
రేయుఁబవలును బ్రోచుత♦శ్రీచిరాయు, రతులితారోగ్యవిభవసం♦గతునిఁ జేసి. ౧

తే. క్షీరనిధిజాత, యిందిర, ♦ శ్రీవధూటి, భువనమాత, రమాదేవి♦పూర్ణకృపను
రాజకులజాత వేంకట♦రామరాయ, మందిరావాస యగుత న♦క్తందివంబు. ౨

ఉ. శంకయొకింతలేక యని♦శంబు విరోధివరూథినీహృదా
తంకకరంబు, స్వాశ్రితసు♦దర్శన మైనసుదర్శనంబు వె
ల్లంకి కులాబ్ధిసోము, నక♦లంకు ననుజాతనూజాతసంగతుఁ
వేంకట రామరాయ నృప♦వీపతి విశ్రుతకీర్తిఁ బ్రోవుతన్. ౩

సీ. రాజకులాంభోధి♦రాకాసుధాంశు భా, స్వకశీలగుణజాలు ♦ సుకలుఁ బెంపు
చెలఁగ సంతతబుధా♦శీర్వచనకలితశో, ల్లాసమానసు,దయా♦భాసమాను
యదుకులప్రవరపా♦దాంబుజాసక్తమన, స్ఫూర్జితచరితు దు♦ర్మానరహితు
రాజిత నిర్జరాం♦ధ్రిక శ్లాఘ్యమ ధసభ, స్థకసుధాస్వాదన♦పూతచిత్తుఁ
క్షేమ వెల్లంకి వేంకట♦రామరాయ, మహిపవర్యుని నసమాన♦మహిమఁగాఁగ
బ్రోచుఁగావుత నిరతంబు♦బుధవినుతుఁడు, చుట్టుఁగైదువులమురి♦బట్టుప్రోడ. ౪

సీ. విశ్రుతసత్కీర్తి♦పెదరామ రాయఁడే, పూతచరిత్రుని♦తాతతాత
ఘనతరసమ్మాన♦ధనుఁడు మల్లారావు, ధాత్రీశుఁడే ప్రభు♦తాతతండ్రి
విబుధసంస్తవనీయ♦వేంకటకృష్ణరా, యం డేదయాశీలు♦తండ్రితండ్రి
గణనీయగుణుఁడు జ♦గన్నాథరాయఁడే, దానశీలాత్ముని♦తండ్రి యట్టి
రామపదభక్తు వేంకట♦రామరాజ, విభువరేణ్యుని బ్రోవుత♦విశ్వభర్త
భక్తశుభకర్త నతలోక♦పంకహర్త, జానకీభర్త కరుణచే♦సంతతంబు.

తిరువల్లిక్కేణి
1902 సం॥
మే నెల 4-తేది.

సుజనవిధేయుఁడు,
వావిలికొలను సుబ్బరావు.

శ్రీరామాయనమః

శ్రీ శారదాయై నమః

శ్రీకౌసల్యాపరిణయము.

ప్రథమాశ్వాసము.

ఇష్టదేవతాస్తుతి.

శా. నారాయణనిత్యమూర్తిశుభగో♦త్రసభ్యతాం ప్రీతికిన్
ధ్యానింతుం జతురాత్ము, సంసరణవి♦స్తారాబ్ధినిస్తారకున్
శ్రీనాదాత్మకు, శ్రీనివాసు, హరి, ని♦శ్చింతాప్తి నాత్మోద్భవా
స్తానాశోద్యమవైరిసంహరణకౌ♦శల్యాయనున్, రామునిన్. ౧

సీ. ఏసతిశీలంబు ♦ హృదయంగమంబునై, రాము నిస్తులయశో♦ధాముఁ జేసె
నే రమణీమణిఁ ♦ గూరిమి లోఁదాల్చి, పాంసుల రత్నగ♦ర్భగ రహించె
నేకరుణాలయ ♦ హింసెంచ నెంచిన, పలువ కిప్పించె న♦వ్యయసుఖంబు
నేభక్తసన్నుల♦యేపారుకరుణచేఁ, జెనఁటికాకము చిర♦జీవి యయ్యె
ఆ. నాపిపీలికాజ ♦ మేపురంధ్రీలీల, యేమె శ్రితులఁ బ్రోవ ♦ నెదురుపోవు
నట్టిమాత, త్రిజగ♦దవగీర్ణగుణపూత, సీత నన్ను ధన్యుఁ ♦ జేయుఁగాత. ౨

సీ. మూఁడువేదంబులు♦ముప్పిరి నల్లిన, వేశితోఁ గృతిఁదాల్చు♦వాణితోడ
వెన్నెల గురియించు ♦ వెల్లనివలిపంపు, టొల్లెతోఁజిన్నిజా♦బిల్లితోడఁ
జేదోడువాదోడు♦చెల్వారుముద్దుల, చిలుకతో మురిపెంపుఁ♦బలుకుతోడ
సరిగమపధనిస♦సధపమగరిస యను. స్వ్వాణితో నిర్జరీ♦శ్రేణితోడ
తే. వ్రాలువిరిచూలునిల్లాలు ♦ పూలనాలు, దాల్పుప్రోయాలి కేరాలు♦ వేల్పుచాలు
నేలు విద్దెలజవరాలు ♦ మేలుగ్రాలఁ, జాల నాపాల నిల్చి న♦న్నేలుఁగాత. ౩

మ. ధవు సర్గాఽప్రతిభాత్ముఁ గాంచి నిజమ♦ధ్య, స్వాదునిశ్వాస, స
చ్ఛవి, లావణ్య, నితంబసామ్య మొనరం ♦ జల్పంగ బోధించినన్
దివి, వాతా, గ్నిపయఃకుచక్రములఁ దా ♦ నిర్మింప శాలీనుఁడై
నవువాణిం గవుఁగింటఁజేర్చు నజు స్వాం♦తంబందు భావించెదన్. ౪

ఉ. నీరసయుక్తిరక్తిను ♦ నీమధుధర్మము నిర్మలత్వముం
బేరువహించుమేనఁ బ్రభ♦వించుటయుం గన సాటి యెవ్వరే

బోరన గౌరినిందలను ♦ బూనఁగ నాపగ నేర్తు నెట్లు మైఁ
జేరుపనంచుఁ దా సవతి ♦ చేడెల నొక్కట నూఱడించు సం
సారి హరుండు నాబహుళ ♦ సంకటముల్ హరియించుఁ గావుతన్. ౫

ఉ. వైరిగదా మరుండు మగు ♦ వా! తగవౌనె తదంకపాళులం
జేరుప నంగపాళి మదిఁ ♦ జింతిల కింత? యనం గపాలితోఁ
గూరిమిఁ గూర్పఁగా మనలఁ ♦ గుంటెనకాఁ డగు నాయనంగుఁడున్
వైరియె? యంచు నవ్వెడుభ ♦ వాని దయన్ శుభవాణి నిచ్చుతన్. ౬

తే. ఎవని ముదలార సేవింతు ♦ రెల్లవిబుధు, లెవనిముద లారసి చరించు ♦ నెల్లనట్టి
మొదటితలయారి శ్రీసేన ♦ మొదలియారి, మీఱునుద్భవములఁ ద్రుంచు ♦ మేలు వెంచు.

ఉ. స్వాంతమునన్ భజింతు గుణ ♦ వంతు, మహాబలవంతు, దైత్యశు
ద్ధాంతతమాలపత్రఘటి ♦ తాంతుని, దాంతుని, శాంతు, దుష్కృత
ధ్వాంతఖరాంశుమంతు, వసు ♦ ధాతనయాఘనశోకశాంతు, ధీ
మంతు, దయానిశాంతు, హను ♦ మంతు, నతాయవనీవసంతునిన్. ౭

కం. సకలకళాధారు శర, త్సకలకళాధాము సచిని ♦ సైంధవగగునిన్
శకలీకృతసైంధవగతు, సకలు న్ననుఁ జేయ భక్తిఁ ♦ సన్నుతి సేతున్. ౮

సంస్కృతాంధ్రకవీంద్రవినుతి.

ఉ. భారతి యేమహామహుని ♦ వాక్కనురంగమునందు సద్యశో
భారతినాట్యముం జలిపెఁ ♦ బాత్రమునాఁ దొలుదొల్త హర్షశో
భారతి మీఱ నందెలర ♦ వంబులు కర్ణరసాయనంబుగా
నాఋషి నేఁ దలంతుఁ గవి ♦ తామరశైవలినీత్రివిక్రమున్. ౧౦

కం. ఖేదముఁ దొలఁగింపఁగ స, మ్మోదము ఘటియింప భోగ ♦ మోక్షశ్రీ లా
పాదింపఁగఁ జాల్పంచమ, వేదము రచియించు నపర ♦ విధు నేఁ గొలుతున్. ౧౧

తే. కాళిదాసకవీశ్వరు ♦ ఘనుని దండి, పండితుని దండి, జయదేవు ♦ బాణు, మాఘుఁ
జోరుని, మయూరు, భవభూతి ♦ భారవి, మది, సుకవిలోకేశులను గొల్తు ♦ సూక్తులొదవ

ఉ. భీముని, నన్నపార్యు, నెఱ ♦ ప్రెగ్గడఁ, దిక్కన, నాయధర్వణున్
సోము, ననంతుఁ, బెద్దనను ♦ సూరన, భాస్కరుఁ, బోతసత్కవి
గ్రామకవీశు, వెండి సిరి ♦ నాథునిఁ, దిమ్మనఁ, బిన్నవీరనన్
రామనృపాలభూషుఁ, గవి ♦ రాజుల నెంతుఁ బ్రశస్తసూక్తికిన్. ౧౩

కం. సాధునికరవంద్యుల నే, నాధునికకవీశులన్ మ ♦ హాత్ముల మది నా
రాధనకయి తెలుతున్ గం, గాధునికాభంగభంగ ♦ గంభీరోక్తిన్. ౧౪

వ. అని దేవతావందనంబును, బురాతనాధునాతనసత్కవీశ్వరానందనంబును గావించి జన్మసాఫల్యంబుగ నొక్క పుణ్యకార్యంబు రచియింపఁదలంపు చెంగలింప నుద్యమించి.

చం. కవియును నర్తనాంగనయు ♦ గష్టము లెంతలు గల్గియున్న న
య్యవి వెలిఁదోఁపనీక వెల ♦ యన్ వలయున్ వెలినాడు నర్తకిన్
భువిపయిఁ జూపఱు ల్గనఁగఁ ♦ బోరు హృదంతరవర్తివేదనన్
నెనమిడి లోపమే దెగడ ♦ నేర్తురు నిష్ఠురవాక్పరంపరన్. ౧౬

సీ. చిత్తమా యూచరా♦యత్తిను గ్రాలదు, పాత్ర మాయూదరా♦వృత్త మగుటఁ
గరము విచక్షణా♦కరములు గానియు, క్కరముల వ్రాయు నా♦కరము లెపుడు
పాదము ల్దర్కశ♦పాదకంటకశిలా, క్షోదముల్ యూతనా♦పాదము లగు
దేహంబు రోగసం♦దోహంబు గాలిమి యుం, దేహంబు బ్రదుకె సం♦దేహ మగును

తే. ఇట్టి నను బోఁటి మానిసి♦కెట్టులొదవు, విబుధహృదయంగమాలాప♦వివిధచతుర
నటన ఘటనాపటు స్ఫుట♦కటకిపటల, క్రమము ప్రారంభరుచి భూరి♦రావ♦కావ్యకన్య. ౧౭

సీ. సరసుల సద్గోష్ఠిఁ ♦ దిరిగెడు కవిరాజ, హంసలఁ బదరాగ ♦ మరుదు గాదు
విబుధులసంగతి ♦ విహరించు సుచివిధా, శుకవుల నొప్పారు ♦ శుద్ధసూక్తి
బహుళభోగాభోగ♦పటిమ నున్న యహీనుఁ, డోపెడి బహుఫణీ♦తులొప్పఁ బలుక
విషయూనభవయుక్తి ♦ వెలసినవారికి. భాసజాతస్వన్నతుల్ ♦ పలుక సుగుణ

తే. కంజనృక్కంజలోచనా♦కంజరేఖ, మంజుమంజీరశింజాన♦పుంజ మింటఁ
బుంజిగొనియున్న భోగముల్ ♦ పొదలుచున్న, లలితకవితావిలాసిని♦యలగుటెట్లు?

సీ. కలమెత్తి వ్రాయంగఁ♦గడఁగితినా గ్రామ్య, వచనభూయిష్ఠంబు♦వ్రాయసంబు
వీను లొగ్గి యొకింత♦విని యెద నందునా, బాడుబూతులె చెవి♦నిండుచుండుఁ
గన్నులు విచ్చి నేఁ♦గనుఁగొందునందునా, కంటకతరుదరు ♦ ల్గానఁబడును
స్వచ్ఛందవృత్తిని♦జరియింతు నందునా, ధర నాథవంతుఁడఁ♦దిరుగరాదు

తే. కాన నావాన నసమాన♦మానభాస, మానసదరీణవర్ణనా♦మాధురీణ
భావనానూననూత్నసం♦భావనార్హ, శారదాదేవి యెటులుండు♦సంతసమున. ౧౯

వ. కావ్యరచన దైవపూజావిశేషంబుగ మనీషులు భాషించుటఁ గృతికృత్యంబునఁ గృతకృత్యుండ నయ్యెద నని తలంప నయ్యది పూర్వకృతాపూర్వసుకృతాధిక్యంబునం గాని నిరంతరాయంబుగఁ గొనసాగనేరదని సందేహమందేహాండనై డోలాందోళితమానసంబున నెయ్యదియుం దోఁపమి శ్రీరామధ్యానంబు సలుప నెయ్యది హృదయగోచరం బగు నద్దానిం గరణీయంబుగ నాచరించెదఁ దత్కరుణానిదర్శనంబు లనేకంబులు హృద్గతంబు లయ్యె జంక నేలయని దృఢచిత్తుండనై శ్రీరామ సాన్నిధ్యంబుఁ గల్పించుకొని నర్ధనిమీలితలోచనుండనై ధ్యానించుచున్న సమయంబున. ౨౦

సీ. రాహుగ్రహాస్యని♦ర్గళదబ్జమండలం, బన నొప్పు నెమ్మోము♦హారువృత్తోడ
గ్రీష్మసాయాహ్నస♦ద్దృశ్యమానం బగు, తనులతఁ దనులత♦దారసింప
నవహిమాత్యయవేళ ♦ నలివాయుకంజాత, ముల కన్నుగన్నులు♦పురుడుచూపఁ
గాననకృత్రిమ♦గర్తవినిర్గత, కరిణినా నిజ యాన♦కలన మమరఁ
తే. జెలఁగికుఱుమాపుచిరకు♦చ్చెళ్లు గునిసి, యాడమీఁగాళ్లఁ, గొనగోళ్లి♦ననువుపఱచి
చెదఱు వెంట్రుక; లొయ్యనఁ♦జేరవచ్చి, నిలిచె నొకలేమ మామక♦నికటసీమ.
వ. ఇట్లు మదీయోపకంఠంబుఁ జేరినయక్కలికిం గని నుపలక్షించి. ౨౨
ఉ. ఆవిరి గప్పగా మినుకు♦టద్దమొకో, నునుమంచు సోఁకి పోఁ
వావిరిఁ దాఁటి తేఱు సిత♦వారిజమొక్కొ, దినాంతవేళలన్
బోవుచునుండ నెండ పరి♦పూర్ణసుధాకరబింబమో, యనం
గా విరిఁబోఁణినెమ్మొగము ♦ కారణమేమియొ నాడి తేఱెడిన్ ? ౨౩
సీ. దయ నాకు సిరులీయ♦వయచేసినట్టి యా, లచ్చియందునొ మేను♦పచ్చగాదు
పద్యముల్ నానోటఁ ♦ బ్రౌఢిమైఁ బలికించు, వాణినాఁ బుస్తక♦పాణి గాదు
జగతి భక్తులఁ బ్రోచు♦నగజాత యందునా, రుద్రురాకపేరు పే♦రెదను లేదు
మదనమోహిని యని ♦ మదిలోనఁ దలఁతునా, చిత్తవిభ్రమ మొప్పు చేయదు నన
తే. మహినిమహిళయందిట్టి♦మహిమ యున్నె? వేల్పుఁగన్నియ కెట్టులీ♦ నతలుగలుగు?
ననుచుఁదలపోసి యిట్లింటి♦నతివతోడ, నైజమునగురుభావంబు♦నయము మెఱయ.
ఉ. ఎవ్వతెవమ్మ నీవు? కత ♦ మేమి యొకో యరుదేర? నీమదిన్
నెవ్వగ గూరియున్నగతి ♦ నీదుస్వరూపమె చెప్పెడుం గటా
నొవ్వఁగ నేరు పల్కిరి ని♦న్నుర్? నను ధన్యునిఁ జేయు తెల్లనా
గువ్వలమెక్కురింతగల♦కొమ్మవొ? యమ్మవొ తమ్మిచూలికిన్? ౨౪
వ. అని తనయమానుషంబైన తేజోవిశేషంబుకతన భయభక్తి సంభ్రమంబులు ముప్పిరిగొన మోడ్పుఁగేలునమిగులమాటాడనేరని నన్నుఁగనిసాదరంబుగనాయంబ యిట్లనియె. ౨౫
తే. అన్న! కన్నులవిల్తుని♦యన్నయన్న, గాఁగ నన్నెన్నమీనిన్నుఁ♦గానఁ గాను
ముచ్చటైనను వచ్చితి♦ముచ్చటింతుఁ, గలదు నాదీనదశకును♦గారణంబు. ౨౬
ఉ. మాసరచింత లొందిది విష♦మవ్యసనావిలచిత్తనొట సం
తోసము లేమి నెట్లు పరి♦తోషముకల్మిఁ జరింతునో? యనా
శ్వాసితదుఃఖితే మనసి ♦ సర్వమసహ్య మటన్నపల్కు వి
శ్వాసము గాదె? శోకసమ♦శాత్రవుఁ డుండునె వేఱొకం డిలన్. ౨౭

తే. ఆరురుద్ర్యుంకు క్రోధంబు ♦ నణఁచుభంగి, సద్ధి బడబాగ్నిఁ దనలోన ♦ నాఁచినట్లు
లాఁచి మదిలోన నామనమంతఁ జింతి, నవనిపైఁ బుత్రి! యిటు నడ ♦ యాడుదాన.

ఉ. ధారుణిఁ గృష్ణరాయలు తు♦ద స్థలయాంధ్రరసాధినాథులన్
గారవమార నన్నుఁ గనఁ♦గా ఘనగౌరవవృత్తి నుంటి ము
న్నీరస నిప్పు డన్యగతి ♦ నీరస మొప్పఁగఁ జూడ నాప్రజల్
నీ సరూప మొప్పె ధర♦ణీసురసత్తమ! యేమిచెప్పనన్. ౩౦

తే. ఆంధ్రనాథునిపాలితం♦బై నయట్టి, యంధ్రదేశంబునందలి♦యాంధ్రులెల్ల
నాదుతనయులఁగా నెంతు♦ మోదమొప్ప, నాంధ్రభారతి నే నౌట♦నవనివిబుధ.

కం. రాజన్యులచేఁ బూర్వము, పూజలుగొను వారు నాదు♦పుత్రకు లయ్యో!
రాజుల సేవకు లగు ని, ప్పూజలఁ గొలిచెదరు నేఁడు ♦ దీనత్వమునన్.

వ. అదియెఱుఁగను సజ్జనసేవయా యందువేని ౩౩

కం. అధములు మతిగుణవిద్యలఁ, గ్రుధ సాధుల నేఁచ బ్రహ్మ♦ కొడుకులు సుమి వా
రధికారులు గావుననో, యధికారులఁగాఁ జరింతు♦రని జీవ్రులకున్. ౩౪

చ. కలుషమౌ కనంబుల నె♦గాదిగఁ జూచు, హసించు, నంచునన్
గొలిచినవారిఁ గాంచి కొలు♦వున్ రదముల్, నగుఁబోటుఁ జాటఁగాఁ
జులుకన నాపు, వ్రాయు, మఱి♦చూచును, లేచును దాఁప నిద్రి హా!
యుఱవగుసన్నిపాతిగుం♦మో, యధికారపిశాచవేషమో. ౩౫

సీ. ధరణీప రాగంబు♦ధరణీపరాగంబు, నమ్మితిరుగఁగరాదు♦సుమ్ము పతులఁ
బతిసుహాదరము ల♦ప్రతిమసాదరములు, తబ్బిబ్బులౌ మది♦నుబ్బె నేని
వరచంద్రహాసంబు♦వరచంద్రహాసంబు, మెలఁకువ గలిగియు♦ మెలఁగవలయు
నధికారరుచితి♦యాధికారికచిత్తి, దూరంబునందె తాఁ♦దొలఁగవలయు

ఆ. బలుకరాదు నిజముఁ♦బలుకకి పోరాదు, పోవరాదు మించి♦బుద్ధినుంచి
చిక్కకునేని మిగులఁ♦ జిక్కుల నిడుదురు, క్షోణిజనులకొలువు♦చాలబరువు. ౩౬

కం. ఇట్టి కుమతులఁ బడుటను నా, యిట్టి లగుపట్లు లేమి♦యెంతచదివినన్
గుట్టుగ నున్నా రకటా, గట్టిగ ననఁ బట్టులేమిఁ ♦ గదుకొని కావన్. ౩౭

కం. ఈవిధి స్వవృత్తిఁ దిరిగెడి, సేవకులే గాక మఱి య♦శేషజనంబుల్
నావలను చూడ రోసిరి, నే నగచెద దాని కెదను♦నిరతముఁ బుత్రా. ౩౮

కం. అందం బగుకొజాబిలి, ముందలఁ గద యయి నా కు♦మును చెప్పుదు, నేఁ
డెందెందుఁ జనిన మొదఁపై, నొందెందఁ గద యర్ధచంద్ర♦యోగం బకటా. ౩౯

సీ. నాపుత్రులే నన్ను♦నాదరించుటఁ జేసి, యాహారముల మీఁది♦యాశ లేదు
నాకుఁ గూర్చుసుతాళి♦వీకె నుండమిఁ గాంచ, నగలు మైఁ బవరింప♦వగపు కలుగు

శరవాదపరు లైన♦హరవాదులను గన్న, నగ్గిలేకయే కద్దు♦భగ్గుమనును
దామసంబున కేఁగి♦తెసులోనఁ గలహించు, తనయులఁ గన్నను♦మనము పొగులు

తే. నాయనా! యేమియందును♦నాయవస్థఁ, బొలిచెఁ దలగడ యగుచు నా♦పుస్తకంబు
కామరువీణియ చేయూఁత♦గోలయయ్యె, సుతసమూహంబులిటు సేయ♦సుబ్బరాయ!

తే. కురుల నైనను లెక్కింపఁ♦దరముకాని, యలవిగాదయ్యె నాపుత్రి♦కుల గణింపఁ
బరఁగఁదల వెంట్రుకలయంతె♦బలఁగముండెఁ, దలకుఁబోసెడిది క్రొ్ది♦తలఁపఁబుత్ర.

తే. ఆంధ్రులెల్లెడ నన్యక♦ళాభిరతిని,
గులముఁ గులవిద్య మఱవఁగఁ♦దలఁచి తలఁచి
వెతలు గుములుచు నే నన్ని♦విధము గాంచి,
తెలుఁగురాయఁడు జడుఁడయ్యె♦దిగులు చెంది. ౧౨

చ. కరము వసంతకాలికి♦కస్వరచాపపక స్వరైక భా
స్వర మగునాగశిస్వరము♦సంతతము బస మేనంబుగాఁ
బరఁగెక్షి, నేఁడు మందమయి♦భాసిల దయ్యె నుఖేతరస్థితిన్
వరలెడివార లేడఁ? బ్రతి♦భాయుతవాక్కు శిలత్వ మేడనో! ౧౩

చ. తలఁపఁగఁ దాలమా వదన♦తాలకు, మూర్ఛన లొంపె మూర్ఛ నిం
పలరఁగఁ జేయఁజాల్లయ ల♦యంబును బొందెను, గ్రామ మక్కటా
చెలఁగెను గ్రామపర్యటన♦శీలత, నాదు తనూనుజావళుల్
వెలచెలి పాడుజావళులు♦విశ్రుతిఁగాంచె మహోన్నతస్థితిన్. ౧౪

తే. మదిని నన్నింత తలఁచెడి♦మానవుండు, గానరాఁడయ్యెఁ గొన్నాళ్లు♦గాన నేను
మూర్ఛలను స్రుక్కిసంచార♦ములనుదక్కి, రూపు చెడియుండితినిజమ్ము♦క్రూరదశను

కం. అటుపిమ్మట నటమటఁ గవు, లటునిటు మహదాశ్రయంబు♦లలవడ కున్నన్
వటిఁబుంపకుండఁ బిమ్మట, ఘటియించుచుఁ గావ్యములను♦గాచిరి నన్నున్. ౧౬

కం. తక్కినవారికి నే ననఁ, గ్రక్కనకూడైతి నేమి♦కర్మమొ? యిది నీ
కొక్కింత దెలియుఁ గద నా, కెక్కుడిముడి మొదవు, సొగసు♦లేటికి నింకన్.

చ. కనదురుబంధబంధురము♦కావ్యమటన్నను రజ్జుబంధమా?
యనుదురు; సద్ధ్వను ల్ఘనము♦లంచు వచింపఁగ గంగజాతరా?
యనుదురు; రలంకృతు ల్బహుళ♦మన్నను ద్రాటనుగూర్చి కట్టినా?
యనుదురు? నేఁటియాంధ్రులహ♦హా బవినాతెఁ దెలుంగుబాసకున్. ౧౮

కం. చదివినమూర్ఖుని కంటెను, జదువనిమూర్ఖుండు మేలు♦చర్చింపఁగ ను
ష్పదముల నన్నుం ద్రిప్పెడు, చదివినమూర్ఖులన నశమె?♦చక్కంబెట్టన్. ౧౯

కం. మార్గం బెఱిఁగియుఁ గడు దు, ర్మార్గంబునఁ జనుటకన్న♦మానమె మేలా
దుర్గంధసుమముకన్నను, నిర్గంధసుమంబు మేలు♦నిక్కం బరయన్. ౫౦

సీ. పాదముల్ దీర్ఘముల్♦ఛేదింపవలె నండ్రు, నాకు విశ్రమ మేల♦నడవ? నండ్రు;
కొఱసున్నమానువేఁడఁ♦గోరుదువ యేమిటి? నండ్రు, వర్ణసంకరవృత్తి♦వలయునండ్రు
సద్వృత్తిరీతులఁ ♦ జాలసంకట మండ్రు, సద్ధ్వనుల్ దలయేరు ♦ సలుపు నండ్రు
శృంగార మేటికిఁ♦జీఁదఱకా? యండ్రు, ప్రౌఢోక్తు లతిగూఢ♦భావ మండ్రు
తే. నరశకుంతల ముద్రిచ్చి♦వఱలె ననఁగ, బల! సకుంతల ముద్దిచ్చి♦బడలె నండ్రు
నేఁటి నవనాగరికకవుల్♦నూటి దప్పి, పద్యనియమంబు నందు నా♦భాసులగుచు.
సీ. గంధము ల్సాక్షిస్ఫూర్తి♦బంధంబు లండ్రు శృం, గారంబు లెల్ల వి♦కార మండ్రు
గర్భంబు వేదనా♦కర్భావ మని యండ్రు. మధురతామలరుచి♦మధ్య మండ్రు
వాక్యచాతుర్యంబు♦భాసవక్రత యండ్రు, యమకంబు దుష్పథ♦గమక మండ్రు
బహువిధాల కృతుల్♦భారమాత్రం బండ్రు, ప్రాసయోగంబు బీ♦భత్స మండ్రు
తే. పదపదన్యాసకుశలుని♦బంగు వండ్రు, చిత్రకవితావినోదంబు♦ఛీ యటండ్రు
మహాసంపత్సు ప్రశలాలిత♦మత్తనయులు, భవ్యధీదీర్ఘదర్శితాఽ♦భావు లగుచు ౫౧
సీ. ప్రత్యక్షరశ్లేష♦పటిమచేఁ జెన్నగు, వాసవదత్త కే♦వాసి తఱిఁగె?
యమకంబు నిండారఁ♦గోమరైన కాళిదా, సునళోదయమున కే♦సొబగు దప్పె?
గూఢభావనిరూఢిఁ♦గూడికర్కశవాక్య, భరితనైషధ మెట్టి♦ వన్నె వాసె?
సకలకవిత్వకౌ♦శల్యంబుఁ జూపిన, మాఘున కేయవ♦మాన మొదవెఁ?
తే. గటకటా! యింతదలఁపక♦కుటిలయుక్తిఁ, దేర తేరకు నాదుకు♦మారకులను
దూఱుచుందురు బహువిధ♦దోషములను, దీని కేనేమివచియించు♦దానఁ జెపుమ?
ఉ. నాథులుగాని పక్కలుల♦జల్పితముల్ గొని జాతివాక్యముల్
గా ధరణీసుపర్వ! కృతి♦గ నొనరించిన లెస్స యండ్రు; దు
ర్మేధను నట్టిఁడాకవికి♦మేలిధనంబు లొసంగుచుందు రా
రా! ధనికుల్; మదీయగతి♦యయ్యయొ యెంతకు వచ్చెఁ జూచితే. ౫౨
తే. నేను దుర్దశఁ జెందిన♦దాన ననుచుఁ, బ్రౌఢకవితల నావృద్ధి ♦ దరఁగదనుచు
రచ్చకూఁతలెమిగులసా♦రస్యమనుచుఁ, బలుకుచుందురుమితిమీఱి♦బవిసిమాలి.
తే. శబ్దశాస్త్ర నిషిద్ధోక్తి ♦ సాధువగును, వినఁగను వినోదమైయుంట ♦ వనెవరేని
రతిసుఖంబునకై అంకు♦హితమొసలుప? సిరులకొఱకునుజౌర్యంబు♦చెల్లునొక్కొ?
మ. ప్రతిశబ్దంబు మథించి దానఁ గలసా♦రస్యంబునుం జూచి య
ప్రతిమానూనవిలాసచాతురి రహిం♦పన్ సౌష్ఠవస్ఫూర్తిమైఁ

కృతిరత్నంబు ఘటింప భాష నవసు♦శ్రీకాంతి శోభిల్లఁ గా
క తలంపం బొడిజల్లిమాట లన నె♦క్కాలంబున న్వృద్ధియౌ. ౫౭

ఆ. వాక్యసరణి వేఱు ♦ భావకౌశల్యంబు, సరణివేఱు; రెంట♦సరస మైన
కవిత కవితగాక ♦ కడము యేదైనను, సుకవు లెంచఁబోరు♦శుద్ధ మనుచు. ౫౮

కం. పామరతతికై వ్రాసిన, సామాన్యపుఁగథలు ప్రకృతి♦శాస్త్రము లుండన్
సామము సుఖమై; నగరే, ధీమహితులు కావ్యములను♦దీర్చిన నట్టుల్? ౫౯

తే. చాలనరులకు లెస్స పాం♦చాలి సుమ్మి, తెఱచుపురుషోత్తములకు వై♦దర్భి లెస్స
యార్యజనులకుఁగౌడిసౌ♦ఖ్యంబుఁగొలుపు, లోకులిలభిన్నరుచులౌట♦ప్రాకటంబ.

చ. తలఁపకు చిత్రబంధకవి♦తల్ రచియింపఁగ రా దటం చెదన్
సలలిత కావ్యసంఘటన♦సారసనేత్రిన మ్మొక్క గాదె? ని
శ్చలసుమనః ప్రకల్పితబి♦సప్రసవాదికరూపపద్యముల్
నలిననివాసినీహృదయ♦నాథున కిప్పన సేయ దోషమే?

ఉ. కావున వీరివారివలెఁ♦గానిపథంబులఁ బోకు మయ్య! నన్
ద్రోవలు దప్పనీడ్చుచును ♦ దొందర పెట్టకు మయ్య! పూర్వ లే
ఖ్రోపను బోయి రా తెఱఁగు♦దోషము లెంచకు మయ్య! నేర్పుమై
భావన సేయ నయ్య! బహు♦భంగుల నీకు యశంబు చేకుఱున్. ౬౨

వ. అంతిరాయభయంబునను భిన్నదర్శను లగులోకుల నెల్ల నెట్లు మెచ్చింప వచ్చు
ననియు జిచ్చవడి యున్న నిన్ను హెచ్చరింపఁ జనుదెంచితి. లోకంబునంతయు
నేకాకృతి మెప్పింప దైవంబు వలనఁ గాదన నీ వన నెంత. కావున నిర్భయుండవై
యుత్సాహంబు వాటించి నిరాఘాటంబుగఁ గృతిఁ బ్రారంభింపు మని దయాపో
షణ మనస్తోషణ చింతాశోషణ శంకాపేషణ మృదుమధుర భాషణంబుల భాషా
యోషారత్నంబు సంభాషించి తిరోహితయైనఁ జెలిసి యది యమ్మహాదేవి యల
వోకగాఁ దలంచి. ౬౩

కం. చింతామణిరూపిణివై, చింతామణివేదికపయిఁ♦జెలువలరెడు శ్రీ
కాంతామణి! భక్తోత్కర, చింతామణి యనుచు వినుతి ♦ చేయుదు వాణీ. ౬౪

కం. భళిరే! త్వన్నామాప్తిని, దళమే నిర్వక్రవాగ్వి♦ధానక్షమమౌఁ
దలమే త్వత్కరుణాకం,దళ మేనరు సోఁకు నట్టి ♦ ధన్యునిఁ బొగడన్? ౬౫

ఉ. నీరజపీఠపాసరమ♦ణీ! రమణీయమణీమయోద్ధమాం
జీరకకింకిణీనికర♦శింజితఝూళఝుళంఝుళార్భటుల్
దోరముగాఁగ నిస్తులిత♦ధోరణి మీఱ నవారణంబుగా
నా రసన న్నటించుచు ఘ♦నంబుగఁ గూర్పఁగదమ్మ శ్రేయముల్. ౬౬

మ. సనయుల్ పూర్వకవీశు లాడని వచ♦శ్చాతుర్యమా లేదు; నే
జననీ! వచ్చియు రాక యాడిన మహీ♦స్థప్రీతి యొప్పార నో
య్యనఁ దత్కంఠగభవ్యకావ్యసుమణీ♦హారంబునం గ్రింపునై
కన నొప్పూపతకంబు చందమున మ♦త్కావ్యంబు లాలింపవే. ౧౮

వ. అని ముకుళితకరుండనై యమ్మహాదేవిం బూర్చి నమస్కరించి హర్షపులకితగాత్రుండనై దశకంధరమదసింధురవరసింధురపరమేచకకంధరాంగ సమర్పితంబైన మానుకీనప్రబంధంబు గుణబంధురపదధురంధరంబై వసుంధర నమంథరగతిఁ గవియుగంధరహర్షాకరం బగుననితలంచి మదీయాత్మారాముఁడగు శ్రీరాముని శుద్ధాంతరంగశుద్ధాంతరంగసంగతుం జేసి మోక్షఫలాపేక్షఁ దత్కమలాక్షు న్మత్కృతికి నధ్యక్షుంగాఁ దలంచుచుఁ దదుచితకథాన్వేషణపరుండనై యున్న సమయంబున.

కం. మాయమ్మ కనికరమ్మున, మాయమ్మయు, యనగుణంబు♦మాయమ్మగుఁ జుమ్మాయమ్మయందు, నడవడి నాయమ్మిక, నమ్మిక మ్మ♦యమ్మ గుణమ్ముల్.

కం. కనకమ్మ సద్గుణంబులఁ, గనకమ్మ మదాఘులకును♦గనఁ గమ్మ తెఱంగునఁ గొమ్మలలో వెలయుటఁ, గనకమ్మ యనంగఁ గాంచె♦ఘనవిఖ్యాతిన్. ౨౦

ఉ. అయ్య యొక్కనాఁడు భర♦తానుజరామసమేతరామమా
యో యన డాయవచ్చి తన♦యుల్ దనయుల్లముఁ బల్లవింపఁగాఁ
జేయ విధేయులై సఖులు♦చేరువఁ జేరి వినోదవైఖరిన్
హాయిగ ముచ్చటించెను స♦ముంచితపుణ్యకథా ప్రసంగముల్. ౨౧

వ. వారెవ రెవ రనిన నేనును నాయనుజుండు. ౨౨

ఉ. రంగనయాంతరంగము హ♦రంగని స్నేహితు లెల్ల మోద మూ
రంగన, వేంకటేశపద♦రంగనటన్మతియై మనీషి సా
రంగనయప్రసంగము ల♦రంగ నయాంగవిధిజ్ఞుఁ డైనమా
రంగన; సాటి వానికి ధ♦రం గన సాధుగుణానుషంగునిన్. ౨౩

ఉ. ప్రాతయశోవిశోభితుఁడు♦భూనుతకంచనపల్లివంశవి
ఖ్యాతుఁడు నాదుమామ ధృత♦కల్మషహృన్నళినీసమర్చిత
శ్రీతరుణీశపద్యుగకు♦ శేశయ వేంకటసుబ్బరావు శ్రీ
సీతమ వీరియాత్మభవ♦శిష్టపణాయితశీల రంగయున్. ౨౪

వ. నా మఱఁదలు. ౨౫

ఆ. పాలవాయి వంశ♦భవుఁడు గండీరావు, నరసమాంబయు నెడు♦తరుణియందుఁ
బ్రేమఁగాంచినట్టి♦ రెండవకూఁతురు, రంగమ సుగుణగణ♦రంగమ యన. ౨౬

వ. అట్టిసమయంబున. ౨౭

కం. కనుఁగొనల దయారసము, ల్గునగునలాడఁగ నడిమి♦కొమరుల్ముగురం
దును గనుఁగొని సుబ్బన్నను, నను సుగుణవతీమతల్లి♦నాతల్లి యనెన్. ౭౮

చ. తెలియఁగ వింటెఁ బుత్ర! భవ♦దీయపితృవ్యులు పిన్ననాఁటఁ బా
టిలిన మరాటబాసను బ♦ఠింపఁగఁ గోసలరాజపుత్రిఁ దా
నలరుచు బంతిదేర్లయొడ♦యంతు వివాహము నాడఁబూన వా
రల కుదయించు వెన్నుఁ డని ♦ రావణుఁడున్ వెస వార నేఁచుటల్. ౭౯

కం. వినిన స్త్రీవాకథల, న్వినిపింపుము నాయనా! స♦విస్తరముగ నా
విని యెఱుఁగ నేను దల్లీ! మును దీని నదెట్లు పలుక ♦ మొనయుదు ననినన్. ౮౦

తే. రాదుగా నాకు నా మహా♦రాష్ట్రభాష
పెద్దకాలంబు నందలి♦వినికి గలదు
దాన దిఙ్మాత్ర మెఱిఁగించు♦దానఁ గొంత
బుధులవలనను దెలియుము♦పూర్ణముగను. ౮౧

వ. అని యించుకించుక వచించుటయు నిట్టి నిస్తులప్రశస్తకథాప్రపంచంబు సమస్తంబు
నవిస్తరంబుగ నెఱుంగ బద్ధదీక్షుండనై విచారించుచున్నెడ. ౮౨

సీ. శ్రీరామచంద్రప♦దారవిందార్చనా, నిస్తులశేముషీ♦నిధి యెవండు
ప్రాకటలంకల♦పల్లెసద్వంశస, న్మహనీయమౌక్తిక♦మణి యెవండు
ద్రావిడహూణాంధ్ర♦దేవభాషాదిష, డ్భాషావిధిజ్ఞమ♦నీషి యెవఁడు
ధీరవీరాసామి♦సూరిప్రమోదవ, ర్ధనశీలశీతల♦ధాముఁ డెవ్వఁ
తే. డట్టివేంకటసుబ్బార్యుఁ♦డార్యహితుఁడు, గోర వాల్మీకునకు మున్ను♦నారదుండు
పోలె నెఱిఁగించి పెరరేచెఁ♦జాలఁగనను, రమణ నీకావ్యవిరచనా♦రంభమునను.

వ. ఆయనకు. ౮౩

ఆ. కులము దానితోడు ♦ చెలువారెఁ బాండితి
వన్నె దెచ్చె రెంటి ♦ కెన్నగుణము
పోఁక లాకు లున్నఁ ♦ బొలుపారఁ దాంబూల
మునను వన్నె సున్న♦మునను గాదె. ౮౪

అయోధ్యాపురీచరిత్రము.

శా. ప్రాజ్ఞగ్రామణీ యాతఁ డిట్టులను సా♦భిప్రాయం బుప్పొంగార నో
విజ్ఞానప్రియ! పుణ్యతీర్థముల సే♦వింపంగ మున్నే మహా
విజ్ఞుల్ దోడయిరాఁ జరించునెడలం ♦ ప్రీతిం గనుంగొంటి రా
మాజ్ఞం బాలితమై రహించిన యయో♦ధ్యన్ దేవతారాధ్యనున్. ౮౫

తే. ముక్తిదాయకపట్టన♦ములను మొదలఁ
గొలువఁబడు నెద్ది యపరవై♦కుంఠ మెద్ది
చూడఁజూడంగ మఱియింత ♦ చూడఁజూడ
వలయునని యాస నెయ్యది ♦ గొలుపుచుండు. ౫౭

వ. అట్టి యయోధ్యాపురి చరిత్రం బించుక వచించెద విను మని యిట్లనియె. ౫౮

కం. శ్రీరాములు వైకుంఠముఁ, జేరం జనుటయును బిదపఁ ♦ జిత్రము! సరయూ
నీరము లయోధ్య ముంచిన, వారావృత మగుట విన్న♦వాఁడవుగావే. ౫౯

కం. ఆపగిదిని బహువర్షము, లాపగనీట న్మునింగి ♦ యవిదిత మయి యి
ట్టాపురి చెలంగ నుజ్జయ, నీపురవల్లభుఁడు సర్వ♦నీతిపరుండై. ౬౦

ఉ. ఖండితశాత్రవోత్కరుఁ డ♦ఖండపరాక్రమశాలి క్షోణిపా
ఖండలమూర్తి సర్వసన♦ఖండయుతావనిమండలప్రజా
మండలరక్షణార్తిశుభ♦మండనకీర్తివిహారి విక్రమా
ర్కుండనుధారుణీశుఁ డొక♦రుండు రహించెఁ గదా యతం డెదన్. ౬౧

మ. సకలోర్వీస్థితదైవతీర్థనదనీ♦సందర్శనోత్సాహియై
యకలంకప్రతిభావిశేషమున నా♦వ్యక్షేత్రతీర్థాపగా
సకలానీకనలోలుఁడై చన మన♦న్వేషించె నిద్ధాస్థికై
యనటా! దిగ్విశ్రమంబె గాని కనలేఁ♦డయ్యె నం బుగ్రత్నమున్. ౬౨

తే. శాస్త్రచోదిత మైనట్టి♦స్థల మదేల్ల, జలమయంబయి యుండుటఁ♦జాలవగచి
తెలిసి పెద్దలవలనను♦గల తెఱంగు, ధైర్యనిర్జితకాంచనా♦హార్యుఁ డపుడు. ౬౩

కం ఏతాదృశ మగుక్షేత్రము, భూతలమునఁగానకుంట♦పోలునె? జనతా
పాతకనిపాతినార్థము, ఖ్యాతి యొసంగినను మృత్యు♦వైనను మేలా. ౬౪

కం. అని నిశ్చయించి నారా, యణుఁగూర్చి తపస్సమాధి ♦ నతినిష్ఠఁ జరిం
చినఁ బెక్కుహాయనంబులు, జనపాలునిఁ జూచి శౌరి ♦ సదయుం డగుచున్. ౬౫

వ. భవదీప్సితం బెయ్యది? వేఁడుమనుటయు దేవా! భవదీయరామావతారంబున నయో
ధ్య యెట్టులుండె నట్టివిధంబున లోకంబునకు గోచరింపవరంబొసంగ వేయనపుడు.

కం. శ్రీకాంతుఁడిట్టు లను నో, భూకాంత! త్వదీప్సితంబు♦పొసఁగ దొసంగన్
ఈకాంక్ష విడువు మనఁగ ర,మాకాంతునితోడఁ బల్కు♦మానవవిభుఁడున్. ౬౭

కం. అసువుల నైనను నీ కిడె, ఘొసఁగెదనే కాని విడున♦నోర్తునె కోర్కెన్
వ్యసనం బైనను రానీ, యస మైనను గాని విడున♦నాశయ మనినన్.

మత్తకోకిల. అంత సాహస మేల యయ్య ధ♦రాధిపా! విను మొంతు నీ
స్వాంతవీథిని జూడ నెయ్యవి ♦ యాశచేసెదొ యట్టిచో

3 Kausalya.

క్లింతయుం గన నిచ్చు నించుక ♦ యిచ్చగించిన సీధునీ
కాంత నా జనపాలవర్యుఁడు ♦ కాంక్ష చేసెను గొన్నిటిన్. ౯౯

వ. అవి యెయ్యవి యనినఁ గైకయీకోపభవనంబును, శ్రీరామజననస్థలంబును, గాంచన సీతయు, గోప్రతారం బను రామనిర్యాణఘట్టంబును, హనుమాన్గడియు, నాగేశ్వరాలయంబు ననుకొన్ని ప్రదేశంబులు నేటికిని దృశ్యమానంబులై విక్రమార్కయశస్స్తంభంబులుం బోలె నొప్పుచున్న యవి. వానిపెంపుసొంపు వర్ణింపవలంతినే యని మఱియు. ౧౦౦

కం. అచ్చోట్లు విడిచి సరయువు, విచ్చేయుటకతన నేఁడు ♦ వీక్షింపఁగనౌ
నచ్చపుఁజందురురేకన, మెచ్చులుగొలుపుచుఁ బురీస ♦ మీపమునందున్. ౧౦౧

తే. స్వామినిర్యాణఘట్టవీ♦క్షణముచేతఁ, గనుల నీరూర కుండినఁ♦గాఁడు నరుఁడు
కైకయీకోపభవనవీ♦క్షణముసల్పి, యామెఁ దిట్టనిమానవుఁ♦డవని లేఁడు. ౧౦౨

ఉ. క్రాలెడి నెట్లు కాశి మణి♦కర్ణిక, యుజ్జయనీపురిన్ మహా
కాళనికేతనం బెటులు ♦ ఖ్యాతివహించెనొ, నైమిశాటవిన్
వాలెడుఁ జక్రవాపి యెటు ♦ భాసితకీర్తిని, న ట్లయోధ్యఁ దీ
ర్థాళుల నుత్తమోత్తమము♦నై శుభదం బగు గోప్రతారమున్. ౧౦౩

ఉ. వేలుపుటాలపాలనగ♦వెల్లియొ? కాదు; ద్రవించిపాఱు తా
రాలలనామనోహరుని♦రశ్ములరాశియొ? కాదు; సత్సుధా
జాలమొ? కా దిఁకేమనినఁ ♦ జారుతరం బగు క్రొత్తముత్తెపు
న్నీలలతేట గావున ధు♦నీజలముల్ సికతాళి తారచూ
ర్ణాళి గతిన్ గనంగ నగు ♦ నందు నమేయపు లోఁతు గల్గియున్. ౧౦౪

కం కాంచనజనకాత్మజ రేఁ, గాంచఁగ నగుఁగాని పగలఁ ♦ గనరా దెటులే
నెంచఁగఁ దామా సీతా, చంచలనయనామరీచి♦సంపత్తతులన్. ౧౦౫

కం. రంగగుహారతి సీతా, మంగళదేవత కొసంగ ♦ మణిగణదీప్తిన్
బంగారొడలయినం దమ,యంగంబుల మఱచిమందు♦రయ్యా దిదృక్షుల్. ౧౦౬

మత్తకోకిల. వేయిగన్నులు గోరితిం బృథ♦వీసుతం గను వేళల
న్వేయి జిహ్వలఁ గోరితిం ధర♦ణీసుతన్ వినుతింపఁగా
వేయిశీర్షము లాసచేసితి ♦ వెండి ధ్యానము చేయఁగా
వేయు నేటికి జన్మమేటికి ♦ వేదిజం గనకుండినన్. ౧౦౭

కం. హనుమాన్గడిని విచిత్రము, విన మా వివరింతు వినఁగ ♦ వీనులవిందౌఁ
గన మానస మలరదొకో, ఘనమానమువానరాళి♦గల దచ్చోటన్. ౧౦౮

కం! అటవీచరాళికొలఁకై, విటపులదట్టంబునైన ♦ విపినము గల ద
చ్చట నుండు మొండితోఁకలఁ, జటులతరాకారములను♦శాఖామృగముల్. ౧౦౯

చం. అసమానప్రతిపత్తి నైన, విపులాహ్లాదంబుచే నైనఁ, బా
యసమున్ లోకులు సంఘటించికొని రా ♦ హండాలతో వానరుల్
విసుమానంబుగ బారుతీరి నియమా♦విచ్ఛిత్తిమైఁ బోరకే
లసమానం బగుకీర్తిఁ గైకొనెడులీ♦లల్ నిత్యదధ్యోదన
గ్రసనాభ్యాసులు వైష్ణవుల్ గుడిని నే♦వం జాల రో మిత్రమా! ౧౧౦

చం. అనఁగననంగ మాటలు త♦మంతటనే విరమించు; బాష్పముల్
గనఁగఁగనంగ మోదమునఁ ♦ గాల్వలువాఱును గంటఁ; దత్కథల్
వినఁగవినంగ వీనులకు ♦ విం దయి పొందుగ విస్తరిల్లు; నే
మనఁగ! మనంగనేల సగ♦రాద్భుతలీలలు చూడకుండినన్? ౧౧౧

కం. రామప్రసూతిగృహముం, గామించి యెకైనఁ జూడఁ♦గా నోపినచో
భూమిఁ బ్రసూతిగృహంబును, గామించియు నైనఁ జూడఁ♦గా నోపఁ డయా.

మ. తతశృంగారకళానిధాననగరీ♦ధాతాబ్జదృగ్గేహినీ
ధృతరత్నాయితమంగళాయతనసు♦శ్రేణుల్ దగు న్వేటలై;
పతకంబో యన సూర్యవంశభవభూ♦పాలావళీసంతతా
ర్చితనాగేశ్వర దేవతాయతన ము♦చ్ఛ్రి మించు మధ్యంబునన్. ౧౧౩

వ. అవి వచియించె నిట్లు మదీయజనయిత్రీప్రేరణంబున సుహృదీరితంబగు శ్రీకౌస
ల్యాపరిణయకథను బ్రబంధంబుగ రచియింపఁ గౌతుకాధీనమానసుండనై. ౧౧౪

కం. కారయిత రాముఁ డఁట స, త్సారమతిన్ శ్రోత రామ♦చంద్రుం డఁట నా
నేరమి నేరం బగునే? కారాకూరంబులేల♦కడఁగెదఁ గృతికిన్. ౧౧౫

చం. అరయఁగ మత్పురాకృతమ♦హాసుకృతంబు లనెట్టివో యహో?
ధరణిని లభ్య యయ్యె విబు♦ధప్రకరస్తుతమంజువాణి నా
కరుదుగ, దాని నే జనకుఁ♦డై హసనల్లుట ధారవోసెదన్
వరహితధర్మ్మ దానగుణ♦భాసితకీర్తికి రామమూర్తికిన్. ౧౧౬

వ. అని తత్ప్రసాదపరిలబ్ధైకయతనసన్నిధానంబుఁ గల్పించుకొని నుతించెద. ౧౧౭

కృతిపతినుతి.

తే. ధరణిఁ దోఁగాడుచును బోవఁ ♦ దల్లిఁ జేరఁ
గాలుసేతులు డస్సిన ♦ నేల బొజ్జ
నాఁకఁగఁ బరుండి తలయెత్తి ♦ చూచుచిన్ని
చూపులను నేఁడు నన్నిటు ♦ చూడవయ్య. ౧౧౮

చం గునగునఁ దప్పతప్పటడు♦గుల్ చెలఁగం బరువెత్తుచుం దటా
లున మెడఁ గౌఁగిలింప నొడి♦లో నెగఁబ్రాఁకఁగ ముద్దువెట్టుచు

జ్జనని యిదేమి నాయన! య♦నఁ గ్ మురిపెంబున "నమ్మ! పాయి" యం
చనియెడు ముద్దునెమ్మొగము♦నందముఁ జూపఁగదయ్య రాఘవా! ౧౧౯

చం మురిపెపుఁజుక్కబొట్టు, నును♦ముంగురులల్లినపింపిణీజడల్
పరఁగఁగ ముద్దుగూర్చు జున♦పాలును, సొంపగుపాలబుగ్గలు
న్దరహాసితంబు, వక్షమున ♦ నాగొవుజంజెము నొప్పు మానితో
సరసతఁ దోడఁగూడిచను♦చారుతరాకృతిఁ జూపు రాఘవా! ౧౨౦

చం.బుగిలెడు నూర్ధ్వపుండ్రమును ♦ బుగ్గను జుక్కయుఁ, గమ్మవాసనల్
నిగనిగలాడు హారములు ♦ నీ టగుపోఁగులు, వల్లెవాటు, మే
ల్వగగల పచ్చదోవతులు ♦ పాదములం బసుపంటు లత్తుక
ల్నగుమొగ మొప్ప పెండ్లిహొయ♦లుం గనిపింపు జానకీశ్వరా! ౧౨౧

సీ. తలఁబ్రాలు దోయిటఁ♦దాల్చియొండొరులను, మీరలు నుత్సాహంబు♦ మెరసి మీఱ
శిరమునఁ బోయుచోఁ♦గరమునొక్కఁ జెమర్చ, మేనుల సర్వసీ♦మాలితంపుఁ
గనులఁ బరస్పరం♦బును జూచి చూడక, యరివాణ మది రిత్త♦దగుటయైనఁ
దెలియక కేల్సాఁచి♦తెలిసి లోఁ గొదుకుచు, నాస్యబింబంబుల♦నావరింపఁ

తే. బసుపుపొడి హరిదక్షమూను♦పాత్రములన, ననుపమానవిలాస♦హారులైన
శ్రీవధూవరులార! మీ♦చెలువుచూప, నాకునాత్మోత్కంఠపుఁడీ♦ననుపు మెఱయ.

మ. తలఁబ్రాల్ దోయిట దోయిలించి తలమీఁ♦దం బోయుభూపుత్రికో
జ్జ్వలశోభాయుతబాహుమూలములపైఁ ♦ బార్శ్వస్థభామాళిపైఁ
జెలియూరుస్థలిపై సభాసదులపై♦సీతాస్యపద్మంబుపైఁ
దెలెపైఁ బొతరలాడుచూపులఁ బ్రసా♦దింపం గదే రాఘవా! ౧౨౩

తే. చెలఁగి యుద్వాహపీఠ వ♦సించువేళ, నూతనాభ్యస్తచౌర్య కి♦నోదములను
నెదురుకోలాడు మీసిగ్గు ♦ కుదురుబెదరు, కలికిచూపుల నామ్రోలఁ♦గులుకరాదె

మ. దరహాసాంకుర మొప్ప మోవిపయిఁ బ్రో♦ద్యత్క్రోధవహ్నిచ్ఛటా
క్ష్యరుణీభూతములైన నేత్రములతో♦జ్యాకృష్టిబద్ధాంగుళీ
వరవిన్యాసముతోడ, భార్గవుని ని♦ర్భర్త్సింప నీక్షూను ని
ష్ఠురబాణాగ్ని మదీయదుర్గతికిఁ గూ♦ర్చున్ భస్మసాత్కారమున్. ౧౨౪

చం అడవికిఁ బోర కాల్నడ, ర♦యంబునఁ గట్టర నారచీర లి
ప్పుడ యని కైక వల్కనను♦బోణిమి వాసెనె? యశ్రు లూరెనే?
తడఁబడెనే పదాళి? ధృతి♦దప్పెనె? యేమియు మోము వాడెనే?
చెడెనె కడంక? యట్టి యతి♦చిత్రపుఁదాలిమి నా కొసంగరా. ౧౨౫

శా. రామా! రామయ! రామచంద్ర! రఘువీ♦రా! యంచు నాపోవుచు
న్నామాపూరుష శాలకానఘులు కాం♦తారప్రవేశోన్మతిన్

రా, మీ వెంట గృహంబు నూరు విడి యా♦రా వారి వంచించితో
స్వామీ! మీ వెనువెంటఁ బర్వ లిడుమ♦త్స్వాంతంబు నూరార్పవే! ౧౨౭

ఉ. ప్రాణము వోలె నిన్ను నెడఁ♦బాయని సత్ప్రకృతీద్ధభార్య, య
గ్లానిని గొల్వ శేషగుణ♦లక్ష్మణుఁ డుండఁగన్, వన మున్కిపట్టుగా
జానగుటం గదా వనిక♦సాగితి వర్మిలి; నేవిభూతియం
దేనియు నీకు వేఱు గల♦దే విభవంబు వచింపు తత్త్వమున్? ౧౨౮

ఉ. దాసరితప్పు లన్నియును ♦ దండముతోఁ సరినాథ! వీఁడు మీ
దాసతఁ గాంచె నిష్ఠభయ♦దాన మొసంగఁగ నర్హమంచుఁ గా
కాసుకు సాపరాధుఁ గృపఁ♦గావఁగఁ బల్కితి వట్లు వీఁడు మీ
దాసులదాసుఁ డిష్ఠభయ♦దాన మొసంగెదొ తల్లి! జానకీ! ౧౨౯

చం. కలుగునటయ్య రామ! ధరఁ♦గాంచనవర్ణమృగంబు? బదేమి ధ
కలిలము; యాసదోషమె యుఁ♦గం గలదా? విను నీదుమాయయే
యలమెనె నిన్ను? ముప్పునిక♦నయ్యలజన్నిద మయ్యవారి కన్
పలుకు యథార్థ మయ్యె నెటు♦పాలన సేసెదొ నన్ను మోహితున్, ౧౩౦

చం. తెలివి దొలంగి నీవు పెనఁ♦తిట్టితి వెందురు నీమఱందినిన్
చెలియనివారు, రాక్షస తతిన్ వధియింపఁగఁ బ్రాణనాథుఁడుం
బలికినబాస దీర్ప నటు♦పన్నితు పాయముఁ గాక నీకునుం
గలుగునటమ్మ సీత! యొక♦కాలమునన్ భ్రమ మానసంబునన్. ౧౩౧

తే. దండ్యులే లేరు నా కని ♦ ధరణితనయ
తన్ను భర్త్సించుదైత్యకాం♦తలను మనిచె
శరణటన్నను బ్రోతు నన్♦శపథ మూని
గ్రుడ్డుఁ బెకలించితివి కాకి♦గోడుకుడుప
సేవ్యతరు లేరొ మీలోనఁ ♦ జెప్పవయ్య? ౧౩౨

శా. లీలాలోకనమాత్రి లోకములఁ గ♦ల్పింపన్ హరింపంగనౌ
లీలామూర్తి విశ్వపావనుఁ, బలెనె జా♦లిం బొంది తేలా కడున్?
ఏలా శ్రోత్రుల నాశ్రయించితివి తం♦డ్రీ! కట్టి తావార్థి? స
చ్ఛీలా! ధాత్రిని గర్మయోగము యను♦శ్రేయంబుగాఁ దెల్పనో. ౧౩౩

ఉ. కర్మము భుక్తమైన మఱి♦గాని లభింపదు ముక్తి యన్న యా
కర్మఠవాక్యపద్ధతులఁ ♦ గాఱియఁ జెందితిఁ గాని రామ! నీ
వర్మిలిఁ బక్షిరాజునకు ♦ నక్షయసౌఖ్యము లీయఁ జూచి నే
శర్మద మైనమీదయ క♦సాధ్యము లేదని నిశ్చయించితిన్. ౧౩౪

ఉ గాటపుభక్తిఁ జిత్తమున♦గ్రామతనయాప్రమదైక హేతువున్
నాటుచు సేతువున్ దనుజ♦నాయకపట్టనధూమకేతువున్
జీటికిమాటికిన్ హృదయ♦సీమ ధరించి భజింతు నాథను
పోటిని బాపు శైలశత♦కోటిని ముక్తివధూటివీటినిన్. ౧౩౫

ఉ. పక్కికి మోక్షమున్ దనుజ♦వానరనాథులకుఁ బ్రభుత్వము
లక్కున నీవి నీదగుకు ♦ లక్ష్యము లందురు, తేర కిచ్చితే?
మెక్కటిపోరఁ బ్రాణముఁ♦నిలుపఁ గడంగరె? యేమిలేని యీ
బక్కగుబాగుఁబోతునకు♦భద్రముఁ గూర్పఁగాదె సౌఖ్యముల్. ౧౩౬

ఉ. తమ్ములు బిడ్డలున్ సఖులు ♦ దానవవైరిగు రాముఁ డన్నఁ గో
పమ్మున రజ్జులాడి దశ♦వక్త్రుఁడు నాటఁగ మేను నిన్ను నీ
యమ్ములు విశ్వతోముఖము♦లై మతి విశ్వమయుండ వంచుఁ జి
త్తమ్మునఁ జూచె నంత్యదశ♦ధన్యత నట్టిది నా కొసంగుమీ. ౧౩౭

సీ. వసుధఁగల్గినమేలి♦నన్నెపుత్తడిబొమ్మ, దానగుణాకల్ప♦ధరణిజాత
రత్నగర్భాగర్భ♦రాజితసురమణి, రామనీలకుచిత♦హేమభూష
దనుజారిరామశ♦తఘ్నికి జానకి, నతపంక్తిప్రత్యూష♦వచనసీత
నాథవక్షస్థలీ♦నవ్యయోజనగంధ, భక్తసంఘాతంబు ♦ పట్టుఁగొమ్మ
తే. దైత్యకులవల్లికాకోటి♦దళనకమల, జనకధరణీతలేశ్వర♦సవనఫలము
మైథిలీదేవి మోక్షసం♦పదలదీవి, నాకు సాక్షాత్కరించుత♦నాథుఁగూడి. ౧౩౮

సీ. వాసవమణినీల♦భాసురగాత్రుండు, చారువీరాసన♦సంస్థితుండు
వామజానుస్థిత♦వామకరాబ్జుండు, జ్ఞానముద్రాంకాప♦సవ్యకరుఁడు
మణిమయకోటీర♦మండితశీర్షుండు, శ్రీవత్సకౌస్తుభ♦చిహ్నితుండు
రాణిమై జానకి ♦ రాణింప డాపల, శత్రుఘ్నికేజాతి♦హస్త యగుచు
తే. వెలసి, తమ్ములుఁబావని ♦ కొలనఁ గొల్వ, లోకములనేలు నతజన♦శ్రీకరుండు
రమ్యగుణకీర్తి పట్టాభి♦రామమూర్తి, పాయక వసించు నామనః♦పద్మపీఠి. ౧౩౯

ఉ. అన్న యటంచు నమ్మి పర♦మాపదఁ బాపితి తమ్ముఁగుఱ్ఱ న
నన్న పోకాలువంటి, వతి♦వంచును నత్వరతుండ వంచు లో
నున్నకఠోరగర్భవిపి♦నోర్విని ద్రోసితి వంచనన్ సతిం,
గన్నసుతాళి పీథులను♦గాథలఁ జెప్ప వినంగ సైచి తే
మున్నదొ యింక నాదుగతి ♦ యుల్లమున న్నిను నమ్మియుండుటన్. ౧౪౦

ఉ. క్రోఁతిగఁ బుట్టియైన నినుఁ♦గొల్వక పోయితి; గ్రద్దనౌచు నం
ప్రీతిని బ్రాణ మియ్యఁగను♦మేకొనసైతిని; భూజమూషికం

బై తగుసాయముం జలుప♦నైతిని; బోయత నౌచు సాపడన్
జాతిఫలంబు లీయ; నెటు♦సార్థకమౌనొ మదీయజన్మమున్. ౧౪౧

చం. అడవిని రాయినైన, గహ♦నాంతరమందలి గ్రద్దనైనఁ, గా
అడవిని దుష్టకాకమయి ♦ యాఁడిపెట్ట, నయోధ్య వీథిలో
మిడికెడుకుక్క నైనఁ, దమి♦మీఱఁగ దండక వృక్షమైన, దం
డడి నిల జన్మమెత్తినఁగ♦దా భవదాస్య విలోకనాప్తిచేన్. ౧౪౨

సీ. దొరకునే నాబోఁటి♦విరసమానసునకుఁ, దావకీనపదాబ్జ♦సేవనంబు
వెలయునే నావంటి♦విషసమేధునకును, దావకభక్తిసు♦ధారసంబు
చలుపునే నాయట్టి♦జాత్యైకమానియుఁ, ద్విజజన్మవేళ న♦భ్యర్చనంబుఁ
గలుగునే ననుఁబోలు♦ఘనతమోంధునకును, దావకీనముఖేందు♦దర్శనంబు

తే. ఏది గతి నాకు రక్షకుం♦డెవ్వఁ డయ్య, నీ వనాదృతిచేసిన ♦ నీరజాక్ష!
యన్యమేదియుఁ గోర నౌ♦నట్లుగాని, చాలు నీపాదభక్తి నొ♦సంగి తేని. ౧౪౩

మ. అవతారంబులు లేవె యవ్వి ఖలసం♦హారంబునుం జేయవే
యవి నీనామసదా౽వ్యయాఖ్యగుచి నే♦లా పొందవం చాత్మలోఁ
దవులం జింతిన సేసిచేసి కలత♦త్త్వంబెల్ల నేఁ గంటి రా
ఘవ! దివ్యామృతలబ్ధజన్మ మొనరం♦గా లేమినిం గాదొకో. ౧౪౪

సీ. క్షోణీసురాత్మజా♦సుప్రదామోదక, యని యన్న భవభయం ♦ బణఁగిపోవు
నీ నబ్బసుఖము ని♦ర్నిద్రతఁజేసెద, వనిన నిత్యశ్రీల ♦ నమరు సుఖము
ధీరామలగుణవి♦హారా యటన్నను, బాపసంఘవిభంగ♦పటిమ బ్రాఁతె
యమితనయాన్వితా♦శ్రమనర్థనా యన్న, నిత్యవిభూతిని ♦ నెగడఁగల్గు

తే. శరణు శరణంటి రామ! నీ♦బిరుదములను, మాఘకాఖ్యార్ణ సంఖ్యాక♦ధామసంస్థ
వర్ణములఁ ద్రోసి చదివిన♦నిర్ణయ మగు, నట్టిమొనర్చిననన్ను నీ♦యపయశంబు ౧౪౫

సీ. అవతారములు లేవె ♦ యాబాలగోపాల, మును ముక్తిఁ జేర్పంగఁ♦గనవు గాక
మంత్రిము లక్ష్మిహి లేవె ♦ మననీయమహనీయ, తారకఖ్యాతికిఁ ♦ దగవుగాక
సత్యవాదులు లేరె ♦ సాతత్య్వవైయాత్య, రామవాక్యాభిఖ్య ♦ రాదుగాక
కరుణాపరు ల్లేరె ♦ శరణన్న సురలెన్న, వైరిసోదరుఁ బ్రోవ♦లేరుగాక

తే. వ్రతులుధరలేరె యేకభా♦ర్యావ్రతస్థు, లెచటఁ గనరారుగాక ని ♦ న్నెన్నఁదరమె
భక్తరక్షణనిస్తంద్ర♦పార్థివేంద్ర! రమ్యగుణసాంద్రపట్టాభి♦రామచంద్ర! ౧౪౬

సీ. బాజాటిజనములు♦నీజాఱ గోఁజాడ, బేజాఱుపడినట్టి♦వితముతోడ
తహశీలుదారుల♦తహతహపాటులఁ, గలఁతచెందినబుద్ధి♦యలఁతతోడ
గ్రామైకరాత్రంబు♦గా దివసైకభు, క్తంబుగాఁ బదుప్రయా♦సంబుతోడ
క్షయము కారణముగ ♦ స్వర్ద్వారపర్యంత, గమనాగమనభవ♦శ్రమముతోడఁ

తే. బలుకఁ గడఁగితి నీమాతృ♦పరిణయంబుఁ
జెడుగునుడుగుల నుడిపి నా♦నుడులఁ గృతిని
గడఁగనంగను జేయుమా ♦ కరుణమీఱ
రక్షితామరలోకేంద్ర♦రామచంద్ర! ౧౪౭

సీ. పట్టునిగోడుగులు♦పవలింటిమబ్బులు, కరదీపికలు తటి♦ద్గణము లిరులఁ
గైవారములు మేటి♦ఘంటాపథంబులు, పటకుటీరంబులు ♦ పాదపములు
పాకశాలలు వృక్ష♦వారమూలంబులు, పచ్చడిమెతుకులే ♦ పాయసములు
తోటితలారులు♦స్తోవతోడులు నెడ,తీయనిచర్ప మా♦దిగలరచ్చ

తే. గాఁగ నోరంతప్రొద్దదో♦కారణముగఁ, బొట్టకొఱకునుదిరుగు నా♦బోఁటు లేడ?
నిన్నుఁ గావ్యముఖంబున♦నెన్ను టేడఁ, దావకీనకృపాదృష్టి♦దవుల కున్న? ౧౪౮

సీ. సత్త్వభక్తిక్షీర♦సంక్లిన్నమై నిర, తామలశ్రద్ధాసు♦హాల్య మగుచు
నమరుకౌసల్యాహృ♦దాలవాలంబున, విష్ణుపదధ్యాన♦బీజ మొసఁగ
నా జిదోహదకారుఁ♦డను వేలరక్తి సు,ధాభిషేకంబున♦ననువుపఱుప
నంకురమై గాధి♦జావితమై యొచ్చి, మృదులసీతాలతా♦వృతము నగుచు

తే. నలువమునుకొంటిపట్టుఁగో♦మ్మలకుఁ బ్రాఁకి,కమలజాతాంశకిర్పర♦కాయమాన
మొరసియవ్యయఫలదమై♦యొప్పురామ,కల్పమిదుఁగాక నామనః♦కాంక్షితములు.

ఉ. ఆసురశిక్ష భూమితన♦యాగ్నిప్రవేశము కాకరక్షణం
బాసరమాధవాభయము♦నంబుధిబంధన మాంజనేయసే
వాసుకృతంబు పుష్పకని♦వాసము కార్ముకభంజనంబు మే
ధాసుభగత్వ మోక్షదక♦థల్ దిగధీశవిధిస్మరేశు లా
వాసపటాళి వ్రాసి యతి♦భక్తి భజించెడి రాముఁ గొల్చెదన్. ౧౫౦

చం. క్షితిపయిఁ బుత్రభిక్ష శచి♦కిం, బతిభిక్ష సురప్రవంతికా
సతికిని, జీవభిక్ష దివ♦సప్రభుసూతికి, గౌతమర్షికిన్
హితగతిఁ బత్నిభిక్షఁ, ద్రిది♦వేశుల కస్థలితాన్నభిక్ష, నా
యతమతి నిచ్చు వేల్పు పర♦మాత్ముఁడు నా కిడు మోక్షభిక్షమున్. ౧౫౧

తే. రామచంద్ర! సుతుండు మున్♦రాగమునను
బాడ నీజన్మకథనంబు ♦ నాఁడు వినితి
రామచంద్రసుతుం డను♦రాగమునను
బలుకునీమాతృకథ,మది ♦ యలర వినుము. ౧౫౨

కథాప్రారంభము.

కం. శుకుని న్వర్జితకట్యం, శుకునిన్ ముఖకాంతిహసిత♦శోణమరీచ్యం
శుకుని న్వ్యాసమునీశశి, శుకునిం గని యనిమొఁ బార్థ♦సూనునిసుతుఁడున్. ౧

చం. అడిగెడువారి కేమి యన♦యంబును జెప్పెడివారు గల్గఁ దా
రుడుగక ప్రశ్న సేయ నగు ♦ నూఁకొను టంతియ కాదె? వేసటన్
బడలక చెప్పఁగా వలదె ♦ వారని ప్రేమ; ధనైకకాంక్షచే
నడిగెడియాచకుండు దెలి♦యంగ సమర్థుఁడె దాతృకష్టముల్? ౨

కం. అట్టుల కావున నిన్నా, ళ్ళట్టిట్టును గదలనీక ♦ యడుగఁగ మీరుం
బట్టుగఁ బ్రేమం జెప్పుటఁ, బుట్టెను మఱిమఱియు నడుగ ♦ బుద్ధియు నాకున్. ౩

చం. హరి జనియించి తా దశర♦థావనినాథతనూజుఁడై తనుం
బోఁగొను నంచు రావణుఁడు ♦ పూర్వమె విన్కియుఁ గల్గి కంసుడై
ఖరి మహితాంతరాయములఁ ♦ గల్పన సేయక యున్నె? చెప్పుమా
ధరణిపుజన్మకర్మచరి♦తల్ హరి యాతనియందుఁ బుట్టుటల్. ౪

కం నాచెవులు హరికథ ల్విన, వాఁచినయవి యానతీవె♦వాచవు లొలుకన్
వాచంయమివర్యా! నీ, వాచరితము రవికులోద్భ♦వాచరితంబున్. ౫

ఆ. అనుచుఁ దన్ను వేఁడు♦నభిమన్యుసుతుఁ జూచి, చిలుకజోగి కరుణ♦చిలుకఁ బలికె
నీదుప్రశ్న చూడ♦నిఖిలోత్తరం బయ్యె, రాకుమార! యుత్త♦రాకుమార! ౬

కం. చిత్రము దశరథుసచ్చా, రిత్రము వినుమా యనేక♦రీతి న్వినుతున్
గాత్రము గగ్గురుపొడువఁ బ, విత్రము భవపంకహృతిప♦విత్రం బగుటన్. ౭

కం. సాధువిరోధులు జనధన, మేధాబలముల నదెంత ♦ మీఱుచు నున్నన్
సాధింపలేరు సుజనుల, సాధువుల న్మాధవుండు♦సంరక్షించున్. ౮

ఉ. అందని మ్రానిపండు కడు♦హ్రస్వునకున్, భృశనీచలోభి కిం
పొందు యశంబు, మందునకు♦నుత్తమసాహితి, పాపజాతికిన్
డెందమునందు బల్దయ, క♦డిందిపనుల్ నిఱుపేద, కెట్లటం
చుందురు వైర్యసాధ్యను న♦యోధ్యను లోకులు శత్రుకోటికిన్. ౯

తే. నేల గలయంతవట్టును ♦ నేలఁ గలిగి
కోఁచలై నృపు లరగట్టఁ ♦ గోసలపురి

భూజనములకు నైలింప♦భూజ మనఁగ
రమణ విహరించు రఘుధరా♦రమణుఁ డధిప. ౧౦

వ. నిరఘుం డైన యారఘు భూకాంతుఁడు సర్వతంత్రస్వతంత్రు లగు మంత్రులును, బరమవసుక్షీ రౌతువులగు రౌతులును నుచితానుచితవివేకులగు ప్రాడ్వివాకులును, నాగామికశుభాశుభవిజ్ఞు లగు దైవజ్ఞులును, సకలకళాధారు లగు ధీరులును, నిజప్రతాపహసితసూరు లగు శూరులును, వినయరసామంతు లగు సామంతులును గొల్వఁ బేరోలగంబున నున్న యెడ దౌవారికుం డరుదెంచి. ౧౧

కం. ఊరు విదర్భాపుర మఁట, వారు పురోహితులఁట జన♦వరుఁ డనుపంగం
గూరిమిని వచ్చినారఁట, వారికి మీదర్శనంబు♦వలెనఁట దేవా. ౧౨

కం. దేవర! వచ్చితిఁ దెలుప ని,దే వరమతి యొప్ప నిలిపి ♦ దేహలికడ నే
దౌవారికి సెల వెయ్యది, దౌవారికునకును ముదల♦దయసేయుఁ డనన్. ౧౩

వ. తరణికులాభరణం బాదరణంబున వారల రాని మ్మనుటయు వారలు చనుదెంచి యాశీర్వచనపూర్వకంబుగ ౧౪

స్వాగతము. తారసిల్లి యఘ♦దారనభంబుల్, గారవించునడి ♦ గ్రావముల స్నీ
చారుకీర్తి; సుఖ♦సంపద యే? యం, చారయంగ నృపు♦స్వాగత మిట్టుల్. ౧౫

వ. రఘుమహారాజును వారల నుచితసత్కారవిధుల మన్నించి యర్హాసనాసీనులం జేయఁబనిచి తదాగమననిదానం బడుగుటయు వారలు ౧౬

కం. భోజుఁడు యాచకనిర్జర, భూజుఁడు మాదాంధవైరి♦పుష్కరజాతాం
భోజుఁడు జననుతసద్గుణ, భోజుఁడు మీసేమ మడుగఁ ♦ బంపె న్మమ్మున్. ౧౭

వ. అతండు తనయనుజాత యగు నిందుమతి స్వయంవరమహోత్సవంబునకు ౧౮

కం. శ్రీమంతులు సౌందర్యర, మావంతులు విక్రమమహి♦మామంతులు స
న్మావంతులు కులగుణసుష, మావంతులు రండు శౌర్య♦మావంతులరేన్. ౧౯

వ. అని యందఱునృపాలురకుం దెలియఁ బఱచి మమ్ము మీకడ కీకమ్మనిచ్చి పుచ్చిన వచ్చితి మనుటయుఁ దమకమ్ము గ్రమ్మ నక్కమ్మఁ గరమ్మునఁ గరమ్మనికరమ్మగు కనికరమ్మునఁ గొని కని తదాహ్వానమ్మునకు మనమ్మున సమ్మతించి వారలఁ బోవంబంచి తనయంచున రమాకుమారు మాకుమారుఁ గుమారు మాఱుపఱచు వేషవయఃసౌబలవిశేషంబుల మీఱుచు ౨౦

కం. తన యాకారము దోఁపఁగఁ, దనయాకారంబుతోడ♦త నయాకృతి శ్రీ
తనయాకృతివిలసిల్లెడు, ఘను నజునిం జూచి పలికె♦ గారవ మారన్. ౨౧

ఉ. వీరలవాక్యముల్ విని తె♦వీరుల కియ్యది యాత్మపౌరుషో
దారవిహారభంగి నరు♦దారఁ బొగడ్తకు నెక్కు వేళ; దో

స్సారముపేర్మి నీవు నవ♦సారసలోచనఁ గొంచురమ్ము పు
త్రా! రహీమిఖానిబల ము♦దాత్తయశంబు జగం బెఱుంగఁగన్, ౨౨

ఉ. సారముదంబుపేర్మి నవ♦శారమనోజ్ఞ గ్రహింప విప్రతీ
సారము మీఱఁ దారు భుజ♦సారమున న్నృపవర్యకోట్లహం
కారముతోడు మన్మథవి♦కారముఁ గూడఁగ దుష్ట మాక్రియా
కారము లుగ్గడించి ప్రతి♦కారము సేయఁగఁ జూతు రాత్మజా. ౨౩

ఉ. ఘోరచమూసమూహములు♦ఘోటులవారణవారణంబు లే
పార నపారమైన భట♦వర్గ మనర్గళరీతిఁ గ్రాలఁగాఁ
జేరి విదర్భరాజపురిఁ♦జెన్నుగఁ గన్నియఁ గొంచు నిర్భర
శ్రీ రహిమీఖ రమ్ము జయ♦శీలుఁడవై తనయా! రయమ్మునన్. ౨౪

కం. విను తనయా! వినుతనయా, వనిత నయము మీఱఁ దెమ్మి♦భద్రం బనుచున్
ననయముగా దీవించుచుఁ,బనివిను మని పనిచెఁ దోడు♦పడ సైన్యంబుల్. ౨౫

వ. ఇట్లు పంచిన నజుండును ౨౬

అజమహారాజిందుమతీస్వయంవరమునకుం బోవుట.

కం.ఇందుమతి లేని సౌఖ్యము,పొం దొకపొందే తలంపఁ♦బూరుషమణికిన్
ఇందు మతి లేని సౌఖ్యము,పొందొకపొందే తలంపఁ♦బూరుషమణికిన్ ౨౭

వ. అని సముత్సాహంబున ౨౮

మ. చని కాంచెన్ వసుధేశనందనుఁడు భా♦స్వచ్చారువీచీశిఖా
యనశీతాంచితవాతదోలితసుదో♦లాబ్జాబ్జదోలాంతదో
లవలీలాప్రవిఘూర్ణమానవరరా♦లాస్యన్మిళిందాంగనా
కనదక్షీణజనేక్షణక్షణదదీ♦ప్త్యాశర్మదన్ నర్మదన్. ౨౯

ఉ. నర్మదఁ గాంచి తే యనుఁగు♦నర్మద! నిర్మదలోక పాళికిన్
శర్మద, దృష్టిమాత్రకువి♦చారజనాఘవిదారణక్రియా
ధర్మద, స్నానలోలజన♦తాశమనేష్వపహాసిప్రహాదినీ
వర్మద, శీతవాతతట ♦ వర్తిసునర్తనజాతఘుర్మదన్. ౩౦

వ. అని చెలికానికిం జూపుచు డాయం బోయి ౩౧

కం.నీవారము గ్రసియించుచు, నీవారిని గొనినవాని♦నిర్జరయువతుల్
నీవార మనుచు నుందురు, నీవారము గావు మమ్ము♦నిండారుదయన్. ౩౨

శా. ఆమందాకినిసంగమంబు మదిలో♦నాసించునే? యెంచునే
శ్యామాంగ న్యమునాప్రవంతిని? సర♦స్వత్యాపగం దేవకు

న్గామంబొప్ప రహఃప్రవర్తనల నా♦నందించునే యబ్ధియున్ ?
నీమందానిల మింత సోఁకుతటి మే♦నిం బూర్వభాగీరథీ! ౩౩

కం. తనమనుమరాలి వగు నిన్
దనమనము విరాళిఁ దూలఁ ♦ దహతహఁ గను నీ
తనుమహిమయొ యటుగాక య
తనుమహిమయొ రేవ! నిజము ♦ దలఁప జలధియున్. ౩౪

అజునిసేనపై వనగజంబు గవియుట.

వ. అని యజ్జవాలుపడగదొరయొజ్జ బొజ్జ బుజ్జగించు నజ్జలధిపతికజ్జలవతి వినుతించుచు ముజ్జగంబులకర్మరజ్జువులు నజ్జనజ్జగ నుజ్జగింపంజాలు నజ్జలంబుల సజ్జకంపు సజ్జన నజ్జనపతి పరిషజ్జనంబులతో మజ్జనాదికంబు లొనర్చి యాయజ్జన నాపజ్జ నొక సజ్జహజ్జలంబుల సెజ్జ నున్న నట్టియెడ నట్టియగుట్టు మట్టుపడ నెట్టన మిన్నుముట్టి నదిట్టరూపంబునఁ గుట్టారంబులు పదఘట్టనంబుల నట్టిట్టు బిట్టుకొట్టుకొనియాడ దట్టించిన రట్టునఁ జెట్టులెల్ల నొక్కపెట్ట మొదలుముట్టఁ బట్టుచెడి నేలమట్టంబుగ వ్రాలఁ, గావలంబునకుఁ దానలంబైనయొక మదావిలమదావళంబు హేరాళం బుగ రొదాళంబంతరాళంబు వగుల సరాళంబుగఁ గవిసి పాళెంబు వేళాకోళం బుగా విచ్చలవిడిఁ బెచ్చు పెరిఁగి పొచ్చెంబులేక హెచ్చిన నచ్చపుమచ్చరంబున సేనఁజొచ్చి క్రిచ్చఱవచ్చి కచ్చునఁ బైవచ్చిన రెచ్చారులు పిచ్చలింపఁ గ్రుచ్చి యు గాటంబుగ వాటంబుగ నాటిన కూటంబులఁ గట్టుటఁ గొట్టుచుఘోటంబుల కూటంబులఁ గూటంబులతోడఁ గరహాటంబులఁబోలె నిరాఘాటంబుగఁ బీఁకి సపా టంబుగఁ బాటనంబుసేసియు నఖండ కాండోద్దండ వేదండ ప్రకాండదండంబుల తుండంబుల శుండాదండంబునఁ బ్రచండింబుగఁ బట్టి చండరవపిచండిలదిఙ్మండలంబు ఖండఖండంబులుగ నేలఁ జమరుచుఁ జూపఱు సంచలింప సంచరింపఁ బంచబంగా ళమైనపంచమంగళంబులును బచ్చముపాడైన నిగిడారుగుడారులును గలిగి వాఁడి దఱిఁగి వాడఁబాఱిన సేనం జూచి ౩౫

కం. తామరకొలనిం దెఱంగునఁ, బామరజనములను గజము ♦ పటుగతిఁ గలఁచెన్
ఏమఱఁ దగునే సేనల, కీమఱుకువఁ బాపవలదె ♦ హితమతి నగుచున్. ౩౬

కం. ఏనిక మదసహితం బగు, నేని కడిమిఁ గలనఁ దక్క ♦ నితరతలములన్
తేనికినిఁ జంపరా దన, నే నిఁక సైన్యమును దంతి ♦ యేపడఁగించున్. ౩౭

వ. అని ౩౮

కం. వాలెము నాతఁడు వైచిన, వాలెముకలఁ దూఱి నేల ♦ వ్రాలుచు జముప్రోల్
పాళెముఁగొనెఁ గర; నరపతి, పాళెము సంతోషమునను ♦ బరివర్తింపన్. ౩౯

వ. ఇట్లు జడిపింప బెడిదంబుగ నడిదంబున నడిచిన గజంబు పుడమిం బడుటయు నక్క
డిందిమగంధు డెందంబునం గుందుచు ౮౦

కం. వెఱగొన నడిగము వైచిన, మొఱయిడుచుం జచ్చె గజము ♦ మఱికం బఱఁగాఁ
బిఱుసు చెడి పిడుగు తాఁకున, నొఱగిలఁ బడినట్టి గట్టొ♦కో యని తోఁపన్. ౮౧

ఉ. కారణమేది వారణని♦కారణకారణ మైనయీయసం
స్కారభవాఘమిట్టులు ని♦కారవిధంబున వచ్చెఁ గా; ప్రతీ
కారము సేయు టెట్లు? నుడి♦కారము చే నఘమాఱునే? నిజా
గారముఁ జొచ్చు టెట్లు? ననుఁ ♦ గన్నఘనుం గను టెట్లు పాపినై? ౮౨

మ. అనుచుం గూఱెనపంత వందురుచు ను♦న్నంతం గడున్ వింతయై
వనకుంభీంద్రతనూవినిర్గతమహా♦భాస్వత్ప్రభాజాలముల్
ఘనమై దిక్కులఁ బిక్కటిల్లె, జనసం♦ఘం బొప్ప నిశ్చేష్టమై
కనరాఁగ న్నడుమంత్రమందు నొకయా♦కారంబు తోరంబుగన్. ౮౩

కం. భగ్గున వెలుంగు దోఁచిన, ధిగ్గని చూపఱకు మనము ♦ దిటచెడఁ గాంతిన్
దిగ్గన మ్రాఁగన్ను వడ, న్నిగ్గునఁ దరతరము చూడ ♦ నిపుణత నందున్. ౮౪

సీ. నగుమోముగలవాఁడు ♦ నగధామహిమధామ,వరధామమైయొప్పు♦వపువువాఁడు
తళుకుఁజూపులవాఁడు♦తతహీరమణిహార,పదహారికంధరా♦పదమువాఁడు
సొగియురూపమువాఁడు ♦ సురరాజరవిరాజ,దీప్తిరాజితమైన♦తేజువాఁడు
హైమచాపమువాఁడు♦హారిహేతిరుచిభూతిఁ, బరిభూతియొనరించు♦వాలువాఁడు
తే. ఇంబుమీఱినమణికిరీ♦టంబువాఁడు
కంబుజిగిబిగినవ్యకం♦ఠంబువాఁడు
డంబువెలసినవిపులవ♦క్షంబువాఁడు
చూడఁజూడంగఁ దోఁచె నా♦చూపఱులకు. ౮౫

వ. ఇట్లొక దివ్యపురుషుండు దోఁచి యజునిం జూచి ౮౬

కం. ఏను బ్రియంవదుఁ డనియెడి, గానకళానిపుణుఁడైన ♦ గంధర్వుండం
గాన కెద మీఁదుమిక్కిలి, మునీంద్రు మతంగుఁ జెనక ♦ మానసనికిమకన్. ౮౭

కం. ఆయన చుఱచుఱ నను నో,రా యనుచును జూచి మదిని ♦ రాఁజఁగఁ గోపం
బోయన మత్తుఁడవై యిటు, సేయుట నేనుం గురూపుఁ ♦ జేకొను మనియెన్. ౮౮

ఉ. తిట్టిన బిట్టుకోపమునఁ ♦ దెల్వి వహించి స్మయాంధకారముం
దొట్టినయట్టికన్నులకుఁ ♦ దోరపుబీతు వెలుంగుఁ జూపె నా
కట్టిఁడి సేఁత నిట్టు లొడి♦గట్టితిఁ జెట్ట నటంచు నన్ను లోఁ
బట్టుగఁ దిట్టుకొంచు ముని♦వర్యునిపాదయుగంబు వట్టుచున్. ౮౯

కం. కొడుకులు దోడిఁబడి చేసిన, దుడుకులకుం దండ్రు లిట్లు ♦ దుటుకునఁ జంపం
గడఁగుట కటకట కాదే, కడగంటను నెనరు చిలుకఁ ♦ గనుమా! తండ్రీ. ౫౦

తే. ఆచరించితి నీకు మ♦హాపరాధ
మైన దయఁజూడుమా నన్ను ♦ మౌనివర్య!
తండ్రి తనవక్షమును గాలఁ ♦ దన్ను శిశువు
ముద్దులాడునో నేలపై ♦ మోఁది చనునో? ౫౧

కం. దరమున వేఁడఁగ నిటు లా, దరమునఁ గని యనిమెఁ గొన్ని ♦ తెరముల మీఁదం
దరము సనరానియజుఁ డీ, దరిఁ దఱియ న్వచ్చు నట్టి ♦ తఱి నీవు వెసన్. ౫౨

కం. అరవాయి గొనక నీ వా, తరవాయిని దాఁచుమా! బె♦దర వాయిని నిన్
దరవారిఁ ద్రుంచు నాతఁడు, సరివాయును నంత ఘోర♦శాపం బనుటన్. ౫౩

వ. నిన్న యోధ్యాధీశ్వరుం డగు రఘువుతనూజు నజుంగా నెఱుఁగుదు, నాదు చిన్న విన్నపం బొండు కలదు వినుతు వినుము ౫౪

కం. ఉపకారికి నుపకార, మ్మ చపలమతిం జేయవలయు ♦ శక్తుఁడు గాఁడే
నుపకృతినిఁ దగదు మఱవఁగ, శ్వపచుఁడుగద మేలుమఱచు♦జడమతి యధిపా.

ఉ. రక్తిమెయి న్వచించెద ధ♦రాధవనందన! విన్ము నాయథా
శక్తి, భవత్కృతంబునకు ♦ సాటిగ నే నొనరింప నేర, నా
సక్తిని నస్త్రరాజ మిది ♦ సంగరరంగమునన్ జయంబు సు
వ్యక్తముగా నొసంగునది ♦ యాదృతి నిచ్చెద వే గ్రహింపుమీ. ౫౬

కం. సమ్మోహన మనఁబడు నిది, సుమ్మీ మోహనసంబు సేయు ♦ సూడులతుటుముల్
గ్రమ్మిన నాహవమునఁ; గై, కొమ్మా కొమ్మను గొనంగఁ ♦ గొమ రగు నీకున్.

వ. అని సమ్మోహనాస్త్రంబుఁ బ్రయోగోపసంహారక్రమంబులతోడ సకీలకసమంత్రకంబుగ నొసంగి చనుటయు ౫౮

కం. అటు విక్రమంబు వెలుఁగం, బటుతరసంరంభ మొనర ♦ మార్తాండకులుం
డట వడిఁ జనిచని కనె నా, దటఁ గ్రథకైశికపురంబు ♦ దర్పోజ్జ్వలుఁడై. ౫౯

కం. దుర్భరశాత్రవభీప్రద, నిర్భరలక్ష్మీనివాస♦నిస్తులితమణీ
గర్భామణికుండలసం, దర్భరుచిం జెలఁగు నావి♦దర్భం జొచ్చెన్. ౬౦

వ. అప్పు డప్పురంబున ౬౧

ఇందుమతీస్వయంవరమహోత్సవము.

సీ. ఘోటకవరనిరా♦ఘాటకర్కశఖుర, స్ఫోటితపాంసులా♦స్తోకరజము
సారసామజసువి♦స్తారసాగరముదా, సారసారస్యవి♦శాలపథము

స్యందన వేగసు♦స్పందితభూస్థలీ, స్రంసితతారకా♦సంచయంబు
భటకదంబకసము♦ద్భటకహాకహామహా, ర్భటబధిరితదిశా♦భద్రగజము

తే. లోకనేహాసమాగతా♦స్తోకలోక, లోకసురభీకృతానిలా♦టీకనంబు
మారుధాటీకనల్లక్ష్య♦మహిమఁజూపెఁ, బరమహర్షదమై స్వయం♦వరమహంబు

కం. ఇందుమతి స్వయంవరమునఁ, బొందుమతి నూల్కొఁగియున్న♦భూపుల డాక
న్నందును స్పందనమును మది, యందు నిరాశతయుఁ గలిగె ♦ నజునిం జూడన్ ౬౩

సీ. ఏయూరు వీని దీ♦యెడ కేల యేతెంచె, నంచుఁ బలికె నొక్క♦యవనిధవుఁడు
ఈక్రందునను నిల్వ ♦ నెవ్వరివశము నేఁ, జనియెద ననె నొక్క♦జనవిభుండు
నాదుసీమాటి కీ♦నాతి సాటియె చూడ, వచ్చితిఁ గాకంచుఁ ♦ బలికె నొకఁడు
నాదేశ మామంత్రి♦యాదేశమున నున్న, దేగఁగావలె నంచు ♦ సాగె నొకఁడు

తే. భోజుఁ డీమూల నాబోఁటి♦రాజమణికిఁ, జూపెననికింక వేంచేసె♦భూపుఁ డొక్కఁ
డజునిఁజూచినమాత్రభూ♦భుజులలోన, నిందుమతిఁబొందునడియాస♦డిందుపడుట.

సీ. ఓరమీసంబు నో♦య్యారంబు మీఱంగ, నులివెట్టి నులివెట్టి ♦ నులిచె నొకఁడు
కలుగనియావలిం♦తలఁ దెచ్చికొంచును, వక్షంబు విఱిచె భూ♦పతి యొకండు
సరిగచేలలు మణి♦సరిగలు మెఱయించి, తనభాగ్యమును జూపె ♦ ధవి యొకండు
వంకరుమాలు ప♦ల్వొంకంబుగాఁ జుట్టి, చుంగులు దిద్దె రా♦చూలి యొకఁడు

ఆ. వాతర ట్టటంద్రు ♦ పలికినఁ జెలిఁగొని, వారఁబట్టి శత్రు♦బలపయోధి
వీఁడ చూడ నేఁడ ♦ వీడు చేరుదు నంచు, బిరుదు లాడు నొక్క♦బిరుదులాఁడు.

వ. ఇట్లు హాటకమయంబులై వాటంబు లగు తెఱనోటి మొకంబులపీఁటలనీటు మెఱయఁ బోటుమగ లగునృపాలురకోటులు బిరుదుమాటల గాటంబుగా వాలుమగంటిమిఁ జాటుచుఁ బలుపోకలఁ బోవుచున్న సమయంబునఁ దొయ్యలుల గుసగుసలు, కొండికల నసనసలు, నధికారి విసవిసలు, జవ్వనుల పకపకలు, గోచెలుల వికవికలు, భూపతుల చకచకలు, నర్తకుల తైతకలు, దుర్బలుల తికమికలు, దివ్వెటుల మకమకలు, క్రొన్నగల నిగనిగలు, కస్తూరి భుగభుగలు, మగరాల ధగధగలు, భారకుల సొటసొటలు, కృశులమెదఁ దటతటలు, తప్పెటల పటపటలు, పెందుడుము పెటపెటలు, తామసుల మటమటలు, సందడిని గిటకిటలు, తాలుముల గిటగిటలు, శకటముల దడదడలు, తలయార్ల గడబడలు, తరవార్ల తళతళలు, నందియల ఝుళఝుళలు, వాసనల ఘుమఘుమలు, మద్దియల ధిముధిములు, ఢామికల ఢమఢమలు, జ్వాలతల ఠమఠమలు, డిండిమము ధణధణలు, ఘంటికల ఘణఘణలు, ఝల్లరుల ఝణఝణలు, తాళముల ఖణఖణలు, రోదోంతరాళంబు నిండుటయు భోజుండు తగినపరివారంబు నయ్యైప్రదేశంబుల నిలువఁబనిచి కలకలంబు వారింపఁ జేసె నయ్యవసరంబున. ౬౬

సీ. భూకాంతహృదయాత్మ♦భూకాంతముఁ గరంచు, నిం బైనశశికాంత♦బింబ మనఁగ
రాజరాజులమనో♦రాజి రాఁజఁగఁ జేయు, నోజరాజిలు నూరు♦తేజ మనఁగ
శారక భూపకు♦మారకమానస,దారణస్మరతర♦వారి యనఁగ
నతనుగ్రహావిష్ట♦సుతనురాట్సుతులకు, మారుస్వస్థావేశ♦మంత్ర మనఁగఁ
తే. జూపఱుల కనిమిషసిద్ధి ♦ చూఱవెట్టి, ధ్యాతలు ప్రకామమున నుబ్బ♦నప్సరోయు
తేందిరాసుందరి యనంగ♦మందగతుల,నిందుమతివచ్చెఁ బ్రియసఖీ♦బృందయుక్తి. ౧౮

సీ. శింజనీరావంబు♦చెలువార సుకుమార, తను సుకోదండచ♦లనము మీఱఁ
గువవిశిఖాపాత♦జవము రస్యంబుగా, వలమానపైఠ పై♦ధ్వజము గాఁగ
విలసితపరివార♦ములహాళాహాళియేపు, నంభోజపతితోడు ♦ జృంభ మొనరఁ
గరకంకణంబులు ♦ ఘలుఘల్లుమనఁగను, శ్రవణావతంసక♦రవణరవము
తే. దశదిశాక్రాంతముగ మోహ♦తమము నిండ, మానవాధిపమానవి♦లూనపరత
మీఱ శృంగారరసములు♦వెల్లిగొలుపు, మదన మోహినియైతోఁచె♦క్ష్మాపతులకు ౧౯

వ. ఇట్లు చనుదెంచి యా యన్నులమిన్న చెన్నుమీఱఁ దనయన్నకుఁ దిన్నగ మ్రొక్కి యొద్దనున్న నాకన్నియకు నచ్చోవ్రమూఁగిన రాజలోకంబున ధరాపతుల వేర్వేఱ నిరూపించి వచింప భోజుండు సునంద యనుచెలికత్తెను నియోగించిన నచ్చెలియు నెచ్చెలియున్నశిబికపజ్జ నడతెంచుచు నాయాభూపతులం జూపుచు ని ట్లనియె.

—➛ ఇందుమతికి సునంద రాజనందనుల నిరూపించి చెప్పుట. ⬿—

ఉ. సంగరరంగసంగతప♦శంకటవైరితురంగతుంగసా
రంగశతాంగముఖ్యచతు♦రంగబలంబులఁ జూపుఁదూపులన్
భంగము నొందఁజేసి నయ♦నప్రనిషంగియశంబుఁ గన్నకా
ళింగుఁ గనుంగొనంగదె ల♦లింగమనీయమృగేంద్రమధ్యమా. ౨౦

ఉ. మానిని! వీనిశౌర్య మస♦మానము చూ విసుమాన మౌ!క
య్యానను మాఱుకొన్న గజ♦యాన! యనంత మహాపదాస్పదా
నాన దొలంగి వేడఁ గని♦నన్ సదసంతమహాపదాస్పదుఁడా
గానివిభుండు; వీని సరి ♦ గాన జగాన జగానయంబునన్. ౨౧

వ. అనినఁ బరిహాసగర్భితదరహాసకలిత యగునవ్వనితం గని ౨౨

చం. అతివ! పరాఙ్ముఖంబున స♦హాయులతోడుతి ముచ్చటించుచున్
మితిరహితానురక్తి నును♦మీసము దువ్వుచు మాటిమాటికిన్
జతనముమీఱ నిన్నుఁ గను♦సన్నలఁ జూచుచు నున్నవాఁడు సు
వ్రతరతు వీనిఁ జూచితివె ♦ భావభవాభునిఁ జోళభూవిభున్. ౨౩

చం. మదకలగామినీ! యితని ♦ మార్తుర మారుతురంగసంఘముల్
మదకలకంఠరావమున ♦ మానుషభాషణముల్ మహాటవీ
పదమున నాత్మజాతికిని ♦ బాఠముఁ జెప్పుచుఁ బాలుచక్రి౯
పదములు దోఁప బాష్పములఁ ♦ బట్టుగ తెప్పల నప్పళించెదు౯. ౨౪

వ. అని యాయమయనవధానం బనంగీకారంబుగఁ గొని యావలఁ జని ౨౫

చం. కవలులు కేలఁబూని తమ♦కమ్మి పానమ్మునఁ గ్రమ్మ నీదెసం
గవియు విలోకనంబులను ♦ గ్రమ్మఱుపంగ వలంతిగాక తాఁ
దివురుచుఁ గేలు మాసి ♦ వెనుదీయుచుఁ జూచుచు విచ్చుగొడరా
జవరుఁ గనంగదే విక చ♦సారసపత్రవిశాలలోచనా! ౨౬

ఉ. ఓయమ! పాయసంబె యని ♦ యొయ్యన బాలకుఁ డేడ్వ నంబలిం
బోయుచ మంచు నిచ్చి పిద♦పం బులకండముఁ గోర దానిలోఁ
ద్రోయును సైంధవంబు; మఱి ♦ కోదన మారక చేయ నేతికై
వేయును వేఁడినీరముల ♦ వీనివిరోధినృపాలుకాంతయు౯. ౨౭

వ. అని యగ్రాపై దలియనాదరాలోకనం బుపలక్షించి చని ౨౮

చం. నిరుపమదివ్యవాసరమ♦ణీమణిసన్నుకుటీతలంబుపై
నిరవధిరూపభాసరమ♦ణీ! రమణీయశయద్వయంబు సా
దరముగ నిల్పి దిద్దుచును ♦ దత్పరత న్నినుఁ దేలఁజూచు భూ
వరుఁ గనవమ్మ వైరినర♦పా విపాలునిఁ జేదిపాలుని౯. ౨౯

వ. ఈతనిశత్రువులచరిత్రంబు చిత్రంబు ౩౦

కం. రణమున నీ శరణం బనఁ ♦ క్షణమునఁ దమకాన భద్ర♦గరిమ వహింతుర్
రణమున నీశరణం బన, క్షణమునఁ దమకాన భద్ర♦గరిమ వహింతుర్. ౩౧

వ. అనిన వారెఱు విఱుచుటయు. ౩౨

చం. నవలవలీదళాంకురము♦నం దనగోపలగీఱ లోలి నొ
ప్పు వనజలోచనుండు ఫణి♦పత్రవిభంగము చేసి నీపయిం
దవులఁగ దృష్టినిల్పి ముగు♦దా! ఇడికిం జరగెం సురాష్ట్రభూ
పువలను చూడవమ్మ పరి♦పూర్ణకువాలయబాంధవాననా! ౩౩

సీ. కోటబోర్తలుపుల ♦ నూటిబ్రద్దలుగొట్టి, గొల్లలగర్వంబుఁ ♦ గొల్లవెట్టి
చేటికావితతుల♦సిగ్గులు చెడఁదిట్టి, నందనవనవాటి♦పొందు మెట్టి
మేటివధూటికా♦కోటిఁ బైపడి పట్టి, ఘోటఘోటీదంతి♦కోటిఁ గట్టి
యంబరయానముల్ ♦ డంబుమీఱఁగ మెట్టి, సురనాథువీటిని ♦ జుట్టుముట్టి

తే. వీనిధాటికి నెదిరిన♦వీరవైరి,కూటములు మాటిమాటికి ♦ దీటుమీఱి
స్వర్గమును జూఱఁగొందు ర♦నర్గళముగ,వీనివీడంచుఁ దలఁతురో♦వెఱ్ఱు లగుచు.

వ. అనిన నుస్సు రనుకాంతం గని ౮౫

చం. పలువలువ న్రదాగ్రములఁ ♦ బల్మఱునొక్కుచుఁ గేల లీలగా
నలిన మమర్చి దాని జతి♦నంబునఁ ద్రిప్పుచు సత్యసక్థిపైఁ
దలఁగక వామహస్తమునఁ ♦ దాలము వైచుచు నిన్నుఁ జూచుచుం
గులికెడువీనిఁ గంటె యళి♦కుంతల! కుంతలదేశకాంతునిన్. ౮౬

వ. అనిన మందగమనా యేమివిప్రలాపించెద వనుడు ౮౭

ఉ. మానవలోకపాలు రస♦మానయశస్వులు సద్వయస్కులున్
దానజనావనావనవి♦ధానపరాక్రమసంవిధాను ల
జ్ఞానన! లాటభోటకర♦హాటవరాటవిరాటభూపతుల్
వానిని వాని వాని మఱి ♦ వానిని వానిని గంటె మానినీ! ౮౮

వ. అని యిట్లు క్రమక్రమంబున నందఱఁ జూపుచుఁ దన్ముఖనయనవికారభ్రూచలనాధరవిధంబుల నింగితం బెఱింగి చనిచని సునంద యానందకందళితాంతరంగయై యజునిం జూపి. ౮౯

శా. భూమిం బూజ్యత నొందఁ గోరి యజుఁడే ♦ పుట్టెం దదాభిఖ్యచే
నీమాడ్కిం; జతురాననత్వమును లో♦కేశత్వమున్ దివ్యమా
హైమాంగంబుఁ బ్రజాపతిత్వమును స♦త్యాసక్తియున్ స్వీకృతి
శ్రీమాహాత్మ్యము రాజసంబును సతీ ♦ చేకూరునే కానిచోన్ ౯౦

మ. ప్రకటస్ఫూర్తినిమూర్తిగొన్న సుమనా♦రాచుండు కంజాక్షి! యీ
యకలంకస్ఫుటనీరజాంబకుఁడు భా♦మా! కాదనం గల్గునే
యొకటన్ సద్ద్విజవల్లభత్వమును బ్ర♦ద్యుమ్నప్రభావంబు నీ
సుకుమారాప్తి మనోహరాకృతియు నె♦చ్చో లోకజిద్భావమున్. ౯౧

సీ. నందనవనమున ♦ మందారముల మోక, చలివెల్గుముత్యాల♦సరులజోక
శారదాకాంతకు ♦ జాబిల్లినును రేక, ముత్తోవ్రిదిమ్మరిఁ ♦ బుండరీక
మలకలికంపుని ♦ తలమీఁదిమినువాఁక, శారదాగమమున ♦ సరసరాక
కామునిజయధాటి♦కావ్యంబునకుఁ డీక, మహిఁ జలిమలను హి♦మానివీఁక

తే యాఁక గనరాక నతిరేక♦మైనజోక, డాక నతిలోకమగుదాఁక ♦ వీఁక నిలక
ప్రాకటంబగునితనిసు♦శ్లోక మితఁడు, నీకరుణకును బాత్రుఁ డౌ♦నే కదమ్మ. ౯౨

తే. మేనికొమరునఁ బోలు నా♦మేనుకొమరు
నంబకంబులు మరుప్రథ♦మాంబకములు

నేల రా రేరు సరిదూఁగ ♦ నేలరాదె
భోజసహజాత ! జితనవాం♦భోజవదను. ౯౩

వ. అని యావలఁ జనుదాననే యనవుడు. ౯౪

ఇందుమతి యజుని వరించుట.

కం. విని సఖిఁ జూఱచుఱఁజూచుచు, మనమునఁ దమియూర నిందు♦మతి యతికాంక్షం
గనులారఁ గనుఁగొనియెను, నినవంశాభరణు రాజ♦హీరాభరణున్. ౯౫

కం. శ్రీకువలాప్తవదనుఁ గనఁ, గోకనదవిశాలనయన♦కుముదము లలరెన్
వీఁక చెడి పరనృపాలక, లోకనసత్కోకనదము♦లు ముకుళించెన్. ౯౬

కం హీరాసుతునిం బోలెడి, యారాసుతునిం గనంగ ♦ ననిమిషనయనన్
సారాంగన యని తలఁతురు, సూరెలఁ గనుఁగొనుచున్న ♦ సూరుల్ పౌరుల్.

చం. ఇరుగడఁ జేరి చామరల ♦ హెగ్గడిగత్తెలు వీచుచుండియుం
గరివరగామినీకుచయు♦గంబులఁ గుంకుమపత్రభంగముల్
కరఁగి ప్రభిన్నచోళబిల♦కాపథవర్తన నిర్గమించె నాం
తరకరుణారసంబు జత♦నంబునఁ దా వెలిఁబొంగెనో యనన్. ౯౮

కం. ఇందుమతి క్షితిని నిక్కపు, టిందుశిలాప్రతిమయేమొ ♦ యిటులోటఁ గదా
పొందుగఁ గరఁగెడిని దనూ,స్యందిజలమిషమున రాజ♦చంద్రునిఁ జూడన్. ౯౯

కం. హరిణీలోచన యనుగత,తరుణీమణి యగుచు మత్త♦దంతివిధమునన్
వరణీయతరణికులమణి,ధరణీభరణోపకంఠ♦ధరణీసరణిన్. ౧౦౦

వ. ఇట్లు లోకసుందరవదన ముకుందకరారవింద గ్రహణానందంబునఁ బాలసంద్రంబు వెడలి నడతెంచు బృందారకబృందవంద్యమా నేందిరాసుందరి చందంబునఁ జతురంతయానంబు వెలువడి మందమందయానంబున సూడిగంబులు దక్కంగలవాఁడిమగలనూడిగంబులకుం బిలుచు తెఱఁగున మొరయఁ, గ్రొక్కారు మెఱుంగు తెఱంగునఁ దుఱంగలించు నొడలిడాలు నృపాలురకనులచాలు డీలుపడ నిరులఁ గప్ప, నంబరంబుడంబున విడంబించునడుమంతరంబు సురాకర ధరాధరత్రపాకర పయోధర భారంబున జవజవలాడఁ, జూపఱులచూపు నెలమేపరులకు మేపొసంగు రంగుచెంగలించుచీరచెఱంగు బంగారుసింగారంబు పొంగారుచునవకంపుటంగంబు సోఁకున సాలిత్రాలులీలఁదూలాడ, రాకాశశాంక కళంకాంకురాశంక సంకల్పింపం జాలు తిలకంబలికంబునఁ బుండరీక నిష్యందమకరందబిందుసందోహగ్రసనదోహలతుందిల మత్తహింసోళంబు చందంబుననందంబుమీఱు మరుచికటారిబటారంబుఁ దుటారించు బటారంపుమిటారింపుగల మిటారికోపుఁజూపులు తూపులుపోలె

భూపుల యేపులు రూపులు మాప, మవ్వంపుఁ బెంపుసొంపున నింపగు మొగంబు జిలిబి
లివంపున నెయ్యంబు దలంపక కికురించెనని తలంచి తపించుసంచున జంపాడు జిలిబి
లిజల్లి యెల్లవారి యుల్లంబులఁ బల్లవింపఁ జేయ ముంగై మురారిరంగైన తాల
ముంగై మురారులు బరాబరులు వచించు పోలికరవళింప, నీలవేణికా జీవన రాజీవంబుల
పై మిట్టిపడు రాజీవంబుల తీవి నా నీలవేణీ వేణికా భార ఖచిత కుసుమ విసరంబులపై
మగతాల సూసకంబుల డాలు జాలువాఱ, వర్షాగమావసానంబున నింకం బాఱునే
ఱులఁ బరిదృశ్యమానంబు లగు పులినతలంబులపై నందందలంఘించు జలవిహంగ
మంబులయంగున నితంబబింబంబులపై జడకుచ్చులు కుప్పిగంతు లిడ నిజవివాహం
బుద్ఘోషించువడువున నందెలు ఘులుఘుల్లు రనఁ జనుదెంచి కరారవిందంబునఁ జెలు
వొందు దామం బుద్దామహర్షంబున నతనికంఠలగ్నంబుఁ జేసి వరించుటయు. ౧౦౧

కం. నింగియు నేలయు నిండఁగ, మంగళవాద్యంబులెల్ల ♦ మఱిమఱి మ్రోసెన్
బొంగెడు జలనిధి యనఁ, బొంగఁగఁ దనలోన మిగుల ♦ భోజనృపతియున్. ౧౦౨

కం. మనసారసనయన యనయు నైఁ, మనసార వరించి మించె ♦ మాఱుటమరు నం
గనలార వధూవరులం, గనులారఁ గనుం డటంచుఁ ♦ గాంతలు దమలోన్. ౧౦౩

వ. హర్షోత్కర్షంబున వెలయు వేల్పులు పూలవానఁ గురియించి రంత. ౧౦౪

తే. అజునిఁ జూచిన వెనుక న ♦ య్యమరసతుల
కాత్మపతులను గనఁగ బ ♦ య్యంక లోద వె
రాజుఁ జూచినకంటను ♦ రమణుఁ జూడ
మొట్ట మఱియయ్యె నానుడి ♦ దిట్ట పడఁగ. ౧౦౫

కం. తన కేడ్పు యొక్కకన్నును, ఘనఁ జెగుపరునకుఁగ నొక్క ♦ కన్నైగ నన్
జననాథులు తమపరిభవము నజునిపై పిబ్బడించు ♦ పొక్కొంసఁగంగన్. ౧౦౬

కం. ఇచ్చోఁ గచ్చకుఁ జొచ్చిన, వచ్చను భోజుండు తోడు ♦ బావకుఁ గానన్
గ్రచ్చఱఁ బురికి న్న చ్చిక, విచ్చే సెడిచోటఁ దాఁక ♦ వెర నగు ననుచున్. ౧౦౭

చం. కుటిలమనస్కులై నృపతి ♦ కుంజరు లొక్కట నొక్కమాలగాఁ
జటులపరూథినీపటలి ♦ సంగతి భంగ మ దంతరంగమున్
బెటలఁగ వేఁప నిల్చిరి ద ♦ విష్ఠపనాంతర సంప్రతిష్ఠులై;
స్ఫుటము భవిష్యదర్థముల ♦ సూచనలున్ మునుమున్న కల్గెడిన్. ౧౦౮

కం. ఆవాలుమగం డచ్చో, వైవాహికవిధులు జరగఁ ♦ బదపడి పురికిం
దా వెడలెఁ బడఁతిఁ గూడుచు, బావయుఁ దనకచ్చుహరణ ♦ వారముఁ గొనుచున్.

అజుఁడు శత్రుసేనలఁ బాఱఁ దోలుట.

ఉ. అంగనఁ గూడి భూరిచతు♦రంగబలంబులతో నయోధ్యకున్
రంగుగఁ బోవఁ జేవ యడ♦రంగ శతాంగతురంగతుంగసా
రంగపదాతిసంగ మొల♦యంగఁ గలంబకదంబహస్తులై
పొంగి కళింగవంగనృప♦పుంగవు లాత్మబలానుషంగులై. ౧౧౦

కం. తాఁకినఁ దోఁకం ద్రొక్కిన, వే కినుకను రేఁగు త్రాఁచు♦విధమున నజుఁడున్
వీఁకను బలువీఁకున వెఱ, తాఁకునను వితాకు గొనఁగఁ♦దలఁచుఁగ వైచెన్. ౧౧౧

కం. అమ్ములఁ గాయమ్ములు గా, యమ్ములుగా వీరభటచ♦యమ్ములు వెసనా
యమ్ములు విఱిగిన నాతి, ధ్యమ్ములు గొన యమునియాల♦యమ్మున కరిగెన్.

క. ఇనవంశ్యుఁడు రణమండలి, నినమండలమెల్లఁ గప్ప ♦ నేయ శరము లా
యినమండలమున గండ్షియు, ఘనమయి యంతంతకమరెఁ ♦ గనఁజోద్యంబై.

సీ. అరిచమూబహుసమూ♦హధవాసువాయువుల్, గ్రోలు నా జిహ్మగ♦జాలకంబు
మదనాగములు వేగ♦మహిఁ బటూపంచలు, గా నాశుగంబులు ♦ కదిసిపఱచు
నభియాతివిభువాజి♦సభయాతిరేకమై, కనఁ గండలు పగల్చు ♦ ఖగచయంబు
నుతగంధపరిపంథి ♦ ధృతికందమూలముల్, పెకలించు విశిఖాళి ♦ భీకరముగ

తే. నారసంబులు నీరసం♦బాగ సంబ
రమునఁ దాముగఁ బైవచ్చు ♦ క్రమము దోఁచెఁ
గాండసంధానసంప్రయో♦గక్రమంబు
లేర్పడకయుండ వైచునా♦నేర్పుమహిమ. ౧౧౪

మ. తతసారంబుప్రవాలముంగను ధను♦ర్దండంబు, జ్యావల్లి స
న్నుతతంత్రీవిధమై, పృషత్కములు చెన్నొంగాంచఁ గోణంబులై,
ధుతమౌర్వీనినదంబు ప్రక్వణనమై♦దోఁపంగ భూపాలుఁ డా
శ్రుతి యానారదువీణతోఁ గలుపఁజూ♦చున్ మౌని యొడ్డన్ దివిన్. ౧౧౫

మ. కను లాబాలిక మోమున న్నిలిపి ప♦ల్కన్ సాగె భూమీశుఁడున్
గొనముల్ బాణముఁ గూర్చు టేసెడు తెఱం♦గుల్ గానఁగా రావుగా
దొనలు న్వ్రాల్తియుఁ గావు తత్థగములే♦తున్నాడఁ బ్రాణాప్తిమైఁ
జనుదేనోపు నటంచు నెంచెను ద్విష♦త్సైన్యంబు దైన్యంబునన్. ౧౧౬

చం. తలఁచినయంతమాత్రమునఁ ♦ దద్దయు నామొగమౌను, ముల్కులఁ
జ్వలదసమాస్త్రము ల్విపుల♦సారములున్ మఱి సోర్ధమంబులుం
గల వాఁ డా వీనివింటికినిఁ ♦ గన్ను లటంచుఁ దలంచె లేమయుం
గల వాఁ డా వీనివింటికినిఁ ♦ గన్ను లటంచుఁ దలంచె వైరియున్. ౧౧౭

కం. క్రందనము వీడి భటులు లా,క్రందనమును జేయసాగ ♦ క్ష్మాభృత్తులు సం
క్రందనవిక్రముఁ డాఁకిరి, క్రందుగ నహహాహహాకావి♦రావము వెలయన్. ౧౧౮
కం. మూఁతలు వడఁ గన్నులు జీ,మూతమునుపై నిట్టఁముగ ♦ ముసరెడి బలుజీ
మూతములనఁగను బౌరుష, మూఁతలుగాఁ గొనుచుఁ గురుసి ♦ దుగ్రశరంబుల్.
కం వారించుచు వానిని దెగ, సారించుచు శరచయముఁ ప్ర♦సారించుచువే
కారించుచుఁ బరనృపతులఁ బూరించుచు సంకు దెసలు ♦ పూరటిలంగన్. ౧౨౦
కం. తలపకునైరిని వ్రేయును, దల పడ ధారిణిని; నేయుఁ ♦ దలఁపఁడు కొం
దలపకు నంబేదల; బా,ధలుపకువారికిని వగచు ♦ దయదైవాఱన్. ౧౨౧

తే. గుణముఁ గూర్చిన సురులును♦గుణముఁ గూర్చె
నకుమఁగై పూనఁ గై పూని♦సకుమునందు
సరముఁ బూనినఁ దారును ♦ సరముఁ బూని
విభుఁడు వైచినవానినే ♦ వ్రేసి రఘుకు. ౧౨౨

కం. దిటచెడక వైరిఖగములఁ, బటుశరములఁ ద్రుంచివైచి ♦ ప్రబలుం డనిలం
పట యేల తేరకనుచును, దటుకున సమ్మోహనంబుఁ ♦ దగి సంధించెన్. ౧౨౩
కం. తెగ నిండఁ దీసి వైచినఁ, బగతురు మానంబుతోడఁ ♦ బ్రజ్ఞయుఁ దూలం
దెగఁగోసి చేల వైచినఁ, దగుచొప్పవిధానఁ బడిరి♦ధాత్రీస్థలిపై. ౧౨౪
వ. ఇట్లు సైన్యంబు నొంది కొంతవడికిఁ దెలిసి యరిసైన్యంబు పలాయమానప్రము
ఖంబగుటయు నజుండు ౧౨౫
కం. తనసీమఁ జేరఁ జనియెఁ గ,దనసీమను గెల్చుగొనుచుఁ ♦ దడయక నొడివెం
దనసేమ మరయుతండ్రికిఁ, దనసామజవధము మొదలు ♦ తక్కు-చరితముల్ ౧౨౬
వ. పదంపడి యజుంకు పితృదత్తంబై నరాజ్యభారంబు వహించి యిందుమతీద్వితీయుం
డై ద్వితీయపురుషార్థంబునార్థంబు సేయుచు నతులగతులఁ గాలోచితంబుగాఁ బ్రౌ
ఢులు పుచ్చుచుండ నిందుమతియునాపన్నసత్త్వయైదశరథుండనుకుమారుంగనియె
నతండును దినదినప్రవర్ధమానుండై యేకాదశవర్షంబునం దుపనీతుండై యౌవన
పదంబునం బదంబిడుచు నుండె నంత నొక్కనాఁ డజుం డిందుమతిం గూడి యా
రామసీమ నిచ్ఛావిహారంబు సలిపి శ్రమం బపనయింప. ౧౨౭
కం. సారప్రసేవకల్పిత, సారసకహ్లారరక్త ♦ సంధ్యకగంధో
దారాస్తరణంబునఁ బా,టీరతుషారితలతాకు♦టీరము బయలన్. ౧౨౮
కం. చదరంగ మాడె నవలా, చదు రంగము పొంగఁ జేయ ♦ సరసోక్తులఁ దోఁ
పదు రంగమున నడుప నొ,జఁ దురంగము నంటు బంటు♦జరపెడిచోటన్. ౧౨౯
కం. బోటీ! తొలిమూఁడకుగుల, గోట ఘటించితి నటన్న ♦ గోఁచల కగునా
కేటికిఁగోట యటంచును, గోట బిగిం జెఱుచు మంత్రి♦గుఱ్ఱంబులతోన్. ౧౩౦

కం. అష్టాపదమయ మగునా, యష్టాపదమందుఁ జొచ్చి♦నవి చొరక చతు
షష్టిగృహంబుల వాజియు, ధృష్టముగాఁ గ్రుమ్మరు నవి♦సృష్టగృహంబై. ౧౩౦

చం. సురదరుకీర్తిశోభితుఁడు ♦ సుందరపల్లవకోమలాంగుళీ
వరనఖరాంకురారుణిత♦వారణదంతకృతాంగనాగృహీ
తరుచిరవారణంబుఁ గని ♦ తన్విరో! జేగుఱుఁగాయ నా దటం
చరయఁగలేక మోహపడి ♦ యూఁడి ముదంబున నాడుచుండఁగన్. ౧౩౨

కం. తెఱగంటి తెఱవ లిచ్చిన, తెఱకొనుమందారమాల♦తెఱున మహతిం
గొఱలఁగ వేగము వఱలఁగఁ, దెఱగన్నులతపసి మింటి♦తెరువునఁ బోవన్. ౧౩౩

కం. పవిపాలిక సుమమాలిక, జనరాలికుచాద్రిసీమ ♦ జనమునఁ బడియెన్
సవ్రు రాఱఁగ మితిదీఱఁగ,ను విరాలిఁ గనంగ తేఁ డ♦నూనప్రేమన్. ౧౩౪

** ప్రహరణకలితావృత్తము. **

పరిమళదళినీ ♦ భ్రమరచయమనో,హరసురసుమనః♦ప్రహరణకలితన్
దరుణిని ధరణీ♦తలగతఁ గనియెన్, ధరణిపుఁ డిలపైఁ ♦ దటుకునఁ బడియెన్. ౧౩౫

వ. ఇట్లు మూర్ఛిల్లి కొంతవడికి లేచి కాలధర్మంబునొందిన నిజసహధర్మచారిణిం గని పట్టరానిశోకంబున. ౧౩౬

** ఇందుమతీ మృతికై యజుఁడు పలవించుట **

ఉ. తీయనిమాన మేల సుద♦తీ? యని, తీయనివిల్లుమత్తదం
తీ! యని, నన్ను నేల వలఁ♦తీ! యని, సొంపులునింపుజాజిబం
తీ! యని, సద్గుణాళివస♦తీ! యని, సుందరతావిభూతిదాం
తీ! యని, నన్నుఁ జూడు సుమ♦తీ! యని, హా యని పల్లటిల్లుచున్. ౧౩౭

ఉ. హా! రమణీయనిష్కుటవి♦హారమునాసను వచ్చి నేను నీ
హారమయూఖవక్త్రియు న♦హా రసుమాంకులమై రహింప నీ
హారము గర్వశం బగుప్ర♦హారమునన్ సతి నిచ్చె మిత్తి కా
హారముగాఁ గ్రియాసముఖి♦హారముగాఁ బలవింప నే నిటన్. ౧౩౮

చం. అల విరు లంట బాణము, ల♦నంగుఁడు జో దట, పాంథకోటులం
బొలియఁగఁ జేయు నంట, మదిఁ ♦ బుట్టుఁ దలంచిన నంట, యీమతం
బిలపయి మోహహేతు వని ♦ యిచ్చఁ దలంచితి నాస్తికుండనై
చెలి! నినుఁ గూడి దాని కిటు ♦ చేసెనొ మారుఁడు నేఁడు శాస్తిగన్. ౧౩౯

తే. నాస్తికుల నెల్ల నిటుపట్టి♦శాస్తి సేయు, విదితశక్తియుఁ గలిగిన ♦ వేల్పు లందు
దైవభక్తియుజనములఁ♦దలఁగఁగలదె, కాన మారుండె దైవంబు♦గాఁ దలంతు.

చం. మరుశరవార మంచు నను♦మాత్రము గౌరవ మించి మారసం
గరసమయంబునం దలఁపఁ♦గానక పైపడి రూపు మాపుటన్
సరసిజగంధి! మృత్యు వయి ♦ చాలె వధింపఁగ; రిత్తవోవునే
వరరణశూరశస్త్ర మను♦వాక్కుల; విషోద్భవముల్ ప్రసూనముల్. ౧౪౧

మ. భసలీనీలశిరోజపాశ! కమల♦వ్యాహార మాతమ్మిక
ట్లసికి న్యాయము గానఁ దత్కలితశ♦య్యాసౌఖ్యమున్ సౌఖ్యమే?
యిసుమంతేఁ దరుణీ సహాయతయు లే♦దే మర్మవిధ్వంసియౌ
నసిధారావ్రతచర్యఁ గంజభవుఁ డే♦లా చూపె సంసారికిన్. ౧౪౨

ఉ. ఏటికిఁ బూజ్యరాజ్యము లిఁ ♦ కేటికి వారణవాజిరాజి యిం
కేటికి సుందరీమణు లిఁ ♦ కేటికిఁ జందనపుష్పహారముల్
ఏటికి మంజులోపవన ♦ మేటికి నిస్తులభోగతృష్ణ యిం
కేటికి జీవితం బిల న♦దృష్టవిహీనుఁడ నైననాకునన్. ౧౪౩

వ. అని పలవించుచున్న సమయంబున నారదుం డాకాశంబున నుండి యవతరించి
తత్ప్రకారం బెఱింగించి దుఃఖోపశమనవాక్యంబులు వచించుటయు నతండు నిజ
దారమరణకారణభూతుండు నమ్మునిపురుహూతుండకా నెఱింగి యతనిం గూర్చి
రోషంబున ని ట్లనియె. ౧౪౪

* అజుఁడు నారదునిఁ దూలనాడుట. *

తే. పేరు మాత్రంబె ధర నిరా♦బారి వనుచు, హారినిస్తులగంధసం♦భారకుసుమ
హారములఁ గామినీజన♦మారకుఁ డగు, మారుఁడా నీవు దలపోయ♦నారదుండ.

చం. పలపల తెల్లవాఱ ముకు♦బంటిజలంబులలో మునుంగుటో
మలయక ముక్కుఁ బట్టుకొని ♦ ప్రాఁగను గాఁ బెదవు ల్గదల్చుటో
వలకయి మాలఁద్రిప్పుటో ధ్రు♦వంబుగఁ గానల నుండుటో హరీ!
చెలువలఁ జంపు టేఘనత ♦ చెప్పవె మౌనికి మౌనిసత్తమా ౧౪౬

తే. పూజఁ గాంచరొ ఋషులు వ♦పువ్వులఁ బువులఁ
బరఁగఁ దాల్వరొ మౌనికే♦సరులు సరులఁ
దలఁగఁ ద్రోయరొ యిల గిరి♦దరులఁ దరులఁ
జాపఁ దలఁతురె సుగుణవ♦సతుల సతుల? ౧౪౭

శా. లేరో మౌనులు మీఱరో సురనదీ♦లీలావిహారక్రియం
గారో హారసమర్పితాంగులుగ నా♦కౌకోంగనాపాళిచే
నీరో యాశ్రితకోటి కయ్యువియు మౌ♦నీ! నిర్దయస్వాంతులై
యేరీ నీవలెఁ గామినీవధము నెం♦దేఁ జేయువాచంయముల్. ౧౪౮

కం. వాచంయములను మేటివ, తోఁచెన్ యముఁడవయి సతిని ♦ ద్రుంచుట సరమే
నీ చేపాశముగా; ననుఁ, దాఁచుమయా దండమునను ♦ దలవగులంగన్. ౧౪౯

కం. బాఁపనయ్యవు గావునఁ ♦ బాపనయ్యో, సతిఁబతిని నింకనైన నా ♦ హితముగోరి
కోమలినిఁగూడ నన్వేగ ♦ కూర్పవయ్య, పరమదయమీఱుకడఁకనో ♦ బ్రహ్మకొడుక.

శా. స్నానంబో, జపమో, తపంబొ, మఱి సం ♦ ధ్యావందనంబో, కడున్
మానంబో, నిజదేవతార్చనమొ, స ♦ మ్యగ్విష్ణుపూజాదులో
ధ్యానంబో, హితసత్యభాషణమొ, స్వా ♦ ధ్యాయంబొ హా! చెల్లఁబో
స్త్రీనిర్వాపణమేమహామహుఁడు శా ♦ స్త్రీయంబుఁ జేసె న్మునీ. ౧౫౧

కం. పుట్టితివి ధాతకడుపున, నెట్టితివి విరోధితతుల ♦ నిట్టలముగఁ జే
పట్టితి హరిభక్తిని నొడి, గట్టితి వెట్లో సతీజి ♦ ఘాంస న్నీవున్. ౧౫౨

తే. తతరవవ్యాప్తి దెసల వి ♦ దితముగాఁగఁ, గలితవీణాప్రసంగతిఁ ♦ గానఁబడుట
నారదాభిఖ్యఁ గనుటవి ♦ హారకేళిఁ బ్రాఁశిశిరణక్రియాయుక్తిఁ ♦ బగఁగితొ కద. ౧౫౩

కం. అని శోకావేశంబున, మునిపుత్త్రునిఁ దూలనాడె ♦ మోమోడక యో
ఘనవిషయబద్ధచిత్తుల, కును దాఁకుండదప్పు దెలిసి ♦ కొనుమతి యున్నే. ౧౫౪

కం. తనదూఱుచు మఱిమఱిధా, తను దూఱుచు హానికిదియుఁ ♦ దగునా యనుచున్
దను దూఱుచు నిలఁ బగిపశ, తను గూరుచుఁ బల్లటిల్లు ♦ ధరణీశునితోన్. ౧౫౫

— నారదుఁ డజునకు దుఃఖోపశమనంబు సేయుట. —

మ. తగునయ్యా! నినుబోఁటిధీరుఁ డిటు మి ♦ థ్యారూపకంబైనయీ
తగులంజే దృఢమంచు దుఃఖవివశ ♦ స్వాంతుఁడై కుందఁగా
మిగులన్ స్వాప్నికదుగ్ధపానమగుఁ జు ♦ మ్మీ దీనికై యింతగన్
వగనం బుణ్యమొ పూరుషార్థమొ యదిన్ ♦ భావజ్ఞ భావింపుమా. ౧౫౬

కం. సంతానాంతముగాదే, కాంతాసంగమము? పిదపఁ ♦ గామించుట దు
ష్కాంతవ దురంతచింతా, క్రాంతస్వాంతులకుఁ దగును ♦ గాదితరులకున్. ౧౫౭

చం. కలుగరొ భూమిపై సతులు ♦ కాంతులు? కాంతవకేళిఁ గూడరో?
పొలియరొ? బూదిలోఁ గలసి ♦ పోవరొ భూపతు? లెందఱేనిభో
గులు వ్యసనంబుపట్ల ధృతి ♦ గూడరొ? కూడరొ యోగచర్య? నీ
వలె నిటు తీవ్రదుఃఖముల ♦ పాలయి దూఱరు గాక యన్యులన్. ౧౫౮

ఉ. అంతమునొందనట్టిది ప ♦ దార్థమొకండు పిపీలికాది ధా
త్రంతచరాచరంబుల ధ ♦ రాధిప గల్గునె? పుట్ట గిట్టుటల్
వింతలె? దేహ మెందుఁ బ్రభ ♦ వించెనొ యచ్చటికేగకుండునే?
యింతదలంప వేని వృథ ♦ యేకద తావకశాస్త్రపాండితుల్. ౧౫౯

చం. ప్రకటభుజాబలాఢ్య సము♦దక్రమసత్యపరాక్రమప్రభా
శకలకళాధురీణగుణ♦సాహసవిన్ననవద్వయాంతకీ
పకలితరాజ్యయుక్తులుఁ భ♦వత్పితలెల్లరుఁ బోయి రింక నీ
వొకఁడవె నిత్యజీవి వయి♦యొప్పెడు భంగులు దోఁచె నీ యెడన్. ౧౬౦

కం. ఏలవె భూముల నెల్లను, దోలవె యరివరుల సతుల♦తో భోగాబ్ధిన్
దేలవె బేలవె ధృతిగోనఁ, జాలవె నీ వింక నయిన♦సంతుష్టిమెయిన్. ౧౬౧

కం. ఈనాతికి వగచెద వో, నేనాఁటికి నైన వలదె♦యేగఁగ మఱి మే
లేనాఁటికో సంసారికి, నేనాఁటికో తెఱుపాటు ♦ లేర్పడఁజెపుమా. ౧౬౨

కం. కావున దుఃఖవివర్జిత, పావనమేధా విశుద్ధ♦పథవర్తనమున్
భావన సేయుము ధృతి సం, భావన సేయుము తొలంగు ♦ భవదుఃఖంబుల్. ౧౬౩

కం. తనయుని దుఃఖము నిరతము, జననీదుఃఖంబు నొక్క♦సమ, యాఁర్నెలా
జనకునిదుఃఖము, సంస్థిత,వనితావ్యథ వేఱుభార్య♦వచ్చినఁ దీఱున్. ౧౬౪

కం. ధృతి దఱుఁగఁగ దుఃఖావిల, మతిచేఁ బలవించుచున్న♦ మానుషపశువున్
మతిమంతులు గని నగరే, సతికేడ్చెదు నీదు బ్రదుకు♦ శాశ్వత మొకో. ౧౬౫

ఉ. కానలతాంగిఁ గూర్చి తప♦కానలతాంతశరార్తి నింతగో
గానలయంబు నొందకుము♦కానల నీవు సమాధినిష్ఠ యో
గానలదగ్ధుఁడై విధుక♦గానలదృగ్విధు లొందనట్టిభో
గానలలిం జరింపుము జ♦గానలభించును శాశ్వతప్రథల్. ౧౬౬

·ఇందుమతి మృతికిఁ గారణముఁ జెప్పుట.·

నారదుఁ డిందుమతి మృతికిఁ గారణముఁ జెప్పుట.

ఉ. అంతియ గాక వే తొక ర♦హస్యముఁ జెప్పెద విన్ము దేవతా
కాంతయ కాని ప్రాకృతపుఁ♦గన్నియ కా దిది, భూమిఁ బుట్టె హే
త్వంతర మొప్ప, నీకు నిటు ♦ లాలయి కాలము దీఱఁ దీఱె, నా
వంతయుఁ జింతనొందఁ దగ♦వా? మగవాఁడవు కావ? యిస్సిరో! ౧౬౭

వ. ఇక్కాంతానికారణకారణంబు విను మని యినునినుమనుమనితో మునిమన్నిఁ
డిట్లనియె ౧౬౮

కం. తృణబిందుం డనురుసి యొకఁ, డణుమాత్రం బైనఁ జలన♦మందనిమతి దా
రుణతపము సలుప హరిహయుఁ, డణఁగని వెఱ దానిఁ జెఱుచు♦నాలోచనకై.

వ. హారిణి యనునచ్చరమచ్చెకంటిం జేరి ౧౭౦

కం. వనజదళనేత్ర! నీతోఁ, బనియొక్కటి కలిగి యిటకు ♦ వచ్చితి నమృతా
శనహితముగ నేఁ జెప్పెదు, పని వినియెదో వెతగ నన్నుఁ♦బనివిను మనెదో. ౧౭౧

కం. తృణబిందుఁడు శుష్కం బగు, తృణబృందము లట్ల జగము♦లెల్లఁ దపోగ్నిన్
క్షణమునఁ గాల్చెడు నీమా, రణకర్మము నాఁపి జగము ♦ రక్షింపఁ గదే. ౧౬౨

వ. అని పంచుటయు వల్లె యని

ఉ. దండిగ శింజినీరవము ♦ తామరసాంబకము ల్మనోజ్ఞకో
దండవిలాసముం జెలఁగఁ ♦ దాల్చి యనాహతవారవాణముల్
మండలభ్రమంబుల స♦మావృతసత్కలకంఠకాళియై
యుండగ మొప్ప నేగె ముని♦ధూర్జటిపైఁ జనుమన్మథుం డనన్. ౧౬౪

కం. తృణబిందుమునిపరిసరా, వని నటనకళావినోద♦పరతం బరఁగన్
జనతాంభటిం; గన్నులు, ముని విచ్చి సరోషహృదయు♦ముస నిట్లనియెన్. ౧౬౫

కం. కంపలఁ ద్రొక్కన్నవఁ దిరిగెదు, విండలకిడ మిటుకులాఁడి ♦ మేలిమి గా కో
యాండజగమనా! తపసుల, వంకను నీగుంజగములు♦దగునే చలుపన్. ౧౬౬

ఆ. అమరతావిభూతి♦నెంగాము లెంచక, యాటవెలఁది! విస్మ♦యస్మయమున
యముల ఘనతపోని♦యములను జెనకుదే? భూమిమీఁద మర్త్య♦భామ వగుము.

వ. అని శపించుటయు. ౧౬౭

కం. ఈకరణిసత్యవచన ము, హాకరణిఁ బ్రతప్తచిత్త♦యగుచుం దద్వ
శ్యాకరణీయముఁ గానక, యాకిరణీయాన దుఃఖ♦హాలిచేష్టిత గాన్. ౧౬౯

కం. మొదలను గవితనయాకృతిఁ, బదపడి యయి సరస్వతీప్ర♦వాహముగాఁగన్
దుదఁ ద్రిపథగ నయ్యెను నా. త్రిదశాంగనకనులనీన ♦త్రిదశత్వమునన్. ౧౭౦

చం. జలజలరాలుబాష్పముల ♦ జాలునఁ జన్నులవ్రేలుచేలకాం
చలము తదైక్యభావితద♦శంగన గుట్టు బట్టబయల్గ హా!
చలమున మద్విలాసకృతి♦శౌర్యమటం చవనింద వెట్టి ధ
ర్మలితుఁడు తిట్టెనో యనెడి♦సాధ్వసయుక్తిని మాటుచేసె నా
నలచెలి చన్గవ న్నిజక♦రాంజలిఁ జేర్చి నతాననాబ్జయై. ౧౭౧

ఉ. మారుతఘాతనూతనసు♦మవ్రతతిప్రతిమానదేహయై
బోరునబాష్పవారి జడి ♦ బోరను గాఱుచునుండ మేచకాం
భోరుహనేత్ర యోరగను ♦ మో మొకయించుక ద్రాల్చి గద్గద
స్ఫారరవంబునం దడిపి ♦ వాతెఱఁ దా ధవళాక్షి నాల్కతోన్. ౧౭౨

కం. ఏలా యిటు మేలా సుర, బాలారత్నముల బట్టి♦పాలార్పఁగఁ? గో
పాలా? సంయమిపశ్య, త్ఫాలా! యబలలను దిట్ల♦పాలా సేయన్? ౧౭౩

కం. అని వేఁడిన దయగూడిన, మనమున హరిణాక్షితోడ ♦ మౌని ధరిత్రిం
గనియెద వెప్పుడు నందన, వనసుమముల శాప మపుడ♦పాయు నటంచున్. ౧౭౪

కం. ఈవిధిఁ గోపావధి శా,పావధి వచియింపఁగా మ♦హావధి విధికై
యావిధి దూఱుచు జనిఁ గని, యీవిధి విధిమూఁడవలసె♦నీయుంగనకున్. ౧౮౫

వ. అని తెలుపుటయు ౧౮౬

కం. భావభవహరసమమహా,భావుఁడవు మహానుభావ ♦ భావభవజయా
భావ మభావ్యమ యైన స్వ,భావము దురతిక్రమంబు ♦ వలవనఁ జను నే. ౧౮౭

కం. అడలను కడలిఁ గరళ్లన, వెడలెడినిట్టూర్పుగముల♦నెతఁగుందెడి న
న్నుడుపమయి ప్రోచితివి ము,న్యుడుపా! వ్యసనంబు నుడుప♦నూనుటఁ గరుణన్.

కం. శోకాతిరేకమున మిముఁ, దాఁకఁగఁ బలుకాఱు లఱచి ♦ దాన మహాపా
పాకలితాత్ముఁడనైతి ద,యాకల్ప! క్షమింపవయ్య♦యాశ్రితవరదా. ౧౮౩

చం. అని తెలివొంది పల్కిన మ♦హాత్ముఁడు నారదమౌని యిట్లనుం
జనఁగఁ గొఱంత నీమదిని ♦ జామనుగూర్చి సమాధినిష్ఠఁ గా
ననమున నుండఁగాఁ జనుము ♦ నందను నందిడి రాజ్యభారమున్
ఘన మగు చిత్తశాంతిఁ బొడ♦గాంచినఁ గాంచెదు నిత్యసౌఖ్యముల్. ౧౯౦

కం. ఈగతిఁ బలికిన నజుఁడు వి,యోగము సహియింపలేక ♦ యెయ్యనఁ బ్రాణ
త్యాగము సలిపెను సరయువు,భాగీరథిసంగమమునఁ ♦ బౌరులు గుందన్. ౧౯౧

వ. ఎచ్చోఁ గ్రుంకి మృతి నొందిన నాత్మహత్యాఘంబు లే దని పలుకంబడు నట్టి గంగాసరయూసంగమంబున దేహంబు విడిచి గంధర్వలోకంబునకుం జని హరిణం గూడి యతండు నిత్యక్రీడల వినోదించుచుండె నిట సాకేతంబున యువరాజగు దశరథు రాజుఁగాఁ బట్టాభిషేకంబుఁ గావించి సర్వజనంబులు హర్షోత్కర్షంబున నెలుంగుచుండె నని శుకయోగీంద్రుండు వచించెఁ బదంపడి. ౧౯౨

కం. యోజనగంధాకుచయుగ,యోజనగంధాంకితా! ప♦యోజాతాక్షా!
యోజనగంధాతనయూ,యోజితవాఙ్మదిత! శుభజ♦యోన్నతిచరితా. ౧౯౩

చక్రబంధము.

శా. సత్యాసుప్రియ! రామ! రాజితయశ♦స్సాంద్రా! హరీ! సుద్రిజా
స్తుత్యాబ్జాలదమప్రవీణ! తతకా♦స్త్రాకారిలోకక్షయా!
నిత్యా! రావణచంద్రరాహు! తలఁతున్♦దేవ న్నినున్ విద్వజా!
జాత్యా! వాసవసంస్తుతా! మునిసుతా♦జానీ! దయాబ్ధీ! యజా! ౧౯౪

అష్టమూర్తివృత్తము.

నా(కౌ)కోఽహితసపత్నా! నయగుణా! లోకనాథా. నతజనావనదీక్షా
శ్రీకంఠాప్తవర! వారాశినిలయా! రాఘవేంద్రా! సితకరోపమవక్త్రా!

వైకుంఠా! జనకపుత్రీవర! దయాపూర్ణచిత్తా! భసలమేచకగాత్రా!
శ్రీకాంతాహృదయవర్తీ! శివసతీసోదరా! దారితభవాంధసునామా! ౧౯౫

సరసిజవృత్తము.

శ్రీ(రా)మాహృన్మోదనిధానా! శితిగళనుత! రవిసితకిరణనయనా!
ధీరాధారా! పంకజనేత్రా! దితిసుతకులయమ! దివిజసుశరణా!
శ్రీరామా! భక్తావనదీక్షా! జితదశగళ! సరసిజమృదుచరణా!
మారాకారా! పాపవిదూరా! మనుజపకులమణి! మధుహితవచనా. ౧౯౬

గద్యము.

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందమిళిందాయమానమానసత్వమహా
వైభవ వాపలికొలను రామచంద్రరాయతనూభవ సుజన
విధేయ సుబ్బరాయనామధేయప్రణీతంబైన
శ్రీ కౌసల్యాపరిణయంబునం
బ్రథమాశ్వాసము.
శ్రీరామచంద్రార్పణమస్తు.

శ్రీరామచంద్రాయనమః.

శ్రీ కౌసల్యా పరిణయము.

ద్వితీయాశ్వాసము.

రాజిత! త్రైలోక్యస
మారాధితచరణ! దుర్మ♦దాసురహరణా!
ఘోరభవాంబుధితరణా!
నారాయణ! దివ్యభద్ర♦నగవరశరణా! ౧

తే. అవధరింపుము దేవ! మ♦హానుభావ, భావనాతీతవైభవ♦పరమయోగ
భావపుంభావకరుణాస్వ♦భావుఁ డైన, బాదరాయణి యిట్లను♦సాదరముగ. ౨

మ. జయ పూషాన్వయభూష! సాధుజనపో♦షా! సత్యసంభాష! స
స్మయవిద్వేషికులాంబుజాంబుజపరా ♦ క్ష్మానాథచూడామణీ
జయ బృందారకబృందవంద్యఘనతే♦జా! యంచు నిచ్ఛాగతిన్
జయపెట్టంగను వందిమాగధులు కే♦సర్యాసనాసీనుఁడై. ౩

కం. దశరథుఁడు రూపసంపద, దశరథుఁడు ద్విపంచదిగ్వి ♦ తానతలచర
ద్దశరథుఁడు ప్రతాపమున ద్వా,దశరథుఁడు ప్రపూరితత్రి♦దశరథుఁ డలరెన్. ౪

తే. అంకురితయౌవనుం డైన♦యధిపుఁ డపుడు
చూచియును జూడకుండు ని♦స్తులవిలాస
బంధురలు బంధురలు నాఁడ ♦ బాడ సమితి
నున్నవా రేమి తన్నెంతు♦రో యటంచు. ౫

కం. వినయాభినయాసమహా, స్తనయనకుచయుగముఖాంగ ♦ సంచలనము రా
త్తనయాత్మనయానంగద, హనహేత్యభివృద్ధి కపుడు ♦ వ్యజనం బయ్యెన్. ౬

వ. ఇట్లసమాన రూపలావణ్యతారుణ్యవిశేషంబుల డంబుమీఱి మదవతీనూతనమద
నుండై విహరించుచు వివాహార్థంబు విచారించు చుండె నయ్యవసరంబున. ౭

గ్రీష్మర్తువర్ణనము.

శా. ఆ కల్లాడ దదేమొకో పవనుఁ డు ♦ ద్యద్గ్రీవదావానలా
స్తోకాభ్యున్నతికై సహాయుఁడుగ నా♦చో గట్లపా లాయెనో.

జోకం గంతునిచే విడంబడఁడో కో ♦ సూయాణమం దిచ్చ; మో
హాక్రాంతుం డయి వారుణీరతి సదా♦యానంబుఁ దా మానెనో. ౮

చం. అతులరుజాయమాననిబి♦డాతపతాపసుజాయమానత్రి
డతజనకాయమానసభృ♦శార్తిని బాష్ప నశీరపుంజక
ల్పితనవకాయమానపద♦విస్థలసల్లతికాయమానహృ
ద్యతమవిలాసభాసవని♦తాకరతామరసాత్తనీరముల్. ౯

ఆ. ఇష్టకాపథంబు ♦ లిష్టంబులై సుది, నంబులయ్యె దుర్గి♦నంబు లపుడు
లోకబాంధవుండు ♦ లోకాహితుం డయ్యె, భీష్మ మైనయట్టి♦గ్రీష్మమునను. ౧౦

ఆ. అభయ మొసఁగె జనుల ♦ కభయంబు భూజన, సేవ్యమయ్యెఁ గ్లిన్న♦సేవ్య మంత
లయము తాపభయము ♦ లయ మొందఁ జేసెను, వట్టివేరు గాదు ♦ వట్టివేరు. ౧౧

కం. పలుచనచేసినఁ బెలుచను, గలఁచుచు దండాహతంబు ♦ గావించినఁ దా
నెలమిని దక్రము దాహము, దలఁగించెఁ బరోపకార♦ధర్ములు సరసుల్. ౧౨

తే. కార్యభరవశమున రిత్త♦కాళ్లఁ దిరుగ, తాలు ముంజ్లను నాటినఁ♦గ్రాలు కాలి
నొప్పి పోఁ గాంచె ధాత్రి నే♦ర్పొప్ప మీఱ, రవిఘనాతపతప్త♦రాగములను. ౧౩

చం. చెలమను నూరునీరు బలెఁ ♦ జెమ్మటధారలు గాఱ మోమునం
దిలపయి మోపి హస్తముల ♦ నిందుక పృష్ఠము లెత్తి శీర్షముల్
పొలుపుగ వ్రాల్చి, నుష్పానుచుఁ ♦ బ్రొయ్యని నూఁదుచు నీసుగమ్మక
న్నులఁ బచనంబు సేసిరి జ♦నుల్ పయనంబులు వోయి యొంటిచె
ట్టులకునునీడలన్ వెతఁ గ♦డుం బడుచు న్వనహీనభూములన్. ౧౪

చం. బగబగమండఁ బాదములు ♦ వాతెర లెండఁగ, నెండమావులుం
దగ నిల నిండఁ, బెన్దగను ♦ నాలుకలం దడి లేకయుండ, వె
చ్చగఁ గడుఁజారవాయువులు ♦ సారెకుఁ జిమ్ముచు నుండ వేఁడుము
ల్లగులుచు మండఁ గొండలు, స♦రస్సులఁ బంకము లెండి పిండిగన్. ౧౫

మ. జనధర్మావహమై, మహార్యజనతా♦సమ్మానపాత్రంబునై
ఘనముక్తావళిసంగతిద్య మగుచున్ ♦ ద్రామవ్యథావేళ భో
జనవిశ్రాణనశీలమై వెలయునా♦సద్వంశమందున్ జని
స్తనుట నీవన త్రిప్ప లెంతో పడుచు ♦ న్మాన్చెన్ వపుస్తాపముల్. ౧౬

ఉ. మంటలఁ జిమ్మునెండఁ దల♦మండ రసాతల మంటుబావినీ
ర్మింటికిఁ జేఁదిచేఁది కడు ♦ మే నలయం దడి పాఱ కుండినం
గంటితడిన్ ఘటింతు రల♦కాఁపులు డస్సినదుక్కి టెడ్లతోఁ
బంటతడిన్ శిరంబు లఱ ♦ వ్రాలఁగ వాడినపొట్టపైరుకున్. ౧౭

వ. ఇట్లు పురహరఫాలాంబకోష్మం బైనగ్రీష్మంబైన మావు లుడివోవఁ డక్కులాడుటక్కులాఁడులు టక్కు తెక్కరంపుమక్కువలనిక్కు నిక్కం బని దక్కి యిక్కలు జాఱి హితుల దూఱి బయలు దేఱి యతనుబారి రతులఁగోరి సతులఁజేరి మతులుదాఱి కులముమీఱి వెతలుగూరి గాలంబుల వ్రేలుపలలంబునకై పాఱు మీలన వెలవెలందుకల వెంట నంటునరమృగంబుల యంగున నంగిలి నెంగిలి మ్రింగఁ బోసంగక నెసంగునీరువట్టున నీరువట్టని పట్టునివట్టి యాస నెండమావుల నంటఁ బరువు వెట్టు మృగంబులవలనను, మిడిమిడియెండ మిడిమలు మండ నిలువకుండఁ జెమట గాఱుచుండ వడివడి నీడకై పరువిడునెడ నెడనెడఁ బుడమిపుట్టువుల పట్టులు లేకయున్నఁ బైనున్నవల్లెఁ బాదంబులకుం జుట్టియు బొడ్డునం దోఁపినయంచు నించుక సడలింప నెఱిగల నెఱికలు విరివిగొఱల నేలఁ బఱిచి పరువలేక మే నెల్లఁ దడియ నొడియుబిందువుల నివతాళించు పయ్యెంటలపైఁ జండంబుగ వేఁడిపీవలిపీవ వేఁడినీరు స్నానంబు చేసిన వడువునవై మొండుగ మండుదండి యెండల నోరెండ సొటసొటలాడుచుం బోవఁ ద్రోవఁ జేవడిన చెట్లనీడల నిలిచి తత్ స్థాపకుల నాశీర్వదించువారివలనను, విమలధు నీరసంబగునీరసంబు నీరసంబులేక త్రావ నీరసంబులైన మీయాస్యంబులసార స్యంబు లొప్పునని మెప్పు లాడునొప్పు లాఁడులకరంబుల సోఁకున ద్విగుణీకృతశీతంబై పేయంబైన పాయంబుఁగొని యుపాదేయంబైనపాథేయంబు విదేయత నొసంగఁ బొంగి చనుబాటసారులవలనను, ఖరకరఖరతరకర నికరంబులు కరంబునికరంబు కనికరంబు లేక జగంబుల నాతపంబునఁ బగల సోలించి రేలఁ బాపంబునాక కోపంబుపేకఁ దాపంబు సోఁకఁ గారుణ్యంబు లేక నీలీలఁ జాల జాలిఁ దూలింపఁ బాలాయె నన మిగుల సెగలపొగలదగల వగలుదగులబుగులుకొన రగులుకొని మిన్నుమన్ను నొక్కటిగఁ గవియు పెనుమంట లదరంట వెంటనంటఁ జిటపటరటనంబులఁ బెటులు జీవపటలంబులతో దూరపుంజూపునకు మినులచ్చికి శబరీకబరీమతు లిచ్చుచాలుదీపికారాత్రి కలుగాఁగ వెలుంగుమలచిచ్చులవలనను, మహాతపతాపంబున కోపక బక్కచిక్కి తెల్లవాఱి యెడనెడమడుఁగుల నడుగిడి యెడమడుగుగా నడు గాపడగాఁ బోవుచుఁ బ్రాయెకుచేర నేరక వేఁకివేఁకరంబునఁ గృశత కాకరంబయ్యెనో నా నొడలిగుట్టు బయలువెట్టు దువ్వాలునగట్టు జట్టివెలందుకపయ్యంటకు నెయ్యంబైన పలుచని నీటిచింకల కెలంకుల బెస్తలు బడిశహస్తులై నిలువ జడిసి నిలుకడలేనివారి నమ్మిన నుమ్మలికంబు గాకున్నె యన్నట్లు లూలమాలగుడిచి లూలామాలంబుగ మూలమూలగడచిన రోసిరోసి యిసుము చాటున నాఁచుమాటున దాఁచికొను చేఁపపిల్లలఁబట్టఁ గాలువల నరికట్టి వలలఁ బుట్టలఁ బెట్టి సూదిముక్కు కట్టెలఁ బైతట్టుబొడిచి పొడిచి తఱుము ఝషగ్రహణాధిపరు లగుధీవరులవలనను, దిక్కుదిక్కులనుండి నీ రిగిరిన చెఱువులఁ ద్రొక్కుమక్కువ నెక్కువరభసంబునఁ గాఁదారిమాఁదారి లేచి మిక్కుటంబుగ సాధనంబులు పూని కిలారింపుల నించుచు నింపు పెంపారఁ బెండిలికిం

బోవు నిబ్బడియుబ్బిన మబ్బునాఁక తెప్పదెరలఁగఁ గట్టఁజేరి తోప్పలుదొరలుగ బారులుదీరి ప్రొద్దేల పోదువ దని బద్దులాడుచు భండనంబున కెదురుచూచు గుంపెలుదీసిన దండిమగలన నేను మున్న నేను మున్న యని పద్దులాడి గ్రుద్దులాడ నీ వింతపోకలఁ జూడఁ దమ్మిఱేఁడు పుట్టుగట్టు మెట్టనో యనఁ గనరా నో యని యొక్కపెట్ట నింగి ముట్టఁజెవుడు పట్ట నీటదూఁకి చేఁపల బుట్టలఁ బెట్టి కట్టలపై చి పలు తెఱంగుల దాఁచువారివలనను, మఱికొందఱేల యీ వెత లని తూముదాపున కాపుండి తప్పించుకొను వెరవున గడునడినీటియురవడిఁ బరువిడి మిట్టిపడు బేడిసలం గొట్టి పట్టుకొని దండపాశికులకు భాగంబు లిడుచుండ నిండినపుస్తునకుఁ దాళలేక చనుమిను కెంపుతోడఁ గొంపలు చేకుఁగుంపులఱంపులవలనను, బేరెండల యుద్దండత్వమునకు మంచెలనుండఁ దరంబుగాక దిగి యంచునీడలపట్టుల గుట్టుగ నుండ నిదియ పట్టని పిట్టలు రా నేటిరట్టని తిట్టుచు వడిసెలరాలఁ జేపట్టి ఱివ్వుఱివ్వునగువ్వలఱువ్వఁ గాఁపుఁ బువ్వుఁబోఁడులవలనను, బరకష్టసుఖంబు లెఱుంగని దుష్టాధికారుల యిష్టంబు గోలఁది దవ్వులనుండి నెండరా సెగసోఁకునఁగమరినమొగంబునఁ దిగుచెమటలుగాఱ బిఱబిఱవచ్చి పైవల్లియ ముగంబు నద్దుకొని నీరొడియఁ దడిసినపట్టి వెల్లతడికల కూటాగారంబులవీవనలవీవలివలి పెంపవిసరంబడియుఁ దమకన్న మున్నుగమఱిమున్నుగ నాపసోపంబుల సొటసొటలాడుచుఁదాపం బభినయించి జాడీలకొలఁది చలినీరంబుల నీరుమజ్జిగలఁ బానకంబులఁ గడుపుబ్బఁ ద్రావి ఫలాహారంబులఁ గుడుచుచుఁ దాపం బార్చుకొని యెదిరి తాపం ‘బాత్మవత్సర్వభూతాని’ యనియో భుక్తాయాసంబుగఁ దలంచి తడ వేలచేసితిరని తమ్ము గద్దింప నిజోదరదరంబున వెలిబడు లాడక గంటలకొలంది గ్రుక్కుమిక్కుడక మ్రోల నిలువఁ బడు ననుజీవులవలనను, నిర్దయచిత్తు లగునరులచేఁ గల్పింపఁబడిన నీటిపట్టని యెఱుంగక బిట్టునీరువట్టలమటపెట్ట విసవిసఁ జనుదెంచి పొం చున్నకించులచేఁ గొట్టఁబడి నేలం బడి కానలో నిట్టిదురవస్థలఁ బడుటకన్న మన్నిగొన్న మిన్నయని యెన్నఁగీతి నఱచి చచ్చుపశ్మృగంబులవలనను, వేగుఁబోకదాఁకఁ దాపంబునవేఁగుచు నలజడిఁ బొంది విసివిచెంది కూరుకుచెందిన మందిఁ చేవిడువఁ జేపట్టువారు విడువ దిక్కేది యనినట్టు నేలంబడి యుండు తాళవృంతంబులవలనను, గొడవండ్లరొండ్లఁజేర్చి చనుదెంచుకూలివాండ్రఁ గని ధాత్రీ ! శాలిపాలికాబాలికాపాలికలు క్షీరంబుఁగూర్చి పెంచి పెద్దసేసి రేపుమాపు కాపుండి తుదకెంతకు బ్రాలుమాలి రని మూర్ఛవోయినవడుపున దండిపండి వ్రాలినవానిం గని మనము ఖండితంబులమయ్యెఁ బరజీవరక్షణదక్షత్వంబునఁ గ్రాలుదుము గాన వగవనేల యని యూరార్పుమాట లాడుపగిదిఁ దలయూఁచు మందసమీర కంపితపాకవినమ్రములైన కలమంబులవలనను, బాలముకాఁపుల నోదె గింజల వేఁడుకొన నొనఁగూడిన దేశదేశసమాగతభిక్షుకులవివిధగానారవంబులవలనను, బ్రాణావనశీలి శాలి ఖండితంబయ్యెదిక్కెయ్యది యని భయంబునఁ బొలంబున మూలమూల కేగు

కర్కాటకాదుల హరింప మింటఁ గావా దిరుగు ఖగంబులవలనను, గాచికాచి ధనం
బుఁ బరుల పాల్సేయు పిశాచములఁ బోలిన బచ్చులవలెఁ గిరవారంబుల నైనఁ జేర
నీకయెలుంగెత్తి దెసలదర వాపోవురసాలపాలనలోలు రైనజనులచేతను, నవ
మల్లికామతల్లికాకుసుమ పరిమళ భరితదిశాంతదినాంతంబులవలనను, నిదాఘంబు
చెల్వారె నట్టియెడ. ౧౮

ఆ. కోళ్లు కారుకోళ్లు♦కుఁదేళ్లు పులిగోళ్లు, నోళ్లు కన్నులేళ్లు♦లేళ్లు పలునె
మిళ్లు పావురాళ్లు♦గూళ్లతోఁబూరేళ్లు, పులులతోళ్లు తేని♦కులువ యిచ్చి. ౧౯

వ. ఎఱుకులు గొందఱు తమతమయునికిపట్టులు లోనగుతమచరితంబు వినిపించి. ౨౦

తే. తెఱమెకంబుల గుంపులఁ♦జిఱుతపులుల, వాలుమెకముల నేదుల♦వాలములను
దుంతబంతులఁ గానలోఁ♦ద్రొక్కి కాని,పాద మానంగ రాదు మీ♦పాద మాన.

కం కోనల నిలువక పగలే, కోనలఁ గొనిపోవ సాగెఁ ♦ గోవుర మైనం
బూనక రైతులు గుందఁగఁ, గానఁగదా మిమ్ము నిపుడు ♦ కానఁగ రాకల్. ౨౨

కం. మా కేలిక నీ వగుటను, మా కేలిఁ గనుఁగొనంగ♦మది గలిగినచో
మాకే లిఁకఁ గనుఁగొందువు, మైకో లనితేనిఁ జాలు♦మఱి వేట చనన్. ౨౩

వ. అని ప్రబోధించుటయు దశరథుం డాత్మగతంబునఁ ౨౪

దశరథుఁడు వేటకుఁ బోవుట.

చం. జలములు లేక కస్తివడు♦జానపదాళినిఁ జల్వపందిరుల్
నిలుపఁగ యోగ్యభూములను ♦ నీటికొఱంతను గోడుతీఱుపై
రుల, శిథిలోదకాశయముఁ ♦ గ్రొత్తతటాకము లుద్ధరించుటల్
దెలియును వేటసాకునను ♦ దేశము గ్రుమ్మర వేసవి న్నృపుల్. ౨౫

వ. అని తలంచి యియ్యకో లొసంగి సముచితపరివారుండై దేశంబులం జూచుచు
వారలకష్టసుఖంబు లెఱుంగుచు వలయుచోఁ బ్రతీకారంబులు గావించుచుఁ జని
వేటగిరులతో నరణ్యంబుఁ బ్రవేశించి మృగయావినోదపరుం డయ్యె నయ్యెడ.

కం. వెనుకంజూపులఁ జూచెడు, నను వను వై తోఁచె నొక్కఁ♦డడిదముఁ గేలం
గొని తెఱుమ బొబ్బమెకములు, వెనుకఁగనుచుఁ బాఱవలను♦వెలయుటకతనన్.

కం. గామిడికాఁ డెదవడి పోఁ,గా మిడికాడంగ ముట్టి♦కడఁకను ముట్టెన్
గామిడిచెంచులు పట్టం,గా మిడిచెడి మిడుకుకొఱకు♦గా మిడు కొందున్. ౨౮

కం. ఎలుఁగుల దెసలం బరువిడు,నెలుఁగులఁ దిత్తులనునొల్చి ♦ రెసక మెసంగన్
సలిగలయు నఱువ నెక్కటి, సలుగుల సలుగులుగ నిడిరి♦శతమృగములకున్. ౨౯

సీ. చలపట్టి యొకజెట్టి♦సెలకట్టెఁ జేపట్టి, యలజట్టి వేఁటలు♦సలుపు చుండె
యమధాటిఁబోలువి♦క్రమధాటిపరిపాటి, యమధాటి నఱికెవ్యా♦ఘ్రముల నొకఁడు
దండంబులను మహో♦ద్దండత్వమునను వే, దండంబుదండంబుఁ♦జెండె నొకఁడు
శైలాటవీస్థిత♦శైలాటు లెద మెచ్చ, శైలాటములఁ బట్టె ♦ లీల నొకఁడు
ఆ. ఘోరదర్శనాళి ♦ ఘోరదర్శనులయి, గండములకుఁ బ్రాణ♦గండ మగుచు
హరిసమూహగర్వ♦హరు లయి తిరిగిరి, వేఁటగిరులు కిరుఁల♦వేఁట గిరుల. ౩౦
కం. క్రొవ్వున నత్తిమున నునిచి, దువ్వుచు నెఱకలను గేలఁ ♦ దోపారంబుం
ద్రెవ్వఁగ గువ్వలఁ జూపిన, జివ్వనఁ జని బైరి వడి నె♦ఱిం గుఱిఁ జంపున్. ౩౧
కం ఓహరిసాహరినులివ్వుల, గోహరి వెలయంగ నద్రి♦గో ! హరియంచున్
లాహిరి తెక్కలుగలకా, లాహరకం బోలయ నొక్కఁ ♦ డఱచేఁ గొట్టెన్. ౩౨
కం వీక్షించి తన్నుఁ బైని ద, రక్షువు కుప్పించి యెగసి♦రా నొకకోలన్
దక్షుండై పదములునా, ల్గాక్షణమున నఱికె నదియు♦నవనిం ద్రెళ్లెన్. ౩౩
కం గవయమృగం బొక్కఁడు పైఁ, గవియఁగ మే నవియఁగా ర♦కం బగుములూకుల్
జవమునఁ గైకొని తునుకలు, గ వియత్తలమంద నఱికె♦గర్వం బమరన్. ౩౪
శా. సాహంకారగభీరనాదదళితా♦శాకుడ్యమై వెండి దు
ర్మోహాంధం బయి సాహసంబు వెలయం♦గ్రోధించి దంష్ట్రారుచి
వ్యూహంబు ల్మిఱుమిట్లుగొల్ప వడి ని♦ప్పుల్ రాలఁ గన్దోయి స
న్నాహం బొప్పఁగ రా వధించె నవనీ♦నాథుండు శార్దూలమున్. ౩౫

వరాహవృత్తము.

కాన న్విక్రమరసయుత♦గతిఁ బెలుచను♦గనుచు రయమున వరాహం బా
ఝ్మానాథుంగుఱిచి సరిగఁ♦గదల మహి ద♦గఁ జటులగతి నొఱుగు న్మోరన్
జానై గండశిల శిఖరి♦జరగి సరభ♦సగతి దొరలినగతిం బైరాన్
స్థానంబుం గదలి నిశిత♦శరహతిని ర♦సను బడ నిముసమునం జేసెన్. ౩౬
కం. శరమువలె వచ్చునొకకణ, సరముం గని భీతి ముడిచి ♦ ఛదయుగముం బ్ర
స్తరమునఁ బడుపావురముం, గరుణామతి నేయఁ డతఁడు♦గడుదా పయ్యెన్. ౩౭
వ. ఇట్లాఖేటకేళీలోలుండై యనేకకాంతారాంతరములు గడచి చనిచని వాహ్యాంబులు
డస్సిన సుమంత్రుం డొక్కమహావటవిటపిచ్ఛాయ రథంబు నిలిపి యిట్లనియె ౩౮
కం మన మీగతి మృగయారతి, వనములబడి నేగుదేర ♦ వాజులు డస్సెన్
జనుదమ వల్లభ ! మెల్లన, మునివరుఁ డగున త్రిఘునత♦పోవని కనఘా. ౩౯
ఆ. ఇంతదవ్వు మీర ♦ లేతెంచినారఁట, తపసిదర్శనంబు ♦ తగవు కాదె?
సేద దీర్చుకొనుట ♦ చేకుఱు ననిన నౌఁ, గాక యనినఁ దేరు♦కడఁకఁ దోల. ౪౦

కం. అత్రిని భవవ్రతత్యాసి,పుత్రినిఁ గలుషౌఘకంద♦పోత్రిఁ దితిక్షా
ధాత్రిని నిస్తులసద్గుణ,పాత్రినిఁ గని వినుతి సేసి ♦ వాగ్వైచిత్రిన్. ౪౧

వ. తన్నిర్దిష్టాసనోపవిష్టుం డై యున్నంత నత్రియుఁ గుశలప్రశ్నవ్యాజంబున ధర్మోప దేశంబు సేయుచు ని ట్లనియె. ౪౨

అత్రి దశరథునకు ధర్మోపదేశంబు సేయుట.

ఆ. ప్రజల నీవుగన్న♦ప్రజ లట్ల భావింతె? సేవకులకుఁ బేర్మి ♦ సేయు దయ్య?
యాశ్రితులకు ధనము ♦ లర్పింపుదువు కదా? సత్యవచననిష్ఠ♦సలుపు దయ్య? ౪౩

ఉ. సాకులు చెప్పి పన్నులను ♦ జాలఁగఁ దీయవుగా? తదర్థమ
స్తోకము దుర్వ్యయంబులను ♦ జూఱలు వెట్టవుగా? జనాళిసౌ
ఖ్యాకర మైనకార్యము న♦యంబునఁ జేయుదె? లోభవృత్తి నె
దేకితఁ గోశపూర్తికయి ♦ తీయవుగా కపటంపుదండుగుల్? ౪౪

కం. జనవిశ్వసనీయుఁడవై, మనఁ గరుణఁ గలఁ డటంచు♦మదిఁ దెలిసినచో
జను లర్థమేల ప్రాణం,బును నిచ్చెద రెడరులం బ్ర♦భువునకుఁ దారై. ౪౫

కం. నమ్మవు గద కొండెఁడుల? నమ్ముదువుగద వాదములను♦న్యాయము? సత్యం
బిమ్మవుఁగద సెయ్యెడల♦న్నమ్మికయుంచెదవొ సాధు♦నయబోధకులన్. ౪౬

కం. అన్నరు గద కన్నెల నెల, కమ్మరు గద భూమివిబుధు ♦ లాగమము? జనం
బమ్మరు గద యన్నము! మో,సమ్ములు సత్యానృతములఁ ♦ జలుపఁబడవుగా.

కం. ఆడరు గద జూదము? పిడ, నాడరుగద నరులు గురుజ♦నావళి? నాం ద్రో
గ్గాహరు గద పతులం? జే,పీడరు గద సతుల వారి♦విభు లేనాఁడున్. ౪౮

కం. నినుఁ గొలిచెడిజనములు దమ,మనుదలకై పరులవేఁడ ♦మరియాదా? వే
తనములఁ జాలఁగ నిచ్చెదె, దినములు సరిగాఁగ వారి♦దీనతి వాయున్? ౪౯

చం. ఋణముల నిచ్చెదే ధనవి♦హీనకృషీవలకోటికిన్? దయ
న్గొనుచె శక్తికవృద్ధిగ? ము♦నుం బ్రసభంబునఁ బెచ్చువడ్డియా
సను గపటంపుయుక్తుల నొ♦సంగి పదంపడి లోభవృత్తిఁ గై
కొనవుగదయ్య భూములను ♦ గొడ్డులగోదల నమ్మఁబెట్టుచున్? ౫౦

ఆ. చారదృక్కు వయి వి♦చారదృక్కువు నయి,వఱలి యెఱిఁగి లోక♦వార్త లెల్లఁ
దప్పుగలుగువారి ♦ దండించి సాధుల, మదినిసంకటంబు ♦ మాన్తు వయ్య? ౫౧

మ. కలమాత్రంబును లేదు కా దనక జో♦కన్ గేస్తు లాతిథ్యముం
జలుపం జూతురె? భక్తి గేహినులు భి♦క్షం బిత్తురే వేఁడు వే

దలఁచఁగ? దైవగురుప్రపత్తిగలదే? ధర్మంబుఁ బోకార్చ్చస
త్ఫలవృక్షంబులక్రిందినాగుజెముడ్లో♦పాపాత్మకు ల్లేరుగా? ౫౨

కం. మెచ్చినచో మనుదలకై, యచ్చపునృపభక్తులకు మ♦హాకార్యములన్
మెచ్చుగఁ జేసినవారికిఁ, బెచ్చుగ నిడు ధనము; రిత్త♦బిరుదము లేలా? ౫౩

చం. జనముల హేయదుర్విషయ♦సక్తుల రోగులఁ జేయునీతినా
శనకరవస్తుసంతతి బ♦జారున నమ్మఁగఁబెట్టి, మానఁగా
జనములు వీనిఁ బన్నులను ♦ జాల విధించితి నంచు యుక్తులన్
ధనగతచింత నాడవు గ♦దా మతిమంతు లెఱింగి నవ్వఁగన్. ౫౪

సీ. వనుల నాఁగుటమాత్ర♦వర్షంబు గురియదు, గుత్రమందుల వ్యాధి ♦ కుదురఁబోదు
దండనీతిని ప్రభు♦త్వమ్ము నిల్కడ గాదు, కళ్ళలం బమ్మినఁ ♦ గలిమి రాదు
ప్రౌఢయుక్తులచేతఁ ♦ ప్రజ లుల్లసిల్లరు, బేహారమునఁ బెంపు♦పెరుఁగఁ బోదు
సాక్షిమాత్రన న్యాయ♦సరణి నమ్మఁగరాదు, పక్షపాతం బెప్డు♦బలము కాదు
తే. నీతికోవిదులైనట్టి♦నృపతివరులు, ధర్మ మొక్కండె తమకు నా♦ధార మనుచు
దానిఁ జెడకుండరక్షించి♦రేని తమకుఁ బ్రజకుఁ గొదవలు గగనపు♦ష్పములె లేశ.

సీ. జారత్వమున సౌఖ్య♦సమ్మానములు లేవు, చోరత్వమునఁ గల్మి♦చొప్పు నిలదు
క్రోధమాత్రంబున ♦ గొప్పతనము లేదు, దానంబుచేఁ బేద♦తనము రాదు
పరుషవాక్కులచేతఁ♦బరువు నిల్వఁగఁ బోదు, హింసచేతను బుణ్య♦మెప్డు లేదు
విద్యలేమిడిచే వి♦వేకంబు గుదురదు, దుష్టసంగతిఁ గీడు ♦ దొలఁగ దెపుడుఁ
తే. గావున నృపాల! నీవు స♦ద్భావమునను, సుజనసంగతియును శాస్త్ర♦చోదితంబు
నైనవర్తన మెడలక♦యనఘశీల, మునను జరియింపు మిహపరం♦బులును గలుగు.

వ. అని పలికి మఱియును. ౫౬

చం. తరుణవయోవిశేషము జి♦తప్రసవాంబక సౌకుమార్యమున్
వరధరణీపతిత్వమును ♦ బౌరుషవృత్తియుఁ గల్గియుండి నీ
వరయఁగ బ్రహ్మచారి వగు ♦ టక్కట మేలె? గృహస్థధర్మము
న్నరసతిఁ జేకొనం దలఁపు♦నం గనుమాకొను మాకృశోదరిన్. ౫౭

తే. ఆశ్రమంబులలో గృహ♦స్థాశ్రమంబు, శ్రేష్ఠ మానని కాదొకో♦శిష్టమతము
ధరణిఁ దరుణీద్వ్యసంగతిఁ ♦ బరఁగనట్టి, పురుషజన్మంబు జన్మంబె♦పురుషవర్య. ౫౮

తే. దేహరక్షాదికక్రియఁ♦దిరుగునట్టి, నరుఁడు తనకూర్మి యిల్లాలి♦నగు మొగంబుఁ
గానఁజెందాఁక నందాఁకఁ♦గ్రాలునతని, కాయమానసవేదనా♦కాండ మధిప! ౬౦

సీ. వ్యసనాంధకారదు♦ర్భరమగ్నచిత్తుల, కను వైనప్రాపు ప్రో♦యాలిచూపు
రాజకీయక్రియా♦యోజితవ్యథఁ బాప, మేలైనయుక్తి యి♦ల్లాలియుక్తి

బహుళప్రవాసోప♦వాసయాతనలకుఁ, జాలినవిడుపు ప్రో♦యాలికుడుపు
బహుదూరపథయాన♦బాధానివృత్తికి, నమరినమందు ప్రో♦యాలిపొందు
తే. కష్టకార్యాచరణ నిత్య♦కర్మఘులకు; నధిప! సరిలేనిజయము♦ప్రోయాలినయము
కాన ననుగుణవతియైన ♦ మానినిఁగల, జనునిభాగ్యంబె భాగ్యంబు♦జనవరేణ్యా.

సీ. వ్యసనాంధకార దు♦ర్భరమగ్నులకుఁ దల,నమరినమోపు ప్రో♦యాలిచూపు
రాజకీయక్రియా♦యోజితవ్యథఁ బెంప, నాసురశక్తి ప్రో♦యాలియుక్తి
బహుళప్రవాసోప♦వాసయాతనలకుఁ, జాలినజడుపు ప్రో♦యాలికుడుపు
బహుదూరపథయాన♦బాధాప్రవృద్ధికి, నదరింపుగాము ప్రో♦యాలిమోము
తే. కష్టకార్యాచరణనిత్య♦కర్మఘులకు,నధిప! సరిలేనిభయము ప్రో♦యాలినయము
కాన ననుగుణవతిగాని♦మానినిఁ గల,జనునిజన్మంబు జన్మంబె♦జనవరేణ్య? ౬౨

కం. కావునఁ బంచలకారయు,తావనినాథాత్మజాత ♦ నగ్రమహిమఁగా
భావించిన నిహపరసౌ,ఖ్యావళి భవదీయకరత♦లామలకంబౌ. ౬౩

కం. అని మునియాడిన సూక్తులఁ, గొనియాడుచు ననియె మన్న♦గుణదోషంబుల్
గని సతి గ్రహింప నెటు లగుఁ, దనపూర్వపుణ్యంబుకొలఁది♦దాపర మగుటన్.

ఆ. తనపురాకృతర్మ♦ఘనఫలంబునఁ జేసి, దాపరించుఁగాదె ♦ తలిరుఁబోఁడి
పిన్ననాఁటిబుద్ధి ♦ పెద్దైననుండును, యుక్తి ననుచు నిర్ణ♦యించు టెట్లు. ౬౪

ఉ. శిక్షితవైరి యాజి యిటు♦చెప్పిన నిక్కమ నీదుపల్కులున్
దక్షిణకోసలాధిపుఁ డు♦దారుఁడు విక్రమనీతిసత్కళా
ధ్యక్షుఁడు వానికూఁతు రసి♦తాంబుజనేత్ర సువర్ణగాత్ర పుం
డ్రేక్షుకరాసిపుత్రి నిర♦తేడితనీరధిపుత్రి భూవరా. ౬౫

కం.సుమసారము మృదువాక్కులు,సుమసారము కచభరంబు♦సొంపుదలఁప నౌఁ
జుమ సారము జఘనంబౌ,సుమసారశరాంబఁ బోలు ♦ సుదతి గుణమునన్. ౬౬

కం.కంజరమ మేను; మనసిజ,కంజరమ సువచనరచన♦కలిమి; న్నడలం
గుంజరమ; మత్తమధుకర,కుంజర కంజముల గెల్చుఁ♦గోమ రగుకనులన్. ౬౭

తే. నీలరుచి మీఱుచు సుమన♦స్స్నేహమూని పెంపుగననంగశింజినిఁ♦బెనఁగికాంత
పదసరోజాతపాళిని♦వ్రాలుచుంట,భృంగములు కావె తిలకిసీ♦భృంగతతులు. ౬౮

కం.భూవల్లభ! నడను స్వయం,భూవల్లభ ముక్తి నాత్మ♦భూవల్లభ మా
భూవల్లభగురుతఁ గనదు, నీవల్లభఁ జేసి తేని ♦ నీరేజముఖిన్. ౭౦

ఉ. గీటునఁ బుచ్చివైచుఁ గను♦గీటున నీటున నీటిపాపలౌ
పాటలగంధిరత్నములఁ ♦ బాటన పాటిలఁ బాటపాట సీ

మాటిమిటూర మెన్నఁ దర♦మా తగుసాటిగనైన? లేదు ము
మ్మాటికి సాటిబోటి పలు♦మాట లవేటికి నవ్వధూటికిన్. ౭౧

ఉ. ఆసుమకోమలాంగి భవ♦దగ్రకుటుంబినిఁగా నొనర్పు, ము
ల్లాసము మీఱ నిచ్చును వి♦లాసవతిన్ మది నీవు గోరినన్
వీసము శంక లేక పృథి♦వీవరుఁ, డాసతి కారణంబుగా
వాసిగ నైహికంబు నప♦వర్గము నొందెదు నిత్యకీర్తివై. ౭౨

ఆ. అనిన హర్షమంది ♦ యాతని సెల వంది, యవనిపాలకుండు ♦ జవము మెఱయఁ
బురికి నరుగుచోటఁ ♦ బోలుపారఁ గనుఁగొనె, నాత్మగురువసిష్ఠు♦నాశ్రమంబు ౭౩

కం. మీకులగురునాశ్రమము సు,మా కువలయనాథ! యని స♦మంచితరీతిన్
ప్రాకటమతి సారథి యన, వే కనుఁగొనవలయు ననుచుఁ ♦ బృథివీవరుఁడున్. ౭౪

ఉ. సారథితోడఁ బల్కిన హా♦సా దని వేగమ యాశ్రమస్థలిం
జేరగఁ దేరు డోలుటయుఁ ♦ జే మొగిడింపునఁ జొచ్చి కాంచె ధా
త్రీరమణుండు యోగరత♦ధీనుతధీరుని మౌనిరాట్పునా
సీరు నరుంధతీవిమల♦చిత్తకుశేశయనవ్యసూరునిన్. ౭౫

చం. వలగొని మ్రొక్కి నిల్చి ముని♦వల్లభదర్శితపీఠి నుండి తాఁ
బలికె నృపాత్మజుండు దన♦వచ్చిన హేతువు నత్రిదర్శనం
బలమ నిబోధ మంటియు స♦మగ్రముగా, విని యంతటన్ ధరా
తలపతితో వసిష్ఠుఁ డనెఁ ♦ దథ్యము సుమ్మి కుమార! యంతయున్. ౭౬

చం. అనఁ జెలి వొంది పల్కె వసు♦ధాధిపుఁ డో మునిరాజమౌళి! యే
యనువున మానవుం డిల గృ♦హస్థుఁడు దా నయి మోక్ష మందు నా
యనువు దయాపరుండ వయి ♦ యానతి యి మ్మిది సాధ్య మంచు నా
మునివరుఁ డత్రి వల్కె నను ♦ బోధముచేసెడిపట్లఁ బ్రీతితోన్. ౭౭

కం. ఏవాని నెవ్విధంబున, భావింపఁగ వలయు? సులభ♦పథ మెయ్యది దు
ర్భావభవాబ్ధితరణహిత, భావగసంసారమగ్న♦భావుల కిలపై? ౭౮

చం. మన మతిచంచలంబు త్రుటి♦మాత్రముఁ జిక్కఁగఁబట్టనేర; నో
య్యన నియతోపవాసము ప్ర♦యాసము గాదె? ప్రవాస మన్ననో
ఘనతరతీర్థసేవలను ♦ గాఱియ యింత యనంగరాదుగా?
మనుజున కేవిధిన్ సులభ♦మార్గమునం గడతేఱుఁ బుట్టువుల్. ౭౯

కం. అని ప్రార్థించిన విని ముని, జననాథునిఁ జూచి పలికె ♦ సంతసమున నో
యనఘా! నీ దగుప్రశ్నం, బనుపమము వచింతు వినుమ ♦ యవధానమునన్. ౮౦

వసిష్ఠుఁడు దశరథునకు రామనామమాహాత్మ్యంబు సెప్పుట.

సీ. ప్రాఁగన్ను వెట్టుచు♦మఱితూఁగఁగా నేల, రామతారకమంత్ర♦రాజ మెఱుఁగ
నఖిలాన్యదేశవా♦సాయాస మది యేల, రామతారకమంత్ర♦రాజ మెఱుఁగ
బహుళమంత్రంబులు♦వల్లింపఁగా నేల, రామతారకమంత్ర♦రాజ మెఱుఁగ
ముక్కులు బిగఁబట్టి ♦ బుసగొట్టఁగా నేల, రామతారకమంత్ర♦రాజ మెఱుఁగ
ఆ. గ్రుడ్లు మిటకరించి ♦ గ్రుక్కుమిక్కుడక, కదలమెదల కేల♦కాఱియపడ
రామమంత్ర మెఱుఁగ♦రాజన్యవర్య! యీ,భూతలంబునందుఁ♦బురుషులకును. ౮౧

సీ. మననంబు భవకూట♦హననంబు ధిక్కృత, జననంబు పుణ్యమై♦జనన మధిప
మంత్రంబు మోక్షమా♦మంత్రంబు సర్వస్వ,తంత్రంబు భవరోగ♦తంత్ర మధిప
ధ్యానంబు కృతహితా♦ధ్యానంబు పుణ్యస,ద్యానంబు ముక్తిమో♦ద్యాన మధిప
స్మరణంబు దుఃఖసం♦హరణంబు తన్నామ, స్మరణంబు జన్మసం♦స్మరణ మధిప
ఆ. రామభక్తి యతుల♦రాజితవరశక్తి, ముక్తిభుక్తిఁగూర్చ♦ మొదటియుక్తి
రక్తివెలయ మిగుల♦సక్తితో భజియింప, శక్తిగొలఁదినేని ♦ ముక్తి యొదవు. ౮౨

ఉ. "మా" యనఁ బంచవింశతిత♦మం బది యాత్మకు సంజ్ఞ; రెండునై
"రా" యన నిర్వదే డవది ♦ గ్రాలుఁ గదా పరమాత్మసంజ్ఞ; నా
రాయణుఁ డాతఁడే ప్రణవ♦మందలి "యు" త్తన నిర్వదాఱు నాఁ
గా "య" తలంప నాఁ బురుష♦కారము సూచనసేయు లక్షణంగా. ౮౩

ద్విరదగతిరగడ.

మానవాసమదుఃఖ♦మారకము తారకము- దానవాహితభయవి♦దారకము తారకము
ధ్యానశీలమనుజో♦ద్ధారకము తారకము- దాననైష్ఠికజన్మ♦తారకము తారకము
ధరణీశ తతశుభా♦ధారకము తారకము- ధరమధుర జితసుధా♦ధారకము తారకము
నతజనావజ్ఞాత♦నారకము తారకము- తతకోటిమంత్రబృం♦దారకము తారకము
శరణాగతత్రాణ♦సారకము తారకము- కరుణామృతయుతభృం♦గారకము తారకము
వైకుంఠపట్టన♦ద్వారకము తారకము- శ్రీకంఠహృదయము♦త్స్వేరకము తారకము
శమితభక్తశ్యప♦స్మారకము తారకము- హరిపద్వర్ణమణి♦హారకము తారకము
భృత్యజనవాంఛిత♦శ్రీరకము తారకము- సత్యవాఙ్నికరవి♦స్తారకము తారకము
అష్టకష్టాఘాప♦హారకము తారకము- శిష్టతాపాపహా♦శీరకము తారకము. ౮౪

తే. తెలియఁగా నాల్గుపురుషార్థ♦ములును రామ,మంత్రజపశాలికరతలా♦మలకములగు
రామమంత్రంబుసాటిమం♦త్రంబు లేదు,తథ్యమింతయుఁ దథ్యంబు♦తరణివంశ్య. ౮౫

సీ. తీర్థయాత్రలచేతఁ ♦ దీఱనిపాపంబు, దేవసేవలచేతఁ ♦ దెగనియఘము
నుపవాసములచేత ♦ నుడుగనివృజినంబు, దానధర్మంబులఁ ♦ బోనికీడు

వ్రతగురునిష్ఠలఁ♦బాయనిపాప్మంబు, ఘనకర్మములఁ బోని♦కల్మషంబు
మంత్రతంత్రంబుల♦మాయనిపంకంబు, పలుజన్మములఁ బోని♦కలుషచయము
తే. రామ శ్రీరామ శ్రీరామ♦రామ రామ, రామ శ్రీరామ శ్రీరామ♦రామ రామ
యనుచు స్మరియించినంతనే♦యడఁగిపోవు, రామనామంబుసామాన్య♦మే మహీశ.
మ. ధరణీనాయక ! పెక్కులేల విను శ్రీ♦ద్ధం; బూర్వ నష్టాక్షరీ
వరమంత్రంబునఁ బంచమాక్షరము, శై♦వం బైన పంచాక్షరీ
స్ఫురితం బైన ద్వితీయవర్ణమును దోఁ♦చుక్ రామసంజ్ఞం; బద
క్షరవిశ్లేషముచే నపార్థదము లై♦ కన్పట్టు నామంత్రముల్. ౮౭
ఆ. "నారాయణాయ"యనుచు♦ "న శివాయ" యనుచు నా
మంత్రయుగము నిల్చి ♦ మానవేంద్ర
కాదు ముక్తి కొఱకుఁ ♦ గాదు శుభంబున
కని విరుద్ధ మైన♦యర్థ మిచ్చు. ౮౮
శా. ఆమంత్రద్వయరాజితార్ణముల స♦న్నోన్యస్థలీసూచకం
బై మాన్యం బయి సాఙ్కసంకలితమా ♦ నా "రా" "మ" లుక్ లేమిడిం
దా మోక్షంబును బాసి నిష్ఫలములౌ ♦ ధాత్రీశ ! కంఠే మను
గ్రామంబంకును రామమంత్రమును సా♦రం బంచు నూహింపుమా. ౮౯
కం. మాశికృతిదురితం బగు, భూనాయకా ! "రా" యటంచుఁ♦బూని పలికినం
జేరఁగరానీ దఘమును, వారక "మా" బద్ధ మగుక♦వాటము పగిదిన్. ౯౦
కం. ప్రణవసమం బగు నారా,యణ యనఁ దత్సమము రామ ♦ యనుశబ్దంబున్
అణుమాత్ర మైన శంకను, గణియింపకు మోక్ష మాత్మఁ♦గాంక్షించినచోన్. ౯౧
కం. వినుమ నమస్కారంబు నమో, యన నగు మత్కృతు లొసన్ప♦నాత్మార్థమురా
మునికొఱకై; శరణ మాతఁడె,యనుచుం బరమార్థతత్త్వ♦మమరుం దాసన్. ౯౨
మ. మనుజాధీశ్వర ! విన్నవాఁడవు గదా♦మంత్రార్థ సారంబు పా
వన మాయర్థము నాత్మలో నిలిపి స♦ర్వప్రక్రియల్ మాధవా
ర్పణబుద్ధిన్ ఘటియించి తత్ఫలములన్♦వాంఛింప కశ్రాంతమున్
వనజాతాయతపత్రనేత్రునిఁ దలం♦పం బ్రాఁతె వైకుంఠమున్. ౯౩
కం. దేహముఁ బ్రోచుచు జనసం, దోహముఁ బ్రోచుమను భక్తి♦దోహలమున లో
శ్రీహరిఁ దలఁచిన నేకం, దేహము మది లేదు లేదు♦దేహం బిట్టై. ౯౪
వ. అనిన ౯౫
ఉ. రాజసవృత్తిఁ దాలిచి ధ♦రాపరిపాలనకర్మశీలురై
తేజము మీఱ లోభమద♦తీవ్రదురాగ్రహకామమత్సరో

ద్వే జితచిత్తులై నపృథి♦వీపతు లుత్తమసత్త్వ మూని పే
రోజఁ జరింప నెట్టు లది♦యొప్పు మహాత్మ! యెఱుంగఁ జెప్పవే. ౯౬

కం. తామసరాజసగుణ యుత, భూమీశమనఃప్రదేశ♦ముల నెటు నిల్చున్
నేమమునఁ దద్విరుద్ధగు, నామలసత్త్వంబు నిశ్చ♦లాకృతితోడన్. ౯౭

కం. వెలుఁగుం జీఁకటు లొకచోఁ, బొలుచునె? యన్యోన్యవైర♦మున నొప్పుగుణం
బులు సాత్త్వికతామసములు, బలితంపుఁదమంబు సత్త్వ♦వశమౌ గెలువన్? ౯౮

వ. అనిన ౯౯

ఆ. మనసు కారణంబు ♦ మానవలోకేశ! బంధమోక్షములకుఁ ♦ బ్రజల కెల్ల
మనసు గలిగెనేని ♦ మార్గంబు కలుగును, విశదపఱుతు దాని ♦ విధము వినుము.

ఉ. జారధవానురాగగుణ♦సంపద చిత్తము నిండఁ, దా నెదో
తీరున గేహకృత్యములఁ ♦ దీర్చుచు సేవగలందు నాత్మసం
సారమునందు భర్తకును ♦ సంతసముం సమకూర్చుచున్న యా
జారిణివృత్తిచందమును ♦ సామ్యముగాఁ గనుఁగొమ్ము భూమిపా! ౧౦౧

కం. గంగాభంగాంతరముల, నంగము సగమొప్ప నిలుచు♦నప్పుడు నాత్మ
ధ్యానంబున నుష్ణము నధ, రాంగము శీతలము మదికి♦నగుఁగా తెలియన్. ౧౦౨

కం. ఎందు నుభయదృగ్గోళము, లందొక చూపుంచు కాకి♦యనువున ద్వివిధా
నందంబులందు డెందముఁ, బొందింపఁగ నేర్చు బుధుఁడు♦పొరపడఁ డెపుడున్. ౧౦౩

మ. తెలియన్ భాషలరెంటి నే నెఱుఁగు ధా♦త్రిన్ లోకు లవ్వానిచే
యులఁతిం బల్కినఁ దత్తదుక్తులను వాఁ ♦ డారెంటియర్థంబు ని
చ్చ లగుఁగా నెఱుఁగంగ నొక్కట; ద్విభా♦షాజ్ఞాన మీమాత్మకుం
గలదో లేదో విచారశీలి వగుమా ♦ ప్రాణనాథ! నీ వీమెడన్. ౧౦౪

వ. భవత్సంబంధి యగుజనకుం డిట్టివాఁడుగాఁడే యని యుపదేశించిన దశరథుం డతని
సెలవంది సాకేతంబున కరుగుదెంచి సంతతరామనామధ్యాన సమాసక్తచిత్తుండై
యుండె నంతఁ గొంతకాలంబు చన. ౧౦౫

శరదృతువు వర్ణనము.

ఉ. సారససారసౌరభ, ర♦సాలవికాసవిలాస, కైరవో
దారశరస్మయావహ, ని♦తాంతవనాంతలతాంతసంతతి
స్ఫారసుగంధబంధుర, స్వ♦బాంధుజనాన్వితలోకగేహ యై
శారదవేళ భాసిలె వ♦సంతమునా సుమనఃప్రమోది యై. ౧౦౬

మ. చెలఁగె న్వేణిక సైకతంబొరసి, తోఁ♦చెన్ శోషరేఖావళుల్,
వెల్వెలసెం గావఁలు వ్యక్తమై యతను కే♦ళీపాత్రమై భూజనా
వళికిన్ మోదముగూడఁ జూడ నలస♦త్వం బందె యానంబు, ని
ర్మలసారస్యము గూడె నాపగను లేఁ♦బ్రాయంపుఁజెల్వం బలెన్. ౧౦౭

తే. శారదాఽగమనంబున♦సమ్మదమున, శారదాఽగమ మెంతయు ♦ సంతసించి
భక్తి ధూపంబు లర్పించె♦వాతధూత, నవనిజపరాగపూగకై ♦ తవము మెఱయ.

చం వికలత లేక తార వెను♦వెంటఁ దగుల్కొన, యామినీవధూ
టికయుఁ జలత్పయోధరత♦టిం గనఁజేయుచుఁ గప్ప నంబరం
బొకటఁ గరాగ్రిఁ బట్ట నసి♦తోత్పలినీలలనల్ మృగాంకుఁడుం
దికమికలాడుచు న్నిలక ♦ తెప్పున నుప్పరవీధిఁ బాఱఁ గొం
చక హసియించె ధాత్రి వికి♦సచ్చసంచయకైతవంబునన్. ౧౦౮

తే. మానస మెఱింగి వర్తించు♦మానసౌక, సములచక్రంబు లెఱుఁగుట♦శారదాగ
మనముమనముసఁజనుడెంచె♦ఘనజవమువఁ, గ్రౌంచభూధరసుషిరమా♦ర్గంబు వెంట

ఉ. రాణువగట్టివచ్చు మరు♦రాణువ కింకులు ద్రుంప మంచుపై
తాణము గొన్న కాఁపుది తు♦టారముగా నెలుఁగెత్తి తోలినన్
రాణను జౌకళించి వల♦రాయమిటారితుటారి మేల్ జుహూ
రాణము లోలి గుంపులయి♦రా శుకవాణియుఁ జీరు వల్లభున్. ౧౧౧

మ. అతనుం డుజ్జ్వలచాప మెక్కిడియె రో♦పాలంబుఁడై, దేవతా
యతనంబందును దీపకోటి బయలం ♦ దాకాశదీపంబులు
న్నతనం బయ్యెఁ, బయోధి వెల్వడె రమా♦నాథుండు నిద్రాచ్యుతిం
దత ముల్లాసము భూజనాళి కొదవెన్ ♦ ధాత్రీసమారాధనన్. ౧౧౨

తే. శ్రీకుమారాభ్యుదయ మిలఁ♦జెన్నుమీఱ, రామచంద్రాంకితంబునై ♦త్రికాల దిశల
సరసకవిశస్తసూక్తుల♦సంపద లొగిఁ, బ్రబలవాసుబ్బరాయన♦వ్యప్రసక్తి. ౧౧౩

కం. కాంతారక కాంతారము, కాంతిన్ రకరకముగాఁగఁ♦గ్రాలె వియోగా
క్రాంతవధూజనతాంతక, కంతుఁడు పైరిడెనో విండ్లు♦గాఁ గొనుకోర్కిన్. ౧౧౪

కం. లలితామలకాగమములు, కలితామలకంబు లైన♦క్రమసరస్సుల్
ఫలితామ్లికనగతతు లస్ఖలితామలకంబుకంఠి♦కాగానంబుల్. ౧౧౫

వ. మనోహరంబులై యొసంగె నట్టి శరత్కాలంబున ౧౧౬

తే. స్వార్జితం బుత్తమంబు పి♦త్రార్జితంబు, మధ్యమముగాన దుర్బలు♦మాడ్కి జనక
దత్త మీనేల నేనేల♦రిత్తకేల, పీరభోజ్యంబు రాజ్యంబు ♦ విదితముగద. ౧౧౭

దశరథుఁడు దండయాత్ర పోవుట.

వ. అని సుయాణంబునకై ప్రయాణభేరిఁ జఱపించి ౧౧౮

కం. లగ్నంబు గదియఁగా హుత, భుగ్నివహమ్ముఁ దనిపి వేల్మిఁ ♦ బోలుపతి రిపు లు
ద్విగ్నులుగాఁగను దమలో, నగ్నిముఖాశీర్వచఃప్ర ♦ హర్షితమతులై. ౧౧౯

కం. అష్టామాత్యులతోడను, స్పష్టాహంకృతిని మనము ♦ పరిఢవిలంగా
నష్టాపదాంశుకులజుఁడు, శిష్టాశీర్యుక్తి నుల్ల ♦ సిల్లుచు నడచెన్. ౧౨౦

కం. ఆజికి నడువఁ దలంచిన, యాజికి రణసవనసోమ ♦ యాజికిఁ బురనా
రీజనములు ప్రీతిని నీ, రాజనముల నిచ్చి రపుడు ♦ రాజితభక్తిన్. ౧౨౧

తే. ధగధగద్వరమణిగణ ♦ స్థగిత మగుట, కాంతిపూరంబునను వి ♦ భ్రాంతిఁ జెంద
తత్పురీమండనాపాంగ ♦ తతులు దోఁచె, వెస ముగిందదర్శనారంభకము ♦ భసలము లన.

ఉ. అత్తఱిఁ దివ్యలోకనస ♦ మాగతనాకసతీహితాత్స్వయం
వర్త్తిదృఢోపగూహనవి ♦ ధానసమాదృతిసంప్రహృష్టతే
జోత్తమ "శీఘ్రమేవ భువ ♦ నోత్తరపుణ్యవతీవివాహసం
పత్తిర సిద్ధిర" స్త్వితిసు ♦ వాక్కులు మ్రింగెను ధాటికార్భటిన్. ౧౨౩

మహాస్రగ్ధర.

స్ఫుటధాటీఘోటకోటీ ♦ స్ఫురదతులఖురా ♦ స్ఫోటనాస్ఫోటితోర్వీ
తటధూళీపాళి హేళిం ♦ దవిలి యుడుపథో ♦ ద్ఘాటనంబున్ ఘటింపం
బటుతిగ్మత్విట్కులక్ష్మా ♦ పతిబలకృతదు ♦ ర్వారపీడాపిధంబున్
స్ఫుటితంబుం జేయ ధాతం ♦ బుడమి యడుగఁగం ♦ బోయెనో నాఁగనొప్పెన్.

చం. అగపడఁ జొచ్చెఁ బట్టపవ ♦ లందున తారలు; రాక పర్వ నాఁ
దగెఁ; దలయేరు నెక్కొనెఁ బృ ♦ దాకువరేణ్యున కేది భారముల్,
వగఁ బ్రవహంబు మందగతి ♦ వర్తిలె; నేమివిచిత్రమో యనం
దగి నృపసూతిదిగ్విజయ ♦ ధాటిని వ్యాప్తపరాగశక్తిచేన్. ౧౨౫

మ. ధ్వజవాతూలపరంపరాహతులచే ♦ వాపోయిన ట్లయ్యె ది
గ్ద్విజముల్; వైరికరేణువుల్ విముఖతన్ ♦ భగ్నంబులై తూలె; భూ
భుజపాళుల్ విభుతం దలర్చెను జుమీ ♦ భూమిన్ భయాధీనభూ
భుజనార్యస్రుకృశోదకర్దమమునం ♦ బోరామిఁ గారాదికుల్. ౧౨౬

సీ. తలబరువునఁ గ్రక్క ♦ దల మాన్పె శేషాహి, చేతులు లేమికిఁ ♦ జింతనొందె
నలభయావహఘనా ♦ హవము హేమాద్రిశృంగ, గ్రాలునో యనియెవ ♦ రాహవరుఁడు
ఒకకరంబునఁ బట్ట ♦ నోఁ అగునో మఱియొండు, దెస సని దిక్కరుల్ ♦ దిగులుచెందె
నడిమీఁపు కడుమిట్ట ♦ యిడఁ బాదు లేదని, వెతఁజెందె లో మొగ ♦ పిఱికితాఁడు

తే. వరపదాతిపదాహతి ♦ నడిపడంక, ధరణిభరణకిరణహతి♦పనులు పరులు
వోలెఁ దహతహలాడిరి ♦ పుడమిఁగలదె, ధారణీనాయకుని జైత్ర♦ధాటి సాటి. ౧౨౬

సీ. నవకంపుబుక్కాము♦నవురుదాల్చెనుమింట, నృపుధాటిఁబరికించు♦నెలఁతలకును
బెట్టనినునుబూది ♦ పట్టులై కనుపట్టె, వైరికాంతాముఖ♦వ్రాతములను
జెంగావిరంగారు ♦ రింగులై లంగిన, కంగోరు లయ్యె ది♦శాంగనలకుఁ
దారాడునదనేదిఁ ♦ దారాడకున్నను, గోరాడుటయ్యె ది♦క్కుంభులకును

తే. దిగ్జయారంభవేళ ధా♦త్రీతలేంద్ర, సమ్యగర్పితభూపపుం♦జంబు లయ్యె
విష్ణుపగమున కపనీశ♦విపులసైన్య, ఘట్టనోత్థితభూపరా♦గంబు లపుడు. ౧౨౭

వ ఇట్లు చనిచని నీవాఁడ నన్ను తేఁకులపోఁడిమి మాపక నూడున నెదిరిన వేఁడిమి
చూపి తేఁజిల్లుచుఁ జనుచు ౧౨౮

ఉ. కొందఁకు కొల్లలం గొనఁగఁ ♦ గొందఁకు పూర్గ్రహదాహ మేయెడం
గొందఁకు రత్నహింస లిడఁ ♦ గోముఖులం జెఱవెట్టఁ జెయ్యెడ
న్నో రె జగత్త్రయీజనము♦నోవిత తాద్భుత హేతుభీకరో
దారభుజాబలం బరివి♦తానముమీఁద నె చూప నాజలోన్. ౧౩౧

చం. ధరణిపుఁ జూచిచూచి విబు♦ధప్రముదల్ మదనాశుగాహతిం
బొరిఁబొరి స్రుక్కుచుందురు వి♦భుండు దశాజయధాటి వోవ స
గరమున వానిఁ దాఁకున్నపు♦కాండముల న్వరియింపఁ జొచ్చి రా,
స్మరశరవశ్యచిత్తలగు♦మానికి దారుల కేటికూరుముల్? ౧౩౦

కం. కుంతలవల్లభసురుచిర, కుంతలదీధితులు వెలసెఁ ♦ గోసలధరణీ
కాంతిపదాంబుజసక్తి, స్వాంతనటన్మధుకరాళు ♦ లై య య్యెడలన్. ౧౩౨

కం. స్వబలము పలాయనంబై, న బటాబూరంబు చెడి వ♦నంబులఁ బడుటన్
శబరాధీశున కప్పుడు, శబరాధీశత్వ మవని ♦ శాశ్వత మయ్యెన్. ౧౩౩

ఆ. నే వరాటకాఖ్య♦నెగడుదుఁ బ్రజ మాన, మునను నను గణించు♦మొదల నీదు
కరుణ కలిగెనేని♦గాంగేయ సమముగాఁ, దూఁగఁగలనునన్నుఁ♦ద్రోయవలదు. ౧౩౪

వ. అనిన నతని నాదరించె నంతి నొక్కపెట్ట రాపట్టు లందఱపై దాడివెట్టుటనీతిగామి
శక్తుఁ డయ్యును బ్రాజ్ఞుం డగునద్ధరారమణుం డొక్కొక తేప నొక్కొక్క దిశ
భూపతులన్ జయింపఁ బోవుచుఁ బ్రాధ్వంకృతసమస్తరాజన్యుండై విహరించు
చుండ నొకనాఁడు సుమంత్రుండు ౧౩౫

కం ఇది దక్షిణకోసల బల, మదమున భూభుజుఁడు భాను♦మంతుం డేలున్
ముదమున నత్రివచించిన, మదిరాక్షికి జనకుఁ డితఁడు ♦ మహీపా! యనుచున్.

చం. అసినను లెస్సగాక బల ♦ మంతట నంతట నిల్వఁ బంపు చే
కొనకుము యుద్ధకృత్యములు ♦ గొబ్బునఁ బాళెము సేద దీర్పుకోఁ
బనుపుము మంత్రులం బిలిచి ♦ భావనసేయుఁడ మెల్లకార్యముల్
మనమున నంచుఁ బల్కిన సు♦మంత్రుఁడు పిల్వఁగఁ బంచె మంత్రులన్. ౧౩౭

వ. వార లరుగుదెంచి సర్వంబు విని వసిష్ఠాదు లైన పెద్దలతోడ నాలోచించి సందే
శంబుపుచ్చుట లెస్స యన నట్లకాక యని వారలం బోవఁ బనిచి నిజపటకుటీరా
భ్యంతరమునకుం జని వసిష్ఠు ధ్యానించిన నతండు విచ్చేయుటయు నమస్కరించి
నిజమనోగతం బెఱుంగఁ జెప్పి యిట్లనియె ౧౩౮

ఉ. ఆలలనాభిరూప్యశుభ♦వామలశీలకథాసువర్ణముం
జాలఁగ నించుచున్ శ్రవణ♦శష్కులిపాత్రి నింతెచింతెనా
తూలిక నంతరాళమునఁ ♦ దోయ్యలి మానసచిత్రికాగుఁ బా
త్యా! లిఖయింపఁ గన్నులు య♦థార్థ మెఱుఁగఁ గఁ గోరెడుం గడున్. ౧౩౯

వ. అని వచియించుటయు నతండు భావి భావించి యట్ల కావించెద నీ వీసాయంతన
సమయంబున నిచ్చటి కనతిదూరంబునఁ జక్కటిపొదుపుమూలచాయ నరుగు మం
దొక్క ప్రమదవనంబు గల దందు నీనయనపర్వం బగు నని పల్కియదృశ్యుండయ్యె
నంత దశరథుండును గల్పప్రాయంబులుగఁ దోఁచుక్షణంబుల నెట్టకేలకు గడపుచు
నేఁడేల సూర్యుండు మందగమనుం డయ్యెనని యెంచుచు సాయంసమయంబగుడు
ముని నిర్దిష్టమార్గంబునం జని ప్రమదావనంబుఁ జొచ్చెడు. ౧౪౦

చం. తరుణకుసుంభవర్ణపరి♦ధాననిబద్ధకటప్రదేశయై
తరుణి నిజాంశుకాంచలము ♦ తా నిటులట్టులుఁ దూఁగియాడ సిం
ధురగమనంబు దోఁపఁ జను♦దోయి మిథోధికకర్షణంబునన్
సరములరాల్ప మౌక్తికర♦జం బరుదెంచుచునుండఁ గన్గొనెన్. ౧౪౧

వ. ఇట్లు చూచి మెచ్చి తలయూఁచి తత్క్రీడావినోదావలోకనకౌతూహలియై యుప
దాంతరనికుంజపుంజంబులమాటున డాఁగి యుండె నని శుకయోగి పరీక్షిన్నృపా
గ్రణి కెఱిఁగించిన తెఱంగు ౧౪౨

ఉ. వా(స)వరత్న మేచకసు♦వర్ణ! సువర్ణపటా! పరాత్పరా!
వాసవపుత్రసింహశర♦భా! శరభాసితహస్తపుష్కరా!
వాసరరత్నవంశ్య! ప్రతి♦భాప్రతిభాసిత! భద్రభూధరా
వాస! రఘూత్తమా! ప్లవగ♦వల్లభవల్లభ! జానకీశ్వరా! ౧౪౩

పంచచామరము.

ర(మా)మనోహరా! నగాధి♦రాజనందనార్చితా !
రుమామనోహరాత్మమిత్ర ! ♦ రుంద్రకీర్తిశోభితా !
సుమాంబకోపమానరూప ! ♦ సూర్యవంశదీపకా !
సమస్తదేవశస్త ! భద్ర♦శైలరాజమందిరా ! ౧౪౪

గద్యము.

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందమిళిందాయమానమానసత్వ
మహావైభవ వానిలికొలను రామచంద్రరాయతనూభవ
సుజనవిధేయ సుబ్బరాయనామధేయ ప్రణీతంబైన
శ్రీ కౌసల్యాపరిణయంబున
ద్వితీయాశ్వాసము

శ్రీరామచంద్రార్పణమస్తు.

శ్రీరామచంద్రాయనమః.

శ్రీకౌసల్యాపరిణయము.

తృతీయాశ్వాసము.

యమిసవనత్రాణప
రాయణ! దీనార్తిహరణ♦ రాజాభరణా!
ధీయుతనుతచరణా! నా
రాయణ! నతశరణ! వినత♦రాజాభరణా! ౧

తే. అవధరింపుము దేవ! మ♦హానుభావ, భావనాతీతవైభవ♦పరమయోగ
భావసంభావకరుణాస్వ♦భావుఁడైన, బాదరాయణి యిట్లను ♦ సాదరముగ. ౨

మ. అతనుద్వేషితమిస్రసార్థకనిజా♦ఖ్యాతుండు భాషావధూ
న్నతవక్షోరుహచందనాయితదిశా♦నాఢ్యముక్తావళీ
కృతగంగాధవశేఖరాయితసుర♦గేయప్రథాశాలి యో
క్షితిపా! దక్షిణకోసలాధిపతి మిం♦చెన్ భానుమంతుం డనన్. ౩

తే. అతనిదేవేరి జితకుసు♦మాస్త్రనారి, దీనజనకల్పవల్లి సా♦ధ్వీమతల్లి
యధరజితబింబ లసిత♦ఫాలాపహసిత, చంద్రభాగ యనం దగు♦చంద్రభాగ. ౪

-- చంద్రభాగ భానుమంతునితోఁ దనసంతానవాంఛం దెలుపుట. --

ఉ. ఆవరవర్ణినీసహితుఁ♦డై హితరీతిని బెద్దకాల మా
భావభవాభరూపుఁ డను♦భావ్యమనోభవకేళికావినో
దావహమానసుండయి ని♦రంతర సంసరణైకభోగ్యసౌ
ఖ్యావహపుత్రలాభజని♦తామలమోదముఁ దా నెఱుంగమిన్. ౫

ఉ. దానముచేసి, చేసి యవ♦ధానమునన్ ధరఁ బాలనన్, హరిన్
ధ్యానము చేసిచేసి, సువి♦ధానము దప్పక యజ్ఞకోటులం
దా నమరాళిఁ గొల్చి, పరి♦ధానము లర్థుల కిచ్చి యిచ్చి, సం
తానముఁ గాన కెన్నిసువి♦ధానముల న్మదిఁ జింతసేయుచున్. ౬

ఉ. ఆవిభుఁ డొక్కనాఁడు కన♦కాంచితసౌధవితానసీమ మో
దావహమాలికాసురభి♦తామితమార్దవహంసతూలికా
భావితతల్పమందుఁ బరి♦భావితవాసవభోగభాగ్యుఁడై
శ్రీవెలయ న్విహింపఁ బతి♦చిత్త మెఱుంగుచుఁ జంద్రభాగయున్. ౭

ఉ. దీనత దోఁపఁ బల్కె సుద♦తీమదనా! మదనాగమం బనూ
చానులమై గ్రహించి నెఱ♦జాణతనంబున మీఁటినార మే
లా? నిరతంబు నుల్లమున ♦ హాయి జనింపమి నేవగించెదన్
మానవలోకనాథ! వినుమా ♦ గనుమా ఘనమానసంబునన్. ౮

ఉ. వల్లభ! నేఁటిదాఁక రతి♦వల్లభుక్రీడలఁ గూడు టెల్ల నా
యుల్లమునందు వ్యర్థ మని ♦ యూహ యొనర్చెద; నట్లయౌఁ గదా
పెల్ల గువేడ్క మొల్కలెత్తెఁ ♦ బెంచి శ్రమింప ఫలాభికాంక్షచే
సల్లలితానసీజ మరు♦సం బొనగూర్చునె గొడ్డు వోయినన్. ౯

ఉ. ఆవిధి సంభవించె వసు♦ధాధిపచంద్రమ! నాదుచందమున్
భావనసేయఁ బెంపెసఁగు♦భావజుకేళిని దేలు టెల్ల శో
కావహమయ్యెఁ జిత్తమున ♦ హర్ష మొకింతయు లేక, వంశమున్
గావఁగ వ్రేలెఁ డంతమొల♦కం గనుపుణ్యము లేమి వల్లభా. ౧౦

ఉ. ఆటలఁ గొన్నినాళ్లు, తన♦యావళిఁ గాంచుటలెల్లఁ బెద్దజం
జాట మటంచుఁ గొన్నిదివ♦సంబులుఁ బుచ్చితిఁగాని పిమ్మటన్
సాటివధూటికామణులు ♦ చంకలబిడ్డల ముద్దులాడ నా
రాటము సిగ్గు దోఁచెను ధ♦రావర! వంజతనంబుఁ జూచినన్. ౧౧

ఉ. సిగ్గునఁ గొన్ని నాళ్లు, తమి♦చేతను గొన్నిదినాలు, చింతచే
మ్రగ్గుచుఁ గొన్ని నాళ్లు, నవ♦మానభరంబునఁ గుంది కొన్ని నా
ళ్ళగ్గతిఁ బోవ, లోన సర్మి♦యించితి, నావలఁ బూజ సేసితిన్
సిగ్గటి బాహిరంబుగనె ♦ శ్రీతరుణీచరణాంబుజాతముల్. ౧౨

కం. కుడువను గట్టను గలిగియు, బుడుతల ముద్దాడుభాగ్య♦మును లేమి నయో
యడవిని గాచిన వెన్నెల,వడు వా యెను నాదుబ్రతుకుఁ ♦ బరికింపఁ బతీ. ౧౩

సీ. చంటిపాపలనునుఁ♦బంటినొక్కులు లేని, కుచములు కుచములే ♦ కువలయేశ!
యనువుగాఁ దనకూన ♦ లాడఁ జూడనియట్టి, కన్నులు కన్నులే ♦ సన్నుతాంగ!
తప్పడుగులవచ్చు♦నప్పాప నెత్తని, చేతులు చేతులే ♦ పూతచరిత!
తొక్కుఁబల్కులబిడ్డ ♦ నొక్కిముద్దాడని, పెదవులు పెదవులే ♦ మదనరూప!

ఆ. బొరసాఁచికొనుచుఁ ♦ బైపడి మెడఁ గ్రుచ్చి, మీఁదికెగయఁ బ్రాఁకి ♦ మేలిపలుకు
లొనరఁ బైటఁ జార్చి ♦ చను వేఁడు సుతు లేని, సుదతి బ్రతుకు బ్రతుకె ♦ సుందరాంగ!

చం. నిరుపమరాగయుక్తుఁ బతి ♦ నిన్, గుణవంతుల నాత్మజాతులం
దరుణులు గోరుచుండుదురు ♦ ధన్యునిఁ బొంది నిను న్మదీప్సితం
బరయ నొకండు సాగె, మఱి ♦ యవ్యయసౌఖ్యనిదానసూనులా
భరమ లభింపమిన్ మనుట ♦ వ్యర్థము దోఁచెను నాకుఁ జూడఁగన్. ౧౫

చం. అనుచును విన్నఁబాటు వద ♦ నాబ్జము ముంపఁగఁ జంద్రభాగ ప
ల్కిన విని చేరరాఁ దిగిచి ♦ కేలను దన్వి! భవద్విచారమో
యనుపమభవ్యమౌఁ జుమి, తె ♦ దర్థ మపేక్షిత మౌట దానికై
పనిగొని సత్ప్రియత్నముల ♦ వారక చేసితి నెన్నియేనియున్. ౧౬

ఉ. చేసితిఁ బెక్కుజన్నములఁ ♦ జేసితి నెన్నియొ సద్వ్రతంబులం
జేసితి భూరిదానములఁ ♦ జేర్చితిఁ జిత్తమునందు వెన్నునిన్
గాసియ కాని వేఱొకటి ♦ గానఁ జుమీ ఫలితంబు సర్వమున్
వీసరవోయె నా యెడను ♦ వెన్నునకు న్దయ లేమి నంగనా! ౧౭

కం. కాన నతకల్పకం బగుఁ, గాన రమారమణుఁ గూర్చి ♦ కాన నియతిమైఁ
బూనెదఁ దపంబు; శీతరు, గానన! యిట నీవు సలుపు ♦ మా హరిపూజల్. ౧౮

చం. అని హృదయేశుఁ డాడిన ప్రి ♦ యాప్రియవాక్యము లాలకించి యా
వనజదళాక్షి పల్కె నను ♦ బాసి చనం దగ నౌనె కాన? కో
యనఘ! స్వధర్మకామముల ♦ "నాతిచరామి"యటంచుఁ బల్కవే?
గొన మధికంబు గాదె కవ ♦ గూడి తపం బొనరింప దంపతుల్? ౧౯

చం. ప్రియ యిటు లాడ మే లనుచుఁ ♦ బిల్చి యమాత్యుల నెల్ల సర్వముం
బ్రియమునఁ జెప్పి రాజ్యము స ♦ మేధితరక్తిని నప్పగించి భా
ర్యయుఁ దన వెంట రాఁ జని య ♦ రణ్యముఁ జేరి శుచిస్థలంబునం
దయుగతిచే జితేంద్రియత ♦ నాలు మగండుఁ దదేకభక్తిమై. ౨౦

✱ భానుమంతుని తపస్సునకు మెచ్చి విష్ణువు వరంబులిచ్చుట. ✱

చం. చలిపిన ఘోర మాతపము ♦ సంతసమంది రమామనోహరుం
డలరుచు భార్గవీసహితుఁ ♦ డై భవదీప్సిత మెద్ది వేఁడుఁడీ
ఫలితము సేయువార మన ♦ భక్తి నమస్కృతు లాచరించుచుం
గలితనిటాలహస్తపుట ♦ కంజముల న్నృపచంద్రుఁ డిట్లనున్. ౨౧

కం. దేవా! ప్రత్యక్షంబై, కావలసిన దెద్ది యనఁగఁ ♦ గామ్యము వేఁడన్
మావంటి వెడఁగు లీయిల, పై వెదకినఁ గలరె యైనఁ ♦ బంకజనాభా! ౨౨

శా. సంతానార్థముగాఁగ నిన్నుఁ జెచి విశ్వస్తుత్యా! యీనిష్ఠలం
గాంతాయుక్తుఁడనై ఘటించితిని నిష్కాముండ నే నెట్లు? శ్రీ
కాంతా! ని న్ననిఁ దుచ్ఛకామ్యముల వేఁడంగోరఁగా నొల్ల నా
కాంతారత్నమునం దనూభవుఁడవై కారుణ్యముం జూపవే. ౨౩

కం. అటులైన నిహపరంబులఁ, బటుతరముగఁ బొందఁగలను బద్మాక్ష! భవ
త్స్ఫుటకారుణ్యము పేర్మిని, ఘటియింపుము నాదుకోర్కెఁ గాదనక వెసన్. ౨౪

చం. అన విని పిన్ననవ్వు దొలఁకాడఁగ భూభుజుఁ జూచి పల్కె నా
యన! భవదీయపుత్రకుఁడనై జనియింపఁగ రాదు నాకు, నీ
తనయకు నాత్మజుండ నయి తథ్యము నీకు శుభంబుఁ గూర్తు, నం
దను ననుఁ గోరివాఁడవు గదా జనియించును నీకుఁ బుత్రుఁడున్. ౨౫

వ. అని యంతర్ధానం బయినఁ దదీయకరుణావిశేషంబున కచ్చెరు వందుచు వారు
పురంబునకుం జని రంత వరప్రభావంబునఁ జంద్రభాగకు నెలమసలుటయు. ౨౬

కం. బలిసెను నడు మలసెను నడ, నెలసెను నూఁగారు మోమునే వెవి ల్లోకకై
గలసెను వళు లొలసెను నిదు, రెలు మనుపయి నాస సతికి రహియించె నటన్.

కం. కోకనదచారువదనము, ప్రాకటనవనవపరాగరాజిత మగు శ్రీ
కోకనదం బన ధవళ, శ్రీకలితం బయ్యె గర్భచిహ్నము దోఁపన్. ౨౮

కౌసల్యాదేవి జననము.

వ. ఇట్లు నెల లంతకంతకు నెక్కుటయు రాజానన వైజననంబున నొక్కతనయ నొక్క
తెఁ దనయఁ గాంచినఁ దద్వృత్తాంతంబున కలరి నృపుం డుత్సవంబు సేయించి
యమితోత్సాహంబునఁ బొదలుచుఁ బుత్రునకు భామమంతుం డనియుఁ గూఁతు
నకుఁ గౌసల్య యనియు నామకరణంబులు గావించి సంతోషాంబునిధి నోలలాడు
చుండె నంత నక్కౌసల్యయు దినదినప్రవర్ధమానయై. ౨౯

మ. తనతో నాడెడితోడిబాల యొకచేతం బుండరీకంబు నొ
య్యనఁ దాల్పంగఁ బసిండిబొమ్మ యల కన్యారత్న మవ్వేళ దా
సిని బంగారపుఁదమ్మిఁ దె మ్మనఁగ సుశ్వేతాంబుజం బొండుఁ గై
కొని చేనియ్యఁ దటాలున న్మదినిం బొంగుం బూరితేచ్ఛంబలెన్. ౩౦

వ. ఇట్లబ్బాలామణి కన్యాత్వంబు గడచిన. ౩౧

మ. నవలావణ్యరసాభిషేచనవిధి న్వక్త్రాబ్జ మిం పొంద సొం
పవువక్షోరుహమంజరుల్ మలఁపుచూపన్ వా తెఱన్బింబముం
దవులంగాఁ దనురక్తిమంబు నయనాంతప్రేక్షణేందిందిరా

రవిహారం బొలయన్ మనోజ్ఞనవసౌ♦రభ్యం బుపాసింప హ్రా
ద్భవనామోదము మీఱఁ బ్రాయ మనును♦ద్యానంబు పుష్పించినన్. ౩౨

మ. వలరాయుం డలసీరుపాయ మను భ♦వ్యం బైనకాలంబునన్
లలనాదేహగృహప్రవేశమును జ♦ల్పం డెంకిఁ గై సేయుత్రో
వలు నద్యోన్ మణిగాసనంబు నవలా♦వణ్యంబుగాఁ, బైఁడికుం
డలుగా వత్సరుహంబులుం, గలువదం♦డల్ గాఁ గటాక్షావళుల్. ౩౩

కం. పొడమెను గుటిలత చూపుల, ముడి కందనికురులు పాద♦ముల నటియించెన్
నిడు పయ్యె నంగదట్టము, నడుమంతరమందుఁ జిక్కె ♦ నడుమంతరమే. ౩౪

మ. జనయిత్రీచరణాభివందనము వాం♦ఛం జల్పి యేతెంచునం
తనె యాయాసభరశ్రమాలసత స్వే♦దం బూరె రక్తాబ్జఖే
లనజాతారుణిమంబు పాణి నిడె బా♦లా! పాయదే యంచుఁ దాఁ
గనఁగాఁ జేయు సకిన్ సతీమణియు వే♦డ్కం బాణిరక్తాబ్జమున్. ౩౫

వ. ఇట్లజ్ఞాతయౌవనయై చరించునచ్చంచలాక్షికి వివాహంబు గావింపఁ దగినమనువు విచారించుచు. ౩౬

భానుమంతుఁడు కౌసల్యకు మనువు విచారించుట

ఉ. ఆనృపుఁ డొక్కనాఁడు విన♦యజ్ఞనయజ్ఞులు మంత్రులోలి దు
ర్మానవిహీనవిజ్ఞజన♦మాన్యవివేకులు ప్రాడ్వివాకులున్
జ్ఞానవిశిష్టశిష్టులు మ♦నంబున భక్తిని గొల్వఁ గొల్వులో
మానితరీతిభవ్యగరి♦మన్ రహిమించి చెలంగు చుండఁగన్. ౩౭

తే. రాజకీయక్రియావిచా♦రంబు దీర
వివిధవార్తాప్రసంగంబు ♦ విస్తరిల్లఁ
దనదుకూఁతురు కౌసల్య♦కు నుచితంపు
మనువు నెమకంగఁ దలఁచి యా♦మనుజవిభుఁడు. ౩౮

వ. సకలదేశాధీశగుణాగుణబలాబలంబులు విచారించుచున్నతఱి దౌవారికుం డత్రిరాక విన్నవించుటయు. ౩౯

అత్రి భానుమతుం జూడవచ్చుట.

తే. అరిగి యెదురుగ నర్ఘ్యపా♦ద్యాదివిధులఁ, బూజనముసల్పి కొలువంగ♦భూజనంబు
లోనికిని దెచ్చి యాసనా♦సీనుఁ జేసి, భక్తితాత్పర్య మెసఁగఁగఁ♦బలికె నిట్లు. ౪౦

తే. క్రూరదుర్వారసంసార♦ఘోరసంత, మసగహనసీమ బంభ్రమ్య♦మాణులైన
మాదృశుల్ దరియింపఁగ♦మార్గమున్నె, మీకృపాపాంగదీధితుల్ ♦సోఁకకున్న? ౪౧

వ. నిరంతరనారాయణనామపారాయణపరాయణులును నిష్కారణకరుణాతురాయ
ణులు నగుతా రిచ్చోనిచ్చేయుట నాయిచ్చఁగలకచ్చులు గడతేఱె ధన్యుండనైతి
నని యచ్చపుభక్తి విన్నవించి కుశలప్రశ్నంబు గావించి స్వాగతకారణం బడుగుట
యు మచ్చిక మీఱ మునివరుం డిట్లనియె. ౪౨

కం. నీబోఁటి నేలనేలఁగ, మాబోఁటుల కేమికొదవ♦మానవనాథా!
రేబోటిమగఁడు వెలుగం,గాఁ బాటిలదే చకోర♦కములకు ముదముల్? ౪౩

చం. కొదవలు లేవు మాకు నృప♦కుంజర! సుమ్ము తమంతఁ దారునై
వదలక వెల్తిగాక కల♦వస్తువులన్నియునుండె భవాదృశుల్
ముదమునఁ గూర్చుచుండుటను ♦ మోదమ మాకుఁ, దపస్సు లెస్స, మా
కదుపులు మేల, నిర్భయము♦కాననము ల్వనముల్ ఫలీద్యముల్. ౪౪

కం. నీసేమ మరయ వచ్చితి, భాసురరవితేజ! యనిన ♦ బద్ధాంజలియై
కోసలవల్లభుఁ డనె నీ,దాసుఁడు మీదర్శనమున ♦ ధన్యుం డయ్యెన్. ౪౫

కం. నాపుత్రిక మునినాథ! స్వ,భూపుత్రసమానుఁ డైన♦భూనాథున కే
నీపట్ల నీయఁ దలఁచెద, నీపనిచినయట్ల చెప్పుమ ♦ నిస్తులు నొకనిన్. ౪౬

వ. చరాచరంబుల మీమనోగోచరంబు గానిపరమాణువు లేదు. దయావంతులరై
యెఱిఁగింపరే యని కౌసల్యను రావించి మ్రొక్కించిన నాశీర్వదించి. ౪౭

కం. ఆకూతం బెఱిఁగించెద, సాకేతం బేలునట్టి♦జనలోకధవుం
డీకాతరనయనకుఁ దగు, లోకోత్తరచరితుఁ డతఁడు ♦ లోకారాధ్యా! ౪౮

వ. అతనిపురం బైనయయోధ్య మహిమంబును దశరథుబలరూపవిభవంబులు నీవె
ఱింగియుందు వైనను నిట్టికార్యంబులపట్ల వరునిగుణాగుణంబు లంద ఱెఱుంగుట
దగు నందు నీబాలారత్నంబు మదినెఱుంగు టావశ్యకంబు గావున విశదీకరించెద
విను మని యిట్లనియె. ౪౯

అయోధ్యాపురవర్ణము

కం. చటులభటాకుటిల ఘటా,పటలరటనదళితదిగ్వి♦భాగ మయోధ్యా
పుటభేదన మరిజనహృ,త్పుటభేదన మనరు నమర♦పురికిన్ సరియై. ౫౦

సీ. వీటులా చక్కని♦బాటలా కొమ్మరైన, పేఁటలా పురలక్ష్మి♦పేట లగుచుఁ
దోఁటలా శృంగార♦వాటులా రొదసేయు. తేఁటులా సరసులు ♦ దేటలోలుక
లేటులా చివుకను♦దాఁటులా కడిమిడి, చోటులా చేగట్టు♦పేటులందు
బోటులా వారల♦నీటులా ముద్దుల, మాటలా సొంపుల♦మూట లగుచుఁ
తే. బాటలా వారియాటలా ♦ దీటులేని, కోటలా జాలమేటులై ♦ యోటలేని
ధాటినాఘోటులా ద్విజ♦కోటు లెన్నఁ, బోటిగనరామి నవ్వీటి♦సాటిగలదె? ౫౧

కం. ప్రామినుకుల పెన్నిక్కలు, ప్రామినుకుల వేల్పులేమ ♦ రంగస్థలముల్
భూమిసురజ్యేష్ఠులవా, ల్భూమిసురజ్యేష్ఠసములు ♦ పురమున విప్రుల్. ౫౨

చం. అపుర సహస్రశీర్షుఁ డగు ♦ నాదిఫణీంద్రుఁడు భాషలందు వె
య్యావ దగు పాలు నాలుగవ ♦ యంశముఁ బూర్ణకళాఢ్యుఁ డైకళా
ధరుఁడును బోలుచుండ్రు వసు ♦ ధాబుధులన్; ద్విజరాజనామముం
ద్రవశమె వారిఁబోల ద్విజ ♦ రాజసమాఖ్యము లేదె పక్షికిన్. ౫౩

సీ. కృతులిచ్చినను బహూ ♦ కృతులిచ్చుచుందురు, నతియొనర్చినను మ ♦ హోన్నతిఘటింత్రు
వెలిచవియన్నను ♦ వెలిమాలపనియంద్రు, ప్రజలనెల్లను దమ ♦ ప్రజలెయంద్రు
దర్పువే డెలచొప్పు ♦ దర్పణిఁ జూడరు, స్వారిపోవగు జారి ♦ నీరతేచ్చ
నాడిబొంకరు వేడ ♦ నాస్తియంచాడరు, దుష్టులఁ బొత్తుఁ ♦ దొలఁగియుందు
తే. రాజి నెదిరిన వీరారి ♦ రాజవరులు, రణపదమునను శిమలందు ♦ గణనమీఱ
నొందువర్ణంబు మునుచేప్ప ♦ కుండవిడరు, వెలయునవ్వీటిలో రాచ ♦ కొలమువారు.

ఉ. మేకొని వేలనేకడఁగి ♦ మీఱఁగనేరఁ, డొసంగి యప్పులం
గైకొనలేఁడుగా ఘనులు ♦ గ్రమ్మఱ నీయకయున్న, మెండువా
కూఁకలటంచు నర్యవర ♦ కోటులు కంధి జడాశయుండు ర
త్నాకరుఁడే? యటంద్రుపయి ♦ నప్పతియై కనుచుండ భంగముల్. ౫౫

సీ. కేదారముల నెల్ల ♦ భూదారములచేతఁ, గేదారములఁ జేసి ♦ కీర్తి వెలయ
రా జనంబులు వేడ ♦ భోజనంబుల కిచ్చి, రాజసంబుల నిష్క ♦ రాజులొసఁగి
కోటీశహస్తులై ♦ కోటీశు లౌచుఁ గి, రాటేశులకు నప్పు ♦ పూఁటవడక
పాటీరపంకంబె ♦ పాటీరపంకంబు, శాటీరమ వరాశి ♦ సంచయంబు
తే. గాఁగ మాలుగుఁబోతులై ♦ కడఁకచెడక, రాలుగాయతనంబున ♦ రచ్చకెక్క
కఖిలకృషికార్యములను స్వ ♦ యముగఁదీర్చి, శ్రీలఁ జెన్నారు హాలిక ♦ పాళియచట.

మ. ఘనవిఖ్యాతిని గాంచి యుండినను ద్రా ♦ గన్ క్షారనీరంబులే
మనకున్ దాపుర మయ్యె నంచు మదిఁ బ ♦ ల్మాఱాడుచు న్మబ్బు లీ
వనము ల్దీపి నెసంగె నేఁడు బళిరా ♦ ప్రాప్తంబు మే లంచు జీ
వనదోజ్జీవనదంబులై నపరిఖా ♦ వాఃపూరముల్ గ్రోలెడున్. ౫౭

చం. నిరుపమదానధార నవ ♦ నీరజముం బొడవాప సర్వముం
జరణములందు మేఘమును ♦ సాగరి మాశ్రవణాంతికంబునం
దిరపుకొనంగ సిగ్గున మ ♦ దేభసమూహము లొప్పమీఱఁగాఁ
బురజనతావదాన్యగుణ ♦ ము న్వినుతింప వశంబె యేరికిన్? ౫౮

ఆ. సప్తసప్తిగుప్త♦సప్తసప్తిరథంబు, మునుఁగు దాఁటలేక♦వనధి నొందు
ననుచు నగుచు సప్త♦వనధుల దాఁటుట, సప్తినామ మొందె ♦ జగతి హరులు.

కం హరిహయహయ హరిహయరథ
హరిహయముల జవనగరిమ ♦ నదటున గెలుచున్
హరిహయ హరిహయరథహయ
హరిజిత్వరలీల నెసఁగు♦హరు లాపురిలోన్. ౬౦

మ. గమనం బొక్కవిధంబ, చిత్రగతులం♦గాన్పింపఁగా లేఁడు, వే
గ మనన్ జాములునాల్గు ద్రోలును జుమీ ♦ కంజాప్తుదవ్వున్, నిజాం
గ మనం బిచ్చకకుంటు, శాత్రవ్రులుదాఁ♦కం దేరి వేత్రోయు శృం
గమునందుండి పయోధి నంచు నగుదున్ ♦తుత్తిల్ రవిప్రాజితన్. ౬౧

చం.సురపురసాలముం దవిలి ♦ చుంబనకేళిని దేల్చుచుండు నా
పురవరసాలము న్నిపుల♦పూగము లెక్కుడు వేల్పుటాండ్రతో
సరసులపజ్జఁ గ్రొంజిగురు♦సజ్జలఁ బూవులసెజ్జనాకముం
దరియఁగఁ దాపయూఁ బునను♦జెల్లిసాల ము టంచుఁ బల్కెడిన్. ౬౨

ఉ. గిరధపప్రభావుఁడు భ♦గీరథుఁ డుర్వికిఁ దెచ్చె నభ్రిభా
గీరథిఁ జిత్రమా? తలఁప ♦ గీరథయాన లహర్ముఖంబులన్
సారతరాంజనైగమసుధ♦చర్చల నచ్చలుచోన నాడ జం
భారి విభాకరాత్మభవ♦నాకము నేగతిఁ జేరెనో యనన్ ౬౩

చం.లలనలకన్నుసన్నల మె♦లంగు ననంగుఁ డనంగ నేలొకో
యలయక వాడవాడ నుసు♦నమ్ముల నమ్ముచునుండు నెచ్చెలుల్
గలయఁ బ్రదక్షిణించు ఝష♦లాంఛనునాఱులు గల్గునారలుం
దలముగ మారుమావుల న♦వల్చెడిసాంకవగంధు లొప్పఁగన్. ౬౪

ఉ. గీతనినాదపూరితని♦కేతనకేతనజాతి మారు! సా
కేతము డాయ వచ్చు సుర♦కిన్నరముఖ్యుల దూరయానసం
జాతమహాశ్రమంబు సనఁ ♦ జల్లఁగ వీచు ననంగఁ దత్పురీ
పూతజనాళియయ్యతిథి♦పూజల మేర లెఱుంగ శక్యమే. ౬౫

చం.ఘనకురువిందవజ్రమణి♦కాండముల న్విలసిల్లుగోడల
న్గొన బగుమేడలం దిరుగుఁ♦గోమలు లావల నత్తలిండ్లకుం
జని యట రేల నిర్లు గని ♦ చయ్యనఁ దర్జని మోపి ముక్కునన్
గస మిది మాపురంబున న♦నంగ నెగాదిగఁ జూతు రజ్జనుల్. ౬౬

చం.రస వగ్రాలఁ జాల మగ♦రాల్ మొగరాలనిగారవుంబసల్
పొసఁగఁగఁ గ్రొంబసిండినును♦బొమ్మలు బొమ్మలఁ బొమ్మ్రపొమ్మనున్

వెస జవరాంద్రపాట విను♦వేడుకఁ జేరెడి వేల్పుఁగొమ్మలం;
గొసరుచు వారు పాట విని♦గొబ్బున బొమ్మలై యాడు రచ్చటన్. ౬౭

ఉ. శ్రీలసితానిమేషకబ♦రీమతులున్ లలితోరగాంగనల్
లోలవిలోకనాభినయ♦లోపమునన్ వరనర్తనంబున
న్గాలుపదద్వయీకలిత♦రమ్యవిలాసవిహారహీనతన్
బాలిశ లంచు రెంట నుతి♦పాత్రలు పాత్రలు వోల్తు రప్పురిన్. ౬౮

ఉ. సోరణగండ్లనుండి చనుఁ♦జొక్కపుఁదావులధూపధూమ మే
పారఁగ ధూమయోను లయి♦యాతపవారణరీతి వేసవిం
దీరయి సారసౌరభము ♦ నెక్కొన ఘుంఘుమలాడు మంచిప
న్నీరము వానలం గురియు ♦ నిచ్చలుఁ జిత్తజుఁ బట్టనంబునన్. ౬౯

ఉ. ఘుమ్మనికమ్మవాసనలు ♦ గ్రమ్మఁగ ధూపచయమ్ము నెత్తగే
హమ్ముల ధూమ మాగడప♦లట్ల రహించి నిదాఘవేళ ఛ
త్రమ్ములరీతిఁ బాంథులకుఁ ♦ దాపముఁ బాపు ననం బరోపకా
రమ్మునఁ దజ్జనంబులఁ ద♦రంబె నుతింపఁగఁ దమ్మిచూలికిన్ ? ౭౦

వ. అట్టిపురి కధినాథుండై. ౭౧

అత్రి దశరథుని వర్ణించుట.

కం. దశరథుఁడు తేజమున ద్యా,దశరథుఁడు నితాంతరుచిర♦తనుసుందరతన్
దశరథుఁడు సంతతార్చిత,దశరథుఁడు సుమీ ప్రతాప♦ధన! కేవలుఁడే. ౭౨

మ. తను నర్థించినయట్టివా రొరులయొ♦ద్దన్ వేఁడకుండంగ బల్
ధనముం గోరినవెల్ల లేదనక చే♦తఃప్రీతిమై నిచ్చునై
నను లోపం బొకఁ డేర్పడెం దనదుసౌం♦దర్యంబునుం జూచుభూ
జనతాలోచనపాళి కెయ్యెడలనే ♦ సంతుష్టి లేఁ డీయుఁగన్. ౭౩

ఉ. ఆధరణీశనందశ♦తాంగరథాంగహాతి న్మణీమయ
జ్యాధరముల్ దిశాంతముల ♦ హాల్యము లైచన జొన్నఁజల్లి యా
త్మాధరవాసు లౌజనులు ♦ మంజరులం గని యార రత్నభూ
మీధరజాతసస్యములు ♦ మేలిమణుల్ సుమి యంద్రు నివ్వెఱన్. ౭౪

ఆ. రాజు సారసహిత♦తేజుని దమిఁ గనుం,గొనినమధ్యలోక♦కుముదనయన
లెల్లఁ గనులమూఁత♦లెప్పుడుఁ బెట్టరు, తలఁపు నిలిపి వలపు♦కలిమిబలిమి. ౭౫

తే. వసుధఁ బర్జన్యవిభు నర్క♦వంశ్యుఁ జూచి
దరము లజ్జయు నొదవంగ ♦ శర ణటంచు

నగ్ని రవిఁ జొచ్చెఁ గానఁగ♦దా జనంబు
లగ్నిగర్భుఁ డటండు రా♦యగ్నిగర్భు. ౨౬

ఆ. మగఁడు దన్నుఁ దిట్ట ♦ మగువ బిడ్డను గొట్టు, చంద మతనిశత్రు♦చయమువిధము
వానిబాణనిహతి ♦ మానిదేహంబు నై,లింపసతులఁ బెట్టు♦లంపుఁ జూడ. ౨౭

చం. తరణికులావతంసునిప్ర♦తాపము మించె నమిత్రరూపమై
యరుల కదేమిచిత్రమొ, మ♦దారిన్పపాసితపద్మలోచనా
హరిణమదాంకసక్తహరి♦ణాంకసమంచితతుండమండలం
బరరె! మృగాంకరిక్తధవ♦ళాంశురుచి న్వెలుఁగొందె భూవరా! ౨౮

వ. అట్టి జగద్వినుతు భవదీయజామాతఁగా నొనర్పుమని ౨౯

మ. మునిసంక్రందనుఁ డిట్లు పల్కిన మహా♦మోదంబు సంధిల్లఁగా
జనపాలాగ్రణి భక్తిఁ బల్కె భవదా♦జ్ఞప్తిం బ్రవర్తింతు, నా
జననంబుల్ సఫలత్వ మొందెను భవ♦త్సందర్శనప్రాప్తి మీ
యనుకంపార్హుఁడ నౌట నంచుఁ బలుమా♦ఱాడంగ నవ్వానిశుఁడున్. ౩౦

వ. వారల వీడుకోలు వడసి యాశీర్వదించి చనుటయుఁ గౌసల్యయు దశరథుండ
తనకు మనోనాథుండుగఁ దలంచుచు నతనియంద మనంబు నిల్పి తత్సంగమంబుఁ
గోరుచుండె. ౩౧

-≋ వసంతఋతువర్ణనము ≋-

ఉ. అంత నితాంతకాంతసువ♦నాంతదురంతలతాంతసౌరభా
క్రాంతదిశాంతవంతము, ప్ర♦కంపితకాంతవశింజినీవిభా
సంతము, పాంథకృంతనని♦శాంతకుహూకలలోలమత్తవా
సంతము, గాయనాదృతవ♦సంతము, దోఁచె వసంత మయ్యెడన్. ౩౨

సీ. చైత్రవనేందిరా♦సంగమవేళ వి,భ్రష్ట మామకరికా♦పత్రము లన
రా మాధవుఁడు వన♦రమ గయిసేయ జా,ఱఁగనూడ్చుప్రాఁబచ్చ♦ఱవిక లనఁగ
వసుమతీజోరుజ♦పాళులు వెలిఁజూపు, చెలువైనయుపరంజి♦పలక లనఁగ
విటవిటీతతులకై♦ విటపచేటులు రక్తి, హత్తిన నునుమెత్త♦మెత్త లనఁగ

తే. నిండుమతి దండనుండిన♦దండిపక్కి,దండములగుండెదిటమెల్ల ♦ బెండువడఁగఁ
బండుటాకులువనినిండ♦మెండుకొనియె, నొంటికొమ్మలుచెలువేది♦యుండనపుడు.

ఉ. చెల్లుటఁ గాలమెల్లఁ దముఁ♦జేరెడుపైకములెల్ల జాఱి, సొం
పెల్లను మాయఁ, బత్రము ల♦దృశ్యముగాఁగను, బండ్లు వాయుటం
బల్లవవర్జితం బగుచుఁ ♦ బాంథవిగర్హితమై యహృద్యమై
వెల్లడిగాఁగ వార్ధకపు♦వేశ్యలసంచునఁ గొమ్మ లొప్పినన్. ౩౪

సీ. అగము లగము లౌటఁ ♦ దగ నట నిట జగ, జిగిమీఱుతొగరాల♦వగ లనంగ
నవయౌవనము పరి♦ఢవిలంగఁ గొమ్మల, మొగములఁజెలువారు♦మొటిమ లనఁగ
విరహిణీమర్మని♦భేదనం బొనరించి, కడఁగనిమరుముల్కి♦కదమ లనఁగ
మాధవురాకకు ♦ మదిని గొమ్మలు పూను, స్మరశాతశిఖిశిఖాం♦కురము లనఁగ

ఆ నొగరుపొగరుదగుల♦జగడాలబిగిఁగ్రాలు, మగువలెదల దిగులు♦బుగులుకొనఁగఁ
దొగరువగలుమిగులు♦జిగులుపెంపొలయంగఁ, దొగరుఁజిగురులలరె♦నగములందు

సీ. చిగురులో యివిగావు ♦ మొగరంబ మనుపొగ, చెలువానుస్మరదీప♦శిఖలు గాని
చిలిరులో యివి గావు ♦ తరుణభూజనశాఖఁ, గమనీయ నుగుమేల్న♦ఖములుగాని
యిగురులో యివిగావు♦మగసంఘబిగించు, కముఁజించుపురుముల్కి♦గములుగాని
ననలోకో యివిగావు♦నునుపాయమదిడాయఁ, గనుగొమ్మలను జూచు♦కములుగాని

తే. యనుచు జనములు పొగడంగ♦మొనలుసూపి, నిక్కిమోవ్పనవిచ్చుచు♦నిగ్గుమీఱి
తొగరుచిదక్కి జొంపమై♦వగలుచెలఁగె, ననలుకుజముల కొమ్మల♦కొనలయందు

ఉ మావులు మారుమావులకు ♦ మందురలై విలసిల్లెఁ; బెల్లునె
త్తావులతావులైనసుల♦తాతతిజోలల నూఁగి పుష్పవి
స్రావిమధూళికాధునుల ♦ సారెకు నీఁతలుగొట్టి తుమ్మెదల్
దీవెలరాలుపూలగుమి♦దీవ్రులఁ బాపుకొనెన్ శ్రమంబులన్. ౮౭

శా. గండుంగోయిలకూయుకూఁకలును, వీఁకం గేకు లేకపన్
నిండన్ వేసెడుబిగ్గ కేకలును, వాని న్మించఁ గీరంబు లు
ద్దండత్వంబునఁ జూపుడాకలును, మాద్యద్భృంగముల్ జోకలన్
గండా లందురు పూరుకాఁక లెదఁ♦కం గామినీకాముకుల్. ౮౮

ఉ. కూన్మిని నోలలూఁచి, యొక♦కొమ్మను వృంతములంటి, యొండుచో
నర్మిలిఁ బద్మినిం గదిసి♦యాడి రతి, న్సరసిన్ ఘటించి పే
రూర్మిక లొందఁ నొక్కతెను ♦ నొక్కతపాదపరాగ మూనుచుం
బేర్మిఁ జరించె దక్షిణస♦మీరకుమారుఁడు జారుఁడై వడిన్. ౮౯

ఆ. పొదలఁబొదలఁ జిల్క♦పొదలు కోకిలముల, మూఁకమూకుతనము♦మూలఁబడఁగ
నలరు లలరఁ దుమ్మె♦దలు దలమీఱ నె, మ్మదులమెదలువాఁడు ♦ కదలెదాడి.

సీ. ధర్మశుద్ధాంతకాం♦తాగీతములఁ జొక్కి, మకురునఁ దేజి మా♦ర్మలయు చున్న
మలయాద్రిచెంచుచె♦ల్వాలచేతిధనువులఁ, జూచి పూఁబొదమాటు♦సురుఁగు చున్న
ద్రావిడీమందిరా♦రామసీమల నునుఁ, బచ్చికకై మెడ♦వ్రాల్చు చున్నఁ
గర్దమితంబు లౌ♦ఘనసదీమాతృక, కేదారములఁ గాలు ♦ పాదుకొన్న

తే. మడిమలనుదాఁచి హైఁయని♦కడునదల్చి, మెడను నిమురుచుఁ దట్టుచు♦జడుపుదీర్చి
వాగె బిగియించి, కాల్నడ♦వచ్చుకతనఁ, జెందెఁ బృషదశ్వుఁ డావేళ♦మందగతిని.

ఉ. ఓలి రసాలసాలముల ♦ నుయ్యెల లూఁగుచు, మూఁగుచున్న హిం
దోళచయంబులం గసరి♦తోలుచుఁ, గంఠము లెత్తి రక్తి హిం
దోళముఁ బాడ బాలలు కు♦తూహలితం జెవి నిక్క నెట్టుచున్
హాళిఁ గురంగ మేగమిఁ గ♦దా! పవనుండు చరించు మెల్లగన్. ౯౨

ఉ. తమ్ములఁ గంపు లూరె, సుర♦తమ్ముల నింపులు గూరె, మీఱి దో
తమ్ముల పెంపు గేరె, లలి♦తమ్ములఁ దెంపులు తారె, ధీలతాం
తమ్ముల సొంపు చేరెఁ, బరి♦తమ్ముల చిక్కులముద్దుముద్దుగీ
తమ్ములఅంపు మీఱె, హసి♦తమ్ములతంపులు గీఱె భోగులన్. ౯౩

చంచరీకావళీ వృత్తము.

వ్రాలుం బూలన్ లీలం ♦ ద్రాగ కే తేనె వానం
బోలం జుంజుమ్మంచుం ♦ బోవు నన్యప్రసూన
స్థాళిన్ రేఁచున్ జోపున్ ♦ హాళి మూచూచు నూఁగుం
జాలం గేళిం దీఁగెం ♦ జంచరీకాళు లిచ్చన్. ౯౪

ఉ. కంధర మానుచున్న తను♦కాన సుగంధివినూతనాబ్జినీ
స్కంధసుమాసవంబు గొని ♦ కాంతలతాంతగుళుచ్ఛవీథిఁ బు
ష్పంధయము ల్పరాగముల ♦ సారెకు ధూసరితంబు లౌచు గ
ర్వాంధతఁ బొర్లుఁ బాంథజన♦తాపతతీప్రకటత్వశక్తి నించుచున్. ౯౫

ఉ. పూలను వ్రాలుఁ దేనెఁ గొను ♦ మూఁకొను ఝుమ్మని యేగు వెండియున్
వ్రాలును లేచు బమ్మెరను ♦ బైపయిఁ జుట్టులువెట్టు నొంపు మ
త్తాళి మధూళి నానఁగ ర♦యంబునఁ బైపడి పోరు సల్పు హిం
దోళ మొకండు; నిల్కడకు ♦ మూరగులే గద చంచలాత్మకుల్. ౯౬

ఉ. జాతులు సిగ్గులుం జెడఁ, గు♦జాతు లనూనవిలాససంపదు
జ్జాతములై చెలంగఁగ, వి♦జాతులనాదము మిన్నుముట్ట, హృ
జ్జాతకలిప్రభావమున ♦ సత్త్వవికాసము డిందఁగా, మధూ
ద్భూతగుణప్రవర్తనము ♦ పొల్చి కలింబలె నొప్పె నామనిన్. ౯౭

ఉ. మూకులరీతి నున్న యళి♦మూఁకల నిద్దుర లేపి, నిద్దపుం
బోఁకల గుజ్జుమావినును♦మోకలఁ బాదము మోపి, వీఁకఁ బల్
పోకలఁ బద్మినీజనవ♦పుశ్శ్రమవారిని బాపి, మీఱు వే
పోకల వేగుఁబోకలను ♦ బోకలరాకలఁ జల్లఁ దెమ్మెరల్. ౯౮

తే. పుడమిని వివాహమహ మల్ల♦కడలఁ జెలఁగ, నవనవసుగంధయుక్తి న♦నారతంబు
దక్షిణాశఁ జరించెను♦దవిలి ముసలి, ఛాందసుం డనఁ బవనుండు♦ మందగతిని. ౯౯

వ. ఇట్లు నిరంతరకాంతవకుంతలతాంతసురభితనిశాంతంబును, నశ్రాంతపథికాంతకాశాం
తరతికాంతసంతతప్రకంపితగుణారవద్విగుణీకృతాక్రాంతదిగంతవాసంతకలకలశ్రవ
ణవిస్మృతేతరోదంతంబును, రతికాంతరణతాంతవినికృంతనవిశాంతహిమవాసంత
భాసంతంబును, మాకందమందారబృందారవింద నిష్యందమకరందబిందుసందోహ
పానానందనటత్తుందిల మిళింద కందర్పమదావిలమదావలకులకోలాహల సమాకు
లంబును నైవదావళు లగుశిఖావలంబుల రొదాళంబుల హాళాహాళికి నళికి బెళికి
కులుకులఁదళుకులఁగొలఁకులకెలఁకులఁ జిలుకలపలుకుల ములుకులుగ నులుకుకులు
కులాఁడుల కలికిపలుకులును, నల్లిబిల్లిగఁ బెల్లుగ నల్లుకొనినమల్లికావల్లి కామతల్లి
కాదులవేదుల సల్లలితసంఫుల్లలతాంతంబుల దినాంతంబుల శాటీపాటీరంబులఁ బా
టనచేసి పాటవంబుమీఱఁ బాటపాటపాటల బిటారంబుల మిటారులు మొలనూ
లిగజ్జియలరవళి రవణింప లీలాహల్లీసక కేళీలోలలై యింపుసొంపార నటింపఁదన్ము
ఖనయనాభినయవిలోక నేహాపరత్వంబునఁ బార్శ్వంబునకుఁ జాఱెనాఁ బింపిణీ
లూపుయుగంబుల మార్చిమార్చి నృత్యంబుసలుపఁ దాలఫలవిభ్రమభ్రమకారు
లగుపయోధరంబుల నాచ్ఛాదించు జాఱుపయంటలసందుసందునసితపయోధరంబు
లదృశ్యంబగుసచిరద్యుతుల శోభ ననుకరించు నిగన్నిగ మనుకనకమణిహారకాంతు
లు వదనేందునకుఁ బరివేషంబులఁ గల్పింప విరళంబు లగుకురుళంబులు బంభరడిం
భంబులువోలె సంరంభింప, వానివదనంబులనుండిరాలుమధుబిందువులునాఁగర్పూ
రతిలకితముఖంబునఁ బుటమరించుఘర్మబిందువులు జాఱి హరిచందనపత్రభంగచి
త్రరంగ మైనకపోలముకురంబుల వజ్రస్థగితసువర్ణఫలకంబులుగను, వక్షోదుకూలం
బుఁ జకోరికాకబళననిర్వ్యథితరాకాసాంద్రచంద్రికాపూరంబుగ నొనరింపఁ గేళికా
యాసభరంబునఁ బైపై వచ్చుదట్టంపు నిట్టూర్పులు నెట్టికొనిరా మిట్టిపడుచనుమి
ట్టలు మిట్టిపడి యడంగఁ, దత్తనువల్లులఁ గొల్లలుగ వెల్లువలై డుల్లుచెమటలనట
మటగిటగిటనగా వాడపీవలి వీవనలవీచెనా జంపాడువిశాలరంభా పత్రంబులును,
విరిపోటులెంచక యిరుపోటుల విరిపోటులెంచి విరివాసివచ్చిన గాసినిడ నద
నని మెద నని మదనుండు శరఘాతంబుల విశరఘాతంబుసేయు నని వెరవేఁకి
వేఁకరంబునఁ దమవెంట వెంటముకై మసపసమెఱయ మసక మొసక మెసఁగ
మఱుసంజలవల్లభులఁ దోడుకొని యారజంబు పెంపుటారజంబులనీరజంబులననీరు
గ్రోలిమదావలంబులై వదావళు లగుసమదాళులవళావళుల కలుకు మృణాలజాల
గ్రసనలోలమరాళంబుల సరాళంబు లగుకేళాకూళులఁ గేలీలోలలై, మాందా
ళిచీరలుధరించిహావణించిన కొమ్మలగతి మినమినలాడు కవటాకులటాకుటీకు గల
కొమ్మలచాయలనుల్లసిల్లి జగతుల శతపత్రంబుసహస్రపత్రంబైన నీవిరివాసివచ్చు
నేయని మెచ్చుగొలుపు నవనవశిరీషకుసుమవిసరశయనతలంబునఁ బరవశ లగువ
శాగమనలును, రహింప నందంబుమీఱు నావసంతసమయంబునఁ గౌసల్యాబి
బ్బోకవతి నిబ్బరంబులేక మారునిదెబ్బలకుఁ దబ్బిబ్బులాడుచుఁ బ్రబ్బినచింత విర

హావేవనాదూయమానమానసయై చింతిలుచున్నసమయంబున నెచ్చెలులు తచ్చరిత్రం బెఱింగి వనంబున మెలంగినఁ గాక యీకాంక పోకడపెట్టఁజాలమని బాలమనికితంబుఁ బాప జాలమే లని జాల మేలని మేలంపుమాటల పాటలాధర లారామనారామంబునకుం దోడ్కొని చనుటయుఁ గౌసల్యాదేవియు నెచ్చెలితోడఁ దిరుగుచుండ నచ్చటివిశేషంబులు ముచ్చటమీఱ ముచ్చటింపఁ దలచి వయస్య యిట్లనియె. ౧౦౦

కౌసల్యాదేవివనవిహారము.

ఉ. అల్లదె! యల్లిబిల్లిగను♦నల్లినమల్లియతీవెలందుఁ బైఁ
బెల్లగుపూవులం గనుమి ♦ ప్రేయసి! నీఱునఁగవ్వునివ్వు నా
నుల్లమునందు నెంతు, నది♦యొప్పును బాంధుల వాడఁజేయుటన్
వెల్లడిగా హసంతి యను♦పేరు వహించుట గ్రొత్తలే చెలీ! ౧౦౧

శా. ఝుంకారస్తననార్భటీస్ఫుటితది♦క్కైశలంబులై ఫుల్లస
త్పంకేజాతమరందపానరతస♦క్తస్వాంతయుక్తిన్ నిరా
తంకారంబున వచ్చుషట్పదములన్ ♦ దర్శించి నూత్నాంబుభృ
చ్ఛంక న్మేను వణంకఁగా సురుఁగుహం♦సం జూచితే భామినీ! ౧౦౨

చం. నిరుపమకోమలాంగి! ధర♦ణీరుహముం గనుమా శిరీషమున్
సరసను జేర నీవు పయి ♦ జల్లున రాల్చెఁ బ్రసూనజాలమున్
స్థిరవరపేశలం బగుత్వ♦దీయశరీరముఁ జూచి పూలచే
నరుదుగఁ బూజసేసెనో; మ♦హాత్మకు లన్యగుణజ్ఞులే కదా. ౧౦౩

చం. కుజదళపాళి రంధ్రములఁ♦గూరిచి తూఁటిచి నారనందు న
క్కజముగఁ బీఁచుపోఁచలను ♦ గట్టుచు లోఁగది యుండ దాన స్వ
ప్రజకయి జ్యోతిరింగణము♦పక్షతిఁ బంకమునన్ బిగించి పె
స్గజిబిజి నల్లియున్నగిజి♦గాఁడులగూఁడులఁ జూడు మక్కరో. ౧౦౪

కం. సౌరభవర్జిత మయ్యును, జారుతరం బయ్యెఁ గనఁగ ♦ జలజాక్షీ! వి
ద్యారహితుం డైనయలం,కారపువిద్యార్థిఁబోలి ♦ కను కింశుకమున్. ౧౦౫

కం. మాధవసంగమవిలసిత,రాధోల్లాసంబుఁ గాంచి ♦ భ్రమరారభటిం
గ్రోధముఁ దెలుపుచుఁ గనుమా, మాధవి విలసిల్లె రక్తి♦మహితాననయై. ౧౦౬

ఉ. వాడఁగఁ గర్ణపూరములు ♦ వ్రాల మహోత్పలపత్త్రిరాజి, దో
పాడఁ జలించుచున్ భ్రమర♦కావళీ, వృంతము లింత నల్గఁగా
వీడ లతావలేప, మట♦వింతబెడంగు రహించుపద్మినిం
జూడ సఖీలలామ! మది♦సొక్కను నీ కదియేమి చెప్పవే? ౧౦౭

ఉ. ఆతపతాప మోపికను ♦ నాఁపి వడింబడి పెన్జడిం దనూ
జాతఘనశ్రమం బెడల ♦ సారసుమాంచితసద్రసంబు నైఁ
బ్రీతిగ నంటుకోఁ జెలువ ♦ పేర్మి హిమాంబులఁ దోఁగి తాలిచెన్
నూతనపత్రరేఖలఁ గ♦నుంగొను కొమ్మ లనాహతద్యుతిన్. ౧౦౮

వ. అని యిట్లు తనయనుంగునెచ్చెలి యందలియందంబు నందంబుగా మందలించుచుండఁ గనుంగొనుచు. ౧౦౯

చం. *వికటపలాశివారముల ♦ వేడ్క శరంబుల ముంచి, జింకకై
ప్రకటితరీతి నేగి, యెడఁ♦ బాసిననిష్టవయస్యఁ జీరుచున్
శుకముల కుల్కుచుం, దనకు♦ స్రుక్కినపక్కిని నాదరించుచున్
నకి యొసఁగన్ ఫలోత్కరము ♦ సాపడుచుం గడుసంతసంబునన్. ౧౧౦

ఉ. *కోమలపల్లవావళులు ♦ గోయుచుఁ, గాకవిహంపు మాన్చుచున్
శ్రీమయపర్ణశాలల వ♦సించి, మహాశ్రమమారసుందరా
రామముఁ జేరి తానబల♦రక్కసినానను గోయఁ బంప నా
రామవిహార మీఁగతిని ♦ రాజిత మయ్యె వనాంతరంబునన్. ౧౧౧

వ. ఇట్లు గ్రుమ్మరుచున్న సమయంబున సంధ్యాకాలంబు డాయుటయు వనవిహారంబు చాలించి పురంబుఁ జేరఁ బోవుదము రమ్మనినఁ గౌసల్య రాక మంజుకుంజంబుల సుమపుంజంబులకై తిరుగుచున్నఁ జెలి బెదరింప వయస్య. ౧౧౨

కం. అవరాజకీరమతి నీ,సవురున బింబోష్ఠి ! తిరుగ ♦ సయ్యాటమునం
గువలయనాథుఁడు దోఁచెడి, నవలా ! నవలాఘవంపు♦నడ రావమ్మా. ౧౧౩

శా. రామామాధవుఁ డుండు నాసరసఁ బో♦రాదమ్మ, యీపూఁబొదన్
భామా ! తామరసాంబకుండు మెలఁగున్ ♦ వల్దన్న వే పోయెదో
శ్యామా ! భూపకుమారకుం డచటనే ♦ సాక్షాత్కృతిం దోఁచు నీ
సీమాటీకన మేల మే లటవె యో♦సీమాటి ! ముమ్మాటికిన్. ౧౧౪

వ. అని పలికిన దశరథుండు చెలి తన్ను వీక్షించి హెచ్చరించుటకాఁ దలంచి తనడాఁగినకుడుంగంబుమాటు వీడి తటాలున వారియెదుర నిలుచుటయు. ౧౧౫

కౌసల్యాదేవి దశరథుంజూచుట.

సీ. జిగిబిగిరుచులచేఁ ♦ జెలఁగుపుండ్రమువాని, వలెవాటు గలపొన్ను ♦ వలువవాని
నెగయుమూఁపులతోడి♦సొగియురూపమువానిఁ, గమనీయజలజాంబ♦కములవాని
మృగరాజు నిరసించు♦మేలిమధ్యమువాని, సరసవిశాలవ♦క్షంబువాని
డంబుమీఱినయట్టి♦కంబుకంఠమువానిఁ, గామినీహృద్యవి♦గ్రహమువాని

తే. భూపతనయుని దశరథు ♦ దాపునందుఁ, జూచి తిలకించి పులకించి♦సొక్కి తెలిసి
కలఁకవాటినమనమునఁ ♦ దెలియలేక, మదనుఁడనుచును భ్రమసెను♦మదిరనయన

వ. ఇట్లదాటున దాపున నిలిచిన దశరథుఁ జూచి జంకి శంకించి ధీరోదాత్త గావున
భావంబు బయలుపడనీయక.

ఆ. నిరుపమాన తేజు ♦ నిస్తులరతిరాజ, రాజితాంగుఁ జూచి ♦ రాజవదన
రాజసమునరక్తి♦రాణించుమాడ్కి నీ, రాజితాంఘ్రిఁ జేసె ♦ నోజ మెఱయ ౧౧౮

- కౌసల్యా దశరథుల సంభాషణము. -

ఉ. అంతమువీఁ గాంత వీన♦యంబు నయంబు రయంబు దోఁప రా
కేందునిభాననుఁ డవ♦హీపతిగాఁగ నెఱింగి భూపనం
క్రందన! యల్ల సత్కృసుమ♦రాజితపీఠిని విశ్రమించి మా
యందు ననుగ్రహించి చరి♦తార్థనుగా నొనరింపుమా దయన్. ౧౧౯

ఉ. సీతముగాఁగఁ గ్రొత్తనవ♦సీతముకన్నను జేశలంబునౌ
సీతతకోమలాంఘ్రినవ♦నీరజయుగ్మము నింతదవ్వు యా
నాతతకారణాకలిత ♦ మానటు లేల యొనర్చె దెందు? మా
హా తెలిసెన్ మము న్మిగుల ♦ నాదరయుక్తులఁ జేయనే కదా ౧౨౦

చం. నినుఁ బతిఁగా వరించి ధర♦ణీతరుణీమణి యేపురంబునం
దనయము హాళి మీఱెడినొ ♦ స్వచ్ఛసువర్ణపుఁ బేరునందు ర
త్ననికర మట్లు నీదుశుభ♦నామమునం జతురత్వమందె నే
వినుతమహాకులాళి? పృథ♦వీవర! వీనులవిందు సేయుదే. ౧౨౧

ఉ. ఏమినిమిత్త మెచ్చటికి ♦ నెచ్చటినుండి మహాత్మ! పోవుచో
నీమహిఁ జేరవచ్చితి వి ♦ టీవనిసొంపుఁ గనంగ నొక్కొ? యా
రా! ముఖకాంతిసుందరత♦రాజకుమారకలక్షణంబు లు
ద్దామముగాఁగఁ దెల్పెడు య♦థార్థము చెప్పుము చెప్పఁగూడినన్. ౧౨౨

చం. ఇది ప్రమదావనంబు పృథి♦వీశ్వర! దక్షిణకోసలుండు ధీ
సదనుఁడు భానుమంతుఁడు ప్ర♦శాంతుఁడు తద్ధరణీశుపుత్రికన్
హ్రాదిని విహార కేళిఁ జరి♦యింపఁగ నాస జనింప నేఁడు మే
లద నని వచ్చినారము సు♦మావచయం బొనరింప నింపునన్. ౧౨౩

వ అని యూరకున్న నయ్యన్నులమిన్న మృదుమధురవచశ్చమత్కారంబునకు నల
రుచుఁ గల తెఱం గెఱింగించువాఁడై. ౧౨౪

ప్రియకాంతావృత్తము.

అనితివి నీవే తెలియ సు♦మాంగీ! సకలం బై
నను నెఱిఁగింతు న్వినుఁ కల♦నాదామణి! ప్రీతిన్
ఇనకులజాతుండ దశర♦థేశాఖ్య జనుల్ న
న్ననుదు రయోధ్యాపుర మిర♦వయ్యెం బ్రియకాంతా. ౧౨౬

స్ర గ్వి ణి.

దిగ్వితానంబులం ♦ దేజు మీఱంగ స, మ్యగ్విభూతిం జమూ♦మండలంబొప్పఁగా
స్రగ్విణీ! పోవుచున్♦ శ్రాంతికై మానిరా, డ్వాగ్విధిన్నిల్చితిన్♦భామకర్ణంబునన్.

మా ని ని.

మానిని! నీయసమానవిలాసము ♦ మాన్యగుణంబులు పెక్కుజను
ల్వీనులవిందుగఁ జెప్పఁగ విందు, స♦లీల నిను న్వరియింపఁ గడున్
మానస ముఱ్ఱట లూఁగుచు నుండఁగ ♦ మానితవృత్తిని నీజనకున్
దానముగా నిను వేఁడుకతంబున ♦ దాపున! నిల్చితి సేనలతోన్. ౧౨౭

వనమంజరీవృత్తము

అలమినసంజ వనాంతరవీథుల ♦ హాయి నొంటిగఁ గ్రుమ్మరం
దలఁపు జనింపఁగఁ బోవుచుఁ గోయుచుఁ ♦ దన్వ్యలున్ వనమంజరుల్
కలకలనాదము కర్ణరసాయన♦గౌరవంబున నింపఁగా
హాళిహాళికం గన వచ్చి కుడుంగప♦దాంతరంబున డాఁగితిన్. ౧౨౮

కుసుమితలతావేల్లితము.

అందం బొప్పంగాఁ బ్రియసఖియు నీ ♦ వర్మిలి న్మెచ్చుటింప
న్వీందుం గందుంగా కుసుమితలతా♦వేల్లితం బైనకుంజం
బం దిం దున్నన్ డాఁగి యని నిలువన్ ♦ హల్లకాక్షీ ప్రబోధం
బొందం బల్కాడన్ జలజవదనా ♦ పూని నీతోడ నంచున్. ౧౨౯

తే. ఆడఁబోఁ దీర్థమెదు రైన♦యట్లు చెలువ! వెదకుతీఁగియ పదములఁ♦బెనఁగి నట్లు
నాదుభాగ్యంబుపెంపున♦నళిననయన! వచ్చితివికాన వచ్చితి♦ముచ్చటింప. ౧౩౦

తో ద క ము.

మానిని! నిన్గన ♦ మానసమందున్, మానసజాతుఁడు ♦ మానవిహీనున్
మానముదూలఁగ ♦ మార్గణపంక్తిన్, మానకచిమ్మెఁ జు♦మా ననుఁ గాంతా.

చం. ధరణిఁ గలట్టిరాజులను ♦ దద్దయు మార్కొని వీరవిక్రమ
స్ఫురణను బోర గెల్చి పుపుఁ♦బోణిరో! నీదుకటాక్షపాతవి
స్ఫురణ సహింపలేక మది♦పొంగు దొలంగి మొగుడ్తుఁ గేలు దు
ర్భరసుమబాణబాణవిని♦పాతనభీతుని నేలు కోమలీ. ౧౩౨

ఉ. ఇంటి భవత్తనూరుచిర♦విభ్రమరూపవిలాససంపదం
గంటిని గంటి కామెతగఁ ♦ గాంతరో! నేఁ డిటనుండి, యంతఁ బూ
ఇంటివజీరు నాదువెను♦వెంటను గొంటుతనాన దంటవా
ల్గంటిరో! గెంటఁగాఁ దొడఁగెఁ ♦ గాండముల న్గడుఁ గంటగించుచున్. ౧౩౩

ఉ. మోహముఁ బెంచె నీకుచులు ♦ మోమువికాసము దెల్పెఁ దెచ్చె, సం
దేహముఁ గూర్చె నీనడుము ♦ నిశ్చయనిశ్చలగౌరవంబు నో
మోహిని! నీగభీరతయె ♦ పొందుగఁ దెల్పెఁ గరంబుఁ బ్రీతి వై
వాహికకేళిఁ దేలుపఁగ ♦ స్వాంతమునం దలపోయు భామినీ. ౧౩౪

వ. అనినఁ గౌసల్యయు. ౧౩౫

ఉ. పూరుషు లిట్లు రాఁ జనునె ♦ భూధవపుంగవ! కాననాంతరో
దారఫలప్రసూనకిస♦లావచయాదికకేళికారతిన్
హారివిహారలైనజల♦జాస్యల వంచనఁ బొంచి కాంచుటల్
సూరకులావతంస! యిది ♦ చోరునికర్మమొ శూరధర్మమో ౧౩౬

కం. కులకన్యను గానా? పెద్దలు లేరా నాకు? నిపుడ ♦ ధరణీశా! నీ
పలుకులు జనకుఁడు వినినను, బెలుచనఁ జేసేత ననుభ♦వింపఁగ నిచ్చున్. ౧౩౭

వ. అని రానికోపంబు దోఁప మాఱుమొగంబువెట్టుకొని నెచ్చెలింగూడి నిర్నిష్క్ర
టయై వేఱుమార్గంబునఁ జనునెడ. ౧౩౮

కం. పదములు మును చనఁ జూచున్, మది వెనుకకుఁ బాఱిపోయి ♦ మరలదుమఱిక
న్నుదచూపు మధ్యవర్తియొ, పదురుచు వెనుకకును బోయి ♦ వచ్చుం బోవున్.

వ. ఇట్లు పోగమకించుపదంబులఁ బోనియ్యనిమనంబుతోఁ దిరిగితిరిగిచూచుచు నేటి
కెదురీఁదువిధంబునఁ జనుచు దశరథుం డనంతరంబుం డైనపగిది భావనాబలవిశేషం
బున నెచ్చటఁ జూచినఁ దోఁచుటయు. ౧౪౦

ఉ. ఎచ్చట విన్న మారహయ♦హేషలె, యేయెడఁ గన్న ఘుల్కలే
యెచ్చోటఁ జన్నఁ దద్రథమె ♦ యెక్కడ నక్క విజాతికూఁతలే
నచ్చికమార దుష్టశకు♦నంబులె యెల్లెడఁ గాననయ్యె, న
న్నిచ్చటి కేలతెచ్చితిరె ♦ యింతులు! కంతునిశస్త్రశాలకున్. ౧౪౧

వ. అని తనమనోవికారంబు దేటపఱుచుటయు నెచ్చెలి తదనుగుణంబుగా. ౧౪౨

సీ. సారసోదారకా♦సారంబు గాదమ్మ, మారనారాచతూ♦ణీర మమ్మ
యంద మౌమాకంద♦బృందమ్ము గాదమ్మ, కందర్పమందురా♦బృంద మమ్మ
వలిపెంపు గల్గుపీ♦వలిగుంపు గా దమ్మ, యంగజధాటీశ♦తాంగ మమ్మ
గంపుమీఱినచిల్క♦దండంబు గా దమ్మ, దండిమారుపటాణి♦దం డి దమ్మ
తే. రవణమీఱంగఁ గోయిల♦రవళిగాదు, రతిమనోహరభటమహా♦ర్భటులు సుమ్ము
కాన నీకానలో నేక♦తాన మారు,నాన తిరుగంగ రాదమ్మ♦మానవతికి. ౧౮౩

సాయంసమయవర్ణనము.

తే. అపరదిక్కాంత గై సేయు♦నాశయమున, రాగమలరారుచుండ సం♦ధ్యాగమమున
ముఖముననుబెట్టు కుంకుము♦బొట్టనంగ, వెలయుభానునిఁ గంటివే♦జలజనయన!
ఉ. వాసకసజ్జవోలె నిజ♦వల్లభురాకను రాక కొప్పుఁ ద
న్వీ! సవరింప నెత్తుకురు♦విందమణీకృతహస్తయుగ్మసం
భాసితదర్పణద్వయము♦భాతి నిశాముఖమందుఁ గంటివే
వాసరయామినీధవులఁ♦భామిని! నిల్వఁగఁ బ్రత్యగంబునన్ ౧౮౪
తే. జలజకుసుమంబు తింత్రిణీ♦దళముభంగిఁ, బ ల వికసించునింతియ ♦ పద్మనయన?
ప్రొద్దుదిరుగుడుఁబువు రవి♦పోకఁ బోవు, సమ్ముఖమ్మగు నెప్పుడు ♦ సౌరు మీఱి.
ఉ. హెచ్చుగఁ జేకల న్నభము ♦ నెల్లెడ నింపుచుఁ, బక్షకాంతికిం
బెచ్చుగ సంజడాలొసఁగ ♦ వింతహొరంగు, బెడంగుఁగూర్పఁ గాఁ
బచ్చలహారపంక్తులయి ♦ భాసిలి సాయములచ్చియుక్కునన్
వచ్చెడిఁ గంటె కీరములు♦బౌపులు దీరుచు గూండ్లు సేరఁగన్. ౧౮౬
వ. కావున నీవ నిట నుండరాదు మందిరంబునకుం బోవుదము రమ్మని యమ్మంద
యానఁ దోడ్కొని చనియె నంత. ౧౮౭
చం. చిలుకలు సేరె గూండ్లు రొద♦సేయుచు; నింటనె నిల్చి యున్నక్రే
పులు మది రా బిడాన నడ♦మో మొకయోరగ వంచి వాలము
ల్సేఁగ నటించుపాముగతి ♦ లీలగ నెత్తుచు బిగ్గఱంకెలం
గొలుపుచు దాఁటుల న్మిగిలి ♦ గోవులు వాటె గృహాళి సేరఁగన్. ౧౮౮
ఉ. మాటికిమాటికిం దనదు♦మార్గనిరోధముగాఁగ వత్సముల్
దాఁటులు వెట్టుచుం బొదుఁగు ♦ దద్దయుఁ గ్రుమ్ముచు నెత్తివైచుచున్
గాటముగాఁగ నడ్డునిడఁ♦గాఁ గసి నాకుచు మేను, గ్రేళ్లుగన్
దాఁటుచుఁ బోయె నాలగుమి ♦ దా భయ పెట్టుచుఁ గ్రుమ్మకైవడిన్. ౧౯౦
చం. యువసపుగంపఁ దాల్చి శిర♦మందలిచిన్ని పయంటచుట్టపై
జవజవలాడ నెన్నడుము ♦ చన్నులభారము సైఁపలేమిఁ జ

న్గవపయిఁ బోటికింబలెనె ♦ నాట్యము సల్ప నితంబబింబముల్
జవమున వానిపోరు నవ♦సానము సేయఁగ నొక్కొ పాదముల్
తవతవలేక పోవఁగ హు♦టాహుటిఁ గాఁపుమిటారి యేగెడిన్. ౧౫౧

చం. పెడమఱఁ ద్రిప్పి మోము నడి♦వీదినిఁ బోయెడివారిఁ జూడన
ల్లెడమడు గైనపాదముల♦నేర్పడ నిల్చి నఖాంకురంబులం
దడయక గీఱుచో నసవ♦ధానితనా నెగఁద్రోచి త్రైక్రంగ
న్పడ నొకకొంత చన్నుఁగవ♦వాకిట నిల్చిరి జారకామినుల్. ౧౫౨

చం. చలువమడుంగుఁ గట్టి బురు♦సాపనిత్రైక బిగించి మేలిదు
వ్వలువపయంటలోఁ జనులు ♦ వారక డాఁగురుమూఁత లాడఁగాఁ
దలు పొకయోరమూటుచుఁ బ♦థంబునఁబోయెడివారిఁ జూచి వా
రలు దముఁ జూడ మాటుగొని ♦ క్రాలిరి బాళిని వారకామినుల్. ౧౫౩

శా. దోషాద్ధత్యము మీఱఁ బుణ్యజనసం♦దోహం బు నిస్తుల్యసం
తోషం బొందెను; లోన సంతసిలి ప్ర♦త్యమ్ముండు జాగ్రద్దశా
శ్లేషం బొందె; నదృశ్యభావము వహిం♦చెం దాంకల్; హేళి సం
శ్లేషానందసుఖంబుఁ గాంచి వికసిం♦చెం బద్మినీసంతతుల్. ౧౫౪

ఉ. ఊహాచెడం దమోరి చనె ♦ నొడి, మహానటుఁ డయ్యె వైరి, పాం
థాహితుఁ డైనరాజు హితుఁ ♦ డయ్యె, స్మరోద్ధతిఁ దాళ శక్యమా
మోహతమంబునన్ జగము ♦ ముంచునొకో యనుభీతిచే వరా
రోహలు దీపికాచ్ఛలని♦రూఢినిఁ గంతున కిచ్చి రారతుల్. ౧౫౫

వ. ఇట్లు చీఁకటివడుటయుఁ గౌసల్య దశరథుఁ దలంచి వలపున సుడివడుచు హారా
హారవిహారవిముఖయై యొకరాత్రి వేఁదుఱెత్తినట్లు చరించుచుండ ప్రియవయస్య
యమ్మనంబు వేఱొకప్రసక్తిఁ ద్రిప్ప నెంచి యుదయించునిశాచంచలాక్షీమనోహ
రుం జూపి యిట్లనియె. ౧౫౬

ఉ. *పొంగుచుఁ దండ్రి పంపఁ జని ♦ పొందుగ శాస్త్రములెల్ల నేర్చి పే
ర్మిం గురునాన దాటక హ♦రించియుదారమతిన్ సవంబు సే
యంగ నగాధిరాజతన♦యావనుఁడై కృతజీవశర్ముఁడై
రం గగు నాత్మజాతుఁ గను ♦ రాజముఖీ! విధు రామచంద్రునిన్. ౧౫౭

మ. *తనరాకన్ జనకుండు పొంగఁగను సీ♦తాతోషణాపాదియై
యనయంబున్ జనమోదదుం డగుచు నా♦ర్యానందకృద్ధర్మవ
ర్ధనుఁడై కౌతుక మొప్ప నిగ్గుగనుచున్ ♦రాజిల్లె దారాన్వితున్
ఘనసత్తేజు నరిస్మయాపహుఁ జెలీ ♦ కాంచంగదే యర్మిలిన్. ౧౫౮

తే.*కామిరే! భవితవ్య మిదిగాదొ ♦ కొ మరుఁ డదిగొఁ
దోడునాలియు రాఁగఁ దాఁ ♦ గ్రీడ లీల
వెడలెఁ గాంతారమునుబట్టి♦పుడమిఁ జేడు
కైకయికిఁ గూర్చు నీ కేల ♦ శోక మంద. ౧౫౯

ఉ. ఈనెల నొప్పుకప్పునకు ♦ నెన్నియొ చొప్పులు లోకు లందు గే
కాని యవన్ని దబ్బఱ లె♦కా, నెల దా ముకురాయమాణ మౌఁ
గాన నిశాకృశోదరి జ♦గాగయి సేఁతలు సేయఁబూనుచో
వేనలి దిద్దఁ దోఁచుప్రతి♦బింబ ము టంచుఁ దలంతు నెచ్చెలీ. ౧ ౦

వ. అని పలుకుకలికిం గనుంగొని యఘుకుగదిరిన మనమునఁ దన మనంబు దశరథాయ
త్తంబై యుంట నెఱుఁగఁ జెప్పె. ౧౬౧

సీ. తరమటే సైరింప ♦ స్మరసారతర ఘోర,కరవీరశర వార♦ఘాతములకు
వశమటే యోర్వంగ♦దశద శావశమనో, వశదశాకరనిశా♦పరుచులకును
దలమటే తాళంగ ♦ మలయాగమలయాగ,నలమానపవమాన♦బాధలకును
గలనటే సహింయింపఁ ♦ గలనాద! కలనాద,కలనాదకులమహా♦కులతలకును
తే. బాప! యీపాప మెట్లాఁపఁ ♦ బ్రాపవచాప, సుమనిశాపమహాబల♦సమదకీర
కోపకృతతాపమున కోప ♦ నేపగిదిని, సైఁపఁ గలనమ్మవీరల♦యేఁపుఁగొమ్మ!

ఉ క్రొన్నెలయేపులుం, గఘుసుఁ♦గో వెలచూపులు, మారుతూపులున్
వెన్నెలమాపులుం, వడఁకు♦వీవలికైపులు, వేఁకితీపులున్
వన్నెలచిల్కరాపులు, నృ♦పాలకు నత్తరితీపు లొక్కటై
నన్నిటు లేఁచసాగె లల♦నా! కలనా సయిరింప నీదశల్. ౧౬౩

మ. లలనా! నేఁ గలనా సుఖింప భువనా♦లంకారరూపప్రభో
జ్జ్వలనానావిధభూషణా జివిలస♦ద్బాహోపరిశ్లిష్టనై
వలమానభ్రమరాకులీకృతశుకీ♦పాళీమయూరావళీ
కలనాదారవపూరితోలపశుభా♦గారంబున న్నిచ్చలున్. ౧౬౪

వ. అని యిట్లువందురుకుందరదన కూఱటగా. ౧౬౫

కం.శంబరగంధర్వవరున్, శంబరకలితాంకు నిహత♦శంబరదనుజున్
శంబరజాక్షీమణి యా,డంబరమున ననియెఁ బ్రస్ఫు♦టం బగుఫణితిన్. ౧౬౬

మన్మథదూషణము.

కం నీ వొకసుకుమారుండవు, నీవి ల్సుకుమార మయ్యు ♦ నిర్దయ మటరా
యీవగ సుకుమారాంగుల, నీవగలను బాలుపఱుప ♦ నిందిరతనయా. ౧౬౭

కం. కామా తన్వంగుల మో, కామా! సౌఖ్యప్రదాన♦కర్మము నీదే
కా! మాబోటిని నేఁచుట, కామాపతి నిన్ను జగతి♦గావించె నయో. ౧౬౮

ఉ. మానవదుర్వ్యథాకలిత♦మార్గుఁడవ్వుం దనుజుండ వైనని
న్నానిటలాక్షఫాలనయ♦నాగ్నిఁ బడన్ సయిరించెఁ ద్రుంపకే
తా నయి లచ్చికై నరక♦దానవదర్పవిదారి, యాజగ
త్త్రాణపరాయణుండు నినుఁ ♦ దా మదిఁ బూనినఁ గావ నేరఁడే? ౧౬౯

మ. కమలానాయకు నాత్మనీనులు శుభా♦కారుల్ వయోయుక్తులుం
గమలామందిరవర్ధనోద్యమపరుల్♦గాంతారభాస్వత్కరుల్
క్షమ వైకల్యసమేతు లున్ మఱి మనో♦జాతుల్ గదా గాన నో
కమలాసూనులు! మీర లిద్దఱొక్కలై♦కారింతు రబ్జాక్షులన్. ౧౭౦

చంద్రదూషణము

కం. రుషచేఁ బెనుగా మనుదు, ర్మిషమున నాకువునఁ జేరి ♦ మెలఁతుక నేఁచన్
విషధరశేఖర! నీదు,ర్విషము నరేంద్రుండు పాచు ♦ వెఱపింపకుమీ. ౧౭౧

సీ. మునిశాపము నిశాప ♦ నినుఁ ద్రుంపదా యెఁగా, రోహిణీమాహాత్మ్య♦రూఢి నేమొ
సర్పదష్టుఁడ వయ్యు ♦ సమసిపో వైతిగా, యోషధీశత్వవి♦శేష మేమొ
దినము వారిధిఁబడి ♦ తెగటాఱిపోవుగా, జైవాతృకత్వంబు♦చంద మేమొ
నడిగండి సెలవాఱి ♦ మడిసిపో వైతిగా, మఱి సుధాకరుఁడ వౌ♦మహిమ నేమొ
తే. కటకటా యిన్నిగండముల్♦గలుగ నీవు, మడిసిపోవక మనుదల ♦ మిడిసిపడుట
భళిర! నీతల్లికడుపుచ♦ల్వయొ తలంప, విరహిణీజనకృతపాప♦భరమొ చంద్ర!

ఉ. మాయురె! రాతినే నిమిష♦మాత్రమునం గరఁగంగ నీరుగ
న్జేయఁగఁజాలు జాణఁడవు♦నీ రసికత్వము నీళ్లపాలుగాఁ
దోయరుహాక్షులన్ వెతలఁ♦ద్రోసెద వయ్యయొ దర్శనాశము
న్జేయు భవత్కళావితతి ♦ నేఁడు భయోద్ధతిఁ జూపె జాబిలీ! ౧౭౩

ఉ. పాడి దొఱంగి నీవు బుధ♦వైరివి గావుటఁ గాంచి భీతి న
ల్లాడఁగఁ జక్రపాళి పదు♦నాఱుగఁ జేసి యజాంగనేశు లా
పీడమునందుఁ గూర్ప నినుఁ ♦ బెట్టి మతిన్ హరి బైల గెంటియున్
వీడక యొక్కకంటఁ గని♦పెట్టి రుమాధవమాధవుల్ శశీ! ౧౭౪

ఉ. హా! యన లోకమెల్ల సిత♦హాయన! నీరయిపోవ నీయవ
శ్యాయము న్యాయ్యమేర నిజ♦శార్వరనామము సార్థకంబుగా
మాయురె! తోయజాక్షులను♦మార్తుఁడవై వెస రూపుమాయఁగాఁ
జేయఁగ శర్వరీశ్వర! ప్ర♦సిద్ధివహించెదె కూళ సేతలన్; ౧౭౫

సీ. జైవాతృకుఁడు గావె ♦ జీవనాధారమై, పంటపైరులఁ బ్రోచు♦దంట వగుట
జీవజీవము గావై ♦ దేవతాతతికిఁ జ, కోరంబులకు బువ్వ♦కోర వగుట
దివిదివ్వెటివి గావె ♦ తివిరి దరిద్రతా, ధీనదీనాళికిఁ ♦ దెరువు దెలుప
విధుమూర్తివే గావె ♦ వితథంబుగాకుండ, నిందిరాసతి నెద♦నొందియుంట
తే. ననఁగ మేలిగుణంబుల♦ననువుమీఱి, రట్టడిని దేఱి యువతుల♦గుట్టు చెఱిచి
తిట్టుదిననేల యఘ మొడి♦గట్టనేల, కరుణ నేలుము చేపట్టి♦కడలిపట్టి ! ౧౭౬

మందానిలాదినింద.

కం. పవమాన ! యింతదయఁ దలఁ, పవ మానవతీచయంబు♦పట్టుల నయమో
పవ మానవ చెలి వెత నిడు, నవమానపుఁజేఁత లేటి ♦ కయ్యా పవనా ! ౧౭౭

సీ. నుడికార మేది నీ♦నుడి కార మగు టేమి, కీరమా! యిది నయ♦గార మటవె
పైకమా! మీ కేమి ♦ మైకమా యనుకంప, సైకమా మది విర♦సైక మటవె
పయ్యారా! యెంత రా ♦ పయ్యెరా చెలికిఁ గై, పయ్యెరాపయి మిను♦పయ్యారాకు
తాళుమా యింతకాం♦తాళమా మత్తహిం, దోళమా! రిత్తరో♦దాళ మేల
తే. గాసిపెట్టెదవే పులు♦కాసిపులుఁగ, కర్జమే పులుగాకు ప♦ల్గాకులార
నీసదాచారమా జడా♦నిలమ యిదియు, నీమలీమసతయు నిదే♦యేమొ యళిని.

ఉ. చాలుర చాలురా కినుక ♦ జాణర జాణతె గాదురా చలం
బేలర? బేలరా పెరుఁగు♦నీఁదర నీదర మేదురా కడుం
దూలెర తూలరాశిగతి ♦ నొచ్చుర మచ్చర మెచ్చనీకురా
గోలర గోల రా పిడుఁగఁ♦గోరక కోరకదంతఁ బ్రోవరా. ౧౭౯

మత్తకోకిలము. బాల యాటను భీత యాచను ♦ వ్రాలుచుంటి ధర సోలెరా
గోల మన్నినఁ బుణ్య మందురు ♦ గూల్పఁగంటి ఫల మేమిరా
చాలుఁ గిన్కను బుద్ధినుంపక ♦ శత్రుముంటి ధర వీడరా
చాలు న న్నని ప్రీతిమై సతి ♦ జాలి ముంపఁగఁ బోకురా. ౧౮౦

వ. అని యిట్లు మారకూపారకుమారకీరసమీరంబుల నిందించుచెలిం గని కౌసల్య
యి ట్లనియె. ౧౮౧

చం. తనకులనాశకుం డతఁడు ♦ తమ్ముఁడు తమ్ములమేలు నోర్వఁడౌఁ
దననిలయంబుఁ గూలఁ దోలు♦త న్నగఁజిమ్ము నితండు పుత్రుఁడౌ
వనితరో! భార్గవీసతి త♦పంబు లవెట్టివొనర్చెనో కదా
తనకిటువంటిసూను లిల ♦ దాపుర మాటకు మత్తకాశినీ. ౧౮౨

ఉ. చందనగంధులార! చని ♦ సందులగొందుల వాడవాడలం
గ్రందుగ భూమియందలిపు♦రంబులఁ జాటఁగఁ బంపుఁడీ వెసం

బొందుగ రాజునాజ్ఞ యని ♦ పొంగణఁగంగను మిన్నుచూలికిన్
ముందుగఁ గాల్పఁ డంచును స♦ముున్నతచందనభూమిజాతముల్. ౧౮౩

వ. అని యిట్లు. ౧౮౪

శా. బాలారత్నము శయ్యపైఁ బొరలుచుం ♦ బ్రాలేయరుగ్బింబ ము
ద్వేలాభీలనిజాంశుజాలములఁ గ♦ స్తింబెట్ట హస్తాంబుజం
బోలిం జెక్కునఁ జేర్చి యేడ్చె మిగులన్ ♦ దోగాయనీమంజరీ
మేలోదంచితవల్లకీకలరవో♦న్మేషంబుఁ బోషించుచున్. ౧౮౫

వ. ఇట్లంతకంతకు గుఱువులువాఱు నెలంతకంతుసంతాపంబు నిశాంతంబుతోఁగాని
యంతంబునొందదని పలుతెగల నూరార్చుచు వేఁకువచిన్నెలం గని. ౧౮౬

ప్రాతఃకాలవర్ణనము.

చం. కవి యగుఁగానఁ బుణ్యజన♦కాండగురుం డగుఁగాన నెంతయే
నవికలసమ్మదంబునఁ ద♦దాగమనంబున నుత్సహించుచుం
గవినికరంబు మెచ్చెడిని ♦ గర్ణరసాయన మాసుధోక్తులం
బ్రవిమలభావ మొప్పఁ గను♦మా యనుమానము మాని మానినీ. ౧౮౭

ఉ. ఆరసి పద్మినీవధయు♦నాదిగఁగల్గినయాత్మకృత్యముల్
చేరువయైన నాహరియుఁ ♦ జింత నితాంతము నుందు మీఱఁగా
దారదవర్జితం బయిన♦దర్పణమో యన నెల్ల నొచ్చు నో
సారసనేత్ర! చంద్రుఁ డదె ♦ జాఱె డిఁ గంటివె పశ్చిమాంబుధిన్. ౧౮౮

సీ. కువధుగాఢవ్యథా♦వివృతాస్యగహ్వరం, బగుఁగాని ముదితరో ♦ మృగము గాదు
శ్వాసదుస్సహాకార♦ణాసముద్భవ బాష్ప,ములుగాని సునమంచు♦బొట్లు గావు
ఉపశాంతికై పీల్చి♦యుమ్మెత్త నూర్పుచ్చఁ, బొగ గానివెన్నెల♦నగయుఁగాదు
పెల్లుతూపొడిచిన♦గళ్లయే పచ్చిక, బూఁజుపై నివముశ్రొం♦బురుఁగు గాదు

తే. కర్మమెవ్వారికైన భో♦క్తవ్యమనుట, మఱచి వననిధిఁబడియెడు♦మగువ విధుఁడు
రాజయక్ష్మార్దితుఁడు పోయెఁ ♦ దేజమెల్ల, పీని కేటికి నెఱవంగ ♦ వెఱ్ఱిదాన!

చం. *కడఁగి తమోవృతం బయి జ♦గంబు నిశాటమహోద్ధతిం భరం
పడుచును వేగుచుండ ద్విజ♦వారము లొక్కటఁ గూయివెట్ట దం
దడి కరుణారసాప్తి జన♦నందనుఁడై జనియించు రాముఁడై
వడి హరి నీయెడం గనుమి♦పద్మదళద్యుతిలక్ష్మణాన్వితున్. ౧౯౦

కం. *రామా వేగనె పంచెద, నీమనమున సంతసంబు ♦ నివ్వటిలంగా
భూమిఁ బ్రియాన్వేషార్థము, నామదికిం గూర్చునట్టి♦నయగుణమణులన్. ౧౯౧

వ. అని యిట్లూరార్చె నంత. ౧౯౨

ఉ. "త్ప్రి" వ్వని లేపి యెడ్ల వెలిఁ♦దోలి "కిరో" యని సీరు వెట్టి పె
న్దవ్వగ సీవ లావలఁ జ♦నం "గెకకొంబ్బ" యటంచు నిల్పి తాఁ
జివ్వనఁ గాఁడి నట్టుపయిఁ ♦ జేర్చి వహించుచు మేఁడితోఁక మి
న్ను వ్వదయించుకంటె మును ♦ పోయిరి కాఁపులు చేలఁ జేరఁగన్. ౧౯౩

ఉ. చేలచెఱంగు చెక్కి కురి♦చీపయి వత్తిలి పేరు వెట్టి మం
దాలను బిల్చి జానుయుగ♦ళాంతరకీలితకుంభసీమలోఁ
బాలను సుట్టుసుట్టు మన♦ధ్యానము మోదముగూర్పఁ గాఁపుఁబ్రో
యా లిరుచేతులం బిదికె ♦ నప్పాసు డయ్యెక స్రుక్క కంతయున్. ౧౯౪

సీ. తమ్ములతోడఁ గం♦దమ్ములు విచ్చెను, దమముతో స్మరమోహ♦తమము విరిసె
వాకు లుద్ధతకృక♦వాకుల నన లెత్తెఁ, బవనంబు వెడలె ను♦పవనములను
దెలవాఱెఁ గాముకి ♦ తెలవాఱె వెరవేకి, రెడ్లు చేలను జేరి ♦ రెడ్లతోడ
నలులతో ముద్దుఁదో♦య్యలులు మేల్గాంచిరి, ద్విజులను మేల్గొల్పె♦ద్విజకులంబు
తే. పంచపంచయటంచాడి♦బ్రాహ్మణతతి, పంచెపంచెయటంచూని♦వార్చిసిలిచి
పంచపంచలఁ గేల్మొకు♦ళించికొనుచుఁ, బంచపంచద్వయాత్మ న♦ర్చించెనంత.

ఉ. మ్రుచ్చిల రేయి చేపడమి ♦ రొక్కము లిక్కలు చేరినట్టి పె
న్మ్రుచ్చులు జారిణీసురత♦మోహకిలోలమతుల్ కువేశ్యలుం
బెచ్చుగ సోమరుల్ క్షువథు♦పీడితులున్ మఱి విప్రలబ్ధలున్
హెచ్చుగ నిద్రగూరి రెద ♦ నెంచక యభ్యుదితత్వదోషమన్ ౧౯౬

ఉ. మింట వెలింగె వేవెలుఁగు♦మేల్కొను మమ్మ యటంచు లేపఁ దా
రొంటరమింటరంబు లని ♦ యుస్సని దాసినిఁ దిట్టి భీతి లో
నంటక పొర్లి రింటఁ దమ♦యత్త ననంద యు లేమిఁ గంటులే
కొంటరికాఁపురంబు గని ♦ యొప్పినమేటితుటారికత్తియల్. ౧౯౭

వ. ఇట్లు విరహావేదనాదోదూయమానమానస యగుకౌసల్యయూరడం బ్రియవయ
స్య ముద్దుఁజిలుకం జూచి. ౧౯౮

శా.*తారాకాంతుఁడు పెంపుదూలె వెఱఁగం♦దం దీఱె నాయంకిలుల్
ఆరన్ భూమిపరాగముల్ వెలసెఁ గాం♦తాన్వేషణార్థంబు నె
వ్వారిం బంచెదవో ఖగాన్వయమణీ ♦ వైళంబ శైలాపగా
పారావారవిలంఘనక్రమపటు♦వ్యాపారపారీణులన్. ౧౯౯

న. *అనిన నారామవాక్యంబుల నప్పతంగకులపుంగవుండువిని ప్రియవయస్యాస్యంబుఁ
జూపుటయు. ౨౦౦

కం.*వినుమా! సరి దాక్షిణ్యం,బును మానక రామభద్ర♦ముద్ర యిదే కై
కొనుమ యభిజ్ఞానమునకు, ననుమా నయమార హితము♦లాదటఁజనుమా. ౨౦౧

శుకసందేశము.

వ. *అనిపంచినఁ జని చని కొంతకాలంబునకు మరలి వచ్చి నీ ప్రియకాంతావృత్తాంతంబు సెప్పెద విను మని. ౨౦౨

ఉ. *ఆనతిమేర కేఁ జని ర♦యంబునఁ బట్టనముల్ ధరంబులుం
గానలు గోనలుం గడచి ♦ క్రన్నన సింధువు దాఁటి యచ్చటన్
దా నవగేహసీమఁ బ్రమ♦దావనమందు వసింపఁ గంటిఁ జం
ద్రానన రామ రామ యని ♦ యాఱనికూర్మిఁ దపించుచుండఁగన్. ౨౦౩

తే. *చేరి శాఖాగ్రమునఁగొంత♦సేపు నిలిచి,కనఁబడక యుండి యతను వే♦దనఁగ్రహించి
రామ రామహా యటంచును♦భామ పలుక, నీనిమిత్తంబకా మది♦నిశ్చయించి.

తే. *రామ ! నీనామకలితమై♦క్రాలుముద్ర, జాఱ విడిచితిఁ గొమ్మల♦చాటు నుండి
దానిఁగని నిన్నుఁగనినట్టు♦మానసమునఁ,దలఁచుచును వ్రేలధరియించి♦వలపుమించి.

మ. కర మాహ్లాదము మీఱ మానసమునం ♦ గాంచ న్నినున్ ముద్దుటుం
గరమా! నెచ్చెలిఁ జూచిన ట్టిటకు రాఁ♦గాఁ గారణం బేమి? యె
వ్వరిహస్తాబ్జ మలంకరించెదవొ? తె♦ల్పన్ రావొకో ప్రేమ శ్రీ
కరమా నాతరమా యెఱుంగఁ బ్రియవా♦క్యం బొందు రానీఁగదే. ౨౦౬

చం. అడిగితి నెవ్వ రీవనుచు ♦ హా! తెలిసెన్ క్షమియింపు మాఱకే
జడమతి నైతివే యెఱుఁగఁ♦జాల వె ము న్నొకమాటు చూచి యం
చడలుట వల్లభార్థముగ ♦ నాత్మ వివేకము దప్పు టయ్యె నీ
యెడ నిది యొగ్గు సేత కృప♦యేర్పడఁ జెప్పకు మంబుజాక్షికిన్. ౨౦౭

తే. ఆర భవదీయముఖకలి♦తాక్షరత్ర,యమును జూడంగఁ దైన్యవర్గ్య♦మమరుభావి
భద్రసూచనగాఁ దోఁచె ♦ భద్రముద్ర! నిక్క మాఁగద చెప్పుమా♦నిర్ణయముగ.

మ. సరసాదంచితశస్తసద్గుణమణీ♦జాలాలవాలంబునై
కర మొ ప్పారుటఁ గాదె నిన్ను నవలా♦గారామునం దాల్చు నా
దరముంజూపి వచింపుమా యొకఁడు తా♦త్పర్యంబుతో వేఁడెదం
దరుణీరత్నము గారవించుమణిము♦ద్రా! భద్రమా కాంతకున్ ! ౨౦౯

ఉ. ఆయలినీలవేణి లలి♦తాంబుజపాణి శుకాభవాణి లో
లాయతమీననేత్ర కన♦కాంచితగాత్ర ముఖావమానిత
ప్రాయసుధాంశుబింబ మధు♦రాధరబింబ సుఖావలంబయో?
"నా" యనిచెప్పఁజాలఁ గరు♦ణామతి నాపయిలేమిఁ గాంతకున్. ౨౧౦

చం. స్థిరకరుణాతిరేకమునఁ ♦ జేర్చఁగదా యురమందు మాటికిన్
నరహితవృత్తిమైఁ బలుకు♦వాక్యముల న్వినుచుందువే కదా

తరళవిలోచనామనము ♦ త్వత్ప్రతిపన్నముగాదె పల్కుమా
దరమున బాలనెమ్మనము ♦ దాఁపక కన్నులఁబోల గాఁగదా. ౨౧౧

చం. వెలఁదికరంబున న్వెలుఁగు ♦ వేళ నితాంతముఁ గాంతిసంపదన్
వెలయుచునుంటి వీ విపుడు ♦ వేఱుగఁ దోఁచెద వేల చెప్పుమా
యలఘువియోగభారమున ♦ నంగన కుందఁ దదీయగీతులం
జెలఁగెదొ? యింతసేపు సతి ♦ చెంగట లేమినొ మద్విధంబుగన్? ౨౧౨

శా. ఆలీలారమ యావిలాసగరిమం ♦ బావాక్యనవ్యామృతం
బాలావణ్యవిశేష మానయగుణం ♦ బానీలవేణీభరం
బాలోలాంబక వైఖరీవిలసనం ♦ బామేలియొయ్యార మిం
కేలీలావతియందు నైనఁగలదే ♦ యెంతెంత చింతించినన్. ౨౧౩

మ. కనఁ గెంగేలఁ బయంటకొంగు దనరం ♦ గా నిల్చుచున్ సామిమో
మ్మునఁ గన్నుంగవ రాగలజ్జలను సొం ♦ పుంబెంపఁ గ్రొంజెమ్మటల్
చినుకన్ మోమున నామిటారమును యో ♦ జింపంగ నా కిప్పుడుం
గనులం గట్టినయట్టు లున్నది గదే ♦ కంజాక్షి వీక్షారతిన్. ౨౧౪

ఉ. చెక్కునఁ జేయి చేర్చి నెడఁ ♦ జిక్కులు వాచెడివేళఁ గొప్పునన్
మక్కువమీఱఁగా శ్రవణ ♦ మండనముల్ సవరించుపట్ల నీ
వక్కడనే మెలంగెదు క ♦ దా! చెవిలోన వచింపు నాపయిన్
మక్కువఁ బాయఁగా వలదు ♦ మానిని! యంచును రత్నముద్రికా ౨౧౫

చం. చపలమనీష లౌట స్వవి ♦ చారవిదూరలు బాలికామణుల్
కృపయును గల్గునే యనుచు ♦ నేటికిఁ బ్రశ్న మొనర్పఁ? గల్గెనే
నపరిమితానురక్తహృద ♦ యంబున నేలక నాఁడు వోవునే
త్రప యనుసాకు పెట్టుకొని ♦ తద్దయు మాఱుమొగంబు వెట్టుచున్? ౨౧౬

ఉ. నా కిఁకఁ దెల్పుమా సకియ ♦ నాకడకు న్నినుఁ బ్రేమఁ బంచెనో?
లేక మదీయవర్తనము ♦ లీల నెఱుంగఁగ నీవ వచ్చితో
ప్రాకటపార్శ్వవర్తిశుక ♦ వల్లభసంగతిచే గుణాఢ్య ర
త్నాకర! సజ్జనావన మ ♦ యారె స్వభావముగాదె నీకిలన్. ౨౧౭

తే. నేఁడు సౌందర్యఖని వైన ♦ నిన్నుఁ జూడ, భామ సాక్షాత్కరించిన ♦ పగిదిఁదోఁచె
వెలయునీయంతరంగంబు ♦ వివరముగన, భామ దానట్టులో యను ♦ భయముదోఁచె

తే. మాన్యవృత్తంబునై యెక్కి ♦ మదికి మఱితు, దమొదలును లేని నిన్ను సు ♦ దర్శనంబ
కాఁదలంచెద నేఁడు నా ♦ కై రహింప, నతనుభూతవ్యథాశాంతి ♦ యగునె నాకు?

వ. అనిన నే నిట్లంటి. ౨౨౦

ఉ. దేవర ! తల్లిదండ్రులయ♦ధీనలు బాలలు గారె ? స్వేచ్ఛమైఁ
దీవరపాటు సన్నె సుద♦తీమణికోటికి ? నొంటిపాటునన్
భావజరూపు లైనమగ♦వారలు డాసినచోట గోల ల
జ్జావతి యాట నేరమె ? వి♦చారము సేయుము దూఱనేటికిన్. ౨౨౧

ఉ. రూపముచేతనే మనము ♦ రూఢిగఁ జూఱలు గొంటి దంటవా
ల్చూపులమాత్రనే తనువు ♦ సొక్కఁగఁ జేసితి తీపుమాటలన్
గైపునఁ గైవసంబు గను♦కైపొనరించితి వింతచేసి మా
పాపనె దూఱనాడెదవు ♦ పాపము ! నీ కగునయ్య యీకృతుల్ ? ౨౨౨

శా. ఒయ్యారంబు త్వదీయ మయ్యెడల మా♦యొయ్యారి వీక్షించి మే
ల్నెయ్యానన్ విరహాగ్నిఁ గ్రాఁగెడిఁ దనూ♦లీలావికాసద్యుతిన్
అయ్యో ! పాప మనంగ నేరదు సుమీ ♦ యాయుల్లకోద్విగ్నమై
యయ్యో పాప మనంగ నేర వకటా ♦ న్యాయ్యంబె నీకొట్టికిన్ ? ౨౨౩

చం. ఘనత భుజాంకపాళి ధర ♦ గాతుక మందెను నీల సన్మనో
వనగుణధర్మరూపవిభ♦వంబులకై ప్రథ నిన్నుఁ గైకొనన్
వనజదళాక్షి ! నీహృదయ♦వారిజవాసిని గాఁగ నే విలా
సిని మఱియున్నె మారమణిఁ ♦ జిత్తమునం దెడ సేసితేనియున్. ౨౨౪

తే. కొమరుమిగులంగ నీవుగై♦కొనితి వేని. జీవితేశుండ వౌ దంట♦సిద్ధముగను
గామరుదలఁగంగ నీవు గై♦కొనక యున్న, జీవితేశుండ నౌ దంట సిద్ధముగను.

ఉ. కోరిన నింద్రచంద్రనల♦కూబరమారులనైన మెచ్చ దౌ
మారమణీమతల్లి నిను ♦ మానవనాథు వరించె భూభృదు
ద్ధారముఁ జేసితో సురలఁ ♦ దప్పక ప్రోచెదొ రంభనైన లోఁ
గోరవొకో మహేశమద♦కుంతనశీలివొ పల్కు మేర్పడన్. ౨౨౫

తే. విషముతోఁగూడఁబుట్టని♦విబుధవంద్య, పతినిహృదయంబునను దాల్చు♦పరమసాధ్వి
చంచలత్వంబుఁ గాంచని♦చంచలాభ, మారమణి యెంచఁగా రమా♦మణికిమిన్న.

తే. సమరముల నిన్నుఁ గినాశ♦సముదయములు, ప్రాణనాథునిఁగాఁజూడ♦భావముననుఁ
బ్రమదమున నిన్నుఁ గోరెను ♦ పార్థివేంద్ర, ప్రాణనాథునిఁగాఁగ మా♦పంకజాక్షి.

చం. అనుచును మాటలాడుతఱి♦నాతనిమంత్రులు వచ్చి దేవ ! మీ
రనిచినమంత్రియున్ గురుఁడు♦హర్షవికాసము దోఁప భానుమం
తునిపురినుండి వచ్చి మిముఁ♦దోడ్కొని రమ్మనినారు వేగమే
కనుఁగొన నేగుదెం డనినఁ ♦ గాంత ! నృపాలుఁడు వోయె గ్రక్కునన్. ౨౨౯

ఆ. భానుమంతుఁ డనెడి♦పల్కు నాచెవిఁ బడ, నొకవిశేష మచట♦నుండు నను చు
వారివెన్నడించి ♦ వైనంబుగా వింటి, వారివాక్యసరణి♦వనజనయన ! ౨౩౦

ఉ. ఇచ్చెద నంచుఁ బల్కె ధర♦ణీశుఁడు నీకు నిజాత్మజం గడు
న్నచ్చిగ నీసమర్థ శుభది♦నంబు ముహూర్తము నిర్ణయింపఁగా
బుచ్చెఁ బురోహితుల్ మదిని ♦ బొంగి యిదే శుభలేఖ నిచ్చె లే
దొచ్చెము ఫాల్గునాదిని ము♦హూర్త మగుల్ దశమి న్నృపాలకా. ౨౩౦

కం. అని పల్కి వార లేగిన, ననుపమముద మెదను మెదల ♦ నానందరసా
బ్ధిని మగ్నుఁ డైనదశరథుఁ,గన కేఁ బరువిడితి నీకుఁ ♦ గార్యముఁ దెలుపన్. ౨౩౨

చం.*స్మయగమహాశయోద్ధతిని ♦ మాన్చుచుఁ జేరి సువేల నందు దు
ర్ణయపరవాహినీధవుల♦రాణువఁ గూల్చి విరోధు లాఁగినన్
భయదశరంబుల న్విమత♦పంక్తిగళప్రవిభేదశాలివై
ప్రియజయలక్ష్మిఁ జేకొనుచు♦వే చను దెంచు ముదంబుఁ జెందుమా. ౨౩౩

వ. అని కౌసల్యాదేవికిం జెప్పి యామె నూరార్చె నామెయు నాశుకాంగన న్నహూకరించి వివాహసమయంబు నిరీక్షించుచు నల్పం బగుత్రుటికాలంబుఁ గల్పంబుగా నెన్నుచు దినంబులు ద్రోయుచుండె నని శుకయోగీశ్వరుఁడు పరీక్షిన్మండలేశ్వరునకు నెఱింగించిన తెఱంగు. ౨౩౪

శా. మా (ల్యా) లంకృతవక్ష ! దైత్యతరుణీ♦మాంగల్యరుక్ఖడ్గ ముద్దీ
కల్యా ! నిత్యవిభూతినాథ ! నిరహం♦కారాత్మ ♦ భక్తౌఘనై
ర్మల్యోత్కంఠ ! ధరాసుతాధవ ! చతు♦ర్వ్యూహస్వరూపా ! సదా
ఫల్యారంభ ! దయామతీ ! రఘుపతీ♦భక్తావళీసద్గతీ ! ౨౩౫

ఉ. ద(ర్ప)కదర్పహారివిను♦తా! విసతాతనయాసనా! శతా
హార్పతితేజ ! లోకజన♦కా! జనకాత్మభవామనోహరా!
స్వార్పితచిత్తభక్తదర♦హా! దరహాసవిలాసభాసురా!
సర్పమదాపహాంఘ్రిజల♦జా! జలజాంబకకోటిసుందరా! ౨౩౬

గద్యము.

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందమిళిందాయమానమానసత్వమహా వైభవ వావిలికొలను రామచంద్రరాయతనూభవ సుజనవిధేయ సుబ్బరాయనామధేయప్రణీతం బైనశ్రీ కౌసల్యాపరిణయంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీరామార్పణమస్తు. శ్రీ శ్రీ శ్రీ శ్రీ.

శ్రీరామచంద్రాయనమః.

శ్రీ కౌ స ల్యా ప రి ణ య ము.

చ తు ర్థా శ్వా స ము.

నగజార్జితచరణా!

శ్రీనగసంచరణ! భక్త ♦ చిత్తాభరణా!

దానవహననాచరణా!

శ్రీనయగుణ! దహరశరణ ♦ సీతారమణా!

తే. అవధరింపుము దేవ! మ♦హానుభావ! భావనాతీతవైభవ♦పరమయోగి
భావపుంభావకరుణాస్వ♦భావుఁడైన, బాదరాయణి యిట్లను ♦ సాదరముగ. ౨

రావణుని రాయిడికి దేవతలు దల్లడించుట.

శా. కంఠేకాలవిధిప్రసాదకలనా♦గాఢస్మయాంధీకృతా
కుంఠీభూతకఠోరదృక్చ్ఛయదివౌ♦కోధైర్యసంఛేదనో
త్కుంఠాజ్యాభవఠంఠమత్రిదివకాం♦తాగర్భనిర్భేదకృ
త్కుంఠాక్రందనపంక్తికంఠముఖర♦క్షుస్సంఘధూర్తత్వముల్. ౩

కం. తాళంజాలక కడువా, క్తాళంబులతోడఁ దలువు♦తాళము లిడి బే
తాళుఁడు దోలినగతిని రొ, దాళంబులతోడ సురలు♦తరుణులు గూడన్. ౪

కం. పెల్లగుగాలికి నాకులు, చెల్లాచెదరైనయట్లు ♦ చేడెలు నమరుల్
దల్లడమున మరపిల్లుచు, నొల్లంబోవుచును జేరి ♦ రొక్కెడ బయలన్. ౫

ఉ. వారియపారదుర్దశల♦వారము పాకవిరోధి గాంచి దు
ర్వారమనోవ్యథానలదు♦రంతశిఖాపరిదగ్ధుఁడై ప్రతీ
కారము లేమికి న్ముఖవి♦కారము లజ్జను జూపుచుండఁ బ్రా
వారనివారితాస్యుఁ డయి ♦ వారలతో నిటు లాడె దీనతన్.

కం. కాలం బిప్పుడు కడుఁబ్రతి, కూలం బై యున్నకతనఁ ♦ గ్రూరారులచే
నాలమున దుఃఖ మొదవెను, గాలము మేలైన గెలువఁ ♦ గాఁ దగుఁ

ఉ. కట్టెఁడి దైత్యుఁ డున్మఁ డని ♦ కైటభమర్దను డూఱనేటికిం
బుట్టినవెంటనే పొలిసి♦పోవుట గల్గునె? భూరుహంబునాఁ
జెట్టయుఁ బుణ్యముల్ ఫలముఁ♦జెందు వివృద్ధినిఁ గాంచి మీఁదఁ దా
నట్టగుటం దితిక్షను ద♦దాగమకాంక్ష మనంగ మేలగున్. ౮

శా. ఆద్యుం డవ్యయుఁ డచ్యుతుం డతసికిన్ ♦ సాంతంబుగా దైత్యభీ
తద్యోయానవిహారదుస్స్థితులు గాం♦తామానభంగక్రియల్
వేద్యం బౌనటు సేయ మేలగుఁగదా ♦ విధ్యుక్తమార్గంబునన్
విద్యుద్గాత్రులఁగూడి పోవుదము త♦ద్వీక్షాసమాసక్తిచేన్. ౯

ఉ. రండు పదండు పోదము సు♦రల్! సురకాంతలు! ధాతఁ జూడ లే
లెండు పితామహుం డగుట ♦ లీలమెయి న్మనకస్తి దీఱఁగా
నొండుపమ న్వచించు మన♦కొక్కట నంతియగాక పాయునే
యొండుగతిన్ నిశాచరమ♦హోద్ధతికారణకారణౌఘముల్. ౧౦

వ. అని చని యెడునవసరంబున నందఱు సర్వతోముఖంబయి పీడాచరణప్రముఖం
బయిన దశముఖసైన్యంబుఁ గనుఁ బ్రామి పోవ మాఱువేషంబుల ధరించి రందు.

*** ఇంద్రాదులు మాఱువేషంబులతో బ్రహ్మం జూడఁ బోవుట. ***

శా. కక్షస్థాచలపక్షదారణకళా♦కౌశల్య విద్వద్భిదా
దక్షుం బాపవి నుత్తరీయ ముఱగాఁ ♦ దాల్పంగ నెవ్వారలేన్
వీక్షింత్రస్త్రిప నల్దెసల్ కలయఁ జూ♦పెట్టంగఁ జాలై సహ
స్రాక్షత్వంబు పులోమజాధవున క♦స్వర్థంబునై భాసిలెన్. ౧౨

ఆ. సమధికప్రతాప♦శక్తివిఖ్యాతుఁడై, నెగడుతన్నుఁ గన్న ♦ నగుదు రనుచు
మోముఁ దెలియనీక♦ధూమధ్వజుం డేగెఁ,దనకు రక్షగాఁగఁ♦దనధ్వజంబు. ౧౩

కం. వెలిఁ బాశముఁ దాల్చుచుఁ జనఁ, దలత్రా డొనరింతు రనుచుఁ ♦ దలఁగనిభీతిన్
మొలత్రాడుగ ధరియించుచు, జలనిధిపతి యేగె ధాత్రు♦సదనంబునకున్. ౧౪

కం. పిడిఁ బిడికిట నిడి పట్టుచు, నిడుపుగ నిల యూఁత గొనుచు ♦ నిజసాధనముం
దడఁబడుచరణములం జనె, గడగడవడఁ కభినయించి ♦ కాలుఁడు భీతిన్. ౧౫

చం. అపుడు మహాబలుండు పరి♦హాసము సేయుదు రెవ్వరేని యన్
త్రప నొకకొంతఁ బాపఁ గన♦రాను గదా యనునిబ్బరంబు దా
విపులనిజధ్వజక్షపిత♦వీక్షణయుక్తులఁ జేసిచూపఱం
గృపణత నేగె సత్యజగ♦దీశ్వరదర్శనదోహలంబునన్. ౧౬

నదువేసంబు తనజోగి♦తనమునకును, దగుట మదిలోనఁ బొందక ♦ వగపు,నంది
గునుములుకట్టిగాఁ♦దోలుకొనుచుఁ,జనియెనీశానుఁడువిధాతృ♦సదనమునకు.

తే. ప్రకటకాష్ఠాభృతిముఖకా♦ర్యముల కెపుడు, సాధనంబైనగుదియర్థ♦సాధనంబుఁ
గాష్ఠభృత్యాదికం బైన♦కార్యమునకు, సాధనంబుగ నొనరించి ♦ చనియె నసుర.
తే. నవనిధుల్ గొల్లవోవుటఁ ♦ దవిలి సిగ్గు, నాదిభిక్షువుతోడ స్నే♦హంబు నేఁడు
సమతఁజెందెన టంచును ♦ విమనుఁడగుచు, నైలబిలుఁడేగెనిర్వేద♦మాత్మ నెరయ.
సీ. జీనువాయులగూండ్ల♦చెలువందెఁ గబళ్భ,రం బిదియేమెయో♦రమణి! యనుచుఁ
గుక్కకాటుల కెంత♦మక్కువ చేసితే, చెక్కులఁ జేర్చి తో♦యక్క! యనుచు
నతులనవీనశ♦య్యాసుఖంబా వెన్ను, కర్దమసిక్త మో♦కాంత! యనుచు
వెన్నున త్రైకము ♦ ళ్లున్న వేలొకొ నేఁటి, నవనాగరకతయా ♦ నాతి !యనుచు
తే. నచ్చరల బలాత్కారంపు♦ప్రాశరకృత, సురతలీలావిశేషముల్ ♦ సూచి నగుచు
నార్థ్వలోకామరీతతు ♦ లఘుగఁ దలఁచు, వ్రాల్చినడచిరి రంభాది♦వనజముఖులు.

→⇒ మధురగతి రగడ. ⇐←

వాసరపతిశత♦భాకారంబులు, భాసురమణిమయ♦ప్రాకారంబులు
ప్రమదాకులహిత♦వాఃపూరంబులు, గమగమవలచెడి♦కర్పూరంబులు
తేనియనుఃఖలసు♦ద్రుక్కారంబుల, తానక మగుమేల్ ♦ తాళ్వారంబులు
కమనామోదవి♦కాసారంబులు, కమలామోదక♦కాసారంబులు
శ్రీరతమహిళా♦శృంగారంబులు, హీరభ్రాజిత♦భృంగారంబులు
పరిమళసంభర♦పాటీరంబులు, పొరిఘుంఘుమ్మను♦పువుటీరంబులు
కంతుముదాకర♦కాంతారంబులు, కాంతమనోహర♦కాంతారంబులు. ౨౧
వ. కలిగి విభాసమానంబై. ౨౨
ఉ. నిత్యము సత్యవాఙ్నిచయ♦నిస్తులవేదవచోవిచారసం
స్తుత్యము సంతతానవధి♦శుద్ధసుఖైకపరామృతాశిదాం
పత్యము సత్యధర్మశుభ ♦ భావరతాంచితభోగశీలసాం
గత్యము సత్యముఁ సురలు ♦ గాంచి చతుర్దశలోకజాత్యముఁ. ౨౩
వ. భయభక్తులఁ జేరం బోయి రందు. ౨౪
కం. నిష్ఠాగరిష్ఠయోగి, శ్రేష్ఠులతో ధీవిశిష్ట♦శిష్టులతో స
ద్గోష్ఠి న్వెలిఁగెడియాపర,మేష్ఠిం గని కేలుమోడ్చి ♦ యొసఁగెడిభక్తిన్. ౨౫
ఉ. వారలు వారివారివల♦వంత రవంతయు దాఁప కంతయున్
వారక తెల్పఁగా విధి ని♦వారణమార్గముఁ జూచి యోజనన్
వారలఁ బల్కె వేఱొకట ♦ వారిత మా టిది కల్ల వెన్నుఁడే
కారణజన్ముఁడై యరిని♦కారణకారణ మాట దక్కినన్. ౨౬

ఉ. కావున నిందిరారమణుఁ ♦ గాంచి సమంచితభక్తి వేఁడినం
బావనభావనన్ మహిఁ గృ♦పాపరుఁడై నరుఁడై జనించి యా
రావణజీవనాశనప♦రాయణుఁ డౌచు సురావనుండు నా
శ్రీవనజాతనేత్రుఁ గనఁ ♦ జెచ్చెరఁ బోదము లెం డటం చనన్. ౨౭

వ. వల్లె యని సుర లందఱు నతని ననుసరించి చనుచుండి రంత. ౨౮

✱ బ్రహ్మాదులు వైకుంఠమునకుం బోవుట. ✱

కం. కంఠద్వయసం బగును,త్కంఠను నుపకంఠమునను ♦ గనిరి విధి శ్రీ
కంఠామరముఖ్యులు వై,కుంఠపురీవరము మది న♦కుంఠితభక్తిన్. ౨౯

మ. కని సాష్టాంగకృతప్రణాము లగుచుం ♦ గంజాతసంజాతము
ఖ్యనిలింపుల్ కమలామనోరమణ! లో♦కాధీశ! జేజే యటం
చని పల్మాఱును మ్రొక్కుచున్ హరి! హరీ ♦ నారాయణా! యంచుఁ జిం
తన గావించుచుఁ జేరఁబోయి యచటన్ ♦ ధన్యాంతరంగంబునన్. ౩౦

✱ వైకుంఠపురవర్ణనము. ✱

ఉ. సారపు వేదమూలమును ♦ సత్యము స్కంధము నైగమోరుసు
జ్జారమ యోగశాఖయును ♦ జారుకలాసనపత్త్రిముల్ మనో
హారిసుభక్తిపుష్పమును ♦ నైఘనమోక్షఫలంబునై శుభ
శ్రీరమణీయ మౌచు విల♦సిల్లు ధరారుహపాళిఁ గాంచుచున్. ౩౧

చం. సరసమృణాళసల్లలిత♦సారముదావహ నిర్మలోర్మికా
ప్రరుచిరఫుల్లపంకజవి♦భాప్రవిభాసిసుపాణి నవ్యసుం
దరతరకంకణప్రకట♦నాదమునై శ్రవణింపఁగాఁ బొరిం
బొరిఁ గమలాశయంబు లనఁ♦బోలుఁ బురీకమలాశయంబులున్. ౩౨

సీ. స్పష్టార్థములతోడ ♦ నష్టాక్షరీమంత్ర,జపమునోనర్చెడి♦శౌకములను
లలిఁ బ్రణవంబు ని♦ర్మలమనోనియతిని, సారెకు జపియించు♦శారికలను
బ్రవిమలభక్తిభా♦వమున ద్వయానుసం,ధానంబుగల భర♦ద్వాజములను
ద్వాదశాక్షరమంత్ర♦వరపఠనోత్సాహ,సంగతి మీఱుచి♦ట్టంగిగములఁ
తే. జరమపద్యంబు వల్లించు♦శకునవితతిఁ, దారకంబు జపించెడు♦సారసములఁ
జూచి తద్దివ్యమహిమకుఁ ♦ జొక్కి విబుధు, లతులితానందపరవశు♦లగుచుఁ జనఁగ.

సీ. ఏచాయలను డాయ ♦ నాచాయ నందక, శంఖచక్రాంబుజ♦శార్ఙ్గధరులె
యేజాడలను జూడ ♦ నాజాడ నాజాను,బాహుచతుష్కప్ర♦భాలసితులె

యేత్రోవలను బోవ ♦ నాత్రోవ వైజయంతీవనమాలికా♦దీప్తతనులె
యేదారులను జేర ♦ నాదారులను పీత, కాంబరదివ్యభూ♦షాళియుతులె
తే. యెందుఁ గనుఁగొన రవిశశి♦దృగ్లసితులె, యెచటఁ జూచిన హరినీల♦రుచిరతనులె
రాజ! వాఙ్మనసాగోచ♦రంబు లచటి, వింత లెంతని వర్ణింతు ♦ వేయువేల. ౩౫
సీ. చన్నచో నెయ్యెడ ♦ నోంన్నమో నారాయ, ణాయ యనుస్రవములే ♦ నలువుమీఱు
విన్నచో నేవేళ ♦ నోంన్నమో భగవతే, వాసుదేవాయ యనెడు♦పరమరవమె
యన్నివేళలను శ్రీ♦నారాయణచరణౌ, శరణంప్రపద్యే య♦నురవచయమె
చెన్నుమీఱంగ నెప్డు ♦ శ్రీమతే నారాయ, ణాయ నమో యను♦నవ్యనదమె
తే. యోంన్నమో విష్ణవే యన♦నొప్పునాదియె, యన్యథానాస్తిశరణ మ్మ♦టన్నపలుకె
సర్వకాలంబులందును ♦ శ్రావ్యమగును, భూమిపాలక! వైకుంఠ♦పురమునందు.
ఉ. ఏ మని చెప్పువాఁడఁ బృథి♦వీశ్వర! యచ్చటిచిత్రముల్ రమా
కాముకనామసంస్మరణ♦కర్మఫలం గని నిర్జరుల్ ముదిం
దా మరుదెంచుకార్యము నె♦ తద్దయు విస్మృతిఁ జెంది వారిపుణ్
తా మొకనీచకీటకవి♦తానముభంగిఁ దలంచి రెంతయున్. ౩౬
వ. ఇట్లచ్చటివిశేషంబు లాలోకించుచుఁ జన ౩౭
సీ. పరమసాత్త్వికభక్తి♦భావంబు నవరత్న, ఘటితలలాటికా♦పటిమ మెఱయ
వీతరాగద్వేష♦పూతసత్సంగతి, కమనీయ మగుపాద♦కమలములుగఁ
బంచేంద్రియాస్పృహ ♦ పరిఘవిల్లైడు నూర్పు, కమ్మతావియ యయి♦ఘుమ్మనంగ
సాంఖ్యరాజాదిక♦సకలసద్యోగవి, తతులు సైఁగల యలం♦కృతులు గాఁగ
తే. లేనగవున బ్రహ్మానంద♦లీలదోఁప, నభిముఖంబుగఁ జనుదెంచు♦నమరవితతి
నరసి క్రేగంటముక్తికన్యా♦మతల్లి, చేరఁ జనుదేక దవ్వు వేం♦చేసె నపుడు. ౩౮
వ. ఇట్లు ద్వారంబు డాయం జని నిలిచి కమలసంభవశచీధవముఖసురనికరంబులు కరంబులు మోడ్చి పలువిధంబుల నుతించి రందు విరించి యిట్లని స్తుతించె. ౩౯

శ్రీమన్నారాయణదండకము.

శ్రీమద్రమామానినీచిత్తకంజాతహేళీ! దయాశీలశాలీ! సుధాహారపాళీను తాదభ్రకేళీ! సుధాహారనేతా! జగత్త్రాత! యశ్వేతజీమూతభోపేత! లోకైక నిర్మాత! వేదాళినిర్ణేత! జీమూతధారీ! జగజ్జాలకళ్యాణకారీ! నతాంహోవిదారీ! హితానందకారీ! మహానందకారీ! మముంబ్రోవవేలా? దయాలోల! మౌనం బిదేలా? బళా! భూరికల్లోలమాలావిలాలోలకోలాహలోద్వేలహాలాహలాభీలకీలావిధాజాలముల్ దగ్ధలోకత్రయీసాలముల్ భక్షితాశాపురీజాలముల్

మామకస్వాంతసంచారలమ్ముం జాల మున్మున్న భక్షించి, లోకాళిరక్షించిదైత్యాళి శిక్షించి సత్ప్రేమ వీక్షింపవే, శౌరి! తామేటివా రంచు లోనెంచు సద్భక్తులన్ శేముషీయుక్తులన్ మోక్షసంసక్తులం జేసి తామేటి నం చెంచు నాక్రించుదాదుష్ట సత్కర్మవిభ్రష్టు దుర్వారదుశ్చేష్టు బల్ నిర్దయావిష్టుఁ గష్టంబులం ద్రోయువేసత్య సంకల్ప! భావిజద్యుశాకల్ప! త్వత్సేవకానల్పవాంఛాప్రదాన క్రియాకల్ప! సద్భక్త ముక్తి ప్రకల్పా! యహీనాహీరాడ్తల్ప! శ్రీభార్గవీతల్ప! కల్పావసానంబునన్ నీర యానంబునన్ సద్విధానంబునన్ మీనమై యాశుగాధీనమై పోవునాయోడ జేజే లకున్ జేడ! వేవేగ కాపాడవా; సోమకుం డద్దిరా వేదముల్ మోక్షసంపాదముల్ ధూతనిర్వేదముల్ సాధుసమ్మోదముల్ పాపసంఛేదముల్ దొంగిలన్ వానిఁజెంగింపవే; బాలు రక్షస్సుతున్ లోకరక్షోపమున్ భక్తినిక్షేపమున్ బల్ దురాక్షేపముం జేయఁగాఁ జేయి కాలాడకుండంగ స్తంభంబునన్ వీతదంభంబునన్ దోర్విజృంభంబునం బుట్టి దైత్యాధిపుం గొట్టి ప్రహ్లాదుఁ జేపట్టవే దిట్టవై నామొఱాలింపరా మమ్ముఁ బాలింపరా మోదవారాశిఁ దేలింపరా శ్రీసతీవల్లభా! పక్షిరాడ్వల్లభా! మావధూటీసమాటీకనోరక్షప్రవాటీ! కనత్స్వర్ణశాటీ! దళత్క్రూరనైశాటధాటీ! దయాసారపేటీ! హరీ! డింభవేషంబునన్ ధీవిశేషంబునన్ యజ్ఞశేషంబునన్ సారతోషంబునన్ మేఘఘోషంబునం జేరినీవాబలిం గోరి పాదత్రయీపాంసులం శాంసనుం దోలి యానంద సంధాయివై మీఱవే? లోకముల్ నింపఁగాఁ బెంపఁగాఁ ద్రుంపఁగా లీల మూర్తిత్రయం బూనునీయందు నీవాచకంబంచునిల్వంగదా లోకముల్; నిల్వనీయందు సర్వంబు; సర్వంబునున్నీవయైవాసుదేవాఖ్యరాజింతు వల్లాట నిన్నెన్న నేనెంత? శ్వేతాంతరీపంబు వైకుంఠలోకంబు క్షీరాంబుధామంబు నీనిత్యధామంబులంచెంతు రౌఁ గాని నీలేని దోదేవ! యేకాణుమాత్ర స్థలంబైన లోకాళులన్ లేదు; నీయూర్ధ్వకాయంబు సత్యాదులౌ నేడులోకంబులున్ నీయధఃకాయమౌ తక్కులోకంబులౌ నట్టి లోకస్వరూపా! భవద్వక్త్రబాహూరుపాదంబులన్ నాల్గుజాతుల్ మనస్సీమఁ జంద్రుండు ప్రాణంబునన్ వాయువుల్ నాభి నాకాశమంఘ్రిస్థలిన్ భూమి శ్రోత్రంబులం దిక్కులం గల్పనం జేసితౌ మున్నుధీజాడ్యయుక్తుం బ్రబోధింపఁగా నన్ను శ్రీశారదం బంప లోకాళినిర్మాణముం జేయఁగాఁ జాలితిం గాదె? తత్తత్ఫలాపేక్ష లేకుండ సర్వక్రియల్ నీదుసంప్రీతిగాఁ జేసినీవొక్కఁడేతక్క వేఱొండుగా దైవమా లేదు లే దంచు లోనమ్మి నిశ్చంచలత్వంబునన్నీఱుపుణ్యుండు సద్యోపవర్గంబునుం బొందు టబ్రంబొకో? నేర్చియే నేరకే ప్రీతినే భీతినేఁ జేయ నీనామపారాయణం బుగ్రపాపౌఘమున్ నాశముం జేయుఁగా; బుద్ధిమాంద్యంబున న్దాఁకినం గాల్పఁడే యగ్ని? నీవారశూకాకృతిన్ సూక్ష్మరూపంబునుం దాల్చి వైశ్వానరాకారివై దేహిదేహంబులం బ్రోతువీ వట్టి దేవాదిదేవా! దయాశీల! మన్నించి రక్షింపుమా మాధవా! పూతభావా! నమస్తే నమస్తే నమః.

విరాట్స్వరూపవర్ణనము.

వ. అని వినుతించుచున్న సమయంబున హరియనుమతి ద్వారపాలుండు బ్రహ్మాదుల లోనికిం దోడ్కొనిచనుటయు వార లెదుట నరుణారుణప్రభాభాసితంబును, విశ్వకారణంబును నై జగంబులఁ బావనంబులఁ బావనంబు సేయుపావని మరందంబుగాఁ దక్షిణోన్మీలితకనత్కోకనదంబులడంబున నందంబుమీఱు పదకమలంబులును, గమఠావతారసూచకంబు లగుప్రపదంబులును, మనసు గన్న నన్ను దెప్పవలెరక్షించి తెకతేరకు బట్టబయల దయవీడి త్రోచితేయని యనేకరూపంబులఁ బాదంబులఁబడి వేఁడు నుడుపతివడువునఁ బోఁడిమిఁగనిన నఖాంకురంబులును, గలమాకారంబుఁగాంచుట భక్తకృషీవలుల పాలిపంటనా విలసించు జంఘలును, మధుకైటభవధస్థానంబును భూనీళాహస్తావమర్దనపరిచితంబును నగునూరుయుగళంబును, గగన జనకరూపకం బగునాభీవివరంబును, నృసింహావతారసూచకంబై చరాచరసహితానేక కోటిబ్రహ్మాండంబు లాసూక్ష్మప్రదేశంబుననిముడ్చు నేర్పున నఘటనఘటనాచాతురిఁ జాటించుచుఁ దన్మయం బగుధరణీతరుణి కర్పించిన వాసోభూషలునా రాజిల్లు పీతాంబరకనకమణిమయకింకిణీవిరాజమాన మేఖలావిలసితంబగు తనుమధ్యంబును, ముక్తికన్యాపేక్షకులకు నన్యాపేక్ష వలదనుసాధువులచే భావితంబును, కౌస్తుభరత్నదీప్తివిమలవనమాలాడోలాస్తనకృతకధరాధర కుసుమహారవారప్రసన్నమధూళీలాలసభసలవిసరసంయుతంబై రమారమణీరమణీయోద్యానంబునాఁ బొల్చి మృగమదకలితలక్ష్మీవక్షోరుహ ప్రహరణకిణాంకితంబై శ్రీవత్సలక్షితంబైన వక్షస్స్థలంబును భావిచతుర్భావసూచకంబును, భక్తజనచతుర్విధపురుషార్థదాయకంబును, జతుర్వ్యూహద్యోతకంబును, బ్రియావతంసోత్పలకర్ణభూషణశ్లథాలకాబంధవిమర్దశంసకంబును, నతావనచాతుర్యప్రశస్తంబు నగునాజానుహస్తచతుష్కంబును, మానసభవానూనకేళీవిరాజమానరమామానవతీగాఢపరిష్వంగసమయకరకంకణనికషణాంకితం బగుకంబుకంధరంబును, గమలాసయనాంజనరంజితంబును శ్రీసతీరదనక్షతలక్షితంబును నగునధరాధరంబును, కుండలమణిమరీచికారంగస్థలాయమానగండదర్పణంబులును, బుండరీకశోభాభాసమానంబులును మత్స్యావతారసూచకంబులును దుష్టశిక్షణశిష్టరక్షణమున కహంపూర్వికాభావంబు కర్ణంబుల మచ్చటించుగతి నాకర్ణాంతంబులైన నయనంబులును, స్వనిర్వ్యథననిర్గతగంధవహంబే సమదాళిశిక్షణధూర్వహంబగు టెఱిఁగించురీతిఁ జంపకకుసుమవిలసనంబువహించు గంధవహంబును, గమలాకమలాక్షి భూమిక్షస్థలగతయగుట సపత్నీసాన్నిధ్యంబున నర్మాలాపంబుల నిరంతరం బాడ వలనుగామిఁ దన్నుఁ జేరుటనో నా శ్రీకారఖ్యాతిఁ గాంచిన శ్రవణంబులును, విక్షేపమాత్రఖలనాశనసమర్థంబులౌటనో కోదండఖ్యాతిఁగాంచిన భ్రూయుగ్మంబును, రాకాసుధాకరబింబసహస్రంబుడంబు విడంబించుముఖంబును, నిజతేజోవిశేషం బశేషంబుగఁ గోటిసూర్యప్రతీకాశంబై వెలుంగుకిరీటంబును గలిగి కామజనకుండయ్యుఁ

గామరహితుండును, క్రోధయుతుండుగాక సాధువిరోధులయందుఁ గ్రుద్ధుండును. మోహలోభదూరుం డయ్యు శ్రీమోహలోభయుతుండును, మదరహితుండయ్యు భక్తావనమదసహితుండును, మాత్సర్యవర్జితుండునయ్యు దుష్టజనశ్రేయోమాత్సర్యవిశిష్టుండును, నైదుష్టవర్ధనుండై శిష్టవర్ధనుండును, నిరంజనుండయ్యు భక్తరంజనుండును, నిష్కళంకుండయ్యు నీలవర్ణుండును, నిర్వికల్పుం డయ్యు వికల్పితవాహుండును, నిరాఖ్యాతుం డయ్యు నారాయణాఖ్యాతుండును, నైబుధావనంబునకై విషంబైన మ్రింగుట దేహనీలిమయు, సముద్రం బైన నీఁదుట నయనంబులును, గొండనైన నెత్తుట యంగుళియు, శుద్ధసాత్త్వికభావంబు భృగుపాదపరాగలక్షితవక్షంబును, గాలస్వరూపంబగుటఁ జక్రంబును, శబ్దమయుం డగుట శంఖంబును, భవరోగాగదంకారుఁ డగుట గదయును, ననంతుం డగుట శయ్యయు, బోధింప వెలుంగుచు శేషతల్పంబున జగజ్జేగీయమాన దివ్యమంగళవిగ్రహంబునఁ గవిరాజమునిరాజనివహంబులుగొల్వ నాగభోగనిహితసవ్యహస్తుం డయి యూర్వవమర్దనకుర్దనంబున హర్షసమ్మర్దంబునఁ దేలుకమలానయన కువలయంబులకు వికాసకారణం బగు మందహాసకౌముదీకిశోరంబులు సంధ్యారాగారుణాధరంబునఁ గోకనదంబందలి రాజహంసంబుఁబోలె నివ్వటిల్ల శేషశయనకోమలత్వంబుఁ బరికింపనో నాఁగ నోరజాఁచిన వనమాలికావైజయంతులతో వామదక్షిణనయనాకేకరంబులు రమాకుచకోకంబుల విష్వక్సేననిత్యముక్తాదులయందుఁ బొలుపారఁ బరుండినయమ్మహామహుం గాంచి నమశ్శ్రీమతేనారాయణాయ నమో భగవతే వాసుదేవాయ నమో విష్ణవే నమో జిష్ణవే నమోనమస్తే మమనాథాయ జగన్నాథాయ నమో మమదైవతాయ దైవతదైవతాయ నమో మమకులధనాయ దుష్టనిధనాయ యని సాష్టాంగదండప్రణామంబులు పౌనఃపున్యంబుగ నాచరించి భయసంభ్రమాతిరేకంబునఁ బలుకంజాలక నిట్రాలవలె నిలువంబడిన బ్రహ్మాదులం గాంచి హరి కరుణాకటాక్షవీక్షాపాతమాత్రంబున నెవారిజదు పుడుపుచు మేఘగంభీరభాషణంబుల ని ట్లనియె. ౪౧

కం మార్తురు లేరుగదా నీ, కార్తిసఘటియింప సృష్టి♦ యలరెడిఁ గద యో
కార్తస్వరగర్భా! నీ, కార్తస్వర మేలగలిగె♦ నయ్య విధాతా! ౪౨

వ. అని యట్లు యందఱసేమంబు విచారింప నింద్రాదిదేవతలు తమతమపరిభవభవదుఃఖంబుల నక్కాణింపఁ దొడఁగి రంత విరించనుం డి ట్లనియె. ౪౩

సురలు హరితోఁ దమ దుఃఖంబులఁ జెప్పుట.

మ. అతులం బైనభయాతిరేకమున స♦ర్వావస్థలన్ రాక్షస
ప్రతతిద్వారములందుఁ గాచి సుముహూ♦ర్తప్రశ్నలం గుంపులై
దితిజుల్ గోరఁగ నాల్గుమోముల భయా♦ర్తిం బల్కు నన్నింటికిం
జతురాస్యుండు పురోహితుం డనుదు రి♦చ్చన్ మెచ్చి వాచాలురై. ౪౪

కం. కలిగెడి సుతులకు శ్రేయో,స్థలనం బగురీతి నొసట ♦ జనకోక్తవిధిం
దలవ్రాత వ్రాయుచును నా, తలవ్రాతకు నేడ్చు చుండు ♦ దనుజవిరోధీ. ౪౫

వ. ఇంద్రుం డి ట్లనియె. ౪౬

శా. నీకారుణ్యరసాప్తి మాకుఁ గలిగెన్ ♦ నిస్తుల్యసౌభాగ్యభా
గ్యాకుంఠీభవదీడ్యదివ్యరమణీ♦యాకల్పముల్ సర్వముం
జేకట్లన్ దయసేయవైతివి గదా ♦ శ్రీనాథ! పౌలస్త్యు లీ
చేకట్లం దయచేసి రివ్వి యగు నా♦చిన్నెల్ సుమీ కేశవా. ౪౭

వ. యముఁ డి ట్లనియె. ౪౮

కం. దండమె శరణంబుగఁ గాని, భండనమున గెలిచినాఁడఁ ♦ బ్రాక్కాలమునన్
దండమె శరణంబుగఁ గని, భండనమున మనినవాఁడఁ ♦ బ్రకృతమునందున్. ౪౯

కం. దండము హస్తాలంబన,దండం బై యమరె నాకు ♦ దండనపదమున్
దండుగపదమై యొప్పెను, దండము! సురవైరి నెటులు♦ దండించెదవో. ౫౦

వ. కుబేరుం డి ట్లనియె. ౫౧

కం. నవతం గాంచిన నిధు లిట్లు, నవతం గనె దానవాళి ♦ నవనవధాటిన్
జవమునఁ గొల్లలు వెట్టఁగ; నవ రయ్యెను నాదిభిక్షు♦సఖ్యము నాకున్. ౫౨

కం. దానవకులనాశన! నే, యానవిహీనతను దిరుగు♦లాడఁగ వలసెన్
యానసమార్జనకష్టము,మానవభుక్కులకు విందు ♦ మాడ్కిం దనరెన్. ౫౩

వ. సమీరుం డి ట్లనియె. ౫౪

తే. విను ప్రభంజనుఁడవు మేము♦విప్రభంజ,నులము నీవును నొకమహా♦బలుఁడవటర
మమ్ముఁ దాఁకంగరిమ్మించు♦మాఱుకొన్న,నాశుగత్వంబుచరితార్థ♦మయ్యెనాకు.

వ. వైశ్వానరుం డిట్లనియె. ౫౬

ఉ. కొమ్ములు మూఁటిపై సతులు ♦ కుండలనుంచి చతుర్థశృంగ మం
దిమ్ముగఁ గట్టఁ జేయఁగను ♦ శృంగముఁ గాల్పక దీర్తు వంట; రే
ద్రిమ్మరు లొంటికట్టియన ♦ తీర్చితిఁ గాల్పకయైన దాని నం
చెమ్మెలు వల్కుచుండుదు ర♦దేమిటి కిచ్చితి వయ్య శృంగముల్. ౫౭

వ. నవగ్రహము లి ట్లనిరి. ౫౮

కం. అహరహము సుతులు పుట్టెడి,మహమునఁ దజ్జన్మలగ్న♦మందలిశుభని
గ్రహచారము గలగ్రహముల,గ్రహచారము చాలదయ్యె ♦ రాక్షసవైరీ. ౫౯

వ. మును లి ట్లనిరి. ౬౦

కం. ప్రాచీనాచారంబున, మేచకరుచిరాంగ! మునులు ♦ మేకొనుచును య
జ్ఞాచరణులు గాఁ దనయులు, ప్రాచీనావీతి యనుచుఁ♦బలుకఁగ వలసెన్. ౬౧

వ. అచ్చర లిట్లనిరి. ౬౨

కం. జీవమణీమయగృహములు, పావనశంపాలతాభ♦వపువులు మాకే
జీవవిరోధులు నాయె న,యో వసతులఁ జెట్లనీడ ♦ నొదిగినచోటన్. ౬౩

తే. అమృత మొకవేళ విషమౌ న♦టన్నపగిది, నమృతమే మాకు విషమయ్యె♦నబ్జనాభ!
ప్రాణములు వోక మానంబు♦దానవులకు, ధారవోయంగఁ గలుగుట♦దానవారి!

ఉ. ఏడువ హాహా యటంచు నిది♦యెంతటికష్టమునిపాట యంచు, మో
మోడక తిట్ట నవ్వకొనుఁ♦చొయ్యనఁ బట్టఁగ దూఁకులాడి య
ల్లాడఁగ నాట యంచు, నధ♦రామృతమం చుమియంగ మోముపై
నాడుచు నిట్లు బందిగృహ♦మందున సిగ్గులుడిసి రచ్యుతా. ౬౪

ఉ. మాసినకోకఁ గట్టి, తల♦మాసిన నూనె మెఱుంగు లేక, మైఁ
బూసి దుమారముల్, నిశను ♦ భూసతి పొమ్ముల నొత్తి నిద్రవో
వ్రాసినధాత దూఱుచును ♦ ప్రాఁచిపనుల్ నెఱవేర్చు పొంకు నే
ప్రాసులరీతి నిల్చి ముని♦పల్లెల వెట్టికి నైతి మీశ్వరా! ౬౫

కం. పురుషాకృతిఁ గొని మేనక, తిరుగఁగ నసురుం డొకడుం ♦ దిగిచె రణేచ్ఛన్
ఖురళికి నయ్యది సుమశర,ఖురళీక్రియఁ బరిణమించెఁ ♦ గుయ్యిడ సతియున్. ౬౭

వ. దేవత లిట్లనిరి. ౬౮

ఉ. రాదు భుజింప జన్నములఁ ♦ ద్రావుట న య్యమృతంబు ప్రాణమా
పోదు, కృశింప దివ్యయులు♦పోయినగూఁడులపోలికం గనుల్
పేదతనంబు గాంచె నిటు ♦ వెన్నెముకం గని చెల్మిఁ జేసి యే
కోదరవృత్తి నున్నతిద♦శోదరముల్ గను మంబుజోదరా! ౬౯

కం. ఇక్కట్లు నేమిచెప్పఁగ, ని క్కట్లు లభించె బంది♦గృహసీమను నీ
మొక్కట్లు చూడ వయ్యా, ది క్కట్లో నీవు దక్క ♦ దీనశరణ్యా! ౭౦

సీ. కౌశికావాస మై♦క్రాలునాకం బిప్డు, కౌశికావాస మై ♦ క్రాలె నయ్య
కాంచనాకలిత మై♦కమ్రమౌ గృహములు, కాంచనాకలితమై♦క్రాలె నయ్య
భోగినీభోగిసం♦భోగార్హకృతకాద్రి, భోగినీభోగిసం♦భోగ్య మయ్యె
రంభావధూమంది♦రప్రదేశములు కా,రంభావధూమందిరంబు లయ్యె

తే. నేమిచెప్పుదు మయ్య! దై♦త్యేశధాటి,కార సాధ్వసయుక్తులై ♦ యమరలోక
వాసు లెల్లరు నిరతప్ర♦వాసు లగుటఁ, బాడుదోఁచెను నాకంబు ♦ పద్మనాభ! ౭౧

కం. తామరసోదరముఖ్యులు, తామరసోదరుని నిటులు ♦ తద్దయు వేఁడన్
సామరసారసఫణితిన్, సామరసాదరణయుక్తి ♦ స్వామియుఁ బలికెన్. ౭౨

హరి తాను రాముఁడై రావణుం జంపెదనని చెప్పుట.

ఉ. కాలము వచ్చునంతకును ♦ గా దన కెట్టివిరోధినేనిఁ దా
నాలముసేయు టొప్పు నటు ♦ లోటను సైఁచితి నింతకాల మే
నాలములోన వాని మను♦జాకృతిఁ దాల్చి వధింతుఁ బొందు; దు
ర్మీలుర కున్న తుల్ పిదపఁ ♦ జేటునకే చుఁడి హేతు వయ్యెడిన్. ౭౩

శ్రీరామావతారమహత్త్వము

ఉ. ఏ డగు తేపఁ బుట్టి బుధు♦లెల్ల గణింపఁగ రెంటిసౌఖ్యముల్
గూడఁగఁ జేసి పంక్తిరథుఁ ♦ గూర్చియుఁ బంచతేఁ బంక్తికంధరున్
వీడక మోక్షదాయిపుట♦భేదనముల్ ధర నేడు చేసి కో
డాడఁగ రామనామమును సార్థకతం గనఁ జేసెదం జుఁడీ. ౭౪

మ. జడసాంగత్యముఁ జెందితిం, బిదపఁ గాం♦చంగంటిఁ దా బేలనన్
నుడి, దుష్కృక్తికిఁ గాంక్షచేసితిని, ద♦న్యుస్ఫారచిత్తుండనై
జడలం దాల్చితి, దోసి లొగ్గితిని, గా♦జవ్యూహనాశంబునం
దిడితిం జిత్త, మొనర్తు రాముఁడనఁ నే ♦ సీలోపముల్ లోపమున్. ౭౫

సీ. జడసంగతిని మాని ♦ జడము నన్ సోఁకినఁ, జేతనంబై యుండఁ ♦ జేయుచుండు
ధారవాహక మైన ♦ వర్తనంబును మాని, కష్టజీవుల నెల్లఁ ♦ గరుణఁ జూతు
శాస్త్రనిషిద్ధంపు ♦ సాంగత్యమును మాని, యేకపత్నీవ్రత ♦ మెలమిఁ దాల్తు
శర ణన్నమాత్రన ♦ జా గింతసేయక, తటుకున నభయప్ర♦దాత నౌదు
తే. దాత నౌదును రాజసం♦త్రాత నౌదు, మాయలనుడాయక యమేయ♦గేయచరిత
ములను జరియించి ప్రోతుమి♦మ్ములనునిజము, పొందునిర్జరులార! మీ♦రుండుకడకు.

ఉ. రాజకులంబునందు సుర♦రాజకుతూహలమున్ ఘటింపఁగా
నా జికిఁ బుట్టి, యాపిదప ♦ యాజకకార్యము నిర్వహించి, యు
ర్వీజకరంబుఁ బట్టి, పృథి♦వీజకుఁ గా దితిజాళిఁ గొట్టి ని
ర్వ్యాజకృపాపరుండ నయి ♦ పాలనసేసెద లోకమంతయున్. ౭౬

కం. సంశయము వలదు మీమీ, యంశంబులఁ గాంచుఁ డిల మ♦హాబలయుతతీ
వ్రాంశుసమానుల వానర, వంశంబుల నాకుఁ దోడు♦పడఁగా వలయున్. ౭౭

వ. అసహాయకార్యధురీణుల రగు మీ కిది యేల యంటిరేని. ౭౮

కం. వేషమున కగుసలక్షణ,భాషలు భాషలకు నయిన♦భంగిని గ్రియలున్
భూషింతురు ప్రాజ్ఞులు నే, దోషంబును లేదు మీరు ♦ దోడ్పడ నాకున్. ౮౦

వ. అట్లుగావున మనుష్యావతారంబున జన్మించునాకు శాస్త్రీయంబును లోకోచితం బును నైన కేవలమనుష్యచర్య మాననీయం బగుఁగాని యొండుగా నేరదు. నర వానరులు వారికి నికారణకారణులు కావున మీరలు వివిధవానరరూపంబుల జన్మించియుండుఁ డని మృదుమధురంబుగాఁ బలికిన. ౮౧

తే. శ్యామకాలంబునందును ♦ జలదరవము, వినినహాలికజాతంబు♦పగిది దోఁప
నిర్భరానందమగ్నులై ♦నివ్వటిలిరి, యమరు లత్యంతమును మోద ♦ మంకురింప.

ఉ. వాడినలేఁత పైరులకు ♦ వానవలెన్, క్షుధగొన్న వానికి
న్గాడినకూడురీతి, మద♦నుం డలయింపఁగఁ జొక్కు చున్నయా
చేడెకుఁ జెల్వుదర్శనము♦చెల్వున శ్రీహరివాక్పరంపరల్
గాఁడిన వీనులన్ ముఖవి♦కాసము భాసుర మయ్యె వారికిన్. ౮౩

కం. జేజేపెద్దయు మొద లగు, జేజే లవు డమితభక్తి♦ జేజే యనుచుం
బూజించిరి హరి; దయగల,రాజును బూజించు సుభట♦రాజియుఁబోలెన్. ౮౪

కం. చనుఁ డని హరి సెల విచ్చినఁ, జనఁ బదములు రావు పాయ♦జలజేక్షుఁ బే
రనురాగము గలప్రభువున్, జనపదములజనులు విడిచి ♦ చననివిధమునన్. ౮౫

వ. అంత శ్రీమన్నారాయణుండు తిరోహితుండైన. ౮౬

కం. జననీజనకులఁ బాయుచుఁ, జన నేరని శిశులకట్ల ♦ చనఁబూనినచోఁ
జన నొల్లవు పదములు; హరి,యనురాగము పెంపుసొంపు ♦ నది యెట్టిదొకో. ౮౭

వ. ఇట్లు విబుధలోకంబు లోకేశునింగూడి మరలి చనుదెంచునవసరంబున నింద్రుఁడు.

ఉ. ఎన్నఁడు చక్రి పుట్టు ధర? ♦నెన్నఁడు రావణుఁ గొట్టు? మా విప
త్తెన్నఁడు నేలమట్టుగను ♦ నేత్తెఱమైఁ దుదముట్టు? నెట్టిచో
నెన్నఁ డదెట్టిపుణ్యునకు ♦ నెవ్వతె యందు జనించుఁ? దెల్పవే
యెన్నుచునైనఘుస్రముల♦ నేఁ గ్రమియించెద నో పితామహా! ౮౯

కం. అనియాడిన నింద్రుని విధి, యనూనముగ ననునయించి♦యనియెను వత్సా!
వినుమా తద్వృత్తాంతం, బనుమానము మాని నిక్క♦మంతయుఁ దెలియన్. ౯౦

** కౌసల్యాదశరథుల వివాహముహూర్తమును బ్రహ్మనిర్ణయించుట. **

ఉ. ఫాల్గునశుద్ధపక్షమున ♦ భార్గవవాసరయుక్తి మాచుఁ దా
వెల్గుచు నున్నయాదశమి♦వేళ వృషాహ్వయలగ్నమందుఁ దా
ర ల్గడుభవ్యమై చెలఁగ ♦ రాజితమైన ముహూర్తమందు నా
కు ల్గొనియాడ నా జి తమిఁ ♦ గోసలకన్యకఁ బెండ్లియాడెడిన్. ౯౧

కం దశరథసుతువిక్రమమున, దశకంఠుం డీల్గుఁ జుండు ♦ దారుణ మౌదు
ర్దశలెల్లఁ బాయు సుఖితఁ ద్రి,దశు లలరుట గల్గు గోప్య♦దశ నిడుఁ డిదియున్.
కం. అనుచు విరించనుఁ డాడిన, విని నిర్జరవర్గము పని♦వినియె ననుజ్ఞం
గొనుచు; నట యున్న వేలుపు,ముని యావచనములు వినిన♦మొద లంతంతన్.
చం. నవలవలీదళం బెనయు ♦ నాణెపుబొ జ్జటు ముళ్లమౌనికిన్
స్వవశముగాక యుబ్బి వట♦పత్రమునై మఱి రేఁగుపండునై
జవమున నిమ్మనై రుచక♦సంపదఁ దాలిచి దోసపండునై
యవియునొ నాఁగ గుమ్మడికి♦యన్ మఱి మించెఁ గుతూహలంబునన్. ౯౪
ఉ. సంకట మద్దిరా యనుచు ♦ సైఁపక యేగుచు నారదుండు ని
శ్శంకతఁ గాంచె నిర్జరవి♦శంకటధైర్యశిలాసుటంక మా
లంక రణాంకసంకులక♦లంకఁ గరంకరసాత్త్వపంకిలా
లంకరణాంకఁ గల్మషక♦లంకను ద్వాస్థిన్నాతఘోరలంకఁ దాన్. ౯౫
కం. మును గని లంకాపట్టన,మును గని పో రిడ నుపాయ♦మును నేఁటితిన్
మునుఁగనియసురున కీవిధ,మును గనికర మమరఁ జెల్పఁ ♦ బోలు నటంచున్.
వ. చని నగరంబు ప్రవేశించి. ౯౬

నారదుఁడు రావణునకు దేవరహస్యముం జెప్పుట.

ఉ. రావణుఁ గాంచెఁ గట్టెదుట ♦ రాజిలు మోదముతోడ లోకవి
ద్రావణు, దారుణాతతవి♦రావసురారివధూకగర్భవి
స్రావణు, దృష్టిభీకరవి♦షాణపరిష్కృతవత్సధిక్కృతై
రావణు, శ్రావణాధికద♦రప్రతిపాదకకంఠరావణున్. ౯౭
చం. కదియఁగఁ బోవునంత దశ♦కంఠుఁడు దిగ్గన లేచి మ్రొక్కి స
మ్మద మెద నిండఁ బల్కె సుర♦మౌని! విశేషము లేమి? లేరుగా
మదయుతయక్షకింపురుష♦మానవదానవకిన్నరావళీ
త్రిదశముఖారు లేరు సమి♦తిక్షితి మార్కొన మమ్ము టం చొగిన్. ౯౯
కం. నారదమేదురతరగ, ర్జారవముం బోలెఁ బలుక ♦ రావణున కనెన్
నారదుఁడు తనుజితశర, న్నారదుఁడు ప్రియానులాప ♦ నవ్యసుఘణితిన్. ౧౦౦
కం. ఇప్పటివఱకును నీకిల, ముప్పొదవెడి మార్గ మేది ♦ మొనయదు సుమ్మా
యెప్పుడు పుట్టునొ గిట్టుట, యప్పుడె సయిదోడుగాఁగ ♦ నమరు నటన్నన్. ౧౦౧
శా. ఏమీ! మాటనుమాటగా ననితి మా♦నీ! చాకపో శక్యమే
భూమిన్ దేహులకంచు నాయెదుట నీ♦వు న్నాదుప్రస్తావనన్

నీమాటల్ గడువింత లయ్యె వినఁగా ♦ నిద్రావశోన్మాదమో
యేమీ! యే మనితయ్య! వింశతిభుజా♦హీనోద్ధతిం జూడవో. ౧౦౨

కం హరిశమనతపనదహనే, శ్వరజంభవినాశకప్ర♦భంజనులకు నే
హరిశమనతపనదహనే, శ్వరజంభవినాశకప్ర♦భంజనుఁడఁ గదా. ౧౦౩

ఉ. ఎవ్వరు నన్ను నింకఁ బొలి♦యింపఁ గలారొకొ లావరుల్ బళా
చివ్వను నాదుబాఱిఁబడి ♦ చిక్కక స్రుక్కక పోనివారు లే
రెవ్వరు బమ్మతక్క, నతఁ ♦ డేమిటి లెక్కయొ లేఖకుండు న
న్నవ్వఁకు నీడ్చుపోటరిత♦నం బొకయింతయు లేదు వానికిన్. ౧౦౪

కం.మృత్యువు మృత్యువుఁగూర్చితి, సత్యంబుగ న న్నెవండు ♦ చంపునొ? నీ వా
చిత్యంబెఱుఁగక యాడితి, సత్యవచననామరచన ♦ సార్థక మగునే? ౧౦౫

మ.అనినన్ దేవరహస్య మొండు గల దో ♦ యన్నా యెఱింగించెదన్
వినినన్, నీకు హితంబె కోరుదుఁగదా,♦విచ్ఛేసితిం దెల్పఁగన్
జనుమా నిర్జనరక్షకావృత విహీ♦న స్తంభవిస్తీర్ణదీ
ర్ఘనికాయాంతరభాగ మొక్కఁడును జే♦ర న్వేగమే రావణా. ౧౦౬

ఉ. ఇట్టుల యారివేరపుము♦నీశుఁడు పల్కిన ౦ మ్మటంచు లోఁ
దొట్టినదుర్భరస్మయముఁ ♦ దోఁపఁగఁజేయఁ బదప్రచారమే
యిట్టలమైన హుంకృతుల ♦ నింతయు జంకక వేగ చేరె న
ప్పట్టున సద్విశాలతర♦భాసితసంజవనాంతరంబునన్. ౧౦౭

కం. వెనుకనుచు న్మనుకనుచుం, దనప్రక్కలఁ గనుచుఁ గనుచు ♦ దశకంఠుమొగం
బనియెను సురముని రావణ! యనఘమ యెవ్వారితో ర♦హస్యము దీనిన్ ౧౦౮

కం.హరియఁట దశరథసుతుఁడై, ధర మానవుఁ డగుచుఁ బుట్టి ♦ దానవకులసం
హరణక్రీడను నిను నీ,పరివారముఁ ద్రుంచునంట ♦ భద్రము సుమ్మా. ౧౦౯

కం.అని యిరుసెవి వినకుండఁగ, నని లేవఁగఁ బంక్తికంఠుఁ ♦ డనెఁ ద్వరయేలా
యనఘా! వివరింపఁగదే, మనసున నీ వెఱిఁగియున్న♦మాత్రంబైనన్. ౧౧౦

కం.ఎప్పు డదెవ్వని కేయెడ, నెప్పుడఁతికి నేమికతన ♦ నెన్నాళ్లకుఁబై
నెప్పట్టునఁ బుట్టునొహరి, తప్పక వివరింపవయ్య ♦ దయ దైవాఱన్. ౧౧౧

కం.కొనియాడుచుఁ దనువేఁడుచు, విన నాడినఁ గాంచి కరుణ ♦ విడనాడక యా
ముని పలికె నింపుదొలఁక, న్వినుమా వత్సా! వచింతు ♦ విశదముగాఁగన్ ౧౧౨

ఉ. నీ వొనరించురాయిడికి ♦ నిల్వఁగలేక సురాదులెల్ల దుః
ఖావిలచిత్తులై కమల♦జాసనుఁగూడి హరి న్నుతింపఁ బా

పావహు నిన్నుఁ ద్రుంతు నని ♦ యాడెను మానవజన్మమెత్తి యో
రావణ! యయ్యయోధ్యకును ♦ రా జగునాజికిఁ బుట్టి నిన్నిటన్. ౧౧౩

ఉ. ఒప్పగుఫాల్గునాదిని ము♦హూర్తమగు న్దశమిన్ వృషంబునం
దప్పక యామ్యకోసలసు♦త న్వరియించెడినంట యాజి పెం
పొప్పఁగ రాముఁడై జనన ♦ మొందుచు వారిసుతుండుగా ధరన్
ముప్పొనరించు నీకు నఁట ♦ పూని వచించె విధాత నే విన్. ౧౧౪

ఆ. ధాతవ్రాఁత మనకుఁ ♦ దప్పింపఁగా రాదు, ధాతతాతసేఁత ♦ తప్పిపోదు
కాన నింక నీవు ♦ గానఁ గానఁగఁ బొమ్ము, వైర మేల నీకు ♦ వాసవునకు? ౧౧౫

వ. అనిన. ౧౧౬

కం. వికలతనొందియు మనమునఁ, బ్రకటితమై చెలఁగనీక ♦ వదనంబున లోఁ
దికమిక నణఁచుచు నవ్వుచుఁ, బకపక రావణుఁడు పలికె ♦ భయరహితుబలెన్.

కం. హరియఁట ననుఁ ద్రుంచెడి నఁట, నరరూపముఁదాల్చి దీని ♦ నమ్మఁగఁ జను నే
హరి నను గెలువం గలిగిన, దురమున నిన్నాళ్లదేల ♦ ద్రుంపక మానెన్? ౧౧౮

మ. అజసంతానము నన్నుఁ గూల్చునఁట యా♦రా! చూడ సిగ్గయ్యె నా
యజునిం గెల్చినవాని గెల్చితిఁ దృఢా♦హంకార రేఖన్ సురు
ధ్వజినీకాంతనితాంతగర్వహనన ♦ వ్యాపారపారీణభూ
పజనౌఘూజవితాన కేసరిఁ గదా ♦ పాటింప నేనాందా! ౧౧౯

సీ. ముఖభంగదశ నొందిముల్లుచుఁ బోయిరి, సంగ్రామసింహముల్ ♦ క్ష్మాతలమున,
గడు నంత్యదశ నొంది ♦ మడిసిరి యెదిరిన, సకలసింహాసన♦సంస్థితులును
మధ్యస్థతను గాంచి ♦ మనిరి మాంధాత్రాదు, లణఁగుచుఁ గీనాశ♦రణపదముల
సర్వపదాసక్తిఁ ♦ జాలించి రెల్లరు, సత్త్వనిస్తులపుణ్య♦సంపదలను

తే. హరియు గిరియు నదెచ్చోట♦నణఁగియుండె, నట్టి పట్టుల నెల్లఁ దా ♦ దిట్టయేని
గుట్టుమాట లటంచును ♦ వట్టిమాట, లిట్టుచెప్పదె భయపెట్ట♦రట్టుమీఱి. ౧౨౦

వ. అయినను నీమాటఁ గొంత విశ్వసించెదఁగాక వారలకు వివాహంబై ౧౨౧

కం. ఆలుమగండైనఁ గదా, వాలుమగం డొకఁడు పుట్టు ♦ వారికి నన్నుం
జాలుమగంటిమిఁ ద్రుంపఁగఁ; జాలనెయొకయుపమ దానిఁ♦జక్కంబెట్టన్? ౧౨౨

ఉ. మూరుత మంచు నిర్వదియు ♦ మూఁడవదా దశమి న్వచించితో
వారక రమ్ము తెల్పెద ను♦పక్రమ మామఱునాఁడ సర్వమున్
బీరము లాడ నేమిటికిఁ ♦ బెక్కులు మిన్నక యున్న; రిత్తయై
సారససూనువ్రాఁత సన ♦ సైఁ యను మప్పు డటంచుఁ బల్కినన్. ౧౨౩

ఉ. వల్లె యటంచు నేగె ముని♦వల్లభుఁ డంత దశాననుండు రే
యుల్లములోనఁ బన్నుచు దు♦రూహలు గొన్ని మయాత్మసంభవో
త్ఫుల్లవిలోచనానిలయ♦ము న్వడిఁ జొచ్చి శయోపవిష్టుఁడై
పెల్లుగఁ జింతసేయ నిజ♦వీక్షణపంక్తులు త్రిప్ప కంతటన్. ౧౨౪

శా. చింతాక్రాంతవిషణ్ణమానసులరై♦ చింతింప నాస్వాంతమున్
సంతాపాతిపరీతమై కలఁగెడిం ♦ జాలం జుమీ వల్లభా!
వింతాయెన్ విపరీత మేమి యొదవెన్ ♦ విఘ్నంబు పైనెత్తెనా?
యంతేనెంతకు నీవు చింతిలవుగా ♦ యాత్మేశ్వరా! తెల్పవే. ౧౨౫

- మందోదరి రావణునకు నీతిచెప్పుట. -

మ. అని మందోదరి దీనవాక్యములఁ జే♦య న్విన్నపం బంగనా!
విను మంచు న్వివరించె సర్వమును దా ♦ విన్నంతఁ బ్రత్యూహముం
బొనరింపంగఁ దలంచి ముచ్చిల సతిం ♦ బోవంగఁ దా నెంచుటల్
విని యాతన్వి విచారమానసమున ♦ న్వీక్షించి దీనాస్యయై. ౧౨౬

ఉ. దేవరహాస్య మంచు నిది ♦ దేవమునీశ్వరుఁ డాడె నంటివో
దేవ! రహస్య మీగతిని ♦ దెల్పఁగఁబోలునె బాహిరంబుగా
దేవర హాస్యకారణ మ♦దే దిగులొందితి వంచు నంద్రుగా
దే? వరబాహువిక్రమర♦తి న్నినుఁ బోలఁ గలారె యెవ్వరేన్? ౧౨౭

ఉ. కల్లలు పల్కెనూ అయినఁ ♦ గార్యము పెండిలి సంఘటింపఁగాఁ
జెల్లరె! తేరతేర కిటు ♦ చేయఁగఁ బూనుదె పెండ్లివిఘ్నమున్?
జెల్లునె నిర్నిమిత్తముగఁ ♦ జేటొనరించుపనుల్? దలంపఁగా
వల్లభ! దిగ్జయప్రథను ♦ వ్రాలితి వేటికి నీకు భీతిలన్? ౧౨౮

కం. దైవముపూనినకార్యము, నీవా తప్పింపఁగలవు ♦ నిష్ఫల మగుఁ గా
దైవము ప్రతిఘటియించినఁ, గేవల మిలఁ బౌరుషంబు ♦ కీర్తిం గనునే? ౧౨౯

వ. అనుటయు. ౧౩౦

కం. భీరువుగతిఁ బలికెదు కర,భోరూ! నావిక్రమంబు ♦ నూహింపక యం
భోరుహలోచనహరజం, భారులసంరంభజృంభ ♦ మణఁగదె నాచేన్. ౧౩౧

ఉ. కేవలదైవమే శరణు ♦ కీడిడ మేలిడ నంచు నాడుటల్
కేవలమౌఢ్యమే యని స♦ఖీమణి! మామకనిశ్చయాశయం
బేవిధి నప్రమాదమున ♦ నెల్లపనుల్ ఘటియింప వ్యర్థమై
పోవును? గార్యసిద్ధులకు ♦ బుద్ధియు శక్తి నిదానముల్ చెలీ. ౧౩౨

తే. నిచ్చ దైవంబె ఫలమెల్ల ♦ నిచ్చునేని, పౌరుషం బేలవలయునో ♦ పంకజాక్షి !
వండి తినకున్న నుదరంబు ♦ నిండునటవె, కూరునా నోర దైవంబు ♦ కూడు వెట్టి.

వ. అనిన మందోదరి యిట్లనియె. ౧౩౪

ఉ. కారహితంబు నాదునుడి ♦ కారముగా రుచికంటె? చేఁదె శం
కారహితంబుగా బ్రతుకఁ? ♦ గాంక్షయొనర్చెదొ విష్టపంబు లం
కారహితంబు సేయఁగను ? ♦ గన్నుల వాల్లవా యేమొ నాయలం
కారహితంబు ? లయ్యొ నుడి ♦ కారముగాఁ గొనె దీవు బోధమున్. ౧౩౫

ఉ. దైవ మటంచుఁ బల్కెదవు ♦ దైవ మనం గలఁడే యొకండు వే
ఱావలఁ బ్రాణవల్లభ ! మ♦హామహు నెవ్వనికంటె తెప్ప లో
కావళి జన్మకర్మవిల♦యంబుల కౌను సమర్థ మట్టిఁడా
శ్రీవనితామణీధవుఁడు ♦ శ్రీహరి గాక యటంచు వెండియున్. ౧౩౭

కం. సారసనయనేశుల దో, స్సారమునన్ గెలిచి తంటి ♦ సరి యిపు డేలా
కారానికార్యమునకున్, భీరువుగతిఁ గడఁగ సాటి ♦ వీరులు నగఁగన్. ౧౩౮

వ. కావున నీవు దైవంబు గలఁ డనినను లేఁ డనినను, నీవీకార్యంబునకుం దొడంగు
టకుం గారణంబు లేదు. నాపలు కాలకించి యీసాహసంబు మానుమని వేఁడిన.

ఉ. కొందల మందుడెందమునఁ ♦ గుందకు ముందుకుముందు మందయా
నం దగ నిందుఁ దేర మ♦యనందన ! సందు లభించినన్ శతా
నందపురందరేందురవి♦నందను లందఱు డింద బ్రమందుటన్
గందును గుందు చిందఁగను ♦ గందునుమందల నొంద సుందరీ. ౧౩౯

వ. అని యూఱడించి రహస్యంబుగ గగనగమనచరణంబు లగుహాయంబులు పూ
న్చిన తేరెక్కి సత్వరుండై. ౧౪౦

✱ రావణుఁడు కౌసల్యం దొంగిలించి కొనిపోవుట. ✱

చం. అటు చని రావణాసురుఁడు ♦ హాటకకూటచపేటవాటికా
కుటిలకవాటఝూటపటు♦కూటమహాబాత్కటఘోటకచ్ఛటా
భటపటలీకనద్వికటఁ ♦ బ్రాకటపట్టనరత్నణక్రియో
ద్భటభటపార్శ్వటుల్ గలిగి ♦ భాసిలుకోసలపూర్మణిం గనెన్. ౧౪౧

చం. తతకుటిలస్వభావుఁడు స♦దాప్రమదాచయపశ్యతోహరుం
డితఁడు యథాస్థితిం గనిన ♦ నేమియొనర్చునో నన్నునంచు మా
నితమ యగోచరత్వ మని ♦ నీలిముసుంగు పొసంగ నుండెనో
క్షితిఁ బురలక్ష్మి నాఁ గటికి ♦ చీఁకటికప్పున నొప్పె నయ్యెడన్. ౧౪౨

తే. ఎప్పు డేతెంచునో యని ♦ యెదనుభీతి,గొనుచు ముసుఁగునఁదొంగిక♦న్గొనుపురీవి
సారలోచన దృగ్చ్వాక♦చక్యమనఁగ, దీపకళికలు నటనిటఁ ♦ దేజరిల్లె. ౧౪౩

వ. అట్టినగరంబు నేకతంబప్రవేశించిరావణుండు కౌసల్యాదేవి పరుండినసగరుసొచ్చి.

సీ. పటుతరావిశ్లథ♦ధర్మాకలితమూల్య, నవ్యావిదితమూల్య♦భవ్యమాల్య
సర్వసర్వంసహా♦జననుతసౌశీల్య, బుధమనోహరమృదు♦పూతకల్య
సర్వజగజ్జన♦శ్లాఘితసత్కుల్య, సకలసాధ్వాస్యంబు♦జాతకల్య
సతతపద్మార్చనా♦సాదితసాఫల్య, మృదులగుణోత్కరా♦విదితతుల్య

తే. విపులసత్కార్యవిరచనా♦నుపమకల్య, స్వీయకౌటిల్యహృత్తీవ్ర♦వికటశల్య
మతులసువిశాలతల్పని♦ద్రానుకూల్యఁ, గనియెఁ గౌసల్య మరుశర♦కలితతాల్య.

సీ. అతనుతాపాతిశ♦యంబునఁ బొరలుచో, రాలినపుష్పహా♦రములదాని
ప్రక్కనొక్కిపరుండ ♦ ధర్మాంగదఘనము,ద్రాయుతగండద♦ర్పణముదాని
నాజనిరంతర♦ధ్యానబలంబున, వానికౌఁగిటఁ గల ♦ ప్రాలుదానిఁ
గలఁ జెలినర్మభా♦షల నైనకోపాన, భ్రూవిలతాక్షి ప్తిని ♦ బొలుచుదాని

తే. వామనీకృతగళమున ♦ వఱలుదానిఁ, గలితనిద్రావశం బైన♦కనులదాని
సామికుంచిత మైనహ♦స్తంబుదానిఁ, గాంచె నసురుండు త్రైలోక్య♦వంచకుండు.

ఉ. హాసవికాసమోహనత♦రాస్యము భ్రూవినటనంబు స్వీయదం
తాసమపీడితాధరము ♦ నాదృతరక్తకపోల ముత్పుత
ద్భాసురభూర్యురోజములు ♦ పార్శ్వచలన్మణిహారవారముల్
దానవవైరి గాంచి కృపఁ ♦ బాసి యుపాసితవంచనామతిన్. ౧౪౭

కం. అనుపమసురూపరేఖా,ఖని నిస్తులసుగుణమణిని ♦ గన్యామణినిం
గనికర మెదలేక సురుఁడు, గని కర మెద లేక బాల♦గ్రహియించి వెసన్. ౧౪౮

వ. లంకకుం జని యామంచంబుతో నొక్కకనకపేటినుంచి పారావారతీరంబున నిలిచి సాగరుం బిలిచిన భయకంపితగాత్రుండై సన్నిహితుం డైన నతనికి నమ్మందసం బుఁ జూపి. ౧౪౯

కం. మానవదానవశాత్రవ, దానవకింపురుషయక్ష♦తతులకు నైనం
గానీ లోచనగోచర, మైన న్నినుఁ ద్రుంతు నిది య♦థార్థము సుమ్మీ. ౧౫౦

వ. అని రక్షింప నప్పగించిన వల్లె యని యతం డతనిసమక్షంబునఁ దక్షణంబ దానిఁ దిమింగిలంబనునొక మహామీనంబున కప్పగించె నిట్లు సముద్రుండు. ౧౫౧

కం. బాధితబృందారకదు, ర్మేధాహితకరణుఁ డయ్యె ♦ మేల్సాధులకున్
సాధులు పూజ్యులు తలఁపఁగ,భూధవ! సర్వత్ర ఖలులు ♦ పూజ్యులు గారే.

వ. అని శుకయోగీంద్రుండు పరీక్షిన్నృపేంద్రున కెఱింగించిన తెఱంగు. ౧౫౩

తరళము.

ర(వి)సుతాధవ! పాపమోచన ♦ రాజితాంబుజలోచనా
రవిసుతాహితపక్షపాతక ♦ రక్షితామరజాతకా!
రవిసుతావన! భక్తజీవన ♦ బ్రధ్నసత్కులపావనా!
రవిసుతాసమనీలవిగ్రహ ♦ రాక్షసోత్కరనిగ్రహా! ౧౫౪

మాలిని.

ప్ర(ణ)తదివిజవారా ♦ భార్గవీచిత్తచోరా!
రణవితరణవీరా ♦ రమ్యసాధుప్రచారా!
ఫణివరమృదుతల్పా ♦ భక్తసంఘాతకల్పా!
గుణరహితచరిత్రా ♦ కోమలశ్యామగాత్రా! ౧౫౫

గద్యము.

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందమిళిందాయమానమానసత్వమహా
వైభవ వావిలికొలను రామచంద్రరాయతనూభవ సుజనవిధేయ
సుబ్బరాయనామధేయ ప్రణీతంబైన శ్రీకౌసల్యాపరిణ
యంబునఁ జతుర్థాశ్వాసము.

శ్రీరామచంద్రార్పణమస్తు.

శ్రీరామచంద్రాయనమః.

శ్రీ కౌ స ల్యా ప రి ణ య ము.

పంచమాశ్వాసము.

మోక్షఫలద ! సీతా
వామాక్షీవిమలహృదయ♦పంజరకీరా !
క్షేమంకర ! నతకింకర !
రామా ! భవభయవిరామ ♦ రాజలలామా ! ౧

తే. అవధరింపుము దేవ ! మ♦హానుభావ !, భావనాతీతవైభవ ♦ పరమయోగ
భావపుంభావకరుణాస్వ♦భావుఁ డైన, బాదరాయణి యిట్లను♦సాదరముగ. ౨

కం. ఆమందయాన దృఢని,ద్రాముద్రితభద్రనేత్ర♦రాజీవయుగం
బామునొాన జాగరూకత, యామంద సమందు నల్ల♦నల్లన విచ్చెన్. ౩

ఉ. కన్నులు విచ్చి నల్దెసలఁ ♦ గాంచి దురంతమహాంధకార మా
యన్నులమిన్న దీప మిటు ♦ లాఱిచె నేల వయస్య యంచు లో
నెన్నుచు నో వయస్య! సఖి ♦ యిందుముఖీ! యనఁ గిమ్మటంచుఁ దా
విన్నదిగాక యేమి యిది ♦ వింత య టంచును బ్రక్కఁ బార్లఁగన్. ౪

తే. ప్రక్కను బార్లఁ బెట్టి నిరు♦ప్రక్కల రక్కనితాఁకఁ జేతు ల
మ్మక్క యటంచు లేవఁగ ర♦యమ్మున మూర్ధము దాఁక నంతయు
న్మక్కలియక్కఱం దడవి ♦ నివ్వెఱపాటును బొంది యేమి యీ
ట క్కని చింత సేయఁగఁ ద♦టాలునఁ బైఁట యొకింత జాఱినన్. ౫

ఉ. ఆరమణీమతల్లి ఘన♦హారమణీద్యుతిఁ గాంచి యాత్మదు
ర్వారభయాతిసంభ్రమదు♦రత్యయశోకవివర్ధనంబుగా
మారణకారణం బయిన♦మందసయే తనయున్కి పట్టుగా
ఘోరతదాపురం బగుటఁ ♦ గోమలి యేమన లేక చింతచేన్. ౬

కం. తడుపుచుఁ బెదవుల నెడవడి, దడదడ నెడఁదవిసిపడఁగఁ ♦ దడఁబడఁ బదముల్
తొడిఁబడ గడితపుగొడవలు, గుడువఁగ నొడఁబడితి ననుచు ♦ గోడుంగొనుచున్.

వ. అయ్యాది జననీజనకపరిజనకృతం బైన వంచనగా నెంచుచు. ౭

✻ మందసయందుఁ గౌసల్య విలపించుట. ✻

సీ. ఆమందసమదాశ♦యాకలితం బైన, యీమందసము కేళి♦గృహమె నాకు
జడమతి నగుచు నేఁ ♦ బడిదొర్లఁగాఁ బేటి,చలనముల్ దూఁగుటు♦య్యాలలెనాకు
హాటక ఘటితమై ♦ యనువొందుపక్షంబు, నరయంగ మేల్దోమ♦ తెరయె నాకు
నాదిగర్భేశ్వరి ♦ నైజనించుటఁ బెట్టె, చలమంచమా నాకు♦జలజనయన !

తే. తల్లి! నీగర్భమునఁ దొల్లి ♦ తాల్చి కాంచి, పెంచి యిట్టులు చేసితి♦వంచనంబు
కనకమణిపేటి నను గర్భ♦మున ధరించె,ముందు నే నేమికీడుల♦నొందఁ గలనొ.

సీ. తల్లిగో! నీ కేల ♦ దాయాద నైతినే, వనములపాల్సేయ ♦ వనజనేత్ర ?
కన్నతండ్రీ ! నీకుఁ ♦ గరుణ లేదాయెనా, గుట్టుగా నను మట్టు♦పెట్టఁ దలఁప?
సకియలారా ! మీకు ♦ శత్రువనైతినా, వంచనచే నన్నుఁ ♦ బొంచి చంప ?
భటులార ! నామన్కి♦కటువాయెనా మీకు,నొంటిగా విడిపించి ♦ కంటగింపఁ

తే. జేఁదుమేపితినే మీకుఁ ♦ జిలుకలార ! వంకలను దోలితినె గోరు♦వంకలార
వంచనముఁ జేయ నేలయో♦యంచలార ! పెంపుసొంపారనను హెచ్చ♦రింపరాదె.

సీ. రుషఁ గాన నిడ నీక♦రుణ మెల్లఁ దీఱెనా, ఋణమెల్లఁ దీఱెనా ♦ యిటువధింపఁ
గరుణలేదాయె ని♦కారప్రకారంబు, కారప్రకారంబు ♦ గారవింప
నయినదానికిని మి♦మ్మన నేమిఫల మింక, మన నేమి ఫలమింక♦మహిని నాకుఁ
గన్నయ్య ! బలుదురా♦గ్రహారతిఁ జిక్కితే, గ్రహారతిఁ జిక్కితిఁ ♦ గానలోనఁ

తే. గటకటా! యిట్టికష్టంబు♦గాంతుననుచుఁ, బలుకరొక్కరయోయేమి♦వంచనంబొ
నేర మేమియొనర్చితి ♦ నే నెఱుంగఁ, దల్లిదండ్రులు నాపయి♦దయఁదొలంగ. ౧౧

వ. అని నిష్కారణంబు జనకుం డేల నన్ను నిగ్రహించుననియు నెవ్వండేనియు వం
చన చేసియుండఁబోలు నని తలంచి. ౧౨

సీ. కరులార ! రాజకిం♦కరులార! కరుణచే, నాలకింపఁగ రారె ♦ యాఁడుకుయులు
ఝరులార ! వన్యని♦ర్ఝరులార ! కరుణచే, నాలకింపఁగ రారె ♦ యాఁడుకుయులు
నరులార! కానన♦చరులార! కరుణచే, నాలకింపఁగ రారె ♦ యాఁడుకుయులు
హితలార ! కానచెం♦చితలార ! కరుణచే, నాలకింపఁగ రారె♦యాఁడుకుయులు

తే. కారణములేక యిట్టు ని♦కారమునను, నన్ను నెవ్వరొ కొనిపోవు♦చున్నవార
లమ్మలార ! దయారస♦స్వామ్ములార,! యక్కలార ! మనుపరె పె♦న్మక్కువార.

ఉ. పుట్టితి శ్రీవరంబునను ♦ భూవలయేశునిముద్దుఁబట్టినై
పెట్టితి బీదసాదులకుఁ ♦ బిల్చి యభీష్టము లెల్లభక్తిమైఁ

బట్టితి మానిరాట్పురణ♦పద్మము లెన్నియొ ప్రాణనాథుఁ జే
పట్టఁ గడంగఁ బుట్టె నిటు♦వంటిప్రమాద మిఁ కేమి చేయుదున్. ౧౪

ఉ: దిక్కులనేలునట్టిజగ♦తీధవుపుత్రికనై జనించి పె
న్మక్కువఁ బెంపఁగాఁ బెరిఁగి ♦ మాన్యతఁగాంచియు దిక్కుమాలి నే
నక్కట! తావకీనజఠ♦రాంతరవాసముఁ గంటిఁ బెట్టియా!
యిక్కడనుండి వెల్వడుట ♦ యింకొకజన్మముఁ గాంచుటే కదా. ౧౫

తే. నన్ను గర్భంబునను దాల్చు♦కొన్నకతన, నిన్నుఁ దల్లిఁగ భావించు♦కొన్న నన్నుఁ
బలుకుటా మాడ్కిఁబలికెదే♦బదులు పలికి, మందమతియాటచేతనా♦మందసంబ!

సీ. తమ్ములారా! కపో♦తమ్ములారా! దయ, నాగతిఁ జెప్పరే♦నాయనకును
అన్నలారా! లేడి♦కన్నెలారా! దయ, నాగతిఁ జెప్పరే ♦ నాయనకును
అమ్మలారా! మయూ♦రమ్మలారా! దయ, నాగతిఁ జెప్పరే ♦ నాయనకును
అయ్యలారా! కాన♦నెయ్యురారా! దయ, నాగతిఁ జెప్పరే♦నాయనకును

ఆ. గోసలేశుపట్టి ♦ గోపాన నిటుపట్టి, నంచకుం డెవండొ ♦ పొంచి యిటులు
చేసె నయ్యలార! ♦ చెప్పఁగా ఘనులార, పోవరయ్య నన్నుఁ ♦ బ్రోవరయ్య. ౧౭

విభూతి వృత్తము.

దిట్టతేనిపట్టినె, పుట్టియున్ విభూతి పోఁ
గొట్టి పెట్టె పట్టుగన్, నెట్టితేల దైవమా. ౧౮

వ. అని హాహారవంబునఁ బలవించుచుఁ గి మ్మనుశబ్దంబు గానక తనయునికియుఁ దెలియక చలనంబుకతంబున నరణ్యంబున నెవరో తానున్న మందసంబుఁ గొనిపోవుచున్నారనితలంచి చేయునదిలేక మహాభయకంపితగాత్రయుఁ బ్రస్వేదక్లిన్నోత్తరీయయు నై యిట్టియాపత్సమయంబున దైవంబె శరణం బని నిరంతరనిజమనోనివాసిని యగురమావిలాసినిం దలంచి. ౧౯

కౌసల్య లక్ష్మీదేవిం బ్రార్థించుట.

ఉ. అమ్మ! పసిండితమ్మి నల♦రారెడుముద్దులగుమ్మ! బమ్మఁగ
న్నమ్మ! తరమ్ము లేనియల♦రమ్ములఁ బొంధులదిమ్ముఁ జిమ్మసా
రమ్మునుగల్గువాని నల♦రన్ రహిమీఱఁగఁ గన్నయమ్మ! మా
యమ్మ సుఖమ్ము లిమ్మ నత♦హర్షవిధాయకి! లోకనాయకీ! ౨౦

పద్మనాభవృత్తము.

బాలా! కనచ్ఛ్వేతచేలా! నవాబ్జారి♦ఫాలా! జగద్రేతు రక్షావిలోలా!
హేలావతీరత్నజాలావృతా! దివ్య♦హేలా! పయోరాశిబాలా! సలీలా!

కీలాలభుక్పూరమాలాబలోన్మూల♦ఖేలా! సుశీలా! యలక్ష్మీవిఫాలా!
కీలాలజాతాలయా! పాతకాంగార♦కీలాలజాతా! దయాపూత! మాతా! ౨౧

శ్రీలక్ష్మీదండకము.

శ్రీమద్రమామానినీ! యిందిరా! యిందురా! కంధిరాణ్మందిరా! సారమందార
కుందారవిందంబుల న్పుష్పబృందంబులం బెక్కుచందంబులన్ నీదుపాదారవిందంబు
లంగొల్తుఁ; దల్లీ! పురంధ్రీమతల్లీ! నతేంద్రాగవల్లీ! బళీ! తొల్లి బృందారకుల్
పూర్వబృందారకుల్ మందరాగంబు నిర్మందరాగంబునన్ రజ్జునాగంబుగాఁ బాల
వెల్లిన్మథింపంగ రంగారుబంగారు పొంగారుసింగార మంగంబునం జెంగలింపంగ
బృందారకీబృందమందారకల్పేందు చింతామణీ సోదరీఖ్యాతిఁ గైకొంచుజన్మించి
మించున్ జిగిన్మించుమైసంచుతో నంచయానంబుతో భృంగగానంబుతో ము
ద్దుఁగెమ్మోవితోఁ దమ్మిపూఁదావితో నవ్వునెమ్మోముశోనంబుజాతమ్ముతో వచ్చి
నీలాంబుదశ్యాముఁ డార్తావనోద్దామువక్షంబునం నిర్జరాళీసమక్షంబునం జేరవే;
యన్నకోసంబుగా గుజ్జువేసంబుగా రక్కసు న్వేఁడఁ బోవంగఁ దద్బ్రహ్మసూత్రం
బునం జేరవే? క్రోడమై క్రీడమైనాడనాకొమ్మునన్ సొమ్మునుంబోలె భూకాంతవై
దక్కవే మక్కువం? బాలుఁడై క్రూరుఁడై రాజులన్ భూరిఘోరాజులం బట్టి
గిట్టింపఁగా నేలవై యేలవే? చాలు వేయేల? యాయాదినారాయణాన్యంబులౌ సర్వలో
కాళిలోకేశుఁ, డాద్యుండుగా నీదురూపం బెకా దేవి! నిన్నొందియే యుండుగోవిందుఁ
డీలోకబృందంబుఁ గల్పింపఁ జాలెంగదా! కూర్మినిన్నొంది రక్షించు; నట్లవుట
నిన్నే ప్రధానంబుగా నెంతు; నిన్నొందకున్నంతఁ దన్నామరూపంబు లెవ్వాఁ డెఱుం
గున్ ధరంజూడ జంభారిజృంభాపహారంభసంభార మాశుంభదోస్తంభసంరంభ
ముం గుంభినీయాన! యాలంభముం జేయ వేభార్గవీ! యాశ్రితస్వర్గవీ! దేవి! ప్రా
ణేశ్వరద్రోహులౌవారికిం బుత్రినై యుంట మర్యాదగాదంచునో నాథుఁదానిల్లటం
బుంచుకొన్నట్టి వారాశికిం బుట్టి దేవేంద్రుదారిద్ర్యముం గొట్టవా? నీదువైముఖ్య
మే లేమి, వైముఖ్యమే లేమి భాగ్యంబెకా, కాన నీసత్కృపాపాంగముల్ నాపయిం
బంచి రక్షింపుమా మాత! పూతానుకంపాసమేతా! నమస్తే నమస్తే నమః. ౨౨

భార్గవీ నవరత్నములు.

శా. అంభోజాతవిశాలనేత్రములతో ♦ నాస్మేరవక్త్రంబుతో
గంభీరం బగువాక్కుతో విపులసత్ ♦ క్షౌమంబుతోఁ దమ్మితోఁ
గుంభీంద్రద్వయహస్తసంభృతమణీ ♦ కుంభాభిషేకంబుతో
దంభం బొప్పెడినిన్నుఁ జూచుటెటో భ ♦ క్తిస్వర్గవీ! భార్గవీ! ౨౩

శా. నీతోఁడన్ జనియించికాదె వెలసెన్ ♦ నిస్తుల్య మాకీరితి
న్ధాత్రీజంబును రాయి పెయ్యయు వదా♦న్యత్వంబున న్నీమహో
దాత్తత్వంబు నుతింప నాతరమె చిం♦తాసింధునిర్మగ్న నా
ఖ్యాతి న్మానము ప్రాణము న్నిలుపు భ♦క్తస్వర్గవీ! భార్గవీ! ౨౪

శా. పంకేజాసన పంకజాతభవ! శ♦ర్వాణీశసంసేవితా!
పంకేజాసన పంకజాతభయని♦ర్వాపక్రియాశాలినీ!
పంకేజాలయ! పంకజాస్త్రజననీ ♦ భాగీరథీ నందినీ!
శంకాతంకములేల ప్రోవ నతవాం♦ఛాస్వర్గవీ! భార్గవీ! ౨౫

మ. కరముల్ నిస్తులపాపనాశకరముల్ ♦ కంజాతసాకారముల్
వరముల్ పల్లవసౌకుమార్యధురముల్ ♦ భక్తావళీపూర్ణశం
కరముల్ దుర్జనచిత్తభీతికరముల్ ♦ గారుత్మతో న్ముద్రికా
కరముల్ నాకుఁ బ్రసన్న మౌటెపుడొ భ ♦ క్తస్వర్గవీ! భార్గవీ! ౨౬

మ. పదముల్ దుఃఖితమఃఖరాంశుపదముల్ ♦ భక్తావళీజీవకా
ముదముల్ స్వాశ్రితలోకభోజనదముల్ ♦ మోక్షైకసంపాదనా
స్పదముల్ ధిక్కృతనవ్యకోకనదముల్ ♦ భద్రార్థిసచ్చింతనా
సదముల్ నాకనులారఁ గాంచుటెటు వాం♦ఛాస్వర్గవీ! భార్గవీ ౨౭

మ. తళుకుం జెక్కులతోడ లేనగవుతో ♦ ధాళద్ధళద్వేణితో
బెళుకున్ముక్కఱతో ఝుళంఝుళరవా♦వేల్లత్తులాకోటితో
ఘలుఘల్లంచును మ్రోయుకింకిణులతోఁ ♦ గారుణ్యచిత్తంబుతోఁ
గలశాంభోధితనూజ! నిల్వు మిట భ♦క్తస్వర్గవీ! భార్గవీ! ౨౮

శా. చిందుల్ ద్రొక్కఁగఁ జీరచుంగులు లస♦చ్ఛ్రీయుక్తి హృద్యంబుగా
నందెల్ మ్రోయఁగఁ బైఁటకొంగు మెఱయన్ ♦ హారావళీశింజితం
బందంబొప్పఁగఁ గంకణాళి మొరయన్ ♦ హాసాననోపేతవై
కందుంగూడియు రాఁగఁ గందునొకొ భ♦క్తస్వర్గవీ! భార్గవీ! ౨౯

మ. భవదీయాద్భుతదివ్యనవ్యమహిమల్ ♦ భావింప శక్రాంబుజో
ద్భవశర్వాంగనలైనఁ జాలరఁట నే ♦ బాలన్ నినున్ శక్తనే
స్తవముం జేయఁగ నీకృపారసము నా♦త్మం జిల్కి పల్కించి మో
దవిధిం దేలుచు నన్నుఁ బ్రోవఁగదె భ ♦ క్తస్వర్గవీ! భార్గవీ! ౩౦

శా. నీకంటెన్ ఘను లేరు లేరు జనతా♦నిర్నిద్రరక్షావిధిన్
నాకంటెం బరు లేరు లేరు దురితో♦న్మాయాత్మికల్ చూడఁగా

నాకుం దిక్కెవరమ్మ నిన్విడిచినన్ నాతల్లి ! నీపాదముల్
నాకుం దిక్కుగఁ గాఁత మెప్పుడిల దీనస్వర్గవీ ! భార్గవీ ! ౩౧

కం. కమలాలయ నిజమానస, కమలాలయఁ జేసి యిట్లు కల్మషమతిచేఁ
గమలేక్షణ కరుణంబుగ, విమలోక్తుల వేఁడుచుండ విశ్రుతఫణితిన్. ౩౨

కౌసల్యకు శ్రీలక్ష్మీదేవి ప్రత్యక్షం బగుట.

సీ. గమగమ లాడుచొక్కపుఁదమ్మిమిహి కమ్మ, సౌరభంబులు వెదచల్లుచుండ
సౌదామనీదామశాశ్వతరుచిధామ, మగుమేనినిగ్గు సొయగముతోడ
ధవళాంశురుచిఁ గేరు ధవళాంశుకము సౌరు, కడుఁబండు వెన్నెల గ్గురియుచుండఁ
గరుణారసాధిక పరిణాహనయనసఖం, జనపాళి విడివడి సంచరింప
తే. రవణములు మేలిజిలిబిలి రవళి గులుక, శ్రవణముల కోలి సారరసాయనముగ
మందహాసంబు మోమున నందగింపఁ, గంకణంబులు ఘలుఘల్లుఘల్లు రనఁగ.

సీ. ఘనఘనాఘనకాంతి ననువుపఱిచినకీల్, కబరీభరంబు సీఁకటులుముంపఁ
బ్రాలేయబింబరుగ్జాలంబు నగుకటీ, క్షౌమంబు వెన్నెల గాయుచుండ
నరుణారుణప్రభాహారణధురీణ మౌ, మెయికాంతి యారెండ మెప్పుఁజూపఁ
గ్రొంబసిండిహొరంగుఁ గొదవపఱచు మోము, పసిమిమేల్మిసిమిపెంపెసక మెసఁగఁ
తే. దారసముదారపారితథ్యయు రహింప, జీవరక్షాపరత్వంబు చెలువు మిగుల
వదనపద్మంబు చెలువార నెదురఁ దోఁచెఁ, జిత్రకారుణ్యరసపేటి శ్రీవధూటి.

వ. ఇట్లు భక్తజనభాగధేయం బగుక్షీరసాగరకన్యాలలామంబు కృపాలవాలం బగు మానసంబునఁ బ్రత్యక్షం బగుటయుఁ గౌసల్యముకుళితహస్తపద్మంబునసుమార్చనంబును గావించి కృతప్రణామయై సమ్మదాశ్రులఁ బాద్యం బొసంగి వినయవినమితశిరస్కయై సంభ్రమాతిరేకంబున విశేషంబు భాషింపనేరక యిట్లను. ౩౩

కం. సనయే జలనిధితనయే ! కనకనళినమృదులపాదకమలే ! విమలే
విమలసుశీలే ! బాలే ! మునివరసురవరనరవరపూజితచరణే ! ౩౪

ఉ. వందన మిందిరారమణి వందన మంబుధినందినీ ! శతా
నందపురందరేందుధరనందసునందననందనందనా
నందితకుందసుందరి ! కనం దగు డెందముకుందు డింద నా
నందము కందళింప భృగునందన ! నన్ దయ మంద లొందఁగన్. ౩౫

కం. ఇటు నిటలతటఘటితకర, పుటయై భయభక్తియుక్తిఁ బొరిఁ బొగడంగా
నటమట చిటిలఁగఁ గనుఁగొని, స్ఫుటవర్ణస్ఫూర్తి నిందుసోదరి పలికెన్. ౩౬

ఉ. దోషములేదు నీవలనఁ ♦ దోయరుహాయతనేత్ర! నీగురుల్
దోషులుగారు నిన్నిటులు ♦ త్రోయరు వారు భవద్గుణోన్నతిన్
దోషములేమిఁ గాంచి పరి♦తోషము నొందుచు నుండ రెట్లు సం
తోషితచిత్తఁ జేసి నను ♦ నోముల నిట్లనిరమ్మ నాదయన్. ౩౯

ఉ. నావరమంది కాంచుటను ♦ నవ్యగుణాన్విత వోట సత్కృపా
భావమె కాని నీయెడల ♦ వార లెఱుంగ రొకొండుఁ బుత్రికా
భావనికేతనంబుఁ గని ♦ వారలు గుందుట మందలింపఁగా
నావశమౌనె యోతరుణి ♦ న్యాయము గాదమ వారి దూఱఁగన్. ౪౦

ఉ. ఆజి బలారివైరికిని ♦ నాజిమహీపతి నిన్వరించి మేల్
రాజిలఁ బెండ్లిగాఁ దనయ♦లాభముగల్గు నటంచుఁ జెప్ప ని
ర్వ్యాజపరాపకారి తన♦యాయువె తీఱెడునట్లు నిన్ను నీ
యోజ హరించెఁ జోరుక్రియ ♦ నూఱడు మాత్మ శుభంబు చేకుఱున్. ౪౧

ఉ. భ్రాజితదివ్యతేజుఁ డప♦రాజితుఁ డాత్మభవుండు నీకుఁ బు
త్రీ! జనియించి యాపగను ♦ దీర్చు వగంబడ నేల నీవు సం
రాజితకీర్తి యుత్తగ స♦మున్నతరోషవశంబునన్ రిపూ
ద్వేజనసంగరంబున వ♦ధింపఁగ నేన నిదాన మయ్యెదన్. ౪౨

ఉ. నీతముగా భవజ్జనక♦నిశ్చితలగ్నము భగ్నమొంద దు
ర్నీతిపరుండుగావుటను ♦ నిన్నిటు లప్పనచేసెఁ గంధికిన్
భీతిల నేల యాజి నినుఁ ♦ బెండిలియై సుఖవృత్తి నుండు సం
ప్రీతిని బొందు మోరమణి ♦ వేదన నొందకు మాత్మలోపలన్. ౪౩

కం. నీధవునిమిత్రుఁ డయ్యు ధు, నీధవుఁడు గణింపలేక ♦ నిష్కారణమే
బాధాచరణుం డయ్యెను, బాధంబడుఁగాక పీడు ♦ వానికిమున్నే. ౪౪

లక్ష్మీదేవి కౌసల్యకు వరంబు లొసంగుట.

వ. సుందరీ! నీ పీబందిమందిరం బగుమందసంబున వందురుపర్యంతంబు నాఁకలిదప్పు
లు వొందకుండ వరం బిచ్చితి. ౪౫

కం. రక్తికి నాయందలియా, సక్తికిఁ బతిభక్తికి హిత♦సరసోక్తికి నీ
శక్తికి మెచ్చితిఁ గోరుము, యుక్తం బగు నట్టివరము ♦ లొసఁగెదఁ బుత్రీ. ౪౬

వ. అనిన. ౪౭

కం. నిరతము నీపదభక్తియు, వరగుణుఁ డగుదశరథుండు ♦ పతియై చెలఁగన్
స్థిరతరపతివ్రతాత్వముఁ, గరుణింపవె లోకమాత ♦ ఘనవిఖ్యాతా. ౪౮

ప్రమితాక్షరవృత్తము!

ప్రమితాక్షరం బమరు♦వాక్యములన్, నమితాంగయష్టి లల♦నామణియుం
గమలాసతిన్ విబుధ♦కాండనుతం, గ్రమమొప్ప వేడ హరి♦కాంత యనన్. ౪౯

కం. నీమీఁదికరుణపెంపున, నీమది నర్థించినట్టి♦నిరుపమవరముల్
భామిని! యొసఁగితి వినుమా, నీమహితయశంబు వెలయు ♦ నిత్యం బగుచున్.

సీ. వావిలికొలనుస♦ద్వంశంబునందును, ధర భరద్వాజగో♦త్రంబునందు
రామచంద్రాఖ్యుండు ♦ రహిమీఱజనియించి, ప్రథితమంత్రిప్రెగడ♦వంశ్యుఁడైన
నరసింగరాయని♦వరపుత్రిఁ గనకమ్మ, వరియించి వెలయును ♦ వారలకును
బుత్రులుమువ్వురు♦పొల్తురువారిలో, మధ్యముఁ డార్యస♦న్మార్గరతుఁడు

తే. సుబ్బరాయఁడు మృదుహిత♦సూక్తు లొలయఁ, దావకీనవివాహక♦థాప్రపంచ
మాంధ్రభాషను విరచింప నలరు నీదు, నవ్యసత్కీర్తివల్లిక♦న్యావతల్లి! ౫౧

వ. అని యంతర్హితయయ్యె నక్కౌసల్యయుఁ దద్వరప్రభావంబున నాఁకలిదప్పులెఱుం
గక తలపూవాడక యుండెనంత ౫౨

దశరథుఁడు పెండ్లికై బయలుదేఱిపోవుట.

కం. అక్కడ దశరథభూపతి, మక్కువతోఁ బరిణయోద్య♦మపరుం డౌచున్
మిక్కిలి సంబరమున నలు, దిక్కులఁ జాటింపఁ బంచెఁ ♦ దెలియ జనులకున్. ౫౩

ఉ. పౌరులు వారివారిపరి♦వారముతోఁ జనుదేర వాహినీ
వారము గొల్వ నాడుచును ♦ బాడుచు రా మును నాగవాసముల్
వీరవరుండు చాపకర♦వీరభృదాదికసైన్యయుక్తిరం
భోరునఁ బెండ్లియాడ నిర♦యోధ్యుఁడునై కడువైభవంబునన్. ౫౪

కం. చని సరయూతీరంబున, జననాథుఁడు విడియఁ బనిచి ♦ సరగున స్రోత
స్వినిఁ దరియింపఁగ ననువగు, ఘనతరినికరంబుఁ బూన్పఁ♦గా నటు పనిచెన్. ౫౫

ఉ. కొందఱు దాఁటి రీఁదుచును ♦ గొందఱు తెప్పలమీఁదఁ బోవుచుం
గొందఱు కోల లూఁతగొని ♦ కొందఱు కుండలపైఁ బరుండియుం
గొందఱు యానపాత్రములఁ ♦ గొందఱు కోలములం దరించి రా
యందఱు వారివారి కను♦వైన తెఱంగులఁ బెక్కురేవులన్. ౫౬

కం. అందఱుఁ గొందలమందక, ముందుగఁ దరియింపఁ జూచి ♦ భూపతి యమితా
నందమున దాఁటుచుండెడి, సందున నాకసమునందు ♦ సన్నిమబ్బుల్. ౫౭

ఝంఝూమారుత వర్ణనము.

సీ. చేరెడఁ దేసివి ♦ చేరి దోసెడు లాయె, దోసెడు మూఁకుడం♦తేసి యాయె
మూఁకుడంతేసివి♦మూఁగి చేటెడులాయెఁ, జేటెడై యెటుచూడఁ♦జేతెఁడాయెఁ
జేతెఁడంతేసివి ♦ చెలఁగి దుప్పటు లాయె, దుప్పటులంతవి ♦ గొప్పవాయె
నింతాయె నంతాయె ♦ నంతకు నంతాయె, నంతపై మఱిమఱి ♦ యంతలాయె
తే. గొప్పవగుచును విప్పులై ♦ కుప్ప లగుచుఁ, గుప్పలెల్లను బెదపెద♦తిప్ప లగుచుఁ
దెలుపుచామనిచాయయు ♦ నలుపునగుచు, నింగిమబ్బులగమినిండె♦నిముసమునను.

ఉ. రాలెను దుంపరై మఱి ప♦రంపరయై యటుమీఁదఁ జిన్కులై
త్రాలుచు గొప్పబిందుతతి♦గా నెడ గన్గొననీక సందులే
కోలిని బుష్పవర్షమయి ♦ యొప్పెడు మ్రోఁతయుఁ గూడి అవ్వనన్
గాలియు వానయున్ బెరసెఁ ♦ గాఱియఁబొంద జనంబు లజ్జడిన్. ౭౯

కం. తొలిపలుచనిచినుకులకు, న్వలపుల వెదచల్లె మృత్స్న ♦ బహుహృద్యంబై
నిలిపెను బంకనిమగ్నం, బిలయయి దెబ్బాటు మిగుల♦నెసఁగిన వేళన్. ౮౦

సీ. ఏకతాలంబున ♦ నెసఁగుచు వంగుళ్లు, మూఁడుకాలంబుల ♦ మొగి నటించెఁ
జిటుకుపటక్కను♦పోటుకులు గడఁగని, తెంపులధారలై ♦ యింపుమీఱెఁ
దెంపులెల్లను గూడి ♦ దీపించెఁ బీనైక, ధారయై చూఱులఁ ♦ దోరముగను
జెలిమలై చాలులై ♦ చింకలై వంకలై, జాలువాఱుచుఁ బెద్ద♦కాలువలయి
తే. వీథివీథిని నదులయి ♦ విస్తరిల్లె, బయలనడచెడిపాంథులు ♦ భయపడంగఁ
బంక మడఁగుటఁదాఁకురాల్♦బయలువడుట, వీథులెల్లఁ గరాళించె♦వికటముగను.

చం. కొమరుగ వామనీకృతముఁ ♦ గుంచిత మైనగళంబు లోననే
యిమిడిచి యొంటికెక్కనెగ♦యించుచు నీఁకల విచ్చి త్రోటి వం
చి మెయిఁబడన్ విదిర్చి జల♦శీకర, మెత్తినకెక్క గొడ్డుగా
నమరఁగఁ బల్లటీల్ దడిసె ♦ నత్తఱిఁ జిన్కులఁ జింక నాడుచున్. ౮౨

శా. ఝంఝావేగమహోద్ధతస్ఫుటితవృ♦క్షవ్యూహనిర్ఘోషయు
గ్ఝంఝాసారవివృద్ధిహేతుజనహం♦సస్తోమసంత్రాసకృ
జ్ఝంఝామారుత మూష్మకాత్యయమహా♦శక్త్యంఘ్రిమంజీరఝా
ళంఝాళ్యంబొకొనాఁగ ఘోరమయి క్రో♦లం జొచ్చె నిర్విఘ్నమై ౮౩

మహాస్రగ్ధర.

ఫెళఫెళ్ ఫెళ్ ఫెళ్లటంచున్ ♦ విఱిగి తరుతతుల్ ♦ వ్రీల, వ్రయ్యంగ దిగ్భి
త్తులు ఫట్ ఫట్ ఫట్టటంచుం ♦ దొడిఁబడి కుయిచే♦దొమ్మిడీకొట్టఁగా నా

వలు లటక్లటక్ల ట్టటంచుం ♦ బ్రజలకు భరమై బ్రద్దలై దిగ్గనన్ గుం
డెలు ఝుప్ఝుప్ఱు వ్వటంచు ♦ న్వడివడి విసరెన్ నింగియు న్నేల నిండన్. ౬౪

చం. అరయఁ దమోవిహారినిచ♦యాళికిఁ గాఁ డితఁ డేటఁజిక్కె నేఁ
డిరవుగఁ బుట్టి మున్న ఘటి♦యించెద నంచుఁ దలంచి యిర్లు భీ
కరముగ ముంచెనో యనఁగఁ ♦ గాటుకకుండయుఁ బోలెఁ గ్రమ్మె న
ప్పరుసునఁ జిమ్మచీఁకటులు ♦ పాణితలంబును గానకుండఁగన్. ౬౫

కం. తుణదద్దినము సరిద్ధవ,దనంత యంధజ్జనంబు ♦ యవసత్కుజమై
ఘనవృష్టి కురిసె మబ్బులు, వినుపీదిని నిండ గాలి ♦ విసరె బెడిదమై. ౬౬

ఉ. దారుణకాలవారిదవి♦తానము గాఁగ శతఘ్నికల్ సవి
స్తారతటుత్తులే చెలఁగ ♦ జానకి త్రాడులపోల్కి లోరవల్
నీరముబిందుబృంద మయి ♦ నివ్వటిలం దటిబోయ యంచలం
గ్రూరత నారటంబొదువ ♦ గోడుకొనన్ ఘటియించెఁ దీవ్రతన్. ౬౭

ఉ. వారిధరంబు మందరము ♦ వాసుకి కాఱుమెఱుంగుఁదీవెగా
దారుణదైత్యదైవతవి♦తానము ఘోరమహోశుగంబుగా
నీరధి యంతరాళముగ ♦ నిర్మథనం బొనరించి కాలమ
న్వాఁజనేత్రుఁ డిచ్చె ఖగ♦పాళికి నయ్యమృతప్రపూరమున్. ౬౮

నదీప్రఘోషవృత్తము

దూఁకుచు న్భంగముల్ ♦తుంగమై భంగమై, ఢీకీలునాఁ గూలము ఖం♦డితంబుగాఁ
బకీలన్నభోవీథి♦పాతంబుపొందన్, ధీకంప మొందించె న♦దీప్రఘోషముల్. ౬౯

ఉ. నీడలు పెల్లుగ్రమ్ముధర♦ణీరుహముల్ మఱి నీలికొట్టముల్
వాడనిపాడువీడులును ♦ స్వల్పపుదైవతమందిరంబులున్
గూడలుఁ దాటిమట్టలును ♦ గోడలపంచ లదాటునందుఁ గా
పాడఁగఁ బెల్లుజల్లునను ♦ బాంధులకున్ శరణంబులై తగున్. ౭౦

దశరథుఁడు నదిలోఁబడి కొట్టుకొనిపోవుట.

కం. ఘనవాత్యావళిఁ జీఁకటిఁ, గననేరక తరణికులుఁడు ♦ గళవళపడుచున్
మునుఁగఁగఁ జింతఁ బుటుక్కున, మునిఁగెఁ దరణితోడ నతఁడు♦మునిఁగెన్నీటన్.

చం. మునుఁగుచు లేచి భానుకుల♦ముఖ్యుఁడు పట్టుకొనంగ నెద్దియుం
గనక నదిం దరింపఁగ న♦గాధజలంబులఁ బైపయిం గర
ళ్లను బడి సుళ్లలోఁ దవిలి ♦ గ్లానిభుజించుచు ధీరుఁ డాటఁ దా
మునుఁగక వీచికాసరణిఁ ♦ బోవుచునుండెఁ గరంబుఁజీఁకటిన్. ౭౧

విద్యున్మాలావృత్తము.

సోఁగై బాగై తీఁగై ప్రోఁగై, వ్రేఁగై చూడం దేజోన్వీతం
బై గారింపన్ విద్యున్మాలల్, మాఁగాధ్యానం బోలిం జేసెన్. ౭౩

ఉ. సారవసారఘోరతర♦సత్వరభూరితరంగమాలికా
ధోరణి ధారణీశుఁ డవి♦ధూతమనోధృతిఁ జేరె నయ్యెడన్
స్ఫారభయంకరారవవి♦భాసితపుష్కరచుంబివీచికా
వారపరంపరానిహతి♦పార మపారము నైననీరధిన్. ౭౪

వ. ఇట్లు ప్రవాహవేగంబునఁ జనిచని సాగరంబునఁ బడి తరణోపాయంబు గానక చీఁక
టి నెద్దియుం గననేరక గురూపదిష్టంబు మనంబునం దోఁచుటయు ౭౫

దశరథుఁడు భగవంతుని ధ్యానించుట.

చం. ఎఱుఁగుదు జీవి పౌరుషము ♦ నెల్లను వీడి భవత్పదాబ్జముల్
మఱవక సన్నుతింప నను♦మానము మాని దయార్ద్రచిత్తతన్
మఱుఁగువఁ బాపు దీ ననుచు ♦ మాధవ! యట్టిఁడ నైన నన్ను నీ
వఱమర చేయఁబోకుము ద♦యామతి నిమ్ము కరావలంబమున్. ౭౬

ఉ. ఘోరతరప్రవాహమునఁ ♦ గూలి యభంగతరంగ సంఘముల్
వారక మచ్ఛిరోనిహతి ♦ భగ్నములై తలయేరుఁ దెచ్చె శా
రీరబలం బడంగెను హా♦కీ! తనుకంపము హెచ్చె నింక న
ద్దీరముఁ జేర్పవయ్య కరు♦ణింపుమ రామ! కరావలంబమున్, ౭౭

ఉ. ఆఁకటఁ గుంది వంమకుచు ♦ నాత్మజవంబు బలంబు డింద నే
నీకటు వైనచీఁకటిని ♦ నీఁదగఁ జాల, స్రవంతిఁ బ్రాణముల్
పోకడ కొప్పినాఁడ దయఁ ♦ బ్రోవక యుండిన నీవు; దేవ! పెం
జీఁకటిఁ గన్ను గాన దయ♦సేయర రామ! కరావలంబమున్. ౭౮

ఉ. సారసలోచనా! యభవ ♦ సారససంభవశంభుసన్నుతా!
క్రూరమదారివారణ! వి♦కుంఠసుతా! పరమేశ! మేశ! సం
సారమహాబ్ధిమగ్నజన♦జాలతరీ! నృహరీ! హరీ! నను
న్దీరముఁ జేర్పవయ్య కరు♦ణింపుమ రామ! కరావలంబమున్. ౭౯

ఉ. భ్రాతృకళత్రపుత్ర చయ ♦ బాంధవభీకరనక్రయుక్తతృ
ష్ణాతతజీవనాశయదు♦రత్యయసంసరణాంబురాశిస
త్పోతమ! ప్రాకృతాంబునిధి♦భుగ్నుని నం దరియింపఁ జేయుమా
జాతమహానుకంపను నో♦సంగవె నాకుఁ గరావలంబమున్. ౮౦

ఉ. నిస్తులితాపదంబునిధి ♦ నిస్తరణంబు గనంగలేక సం
త్రస్తుఁడనైతిఁ దావక సు♦నామము సంస్మరణంబుసేయుచున్
నిస్తులఘోరసంసరణ♦నిస్సరణక్రియ జ్యేష్ఠసూతికిన్
సిస్తుగ నీదుపేరిడుచుఁ ♦ జీరుచునుండెద రామ! ప్రోవుమా. ౮౧

ఆ. నీదు పేరుఁ దలఁప ♦ నీరధి మునిఁగెడి, జీవి వేగ వేలఁ ♦ జేరు ననఁగ
నిన్ను నిచ్చఁ దలఁచు ♦ చున్ననన్నిట్టుల, చేయివిడువ నీకుఁ ♦ జెల్లు నయ్యా. ౮౨

వ. అని యిట్లు గురూపదేశంబు మఱవక సంస్మరించుచుం బోవంబోవ. ౮౩

ప్రభాతవర్ణనము.

ఉ. అంతటఁ గొంతసేపున ని♦శాంతము డాయఁగ విచ్చెఁ జీఁకటుల్
శాంతతనొందె వాయువులు ♦ చక్కని తెల్వి వహించె దిక్కులే
కాంతముఁ జింతనొందెను ని♦జాన్వయదీపకుఁ డంచుఁ బద్మినీ
కాంతుఁడు ప్రాగ్దిశాగ్రమునఁ ♦ గన్గొన నిల్చె జగంబు మ్రొక్కఁగన్. ౮౪

భాస్కరవిలసితవృత్తము.

విచ్చఁగఁ గమలిని వేడుకమీఱన్ ♦ విచ్చలవిడి నళితతి వెలిజాఱన్
హెచ్చుగ మది నరులున్ ముదమారన్ ♦ నెచ్చెలికపుఁగిటఁ గడుఁజెలువారన్
విచ్చఁగఁ బలపలచీఁకటితీరన్ ♦ వేడుకఁ దిరిగెడువిటులిలుసేరన్
ప్రచ్చఁగ వ్యసనము జీవముదాఱన్ ♦ భాస్కరవిలసితరుచు లరుదేరన్. ౮౫

చం. నిడుదకరల్లైదుర్కొనఁగ ♦ నిక్కుచు నిక్కుచు దాఁటిపోవుచుం
గడిఁదిశ్రమం బటం చనక ♦ కన్గొని దూరమునందు ద్వీప మ
య్యెడ కరుగంగ నెంచి యతఁ ♦ డీఁదుచు నాదరిఁజేరి యేకవ
స్త్రుఁడు నసహాయుఁడై దెసలు ♦ చూచుచు నెవ్వరు లేమి నివ్వెఱన్. ౮౬

ఉ. కట్టినవస్త్ర మయ్యెడను ♦ గాలికి నెండకు నాఱ నుప్పులై
నట్టిజలంబుల న్మునుఁగు♦లాడుటఁ జీఁదఱదోఁప మేను న
ప్పట్టున రోసి రోసి యొక ♦ వాపిని స్నానముచేసి యయ్యెడం
జెట్టులఁ గాయయుం గసురుఁ ♦ జిక్కిన మెక్కుచు నాత్మలోపలన్. ౮౭

ఉ. ఎక్కడి యాయయోధ్య యది ♦ యెక్కడికోసల యేటిపెండ్లి నే
నెక్కడ సంద్ర మెక్కడ యి♦దెక్కడి ద్వీపము దైవమా నన్
దిక్కునుదోఁపకుండ నిటు♦ తెచ్చి మహాంబుధిలోన ముంచితే
యెక్కొఱగానికార్యముల ♦ నేఁ దొలిబాములఁ జేసినాఁడనో. ౮౮

సీ. వార్ధిపరీతభూ♦వలయ మీద్వీపమే? భృత్యానుభృత్యులు ♦ మృగకులములె?
సింహాసనంబొకో ♦ చెలఁగి యీభూధరం? బాతపత్రంబు లీ♦తరుగచయములె?
తూఁగుటుయ్యాలలు ♦ తీఁగెలప్రోవులే? పరివారములు నాకుఁ ♦ బక్షికులమె?
పఱుపనిపఱుపులు ♦ పచ్చికపట్టులే? నుపధానతతులు గం♦డోపలములె?

తే. ఆఁకలియు దైనచో నిప్పు ♦ డారగింప, నాకలి వెగాయలా మదా♦హారమయ్యెఁ
జూడ ననపేక్షితం బన♦సూయకంబు, పరుల కిటువంటిపద మబ్బె♦బళిర నాకు.

ఉ. అక్కట పెండ్లికోసమయి ♦ హర్షసమున్నతిఁ బోవుచేడ! హా!
యెక్కడిగాలివాన! యది ♦ యెక్కడిచీఁకటి! యేమిచిత్రమో
దిక్కునెఱుంగరాదు కడ♦తేఱఁగఁ దేరకుఁ ద్రోసి వెల్లి లో
నిక్కడికీడ్చి తెచ్చితివె ♦ యీశ్వర! పాడటినట్టిగుట్టకున్. ౯౦

కం. ఊ రెక్కడ నే నెక్కడ, ధీరతవాటించి చనఁగఁ ♦ దెరు వెక్కడ వి
స్తారాంబుధి దాఁటించెడి, వా రెక్కడ నెవరి వేఁడు♦వాఁడనొ యిచటన్. ౯౧

ఉ. నిక్కపుప్రేమ నేను రమ♦ణీమణిఁ బెండిలియాడు కోరికన్
లెక్కకుమిక్కుటంపుఁబ్రజ ♦ లీలమెయిం గొనివచ్చితిన్ వెతల్
నెక్కొన మంత్రు లేమయిరొ ♦ సీటనుగూలిరొ పౌరులెల్ల హా
స్రుక్కుటగల్గెఁగాక నను ♦ జూచుట దైవము చిన్న చూపులన్. ౯౨

ఉ. భూవలయంబు సర్వమును ♦ బూని జయించితి బంతితేరులం
బోవఁగఁ దోలితిన్ దెసలఁ ♦ బోర నయోధ్య నయోధ్య నేలితిన్
దేవనిభున్ వసిష్ఠుమతిఁ ♦ దీరితి నిన్నియుఁగల్గి కుందెదన్
దైవము దుర్బలం బయినఁ ♦ దధ్యము పౌరుషమెల్ల వ్యర్థమౌ ౯౩

వ. అని యేకతంబ తనలోఁదాను మాటలాడుకొనుచు. ౯౪

కం. వేలాప్రాంతమునందు మ, హేలామహిళాధవుండు ♦ హెచ్చినచింతన్
డోలాందోళితమనమున, వాలాయముఁ దిరిగితిరిగి ♦ పదములునొవ్వన్. ౯౫

కం. ఈనగశిఖరంబున నా, సీనుఁడనై కనెదఁగాక ♦ చేయులఁతి మహా
కాననజంతుపయోధిచ, రానీకము నెల్లఁ గాల♦యాపనకొఱకై. ౯౬

కం. అలలకొనల రవిరశ్ములు, దలకొన నిశితాసిధార ♦ దగ జళిపింపం
దళతళ లాడెడు విధముం, దల పించెనుఁ జిత్రతరము ♦ ధరణిం గలదే. ౯౭

కం. వామనువిధమునఁ బెరుఁగుచు, లో మేచకకాంతి భీతి ♦ లోకుల కొసఁగన్
భూమిని మ్రింగెడునో యనఁ,గా మును పడునట్టితరఁగ♦గములం గంటే. ౯౮

కం. ఘనఫణమెత్తినపా మనఁ, జనుదెంచి తటస్థమైన♦శైలము డీకొ
ట్టినఁ దరఁగలతుంపరలం,గనుఁగొనననింద్రాయుధముల♦కాండము లమరెన్. ౯౯

కం. వరుణపురంబున బోలురు, కరవాలము లభ్యసింపఁ ♦ గైకొని విసరం
బోరిని దళుక్కని యెగిరిన, కరణిని మత్స్యములు మిట్టి♦కడఁకం బడెడున్. ౧౦౦

చం. ఇది యొకపర్వతాగ్ర మిది ♦ యిందలిపేటు పయోధిలోఁతు నా
నది తలఁపంగరా దిట మ♦హాఝషకంబులు మిట్టిపాటునం
బొదలి తటంబునం బడుచుఁ ♦ బొర్లి చివాలున దూఁకు నీటిలో
నిది యెటుసాగు నేల గల♦దేని యథాక్రమ మొప్పరేవుగన్. ౧౦౧

చం. అతులఘులీకుళీరనిచ♦యంబులు భీకరమాకరంబు ను
న్నతి దరినిన్ విలాసముగ ♦ మానక క్రుమ్మరుచుండఁగా వనీ
క్షితిచరసూకరోగ్రఘన♦సింధురరాజిపదస్వనంబు భీ
హాతములఁజేయ నీటను ర♦యంబున దూఁకు గుభాల్గుభాలనన్. ౧౦౨

వ. ఇట్లు తనలోఁ దాను విమర్శించుకొనుచుండె నంత. ౧౦౩

ఉ. మానసగోచరంపుఁబరి♦మాణము గల్గిచరించు నమ్మహా
మీన మదమ్యోడం గుడుపు ♦ మ్రింగఁగ వావెడలించి పెట్టయం
బూని ధరించుచో మరల ♦ నోరను దాఁకె మఱోంటుభూరిపా
టీనము మాంసబుద్ధినిఁ గ♦డించిమగంటిమి దానిఁ గైకొనన్. ౧౦౪

కం. తుములంబుగ భీషణవిక్రమముల్ వెలయంగఁ దొడరి ♦ కడుఘోరముగా
సమరక్రీడఁ జరించెను, దిమింగిలయుగంబు నిండు♦ధీరత దోఁపన్. ౧౦౫

వ. ఇటులు పోరునెడఁ దొలితిమింగిలంబు తుములం బగుసమరంబున మందసం బప
హృతం బగునో యని శంకించి దైవవశంబున నాద్వీపనికటంబున నమ్మహామం
జూష నిడి క్రమ్మఱఁ జని ఘోరంబుగాఁ బోరుచుండె నట్టియెడ. ౧౦౬

ఉ. రంగుతెఱం గెఱుంగని ధ♦రంగలవస్తువులైన జాళువా
రంగుబెడంగు నొందఁగ హ♦రంగునఁ బొంగుచు నార్ద్రమైనయా
బంగరుమందసంబున న♦భంగపతంగకరాళి వేగువే
ళం గలయంగఁ బర్వినఁ జె♦లంగినభంగు లనంగ శక్యమే? ౧౦౭

చం. మినమినలాడుచు న్మెఱసి ♦ మేల్మిఱుమిట్లు ఘటింప ముందటన్
గొన బగుపైఁడిమందసముఁ ♦ గూర్మిరహింపఁగఁ గాంచి చేరఁగాఁ
జని యొకవింత యంచు నలు♦చాయలు శోధనచేసి యద్దిరా!
కన నిది యెట్టు లీకడలి♦గట్టును జేరె సహాయహీనతన్. ౧౦౮

కం. భారం బతివేలం బా,కారము దీర్ఘంబు కడలి♦కడ లెన్నన్ వి
స్తారము దూరం బెట్టులు, తీరముఁ జేరంగ వచ్చెఁ ♦ దేలుచు నీటన్. ౧౦౯

కం. నావలు శకలీకృత మగు, త్రోవలు గనరావు చూడ ♦ రూఢియ యేలా
రా వటులైనను సుపరి,ప్లావోడుపఫలకతతులు ♦ లాఘవము మెయిన్. ౧౧౦

కం. వాసియు వన్నెయుఁ గలిగి వి, భాసిలి నే గాసి గనఁ బ్రవాసమునం దా
హా సాక్షాత్కారముగను, గౌసల్యారమణి దోఁచు కైవడినయ్యెన్. ౧౧౧

వ. అని దానిఁ బరిశీలించుచుండ దక్షిణనయనభుజంబు లదరుటయు.

కం. మొలబంటి దుఃఖ మందును, నలవడుమోఁకాటిబంటిహర్షం బనఁగన్
వెలయుచు నీశకునంబులు, కలిగించెడు మదికి నేని క్షణమోదంబుల్.

ఆ. నాకు నాదుస్థితికి నాయుట్టిదురదృష్టవంతునకు శుభంబు వచ్చునో కో
దైవకృతమాలిపుడు భావింప విషమయ్యె, మీఁద నామతమున మేల యిచ్చు

కం. అని యంతరంగసీమను, దనయంత ననేకగతులఁ దలపోయుచు సోఁ
కినఁ గరమునం దటాలునఁ, దనయంతన మూఁత యెగసెదైవకృతమునన్.

ఉ. మూఁత తటాలున న్నెగయ మొల్లపువీవలివీవ బాలకం
జాతసఖాంశుజాలములచా లొకవింతబెడంగు నింపఁగ
న్నూతకవాటపంజరవినూతనబద్ధశుకాంగనాక్రియ
న్గౌతుకసంభ్రమంబులు పెనంగొనఁ గోసలకన్య దిగ్గనన్.

చం. కడువడి లేచి చూచెఁ గరకంకణనిక్వణనంబు మీఱఁ బె
న్జడియయి సమ్మదాశ్రువులు జాలుగ జాఱఁగ మౌనముద్ర పెం
పడర నచంచలత్వ మొలయంగను సంశయ మంకురింపఁగాఁ
దడఁబడఁ బల్కు పుల్కలు నిదాఘము మేనఁ జివుర్ప నెంతయున్.

ఉ. ప్రాకటనిర్నిమేషములు భావసుగర్భము లద్భుతైకశం
కాకలితంబు రాగసరసాంచితముల్ వ్యసనాపహంబు స్నే
హాకరముల్ మనోభవవశీకరాశుగముల్ వెలయం బరస్పరా
లోకనముల్ నిగిడ్చి త్రుటిలోపల నొప్పి రనేకరీతులన్.

ఉ. నమ్మరు కొంతసేపు మది నమ్మరు కొండొకసేపు కన్నులన్
నమ్మరు తమ్ముఁ దా మెదురు నమ్మరు దీర్ఘవిచారు లౌచు వా
రిమ్మెయినుండి కొంతవడి హెచ్చినరాగరసంబు పేర్మి స్తం
భమ్ములువోలె నుండ జనపాలుఁడు బాలికఁ జూచి యి ట్లనున్.

ఉ. ఎవ్వతె వీవు? నీదుకుల మెయ్యది? నీతలిదండ్రు లెవ్వరో
జవ్వని! యెవ్వరీకరణి సంద్రమునం బడవైచిరో నినున్
నెవ్వగ దోఁచె నిన్గనఁగ నెచ్చెలి! ముచ్చటమీఱఁ దెల్పవే
యివ్విధి సంభవింపఁ గత మెయ్యది? భీతకురంగలోచనా!

కం. వింతయుఁ జింతయు వంతయుఁ, గాంతా నిన్గనఁగ మదిని గాఁజియ నిడె నా
ద్యంతము వృత్తాంతము నా, వంతయుఁ బోనీక యెఱుఁగ నాడవె నాతోన్.

తే. భానుమంతునివరసుత♦పగిదిఁ దోఁచెఁ, గమలలోచన! నీదుమొ♦క్కట్లు చూడ
నిట్టియుక్కట్లు ప్రాపింప♦నెట్లుగలిగె, వెలఁది! విశదీకరింపవే♦ప్రేమ వెలయ. ౧౨౨

మంజుభాషిణీవృత్తము

తరుణీ! వినంగదవె ♦ ధాత్రినాథుఁడం, దరణీద్యువంశజుఁడ ♦ ధర్మశీలుఁడన్
ఉరగేంద్రవేణిరో! య♦యోధ్యనుండుదున్, స్మరణంబురాదె నను♦మంజుభాషిణీ!

ఆ. నేను దశరథుండ ♦ మానుగా సాకేత, పురము నేలునట్టి♦భూమిపతిని
బ్రత్యభిజ్ఞ కొఱకుఁ ♦ బలికెదఁ గలికిరో! వనవిహారసరణిఁ ♦ గనవె నన్ను? ౧౨౪

వ. అని శుకం బొసంగినముద్దుటుంగరముం జూపుటయు. ౧౨౫

లయగ్రాహి

పంకజహితాన్వయశ♦శాంకుఁడకలంకమతిఁ♦బంకజదళాక్షి నిటు♦పొంకముగఁ బల్కం
గొంకునుదొలంగఁ దల♦డంకుచును వ్రాల్చియొక♦వంకనిసుమంతికను♦లంకలిరహింపన్
బింకమునసిబ్బితిదొ♦లంకఁగనిపాదమును♦బొంకముగమందసము♦ తెంకికొన నిల్పం
బంకజసుగంధిఁగొని ♦ చంకకును వేలను మృ♦గాంకముఖి నిల్పెన♦శంకితమనీషన్.

వ. ఇట్లు తీరంబున నిల్పి లజ్జావనతముఖిం గని. ౧౨౭

సుందరీవృత్తము.

పేరుకొనంగదె భామ!♦ప్రేమరహింపఁగా, నూటికి నీతలిదండ్రు ♦ లూహదొలంగఁగా
నీరనిధిన్ నినఁ జాల♦నిర్దయులౌచుహా! పొరచిచావఁగఁ ద్రోయఁ♦బుచ్చిరె సుందరీ!

వ. అనిన. ౧౨౯

తరువోజ

చరితంబు సర్వంబు ♦ జలజాక్షురాణి ♦ సరసతఁ బల్కిన♦చందంబుదోఁప
వరుసగా వివరింప ♦ వనజాక్షి నయము ♦ పరమాదరంబును ♦ భక్తియుఁ దెలుప
ధరణీశచంద్రుఁ డం♦తయు విని యౌర ♦ ధరఁ బురాకృత మిది♦తరుణి! చింతింపఁ
బోరి నచ్చుకట్టక♦మున్నె పిచ్చుకల♦పొరిఁబోరి రావిడి♦పుట్టిన ట్టయ్యె. ౧౩౦

ఉ. చింతయొకింత లేదు సర♦సీరుహలోచన! నాకుఁగా; వ్యథా
వంతుఁడ నయ్యెదన్ నిజము ♦ భామరో! నీదునిమిత్తి; మిట్టిదా
వంతము గల్గె నీ కకట♦ప్రాణము నీ విటు నిల్ప నాపయి
న్నెంత భవచ్ఛరీరమున ♦ నిల్చుట ప్రాణము లింతకాలమున్. ౧౩౧

కం. ఆశరయూనది దాటఁగ, నాశరయూథోగ్రమాయ ♦ యానో వడి నే
నీశరనిధిఁ జేరితి భ,గ్నాశను నట్టేట నోడ ♦ హాత మాట సతీ! ౧౩౨

వ. అని తమతమవృత్తాంతంబు లెఱింగించి యనురాగవిశేషంబున నిజదుఃఖంబుల మ
ఱచి ప్రియాయాసంబులఁ దలఁచి దుఃఖించి మరల ధైర్యం బవలంబించి పరస్పరా
శ్వాసంబుఁ బొనర్చు చున్నంత. ౧౩౩

తే. ఐదుపదిచేయుఁదూపుల ♦ హారిసుతుండు,సతియుఁబతియును వెరవేఁకిఁ♦గుతిలపడఁగ
నైదుపదిసేసెనప్పుడు♦హారిసుతుండు,వార లిరువురు నొక్కటై♦వాలుకతన. ౧౩౪

ఉ. రావణుపోకలెల్ల సుర♦రాజును భారతిరా జెఱుంగుటం
గేవలదైవతంత్రమున ♦ నీరధినడ్మను ద్వీపవాసులై
యావరదంపతుల్ వెలయ ♦ హర్షసమున్నతిఁ జూచి లగ్నముర్
భావనచేసి యా నను చుఁ ♦ బట్టుఁడు పట్టుఁ డటంచు నందఱున్. ౧౩౫

కం. తెంపునఁ బాణాకృతిఁ గా,వింపఁగఁ దగు నను చుఁ దలఁచి ♦ వేగంబున నై
లింపములు వెంటనంటఁగ, నింపాదిగ వచ్చి యచట ♦ నిలిచిరి దక్షమై. ౧౩౬

వ. అప్పుడు ౧౩౭

ఉ. చంచదనూనరాగరస♦సంపద కన్నులఁగప్పఁగాఁ గరా
భ్యంచితమాల యొప్ప నుద♦యార్కుడి సంతులుగొట్టఁగాఁ దనూ
కాంచనశోభ లేనగవు♦కల్కిగఁగుల్కెడుపల్కుఁ జేడెతో
నంచవజీరువచ్చెఁ దన♦యంచున మానులు గొల్చుచుండఁగన్. ౧౩౮

సీ. పూర్ణేందురుచిఁ జిందు♦ముఖమందు దరహాస,చంద్రికారోచులు♦సంవడింప
వెలిగట్టురుచిమట్టు♦పెట్టువక్షోరుహా,ములహారములు గంగ♦మురువు చూప
నాకాశనీకాశ♦వికాశమధ్యంబు,నను గాంచి పరిధినా ♦ నలువుమీఱ
హితతామరసదామ♦మృదుకోమలాంఘ్రిల, హంసకనాదప్ర♦శంస మొనర

తే. ధవళధవళాంశుకాంచల♦మవనపరతఁ, జిందుద్రొక్కంగ మీఁగాళ్ల♦నందముగను
గంకణంబులు ఘలుఘలు♦ఘల్లు రనఁగ, వచ్చె విధిరాణి యంబుజ♦పాణివాణి.

ఉ. రంభయు లోనుగాఁగల సు♦రప్రమదల్ ప్రమదాతిరేకసం
స్తంభితగాత్రవల్లులయి ♦ చయ్యనరాఁ గడువేడ్కఁ బూర్వ ది
క్కుంభి శచీద్వితీయుఁడయి ♦ కూరిమి నెక్కి సురల్ భజింపఁగా
జంభవిరోధి వచ్చె నరు♦సంబున స్వర్గవి వెంటనంటఁగన్. ౧౪౦

కౌసల్యా దశరథుల వివాహము.

ఉ. ఆదిమలగ్న మియ్యదియ ♦ యాలము గూడదు సుండు సొంపునిం
పాదిగ నీవధూవరులఁ ♦ బాటనసేయుఁ డటన్న ధాత రం

భాదిసురాంగనల్ చని న♦యంబు రయంబు రహింపఁ గూర్మి నా
మోదముతోడ నిల్పి నృప♦ముఖ్య సతీమణిఁ బెండ్లిపీఁటలన్. ౧౪౧

చం. తమకము మీఱ వారలకుఁ ♦ దైధిమితోంధిమి ధోం ధిధోం ధితోం
ధిమికిట ధిమ్మి తక్కు తయి♦ధిం తయిధిం తయిధిమ్మటంచు సం
భ్రమమునఁ దాలమానముల ♦ మానితచంపకతైలమంటి రా
కమలవిలోచనామణులు ♦ క్రమముఁ గంకణరావ మొప్పఁగాన్. ౧౪౨

కం. అంబుజపాణులు పన్నీ,రంబుల సాకేతపతిని ♦ రామామణిఁ దా
రింబుగ నవగాహము మో,దంబునఁ జేయించి కురుల♦తడి యార్ప వెసన్. ౧౪౩

కం. ఇంద్రుఁడు వస్త్రాభరణ ము,పేంద్రతులితతేజుఁ డా మ♦హీపతి కియ్యన్
సాంద్రముదంబునఁ గొనుచు న,తంద్రత ధరియించి వెలసె ♦ దశరథుఁ డంతన్

చం. పసిమిపసిండిదువ్వలువ ♦ భారతి గట్టు నెడం బులోమజా
కిసలయపాణి దివ్యమణి♦కీర్తితభూష లలంకరింపఁగా
నసమున మేనకాదులు త♦దంఘ్రుల సొమ్ములు గూర్చ భాసిలెన్
ససిని గడానిమేనిదొర♦సానికి సాటియనంగఁ గాంతయున్. ౧౪౫

మదనదర్పణము.

హారిమదనకామినీక♦రాబ్జ మూనునద్దమో
శారదవరయామినీల♦సత్సుధాంశుబింబమో
సారమదనదర్పణంబో ♦ సచ్ఛవిన్ రహించి పెం
పారె వదనదర్పణంబు ♦ పావనాంబుజమ్యతిన్. ౧౪౬

ఉ. హాళి సరోవరాళి లలి♦తాంబుజసౌరభలక్ష్మిఁ గొంచు సూ
నాళిపరాగమోహరజ ♦ మధ్వగవారముపై విదిర్చి మా
దాలసులైన దొంగిలి మ♦నోర్థముఁ గొమ్మల మెల్ల డాయుచున్
లీలఁ జరించెఁ దెమ్మెర మ♦లిమ్లుచనామము సార్థకంబుగన్. ౧౪౭

పణవవృత్తము.

ప్రక్కల్ గా దివి ♦ పణవానకముల్, ఢక్కాదుందుభి♦డమరూద్ధకముల్
పెక్కుల్ మ్రోఁగెను♦విడు పొందక న, ల్దిక్కుల్ నిండఁగ ♦ దివిజేరితమై. ౧౪౮

కం. మధ్యమజగతీపతి కను,మధ్యను దతమధ్యమాన♦మానసదివిజా
రాధ్యను వాణీవేదీ,మధ్యాపతి ధారవోసె ♦ మన ముప్పొంగన్. ౧౪౯

కం. మంగళరవములు బోరుకొ,నంగను శుభమంగళం బ♦నంగను సురులున్
మంగళసూత్రముఁ బతి ప్రే,మం గళమునఁ గట్టె నంత ♦ మంగళవతికిన్. ౧౫౦

శా. నాకాంభోరుహలోచనామణులు వీ♦ణాచారురావామృతా
స్తోకాసారపరంపరల్ గురియ కీ♦ర్తుల్ దప్పకుండంగ వి
ద్యాకౌశల్యము దోఁప శ్రోతలను బ్ర♦హ్మానందము న్మ్రింప ల
క్ష్మీశకల్యాణముఁ బాడి రింపునను సు♦శ్రీరాగసంపత్తితోన్. ౧౫౧

ఉత్సాహవృత్తము.

మంగళాని సంతు తే ర♦మాపతుల్యభూపతే!
సంగరాంగణారివార♦శమన! మిహిరకులపతే!
భృంగచికుర! హితగతే! గృ♦హీతసుగుణగణరతేః
సంగనవ్యభవ్యరూప♦ హారిశుభతనుద్యుతే! ౧౫౨

వ. అని మంగళారాత్రికలు ముత్తైదువలు పాడుచుండ రంభాదులు నర్తనంబులు సలుపుటయు. ౧౫౩

చం. అదొ యిదొ మేలు మేలె యది♦యానిదియా సదికాదు గాదుహాఁ
యిదియిది కాదు కాదదియె♦ యియ్యది మేలని నిర్ణయింపఁగా
మదిని నొకింత నేరక య♦మందముదంబున జెప్ప వెట్టకా
సుదతి సవిస్మయంబుగను♦జూచుచునుండె సురుల్ నటింపఁగన్. ౧౫౪

వ. తదనంతరంబు. ౧౫౫

చం. కడపపిషాణబియ్యమునఁ♦ గమ్మనియన్నము పప్పు దప్పళా
ల్వడియము లప్పళంబులును♦బజ్జులు లడ్డు జిలేబి యాజ్యమున్
వడలును నావపచ్ఛళులు♦ స్వాదుఫలంబులు లోనుగాఁగ మిన్
దొడుకు ఘటింప నొక్కత్రుటిఁ♦ దోరముగా భుజియించి రయ్యెడన్. ౧౫౬

వ. ఇట్లు లందఱుసురనైచికీకల్పితవివిధాహారంబుల సంతుష్టాంతరంగులైరి పదంపడి.

కం. లగ్నం బిటు కడఁగాంచెను, భగ్నముగాకుండఁ బంక్తి♦వదనుఁడు కడును
ద్విగ్నుఁడుగ నని ముదబ్ధిన్, మగ్నం బగుమానసముల♦మఱి దంపతులన్. ౧౫౮

వ. ఆశీర్వచనపూర్వకంబుగ బహూకరించి మీర లిరువురు మందసంబుననుండుఁడు మీ కేవిపత్తును సంభవింపనేరదుమీరుషష్టిసహస్రవర్షంబులు సుఖసాంగత్యంబున్ జీవించెద రని వచించి వారలమందసంబున నుంచి బీగంబులుబిగించిశతానందపురందరాదులు మహానందంబున స్వర్గమార్గం బనుసరించి రంత. ౧౫౯

ఆ. వైరిఁ బాఱఁదోలి♦ పరువునఁ దా వచ్చి, మందసంబు ద్రింగి♦మరల మీన
మిచ్చవచ్చినట్టు♦లేగి హెచ్చరికను, సంచరించుచుండె♦సంద్రమునను. ౧౬౦

వ. తరువాత మఱునాఁటివఱువాత ధాత్రవాఁత గోఁతపఱుచు చేఁత దినంబులు లెక్కించుచున్న రావణుండు వేలాసమీపంబున రత్నస్తంభంబుమధ్యంబునుండి మంత్రులం

బిలిపించి మదీయాజ్ఞానుసారంబుగ జలధిరక్షించుమందసంబు వాని తోడం గొని
రండని పనుచుటయు వారలు చని రంతలోన నారదుం డయ్యెడ కరుదెంచి నిర్ది
ష్టాసనాసీనుండైన నతనిం జూచి రావణుఁడు. ౧౬౧

కం. మీ రిడినగడువు దీఱెనె? నారద! యినవంశ్యుఁ డెచట నయ! కౌసల్యా
సారసలోచన యెక్కడ? మారుతముం జరిపినట్టి ముని మీరలొకో? ౧౬౨

కం. పోయితిరా మీ రచటికి? నాయెం గదా పెండ్లి విఘ్నహాతి లేకయె మీ
రా యెడనుండియొకో యిట్లీయెడ కరు దెంచుటలు మునీశ్వర! హిహిహీ. ౧౬౩

చం. అని నగ నంతలోన దనుజావళి హాటకపేటి మ్రోల ని
ల్పినఁ గని తాన చేరఁజని బీగముల్ గడియల్ వదల్చి మూఁ
తను దెఱవంగ వెల్వడిరి దంపతు లక్కట యేమి చెప్పుదుం
గనుఁగొన వారి వానిమదిఁ గాతరతం బటుకోపవేగముల్. ౧౬౪

రావణుఁడు మందసంబున దంపతులఁ జూచి కోపించుట.

కం. కంకణరాజితకరరద,టంకితరమ్యాధరస్ఫుటనఖాంకినిశా
సంకులితాంశుకులను గన, సంకటమదియింతి యనఁగ శక్యంబగునే. ౧౬౫

ఆ. చటులకుటిలనిటలతటమున భ్రూకుటి
పటుగతిని నటింప స్ఫుటముగాఁగఁ
బటపటార్భటరదరటనంబు వెలయంగఁ
గటము లదర దెసలతటము లగల. ౧౬౬

రావణుఁడు సముద్రుం జంపఁబూనుట.

ఉ. చూపులు లెల్ల దిగ్భ్రమను జొక్కఁగ రోషకషాయితాక్షుల
ద్దీపమునుండి నుండిపడు స్నేహముబిందువు లట్ల యశ్రులు
ద్దీపితమై ధరం దొరఁగ ధిక్కృతిపూర్వముగాఁగ సాగరుం
గోపపరీతచిత్తుఁ డయి క్రూరవచోహతి రావణుం డనున్. ౧౬౭

శా. ఓరీ మూఢ! జడాశయా! తెలివి లేదో? విస్మృతిం జెందితో
క్రూరం బైన మదీయశాసనముఁ? జక్కుల్ గానవా గర్వివై?
యౌరా! మోసముచేయఁ బూనితివి నన్నా? నిల్తువా యింక మ
త్క్రూరాస్త్ర ప్రతతిప్రహారములఁ ద్రుంతుం జూడరా సాగరా! ౧౬౮

శా. కాండోద్దండతరప్రచండసుమహాకాండప్రకాండంబులన్
ఖండీభూతునిఁ జేయ నిన్నిపుడు దిక్కా నీకు దిక్పాలకుల్?

దండ్రోల్లంఘనగండమండితుఁడవై♦ దండార్హుఁ డాసీతలన్
జెండాడన్ గమకింతు దిక్కుగలదే♦నిం జూపరా యాఁపఁగన్. ౧౬౯

వ. అని కోపంబు పెంపునఁ దెంపున జల్లజంపై చంపఁ బైకిలంఘించుటయు. ౧౭౦

తే. నిలువునీరుగ మేనెల్లఁ♦గలఁతపడుచు, దాపుచేరనవారిపా♦దములఁ బడుచుఁ
బొంగుగ్రుంగఁగఁ దనలోన♦భంగపడుచు, వనధియిట్టులు పలికె రా♦వణునితోడ.

చం. శరణు సురారినాథ! రిపు♦శాసనశీల! భవన్మహాజ్ఞల
న్గరువముచేసి దాఁట నొక♦నాఁ డొకయింతయుఁ దప్పలేదు ని
ష్కరుణతఁ జంప నేల నను♦సాధ్వసయుక్తి మహార్ఘుపాస్యగ
హ్వరమున దీని దాఁచితి సు♦రాసురులైనఁ గనంగనేర్తురే. ౧౭౨

తే. ఏమియుంచితో దీనిలో♦నెఱుఁగ నేను, దక్కవార లెఱుంగుట♦టక్కగాదె
వంచన యొకింతలేదు నా♦వలన నిక్క, మవల నీచిత్తమే భాగ్య♦మధిపనాథ.

వ. అనుచుండ నారదుం డడ్డంబు వచ్చి. ౧౭౪

కం. సైరింపుము సైరింపు మ,కారణమ నికారణంబు♦కార్యం బగునే?
యోరక్షోధీశ! యకూ,పారవ్యాహారములను♦పలదా వినఁగన్. ౧౭౫

కం. నీ కపకారం బసురా,నీకప! కారణము లేక♦నిర్భీకుండై
చేకొను నెచేయ? నీతఁడు, వాకొనుమనవులను నీవు ♦ వలదా వినఁగన్. ౧౭౬

ఉ. ఈతఁడు పెద్దకాలముగ♦నీనగరీపరిఖాయితాకృతిన్
వీతదరుండునై మనియెఁ ♦ బేర్కనఁ గాఁ డపరాధి నీకుదు
ర్నీతి పరుండు గాఁడు మది ♦ నీయెడ వంచన యింత లే దప
ఖ్యాతి గదా వధింపఁగ ని♦రాగసునిన్ శరణన్నదీనునిన్. ౧౭౭

కం. శకలీకృతనికృతియొ మతి, వికలీభూతుఁడవు గాక ♦ పిలువుము; దానిన్
శకలీభూతముఁ జేసిన, నకలంకముగాఁగ సర్వ ♦ మాకలిత మగున్. ౧౭౮

వ. అనుటయు నమ్మాననంబు రావించిన నయ్యది కయ్యంబునకుఁగా నొక్కముహూ
ర్తమాత్రంబు మందసంబు విడిచియుండితింగాని తక్కంగలకాలంబునఁ బాసియుం
డనని శపథంబుచేసిన నేమియుఁ జేయునది లేక. ౧౭౯

కం. కడచినదానికి వగచుట, కడునవివేకంబు దానఁ♦ గార్యం బేమీ?
కడచిననీరముఁ గట్టిన, నెడఁ గని నను నగుదురు గద ♦ విడిచితి వీనిన్. ౧౮౦

వ. అని కౌసల్యదిక్కు మొగంబై. ౧౮౧

*** రావణుఁడు కౌసల్యం జంపఁ బూనుట. ***

ఉ. ఈతరుణీమతల్లి కుద♦యించెడు పెన్నుఁ డటంచు వింటి నీ
కాతరలోచనం దునుమఁ♦గాఁ దగుఁ గార్యము దీరు నంతటన్

ఖ్యాతిగ ధాతవ్రాఁత కడ♦గాంచు నటంచును జంద్రహాసముం
జేత ధరించి కాంతదెసఁ ♦ జేరఁగఁ బోవుచునుండ నడ్డమై. ౧౮౨

తే. దోషవర్జితమృదుహిత♦భాషుఁ డర్థి,తోషణుం డధర్మక్రియా♦ద్వేషణుండు
సుగుణగణభూషణుండు ని♦స్తుల్యరిపువి,భీషణుం డయి వెలయువి♦భీషణుండు. ౧౮౩

రావణునకు విభీషణుం డడ్డపడుట.

ఉ. అన్న! సహింపు మన్న! మగ♦నాలిని జంపుట దోష మన్న! యీ
యన్నుల మిన్నఁ గన్న నొక♦యన్నువయేనియుఁ బాప మెంచ రా
దన్న! మనంబు నీ రగుఁ గ♦దన్న సతీచరితంబు గన్న నో
యన్న! శమింపు మన్న! వల♦దన్న! వధింపకు మన్న! మ్రొక్కెదన్ ౧౮౪

ఉ. కేల శితాసిపూని కనుఁ♦గ్రేవల నిప్పులు రాల సమ్మహా
కాలునిలీలఁ గ్రాలునినుఁ ♦ గాంచి ప్రవాతవిధూతరంభ నాఁ
జాల వణంకెడిం గనుమి ♦ జాలుగ రాలఁగ బాష్పవారి యీ
గోల సలీలఁ గాలగతిఁ ♦ గూర్పఁగ నేల వచింపుమన్నయా ? ౧౮౫

ఉ. ఇంద్రుఁడొ చంద్రుఁడో మఱియు♦పేంద్రుఁడొ రుంద్రమదంబు గల్గురా
జేంద్రుఁడొ పన్నగేంద్రుఁడొ మృ♦గేంద్రుఁడొ గాక నగేంద్రుఁడో విహం
గేంద్రుఁడొ కిన్నరేంద్రుఁడొ క♦పీంద్రుఁడొ యెవ్వరిమీఁద వైనని
స్తంద్రమదావిలారిబల♦దారణదారుణ ఘోరకృపాణముల్ ? ౧౮౬

ఉ. నీమొగ మెన్నఁడుం గనదు ♦ నీ కొకయెగ్గుఁ దలంప దాత్మలో
నేమివిరోధమెన్ని యిటు ♦ హింస యొనర్చెదు? తోఁప దా యెనా
భామ లవధ్య లన్ననుడి ♦ పాండితి రిత్తప్రయాసమాత్రమా?
తామరసాక్షిఁ జంపు టతి♦దారుణకర్మము శూరధర్మమే ? ౧౮౭

ఉ. దానవలోకనాథ ! మును ♦ తామరసోద్భవుఁగూర్చి వేఁడుచో
మానవవానరాళి నభి♦మానముపేర్మి గణింప ఏయెడన్
మానవి దీనికిన్ వెఱచి ♦ మారణకర్మ మొనర్ప నచ్చరల్
మానినికిన్ భయంపడియె ♦ మానవభోజి యటంచు నవ్వరే. ౧౮౮

కం. నగరాజవైరిపైఁ బెను,పగ రాఁజఁగ వైవఁబడిన♦పటుశస్త్రమునన్
నగరాజగమనఁ ద్రుంచిన, నగరాంశాళినగ గేలి ♦ నగరాజకుచల్. ౧౮౯

రాగవల్లరీవృత్తము.

ఏల నీకీ కోప ♦ మింతిం జూచినన్ ?
బాల గాదా దైత్య♦పాలా! కూల్పఁగా

మేలు కల్దా? పూర్ణ♦మేధం జూడుమా
చాలు నన్నా! చిత్త♦శాంతిం బొందుమా. ౧౯౦

వ. అదియునుం గాక యొక్కవిశేషంబుసావధానుండవై చిత్తగింపుము. ౧౯౧

కం. లగ్నము విఘ్నం బైచన; భగ్నముఁ గావింతు ననుచుఁ ♦ బనిపూనితి వా
లగ్నము తప్పద హృది ను,ద్విగ్నుఁడుగాఁ గొదవయేల ♦ విఘ్నం బగునో? ౧౯౨

కం. వెన్నుం డుదయం బగు నీ,యన్నులమిన్నకును దప్ప♦దనితోఁచెడి నో
యన్నా! యిన్నాతిని దల, గొన్నఁ దలకొనఁగఁ జేటు♦గూడెడు నిపుడే. ౧౯౩

కం. ఎట్టన నరహరిపోలికఁ, బుట్టెడి సతి విడువ నెపుడు♦పుట్టునొ మీఁదం
జెట్టెప్పటికో పడు నని, కొట్టి యిపుడ మీఁదఁ ద్రోసి♦కొందురె ప్రాజ్ఞుల్?

వ. అనరణ్యునిశాపంబును, సనత్కుమారుబోధనంబును, గిరిగుహాంతరవర్తికపిలమూ
ర్తివచనంబులను, సంస్మరించుకొని శాంతుండవు గమ్మీ, కాఁగలది కాఁగల దని
యుఁగానేరనిది కానేరదనియు నెఱింగి మనీషావంతులు సుఖదుఃఖంబులకై వగవ
రని వచించిన రోషవశోన్మాదంబునదండతాడితభుజంగంబుపగిది రోఁజుచువారల
వెడలనడువ్రుఁ డనినియమించి పురంబున కరిగె నంత. ౧౯౫

శా. ఆదారప్రియు లంత నీరనిధివే♦లాంతస్థలిఁ నిస్తులా
హ్లాదం బొప్పఁ జరించుచోఁ బతి తరి♦ప్యావః కథం కరవా
ణీదృగ్భీతికర మ్మహాజలనిధి ♦ న్నేహస్థితి స్సామ్ప్రతం
ఖేదం నొ ప్రతిపాదయన్తి దనుజాః ♦ కేనా ప్యుపాయేన తే. ౧౯౬

తే. అనుచు గూఢోక్తి భాషించు♦నవసరమునఁ, జుక్కజాటినగతిదోఁప♦సూర్యకులుని
మ్రోల నిలుచుండె నారద♦మునివరుండు, వారుసంతోషభక్తిసం♦భరితు లగుచు.

వ. మ్రొక్కి నిలుచుండి రంత దశరథుండు భగవంతుడవైననీదుకృపావిశేషంబున
మనుగడ గనితిమి. మిముబోఁటి మహాత్ములసందర్శనంబను పుణ్యంబు లభించినప్పు
డుచితంబగు నర్ఘ్యపాద్యాదిక్రియాచరణంబులు నాకు దుష్కరం బయ్యె. వేలా
వలయిత భూమండలేశ్వరుండ నయ్యు మహాత్ముల కుచితసత్కార విధులేనియుఁ
జల్పంగనేరని దుస్థితినున్నవాఁడ. నాయొసంగమిచే మీకేమియుఁ గొఱంతలే
కుంటయు నెఱుంగుదు. ఐయినను గర్తవ్యలోపంబు దోషంబుగదా? కావున నా
తప్పులోఁ గొనుఁడు. రాక్షసకృత్యం బిట్టిదురవస్థలపాల్సేసె. భవద్దర్శనంబున
దుర్వారసంసారకూపారతరణంబెసుకరం బన నీనీరధిం దాఁటుట మాకసాధ్యంబె?
కరుణాపరులరై యీయావలితీరంబుఁ జేరునుపాయంబు వచింపుఁ డని వేఁడుటయు వా
రలనూఱడించి జటాయువుఁ దలంచిన నతండు సన్నిహితుం డగుటయు నతనిం
దశరథునకుంజూపి నారదుం డిట్లనియె. ౧౯౭

చం. వినుము నరేంద్రచంద్ర! పృథివిస్థలిఁ గల్గినపక్షిజాతులం
దనఘుఁ డధీశ్వరుండును మహాబలశాలి మరుద్విహంగరా
జనిభజవప్రచారుఁడు యశస్వి యనూరుతనూభవుండు; మీ
రనయము సౌహృదంబును బ్రియంబుఁ జెలంగఁగ నుండుఁడీ యిఁకన్. ౧౯౯

వ. సూర్యకులుండ వగునీకు సూర్యసారథితనూజుతోడి స్నేహం బుచితంబు సవయస్కులరు కావున నీతండు మిమ్ము నీపురంబుఁ జేర్చు నని చనియె నంత. ౨౦౦

జటాయువు కౌసల్యాదశరథుల నయోధ్యకుం గొనిపోవుట.

కం. ఖగరాజు వాహనంబుగఁ, దగ వాహ్యాళిని జరించు దంపతుల క్రియన్
ఖగరాజు వాహనంబుగఁ, దగ వాహ్యాళియునుబోలె దంపతు లంతన్. ౨౦౧

వ. చని యయోధ్య చేరునప్పటికిఁ దురీయయామంబు గావచ్చిన నిట్టిపాట నొంటి పొచ్చుట మేలుగా దని నగరప్రాంతారామంబున డిగి యనూరుసుతకల్పితపత్రాస్తరణంబుననుండి రందు దశరథుండు సుమంత్రుం దోడ్కొని రమ్మని యతనిం బంచె నని శుకయోగీంద్రుండు పరీక్షిన్మండలేంద్రున కెఱింగించిన తెఱంగు. ౨౦౨

కం. దోర్వ(వా)హినీశబంధన! నిర్వాణాహారపాల నిస్తులశీలా!
భావాతీతగుణాన్విత! కైవల్యపదప్రదాన కరుణాఘనా! ౨౦౩

స్రగ్విణి.

రా(మ)! రాజీవనేత్రా! రమావల్లభా!
భూమిజాలోచనాంభోజపద్మప్రియా!
హైమశైలాత్మజాధ్యానమార్గస్థితా!
హైమచేలా! వినీలాంబుదశ్యామలా! ౨౦౪

గద్యము.

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందమిళిందాయమానమానసత్వమహా
వైభవ వావిలికొలను రామచంద్రరాయతనూభవ సుజనవిధేయ
సుబ్బరాయనామధేయప్రణీతం బైన శ్రీకౌసల్యాపరిణ
యంబునం బంచమాశ్వాసము.

శ్రీరామచంద్రార్పణమస్తు.

శ్రీరామచంద్రాయనమః.

శ్రీకౌసల్యాపరిణయము.

షష్ఠాశ్వాసము.

స్తుత! సర్వసుపర్వను
శస్తగుణాకల్ప! సత్య♦సంకల్ప! హరో
పాస్త! సమస్తకళంకా
పాస్తవినతభవనిరాస♦యగవరవాసా! ౧

తే. అవధరింపుము దేవ! మ♦హానుభావ! భావనాతీతచేతనా♦భావవిమల
భావపుంభావకరుణాస్వ♦భావుఁ డైన, బాదరాయణి యిట్లను♦సాదరముగ. ౨

వ. అట్లు దశరథుండు వెల్లింబడి పోవుచున్న సమయంబున. ౩

→ మంత్రులు దశరథుపోకడ దెలియక దుఃఖించుట. ←

కం. వానలు నిలిచెను; సితరుచి,తో నలుదెసలు న్వెలింగెఁ♦దోయధరచయం
బానలువెల్లను విచ్చెడు, నానలు నిడినట్లు రూప♦మటె చనఁగ నటన్. ౪

చం. తిమిరములెల్లఁ బాయ శుచి♦దీధితి దిక్కులు వెల్గ నందఱున్
గుములయి యొక్కచోఁ గలసి♦ కూరిమిమీఱఁగ వారివారలం
గ్రమమునఁ జూడఁబూనఁ బతి♦ కన్పడకుండిన మంత్రులెల్ల మో
సము చనుదెంచె నెట్లనుచు♦ సాధ్వసశోకపరీతచిత్తులై. ౫

కం. ఉడుపము రాజన్యుని నా,యుడుపమున నదిం దరింప♦ నొదవిన వానల్
విడువక యుడుపనిదోసం, బుడుపహితకులీను ముంచె♦ నొయ్యన వెల్లిన్. ౬

చం. అనుచును మంత్రులందఱు భ♦యాతురులై యొకచోటఁ జేరియా
ననముల దీనభావము ఘ♦నంబుగఁ దోఁపఁగ నెద్ది దిక్కుఁ కే
యనువున రాజుఁ గాన నగు♦నంచు విచారవశీకృతాత్ములై
కనఁబడకుంట నావయును♦ గార్యము రోయ స్రవంతినం చొగిన్. ౭

ఉ. సాదులఁ బిల్వఁ బంచిన హ♦సాదని వారలు రాఁగ వేగ మీ
రేదియు నేరితో ననక ♦ యేటిప్రవాహముజాడఁ బోయి నిం
పాది జవంబునం బడవ♦భంగియు మానపపాలురీతి నా
మోదము మీఱఁ గాంచి యొక♦మూరుతమంతటిలోన రం డనన్. ౮

ఉ. వారలు వోవ నావికుల♦వారము నట్టుల పంప వారు దు
ర్వారరయంబుమీఱఁగ ధ♦రావరమార్గణతత్పరాత్ములై
దూరము నేగి యొక్క-యెడఁ ♦ దోయములం దఱ మున్గి కంపలం
దీరమునం దవుల్వడుట ♦ నిల్చి నిషద్వరబాధితంబునై. ౯

కం. రూపు చెడియున్న యుడుపము, నేపున వెడలించి తెచ్చి ♦ నెవ్వడి వారల్
దాపున నిల్చిన మంత్రులు, బాపురె యని దానిఁ జూచి ♦ పటుశోకమునన్. ౧౦

వ. నరనాథుండు భీకరమకరసరసంబునంబడిమృతుండయ్యెనొకో యని వగచి పౌరుల నెల్లఁ బురంబునకు మరల్చి యావృత్తాంతంబు గోప్యంబుగా నిడ నియమించి యప్రమత్తులై రక్షించుచు వివిధంబుల నాలోచించుచు వసిష్ఠున కిట్లనిరి. ౧౧

కం. హితుఁడవు రవికులులవుగో, హితుఁడవు నిస్తులితధీస♦హితుఁడవు నవ్యా
హతమేధాకలితుండవు, హిత మెయ్యది చెప్పవయ్య ♦ యీసమయమునన్? ౧౨

కం. వేఁకరము సర్వజనదుః,ఖాకరము స్వరాష్ట్రజనభ♦యాకరమును జిం
తాకరము నయ్యె నిపుడీ, వేకర మనురాగమునను♦హిత మొనగూర్పన్. ౧౩

కం. ఎయ్యది పంచిన నొనసుతు, మయ్యా యని మంత్రు లనఁగ ♦ ననియె వసిష్ఠుం
డయ్యలు! చూడ నుపశ్రుతి, డయ్యెఁడు దశరథుఁడు వగఁబ♦డకుఁడీ మీరల్.

కం. సైరింపరయ్య మీరలు, వారాష్టక మింతలోనఁ ♦ బంపుఁడు నెమకం
జారుల గూఢవిచారులఁ, గారా దత్తరము లిట్టి♦కార్యముపట్లన్. ౧౪

వ. మీర లెఱుంగనిరాజకీయక్రియలు లేవు గాన మీరల వాని నిర్వర్తించుచు రాజు లేనిలోపం బెఱుకపడనీక యప్రమత్తులరై పురంబు రక్షించుకొనుచుండుఁడు దినాష్టకంబున కతఁడు రాకయుండినఁ బదంపడి విచారింత మనియెఁ దదనంతరంబ.

తే. పౌరులెల్లరుఁ గనిరి యు♦పశ్రుతులును, వేసి రుడుగనిప్రశ్నలఁ ♦ బెద్దవీటి
గొల్లలను జీరి రెఱుకల♦కొమరితెలను, జెప్ప రెవ్వరు నృపునకుఁ ♦ జేటటంచు.

వ. ఇట్టు ప్రజలెల్లఁ దండ్రిలేనిప్రజలం బోలి విచారంబున రాజుసేమంబుగోరి విచారించుచు దైవప్రార్థనాదికంబు లొనరించుచుండ రఘువంశాధీశునకత్యంతాప్తుండును మంత్రిసత్తముండు నగుసుమంత్రుండు దశరథుండు గనంబడనిదిమొదలత్యంతవిచారడోలాందోళితమానసుండై చింతార్ణవంబున మునుంగుచు, నాశాంతరీపంబుధరిగొనుచు, శోకానలదందహ్యమానుండై దశరథు నెమక ననేకుల గూఢప్రచారు

లగుచారులఁ బంచిన వారలు తూర్ణంబ చని నానాదేశపట్టన పక్కణంబులుఁ రోసి రోసి మదిరోసి యోసరిలి యతనిండాసి యత్తెఱం గెఱింగింప విషణ్ణుండై మహా దుఃఖదోదూయమాన మానసుండై నాఁటిరాత్రినిద్దుర పట్టక పెద్దయుం బ్రొద్దు గుందుచుఁ బ్రక్కంబడి పొరలుచు నొక్కింతకనుమూయు నంతలోన. ౧౯

✱ సుమంత్రుఁడు దశరథునిం దలఁచి శోకించుట. ✱

కం. వననిధి మునుఁగుచు లేచుచు, వనటంబడి చావుదప్పి ♦ వనరెడియాజిం
గని కలను గుండె ఝల్లనఁ, గనువిచ్చి విషాద మూరఁ ♦ గలఁగినమతితోఁ.

చం. వెలిచను దెంచి చూచి యుడు♦వీథిని నుచ్చఁ జరించు జ్యేష్ఠనుం
దెలిసి తురీయయామ మని ♦ నిక్కల యిక్కల యంచు నక్కటా!
జలధిపరీతభూవలయ♦శాసనభాసితకీర్తి సూర్యస
త్కులుఁ డతఁడేడ నాపదలఁ ♦ గుందుచు వందురుచుండు నేడనో. ౨౦

కం. దిక్కదియని తెలిసినచోఁ, జెక్కలు కట్టుకొని యెగసి♦చివ్వనఁ బోనో
యెక్కడనున్నాఁడో గదె? యెక్కరణిని దెలియవచ్చు♦నృపచరితంబుల్. ౨౧

కం. అని మనము నిలుపఁజాలక, ఘనముగఁ బైపై న పొరలి ♦ కడుదుస్సహమై
చనుదెంచుశోకవారిధి, మునుఁగుచును విఠాకుగొనుచు ♦ మూర్ఛమునుఁగుచున్

కం. నిదురంబొందక యట నెయ్యది గన్నను రాజదత్త♦మైయుండుటచే
మది దుఃఖము వర్ధిలుచుం, బొదలఁగ నచ్చోటు వాసి♦పోయె నొకండున్. ౨౩

మ. చని యారామమునందు నొక్కయెడ వృ♦క్షచ్ఛాయ నిర్వాతసీ
మను గూర్చుండి సుమంత్రుఁ డొక్కఁడ మహా♦మాత్రాష్టకంబందు న
న్ననురాగంబునఁ బ్రోచుభూధవుఁడు దుః♦ఖాంభోధినిర్మగ్నుఁడై
వనటంగూరుచునుండ నేను సుఖినై ♦ వర్తించుచున్నాఁడ ఛీ! ౨౪

మ. రథినై యాతఁడు దిక్కులన్ గెలువ సా♦రథ్యైకసామర్థ్యముం
బృథురీతిన్ వెలయింప, తేఁ డగుచుఁ బా♦రీంద్రాసనాసీనుఁడై
ప్రథమింబున్ మతికెక్క మంత్రములఁ జె♦ప్పన్, మెచ్చి మన్నించు నన్
వృథగా నెన్నఁడుఁ బల్కఁ డట్టిపతి పా♦పిం దక్కనా నాకునున్. ౨౫

కం. పతినై మన్నించును దా, హితుఁడై బోధించు నాకు ♦ నేకాంతమునన్
మతిలోనఁ గలరహస్యము, సతతము దాఁపక వచించు ♦ సంతోషమునన్. ౨౬

ఉ. నాదగుజీవితంబు మఱి ♦ నా కిలఁ గల్గినభోగభాగ్యముల్
నాదగువాసివన్నెయును ♦ నన్నుఁ బురీజనులెల్లఁ జూచుమ

ర్యాదయు నాథరాధిపుద♦యారసపూరితసత్కటాక్షవీ
క్షాదృతికారణంబునఁ గ♦దా సయిరింతునె తద్వియోగముల్. ౨౭

ఉ. అక్కడఁ బెండ్లిహేతువుగ ♦ నాతనిఁగూడి నదిం దరింపఁగా
నెక్కడిగాలి చూడ నది♦యెక్కడివాన యకాలమయ్యెనుల్
గ్రక్కున నాజిఁ ద్రుంప నటు♦కాలుఁడు వచ్చె నటంచు నెంతు నా
కక్కట! రాఁ దదేలయిటు ♦ లార్తిని గూర్చుట కేమొ దైవమా! ౨౮

ఆ. సత్యవచనరచన ♦ సత్యంబు గలదేని, సత్యవచనుసూక్తి ♦ సత్య మేని
రాజభక్తి నాకు♦రాణించె నేనియు, మంద లోఁచుఁ గాక♦మనుజవిభుఁడు. ౨౯

కం. దినముల నెనిమిదిఁ గనుఁడీ, యని ముని మముఁ బనిచె నేఁటి♦కదియుం దీఱెన్
ఇనుఁ డుదయించిన నెయ్యవి, విన వ్రాసినవాఁడొ ధాత ♦ వేఁడిపలుకులన్. ౩౦

కం. అరుణోదయపూర్వమ నే, మరణోదయలబ్ధి గనుట ♦ మానిత మగుఁ ద
చ్చరణధ్యానాసక్తిని, నిరయము నా కగునె? వినఁగ♦నేర్తునె చెడుగుల్? ౩౧

వ. అని ప్రాణత్యాగపరాయణుం డైన యతనికి దక్షిణభుజనయనంబులు చలింపనిది యేమియో శుభసూచకం బగుచున్నయది. ఆ ఫలంబున్నపుడ కగుఁగాక. అసువిసర్జనంబు కర్తవ్యంబు గాదు. “జీవన్ భద్రాణి పశ్యతి” యని యుండుట మనినఁ గదా యతనికి నుపయుక్తుండ నగుదు. మరణంబు కరణీయంబైన నతనిఋణంబు నంజనువాఁడఁ గావున మనికి గలయునికియు లెస్సయనిదురంతచింతాక్రాంతస్వాంతుండై నిబ్బరంబులేక యూరక వావిడిచి పలవించుచుండ నంత జటాయువును సమీపస్థుఁ డౌట నతనిచరితం బెల్లఁ జూచి యతండు సుమంత్రుండకా శంకించి, డాయం జని తనకులనామంబులు చెప్పి యిట్లనియె. ౩౨

జటాయుస్సుమంత్రుల సంభాషణము.

ఉ. ఎవ్వఁడవయ్య నీవు? మది ♦ నేటికిఁ గుందెద విట్టు బిట్టుగా?
నెవ్వగ నొందఁగారణము ♦ నే నెఱుఁగం దగునేని చెప్పుమా!
జవ్వని యేదియేని యభి♦సారిక వచ్చెద నంచుఁ దప్పెనా?
నవ్వడి నీవె తప్పితొ వి♦చారము నొందఁగనేల దీనతన్? ౩౩

చం. కులటకు నీతియుం గలదె♦కోర్కి రమింపఁ దలంచి యెందఱన్
వలచునొ యెట్టిభంగి నను♦వారఁ జరించునొ మోసపుచ్చునో
పెలుచన నెందఱన్, వగపు♦పెల్లునఁ దోఁపదుగాక యిట్టిపె
న్వలఁతియు నిట్లు గుందఁ దగ♦వా మగవాఁడవుగావె యిస్సిరో. ౩౪

వ. అట్టు కాదేని యిట్టినిశీథిని నొంటిగ నీవృత్తంబు నీడశోకింపఁగారణం బేమి యన. ౩౫

కం. విని కటకటఁబడి మనమున, ఘనముగఁ గుత్సించి నీవు ♦ గర్జ మెఱుఁగ కే
నను నేల దూఱనాఁడెద, వనఘా! నాచరిత వినుమ ♦ యాద్యంతంబున్. ౩౬

చం. మనుజవరేణ్యుఁ డాజికిని ♦ మంత్రి సుమంత్రుఁడ, ఱేఁడు పెందయన్
మనుచును లోకమెల్ల నను ♦ మాత్రముఁ జెప్పఁగ నేల; యట్టివాఁ
డనువునఁ బెండ్లికార్యమున ♦ కై చనుచోఁ దరియింపఁగా నదిన్
ఘనమగుగాలి వాన గడుఁ ♦ గాఱియ పెట్ట మునింగె నావయున్. ౩౭

కం. ఆతనిపోకడ నెఱుఁగక, యాతతదుఃఖాబ్ధి మునిఁగి ♦ యడలెద నేను
ర్వీతలనాథునిఁగూరిచి, పీతముదంబునను బక్షి ♦ వీరా! యనినన్.

చం. పకపకనవ్వి యిట్టులనెఁ ♦ బ్రాజ్ఞుఁడ వీవయి యింతమాత్రకే
తికమిక నొంది కుందెదవు ♦ దీనత? నిక్కము పల్కవయ్య ధా
త్రికి విభు లెందఱేగిరొ? వ ♦ రిష్ఠులు గారొకొ ప్రాగ్ధరాధిపుల్?
సుకలులు గారొ? శాత్రవని ♦ షూదనదక్షులు గారొ? నిల్చిరే. ౩౯

కం. ధర నాయది యనువానిని, ధర నవ్వ ననంగవినమె ♦ దశరథుఁ డీల్గన్
ధరణి యరాజక మగునా? ధరణీశుఁడు దొరకకపోటు ♦ తద్రక్షకునై. ౪౦

కం. ఏమిటి కేడ్చెద వన విని, ధీమహితుఁడు గానఁ గోప ♦ ధీరహితుండై
సామమునఁ బల్కె వినుమా, నామతముఁ బతింగరాజ ♦ న్యాయ్యపథంబున్. ౪౧

ఆ. రాచకఱవు రాదు ♦ రాష్ట్రం బరాజకం, బెపుడుఁ గాదు నిక్క ♦ మింత యైనఁ
దమకుఁ గూర్చునట్టి ♦ ధరణీశుఁ డబ్బుట, యవనిజనులభాగ్య ♦ మని తలంతు.

వ. జగతిఁ బ్రతినృపతియు సుమతియని మతినెంచకుము. వారియట్ల ప్రాడ్వివాకులును.

దుష్ప్రభుత్వవర్ణనము.

ఉ. లంచముఁ గొంచుఁ గొందఱును ♦ లంజెల కాస వహించి కొందఱున్
వంచనచేతఁ గొందఱు స్వ ♦ భావదురూహలచేతఁ గొందఱున్
గొంచక దుష్టకార్యములఁ ♦ గూర్చి మనంబు జనంబు గుందఁగాఁ
గొంచెమయేని జంకక యె ♦ కూళులు న్యాయముఁ దీర్తురక్కటా. ౪౪

ఉ. న్యాయపథంబునుం దొలఁగ ♦ మంచు వచించుచు నీతు లాడుచుం
గాయలుఁగూరలుం గొనరు ♦ కానుకపండు గ్రహింప రిట్టిపె
న్మాయలు పన్ని కార్యముల ♦ మానక మిత్రులవంక నేనియున్
జాయల వంక నేనియు ధ ♦ నంబులుఁ గొందురు మోసతీర్పరుల్. ౪౫

చం. చెనఁటియొకండు దాఁ జెవిని ♦ జెప్పినమాటలు నమ్మి సాధులౌ
జనులకుఁ గీడుసేయుదురు ♦ చాల రొకింత మెఱుంగ న్యాయమున్

వినుదురు దేనిఁ జెప్పినను ♦ విశ్వసనీయుఁ డటంచుసజ్జనుల్
గనుఁగొనలేరు దుష్టవచ♦నంబులు మే లనినమ్మి దుష్ప్రభుల్. ౪౭

కం. అనుజీవికష్టమెఱుఁగఁడు, తనజీవమె దివ్యమనుచుఁ ♦ దలఁచుఁ గుమతి దాఁ
దనుఁజేరవచ్చె నేనియు, ననఘునిఁ గనలేక మిగుల♦నవమానించున్. ౪౮

ఉ. లేనికుయుక్తిఁ బన్ని మితి♦లేనివ్యయంబులు చెప్పి లెక్కకున్
రానివి పన్నులం గొనుచు ♦ రాష్ట్రమునెల్ల మహాదరిద్రతా
ధీనముచేసి భూప్రజలఁ ♦ దీవ్రతరార్తులఁ జేయునట్టిభూ
జానులసేవ నా నరక♦సామ్యముగాదె తలంపనేరికిన్. ౪౯

సీ. దుర్భిక్షమున జనుల్ ♦దోరంగఁ బెల్లుగా, నతిభుక్తిచేత నీ♦వృతి యటంచుఁ
జెలమ నీ రనఁగఁ బ♦న్నులు దీయుకొలఁదిని, బౌరులసంపద♦పరఁగు ననుచు
శాస్త్రసంఘం 'బతి ♦ సర్వత్రవర్జయే,' త్తనుఁ గాన మితము వే♦తనము లిడుచు
'కష్టీఫలీ' యని ♦ కల దటుగావున, విడువక రేవగల్ ♦ నెతల నిడుచు

తే. రాజు రక్షకుఁ డగుటను♦బ్రజలకెల్ల, ధనము నృపకోశమం దుంపఁ♦దగునటంచు
నొడుపుమాటలఁ బ్రజతలల్ ♦దడవునట్టి, రాజుసీమను జనులకు ♦ బ్రదుకుగలదె?

చం. కొలువుడుకాఁడుమాత్ర మనఁ ♦ గూటికి నిచ్చుచు, రేయియుం బగల్
గొలువునఁ ద్రిప్పుచుం, దిరియఁ ♦ గూడదు భూములు విల్వఁగూడ ద
ప్పుల గడియింపరాదనుచుఁ ♦ బూని విధించుచు నాలుబిడ్డలం
దలఁప రదెట్లు ప్రోతు రని ♦ దండ్యు లటందురు లంచగొండులున్ ౫౦

తే. తన్నుఁ బ్రోచినవారి న♦ధఃకరించు, వారిఁ బెఱవారు నమ్మంగ♦వచ్చునెట్లు
బహుజనవిరోధినుడివిను♦ప్రభువు సర్ప, యుక్తచందన మటుచేర♦కుందు రెవరు.

మ. జను లుచ్ఛ్వసితినున్నచో నహింభయా♦సన్నంబు శంకింపఁ డా
త్మను విశ్వాసముఁ జూపుచుం బ్రజలభ♦ద్రం బాత్మభద్రం బటం
చును వర్తించుచు మన్ననం దనుపుచున్ ♦ శుద్ధాత్ముఁడై యుండుఁ గా
వున నాజిం దమతండ్రిగా జనులు కొ♦ల్వుం బాయ రెప్పట్టునన్. ౫౧

ఆ. ప్రజల కేమివలయు ♦ బాధ లేకుండుట, సౌఖ్యవృత్తి గాక ♦ జరగ నివియు
జనులుప్రభులపట్ల♦జలుపరుద్రోహ మం, చెఱిఁగియతఁడు మేల♦యెపుడుఁ జేయు.

సీ. తనవారి నైనను ♦ దండింపకుండఁడు, తప్పుగల్గినచోట ♦ ధర్మనిరతి
యోగ్యతయున్నచో ♦ నొప్పరికింపఁడు, సేవకు లంచును ♦ జిన్నపుచ్చి
జనసమ్మతములేక ♦ శాసింప నొల్లఁడు, తత్కార్యములను స్వ♦తంత్రతుఁ డయ్యు
నందిపొందినవారి♦నైనఁ జేపీడఁడు, తనదుబంధులమాటఁ ♦ దడవ నేల

తే. శ్రమముల నెఱింగి తగినజీ♦తముల నిచ్చి, తప్పుగల్గిన దండించి ♦ మెప్పు మెచ్చు
  క్ష్మాపుఁడిటులైన నన్యాధి♦కారులేల, నీచమతిఁ గేలు సాఁతు రు♦త్కోచములకు.

కం. విశ్వాసము విశ్వాస మ, విశ్వాస మవిశ్వసనము ♦ వెలయించు మదిన్
  విశ్వంబునఁ గావునఁ గడు, విశ్వాసమె చూపుఁ బ్రజల♦విషయమునందున్. ౫౫

వ. మఱియు నెవ్వనికోపప్రసాదంబులు నిష్కారణంబులు నిరర్థకంబు లెవ్వనిమనం
  బుంబోలె వచనం బవిశ్వసనీయంబు చంచల బట్టి మాత్సర్యాసూయాధారాత్మ
  లగుపాపాత్ములఁ గొలుచుటకన్న మూఁడువీధుల ముష్టి యెత్తుకొని కాలంబుగ
  డుపుట చాలమేలుకాదె యదియునుం గాక. ౫౬

కం. ఇనకులుఁ డనూఘుఁ డగుటను, నినవంశము నేఁటితోడ ♦ నిగిరె నటంచున్
  మనమున దుఃఖించెద నే, ననయంబుఁ దదవితదేహ♦మ్మై యిది యునికిన్. ౫౭

వ. అని వగచిన విని సుమంత్రా! నీయంతటిమతిమంతుండును, గుణవంతుఁడు నగు
  మంతిరి యుండుట నిసుమంతయువంత దశరథధరాకాంతునకు సంభవింప నేరదు
  నీమనంబుఁ బరీక్షింపఁ బరిహాసంబుగాఁ బలికితి క్షమింపుము. ౫౮

కం. పురికి ననతిదూరంబున, సరసతఁ గౌసల్యఁగూడి ♦ జనవిభుఁ డున్నాఁ
  డరసి నిను వార్తఁజెప్పఁగ, ధరణీశుఁడు పంపె నన్నుఁ ♦ దథ్యము సుమిత్రా. ౫౯

వ. నను మీయేలికకు మిత్రునిఁగా నెఱుంగు మని యించుకించుక యతనివృత్తాంతం
  బెఱిఁగించి. ౬౦

ఆ. ఏకవస్త్రుఁ డగుచు ♦ నెలనాఁగతోఁగూడి, పురము వెలిని నిలిచె ♦ భూవిభుండు
  పురమునందుఁ జాటఁ ♦ బుచ్చుము విభురాకఁ, దడవుసేయవలదు ♦ ధన్యచరిత.

వ. అనిన జెప్పవెట్టక యట్టె యతనిమొగంబుఁ గొంతతడవుచూచిసుమంత్రుండు.

ఉ. నమ్మఁగఁజాల నీపలుకు ♦ నావిభు నాజిని గాంచికాని లే
  లెమ్మదె కాంచనాంబరము ♦ లీలగఁ దెచ్చెద నంచుఁ బాసి తా
  నుమ్మలికంబు సంభ్రమము ♦ నొప్పినశంకయు సందడింప నో
  కుమ్మడి నింటికేగి వస ♦ నోజ్జ్వలభూషణముల్ గ్రహించుచున్. ౬౩

సుమంత్రుఁడు దశరథుం జూచుట.

చం. అతనిని గూడి ♦ తా దశరథావనిపాలుసమీపసీమకై
  యతులిత వేగయుక్తిఁ జన ♦ నాతనిఁ గాంచి సుమంత్ర! లెస్సయే?
  హితులకు మేలె? పౌరజను♦లెల్లసుఖింతురె? యంచు సేమమున్
  హితమతిఁ బ్రశ్నసేయ ధర♦ణీశునిపాదయుగంబు పట్టుచున్. ౬౪

వ. అభివాదనంబుఁ గావించి హర్షపులకితగాత్రుండై నేత్రంబుల నానందాశ్రులుజాలు
వాఱ సర్వంబులెస్స యని విన్నవించి తాఁ దెచ్చినదుకూలాభరణంబు లొసంగి
మదీయపునరాగమనంబు నిరీక్షింపుఁడు పురంబున సర్వంబు నాయత్తంబుచేసి క్ర
మ్మఱెద నని సెలవుగొని నగరంబున కరిగి యమాత్యులకెల్లఁ దద్వృత్తాంతంబుం
జెప్పి పుత్తెంచి పురంబున సందులు గొందులు రథ్యాపథాదుల నొక్కపెట్ట బోరు
గలుగ. ౬౫

కం. చనుదెంచె నాజి కుశలిగ, వనజాయతలోచన న్వి♦వాహంబై పూ
ర్జనము లెదుర్కొన వలయుం, గనరండీ గృహముగృహముఁ♦ గైసేయుండీ ౬౬

వ. అని చాటింపించిన నందఱు సంభ్రమోత్సుకులై పురం బలంకరించి రందు. ౬౭

* పౌరు లయోధ్య నలంకరించుట. *

ఉ. చారుమసారహీరనవ♦సారవసారసకైరవోరుక
హ్లారపరంపరాకలిత♦హారిసుగంధిలమోదకారిస
త్తోరణరాజి రాజిలఁగఁ ♦ దోరముగా ఘటియించి రందఱున్
దారులఁ బౌరు లాత్మల ము♦దంబు ముదంబువుగ్రాలఁ గన్నులన్. ౬౮

తే. అంగుమీఱినయాణిమె♦ఱుంగుమణులఁ, బొంగ నంగంబు వీథుల ♦ ముంగిళులను
రంగురంగుగఁ దీర్చిరి ♦ రంగుమీఱ, రంగవల్లుల భీతకు♦రంగదృశలు. ౬౯

సీ. వీట నెయ్యెడఁ గన్నఁ ♦ బాటీరఘనసార.సారసకరవీర♦సౌరభములె
వసతు లెయ్యెడఁ గన్నఁ ♦ గాయనవ్యకధూప,మంగళధూపధూ♦మఘుమఘుములె
జనుల నెవ్వరిఁ గన్న ♦ సవిలాససువికాస,భాసమానాస్యప్ర♦భాలసితులె
సతుల నెచ్చటఁ గన్న ♦ నతులితాలంకార, కౌశేయవర్ణక ♦ క్రమతనులె ౭౦

తే. తెంకులం దెల్లగీతవా♦దిత్రరవమె, వీథులం దెల్ల మంగళ♦విపులనదమె
వెలయఁ బర్వంబునందలి♦జలధికరణి,జనము లుబ్బనఁబొదలి రా♦సమయమునను.

తే. సచివవర్గంబు పురజన♦సహితమగుచు, రాజవర్యు నెదుర్కొన ♦ నోజఁ జనియె
బర్వశర్వరి శర్వరీ♦పతికి నెదురు, సరవిఁ బఱతెంచుమున్నీటి♦తరఁగ లనఁగ. ౭౧

వ. ఇట్లపరిమితసన్నాహంబున నృపవర్యుని డాయంబోయి నమస్కారాదివిధుల బ
హూకరించిన నతండును వారల నుచితసత్కారంబుల గౌరవించి జరగినవృత్తాం
తం బంతయుఁ దెలిపిన వారు భయభ్రాంతసహర్షచేతస్కులైరి. పిదప నచ్చటన
నృపుండువారితో మజ్జన భోజనాదిక్రియల నిర్వర్తించి సుఖగోష్ఠినుండి సాయం
సమయమగుటయు మహాడంబరంబున నగరంబుఁ బ్రవేశింపసమకట్టి కౌసల్యాదే
వింగూడి రథారోహణంబుఁ గావించి మహావైభవంబుతో రాజమార్గంబున రాఁ
బౌరులు బారులుదీరి చూడఁ దొడంగి రప్పుడు. ౭౨

కౌసల్యాదశరథు లయోధ్యం జొచ్చుట.

చం. ఇరుగడలందు హర్మ్యముల ♦ నింపును సొంపు రహింప మీఱుస్త్రీ
పురుషకరోజ్ఝితప్రసవ♦పుంజము దోఁచె మరుండు చిమ్మెనో
స్ఫురదభిరూపమారరతి♦మూర్తుల దంపతులన్ శరాళి మ
చ్చరమున, నాకవాసులె వె♦సం గుసుమాళుల నించిరో యనన్. ౭౩

ఉ. పల్లవపాణి యోర్తు కర♦పద్మపుటంబున దోయిలించి సం
ఫుల్లసుమోత్కరంబుఁ దమి ♦ భూపకుమారకుఁ జూచి చూచి యా
హల్లకమగ్నయై ప్రిదులు♦హస్త మెఱుంగక రిత్తదోయిటం
జల్లిన దానిఁ జూచి యెక♦సక్కెము లాడిరి తోడిచేడియల్. ౭౪

కం. కోరిక దశరథు మారా, కారునిఁ గనుఁగొనినపౌర♦కంజాతాక్షుల్
సారెకు నావలఁ బతులం, గూరిమి రతిఁగూడి రినునిఁ ♦ గూడినభంగిన్. ౭౫

చం. వలచి కడానిపైఁడిహరి♦వాణమునం గపురంపుటారతిం
గలికిమిటారి యోర్తు గొని ♦ కాయజరూపు మొగంబుఁ జూచుచు
న్నెలువుగఁ ద్రిప్పుచుండెఁ గన♦నేరక కప్పురమాఱుటల్ ననుం
దెలియుము మన్మథుం డిటుల ♦ త్రిప్పెడుఁ జిత్త మటంచుఁ జాటునాన్. ౭౬

వ. ఇట్లు పౌరులు నిర్భరానందమగ్నులై తమ్ముం జూడ వధూవరులువీథులు గడచి సౌధంబు ప్రవేశించి జటాయువునకుఁ బసదనంబులతోడ సెల వొసంగి యుత్సేచ్ఛవర్తనలం బ్రవర్తించుచు భానుమంతునకుఁ దదుదంతంబు సర్వంబుఁ దెలిపించినఁ దనయ పునర్జీవిత యయ్యె నని హర్షంబున భార్యాసమేతుండై యతండు చనుదెంచి పెండ్లికూఁతుఁ గూఁతుఁ బెండ్లికొడుకుఁ బెండ్లికొడుకుం గాంచి యభినందించి కొన్నిదినంబులుండి యరిగె నంత. ౭౭

ఉ. వాసరనాథవంశనృప♦వాసవుఁడున్ శుకపైకగీతికో
ద్భాసితమాసరప్రసవ♦వాసితకోమలపుష్పవాటికా
ధ్యాసితవృత్తి నిందుముఖి ♦ దాను వసంతమువేళ మీఱె న
భ్యాసితమారశాస్త్రముల ♦ వాసి వహించి రహించి యెంతయున్. ౭౮

ఉ. రంగదభంగురాంగభవ♦రంగసుసంగతభంగిఁ బొంగి యా
యంగన సంగడంబు వెల♦యంగను దుంగతరంగపంక్తిజ
త్రాంగవిహంగదంపతుల♦యంగున నంగముపొంగ మందువే
సంగిఁ దరంగిణీతటి నె♦సంగెఁ బతంగకులప్రదీపుఁడున్ ౭౯

వ. ఇట్లానరవరుం డనవరతనవరతవరతరకేళీలోలుండై చరించుచు. ౯౦

కం. మిత్రకులాభరణంబు పవిత్ర సుధీనుతచరిత్ర ♦ విజ్ఞానకళా
పాత్రను వరించెఁ బిదప సుమిత్రను సౌందర్యజనస♦మీడితగాత్రన్. ౮౧

ఉ. నీదుసమక్షబోధమున ♦ నే నిఖిలావనిసీమఁ బట్టముల్
నీదుసుతాతనూజునకు ♦ నిక్కముగా ఘటియింతు నంచు మ
ర్యాద వచించిమానవకు♦లాధిపుఁ డర్మిలిఁ బెండ్లియాడె నా
హ్లాదము మీఱఁ గేకయధ♦రాధిపనందనఁ గైక యన్సతిన్. ౮౨

కం. శనిరోహిణీశకటభేదన మాఁపుచు ద్వాదశాబ్ద♦తతదుర్భిక్షం
బనువుపడకుండ నొనరిచె, ననఘుఁడు దోర్దండఘనశ♦రాసనశక్తిన్ ౮౩

** కాలనిర్ణయ రామాయణము. **

మ. నవ మీఱంగను ఋశ్యశృంగయుతుఁడై ♦ చల్వంగఁ దా యాగముల్
సవనాగ్నిం బ్రభవించి దివ్యుఁ డొసఁగెన్ ♦ సంప్రీతిమైఁ బాయసం
బవనీపాలున కంతఁ దత్సతులు న్యా♦యంబొప్పఁ గౌసల్య రెం
డవభాగాలు సుమిత్ర పాదమును బా♦దార్థంబు నక్కైకయున్. ౮౪

సీ. ఉపయోగ మొనరింప ♦ నొప్పుగఁ బంచమ, త్రేత విలంబిని ♦ చైత్రమాస
సితపక్షనవమిని ♦ సితకరసుతవార, మధ్యాహ్నవేళను ♦ మఱి పునర్వ
సూడువు నందుఁ జె♦ల్వొందు కర్కాటకం, బందును గురువిధు ♦ లందగింప
రెంట రాహువును నా♦ల్గింటను శౌరియు, మకరకుంభంబుల ♦ మహిజకేతు
తే. వులును మీనంబునను శుక్ర♦బుధులు మేష
మునను సూర్యుండు చెలువార♦మునులు విబుధు
లలరఁ గౌసల్యగర్భమం ♦ దెలమిఁ బుట్టె
రామచంద్రుండు సుగుణాభి♦రాముఁ డగుచు. ౮౫

సీ. జగముల నన్నిటి ♦ జఠరాన ధరియించు, దైవంబు జఠరానఁ ♦ దాల్చె నెవతె
పాలవారిధిలోనఁ ♦ బండుపాపనికిని, బాలియ్యఁ జాలె నే♦పద్మవదన
నెఱిమఱ్ఱియాకుపైఁ♦గొఱనిద్రగొను వేల్పుఁ, గుఱువున జోకొట్టెఁ ♦ గొమ్మ యెవతె
దివిజులు మ్రొక్కంగఁ♦దెలియరానిఘనుండు, ప్రత్యహంబును మ్రొక్క♦వఱలె నెవతె
తే. నిమిష మొకచోట నిల్కడ♦నిలువనట్టి, కొమ్మ యెవతెకు నొనరించెఁ♦గోటలీకముఁ
దల్లి యననొక్క కౌసల్య ♦ దల్లిగాక, తక్కువారలు దల్లులే ♦ ధరణియందు. ౮౬

చం. కనియెను ఋష్యమిన్ భరతుఁ ♦ గైక, సుమిత్రయుఁ గాంచె సార్పభం
బున శుభలక్షణుం డయిన♦పుణ్యుని లక్ష్మణు వానితమ్మునిన్
జనపతి యష్టమాబ్దమునఁ♦జైత్రసితంబునఁ బంచమీతిథిం
దనయుల బ్రహ్మచారుల నొ♦నర్చెను; గాథితనూజు వెంబడిన్. ౮౭

ఉ. కానక కానకేక నిన♦కందుని నొక్కని క్షీరకంఠునిన్
మానుగఁగాకపక్షధరు ♦ మాతృమృదూరులఁగాని నిద్దురం
గానివాని వల్లభుఁడుఁ♦గానల కంపఁగఁ గన్నతల్లి దా
లో నెటులోర్చెఁ బట్టి వని♦లోఁ గసురుల్ దిని ఱాలఁ బండఁగన్. ౮౮

చం. తనయుల ద్వాదశాబ్దగుల ♦ దైత్యవధార్థము మౌని వెంబడిం
బనిచెను; రామచంద్రుఁ డట♦వారక తాటకఁ ద్రుంచి జన్నముం
బనివడి కాచి గండశిల ♦ భామ నొనర్చి విదేహుశంభువిల్
దునుముచు వీర్యశుల్క యగు♦తోయజనేత్రఁ బవిత్ర జానకిన్. ౫౬

చం. వెలయ నగర్భజాతఁ బృథి♦వీజ వివాహసుయోగ్యశైశవా
కలితసురూపఁ బెండ్లియయి ♦ క్రన్నన భార్గవు గెల్చి యౌవరా
జ్యలలితలక్ష్మిఁ బూనుసమ♦యంబున నిర్వదియేనవేఁటఁ గా
నల జనకుండు నిల్వ మన ♦ నాతియుఁ దమ్ముఁడుఁ దోడురాఁ జనెన్. ౫౦

సీ. మొలకప్రాయమువాని ♦ ముద్దులీనెడువానిఁ, జిఱునవ్వుమొగమునఁ♦జెలఁగువాని
సుకుమారుఁ డగువాని♦సోయగంబులవానిఁ, గోమరుఁ బాయపుటాలు♦గులుకువాని
సత్యవాక్కులవాని ♦ జననుతుం డగువాని, సర్వసమ్మతగతి ♦ జరగువాని
నిర్దోషుఁ డగువాని ♦ నిర్మలుం డగువాని, యౌవరాజ్యంబున ♦ కలరువానిఁ
తే. గామవశుఁడయి సవతి కై♦ కకునుజిక్కి, కానకునుబోరయనిసుతుఁ♦గాంతుఁడాడ
జనని యెవ్వతెయోర్చెఁగౌ♦సల్య దక్కఁ, గాంతకును బతిభక్తిదా♦నెంతఘనమొ.

చం. వనటను జైత్రశుద్ధమునఁ ♦ బంచమినాఁ డిలువీడి దుందుభిం
జనుచును షష్ఠఘస్రమున ♦ సంతసమొప్పఁగఁ జిత్రకూటముం
గనుట సుమంత్రుఁడుం దెలుపఁ♦గా నడిరేయిని రామరామ యం
చును మృతినొందె నాజి యతి♦శోకము పెంపున; వార్త చేరినన్. ౬౭

చం. భరతుఁడు వచ్చి తీర్చికొని ♦ పైతృకకర్మము రాము వేఁడినం
దిరముగ మూఁడునాళ్లు మది♦ద్రిప్పక పాదుక లిచ్చి పంపి వ
త్సరదశకం బరణ్యమున ♦ సంయమిసంగతి నేండ్లు రెండు ని
ర్భరకుతుకంబు మీఱఁగను ♦ బంచవటిన్ వసియించుచుం దగన్.

చం. మునుకొని చుప్పనాతిచెవి♦ముక్కులు గోసి, ఖరత్రిశీర్షుల
న్దనుజులఁ ద్రుంచి మాయహరి♦ణంబును జంపి ధరాత్మజాతఁ గాం
చును బదునాల్గవేఁటి దగు♦శుక్రమునందగు శుక్లపక్షమం
దనువగుఘస్రమధ్యమున♦యందున, విందను బక్షతిన్ వడిన్. ౬౮

ఉ. దొంగిలిపోవురావణునిఁ ♦ దోరపుశక్తి జటాయు వాఁగినన్
భంగముఁనొందఁ జేసి చన ♦ వానిని రోయుచు శౌచమాసమం
దుం గలపున్నమన్ హరిసు♦తు న్వధియించి కపీంద్రు నేలి రా
జ్యాంగమునందు నిల్పి జన♦కాత్మజ రోయఁగ నంపఁ గ్రోఁతులన్. ౬౫

ఉ. వారలలోన నాహనుమ ♦ ఫాల్గునశుద్ధమునం ద్రయోదశిన్
వారధిదాఁటి సీతఁగని ♦ వాలి చతుర్దశి లంకఁ గాల్చి పెం
పారఁగఁదెల్పఁ బున్నమ జ♦యావహ మావిజయాన నేగి తాఁ
జేరెను వేల భూపతి వి♦శిష్టకపీశ్వరకోటి గొల్వఁగన్. ౯౬

సీ. ఆరాత్రి జలధివే♦లావని వసియించి, యావలను విభీష♦ణాభయప్ర
దుం డయి ప్రార్థించి ♦ తోయధి దినముల, మూఁటఁ గుశాసన♦మునఁ బరుండి
ప్రార్థన వినకున్న ♦ భంగించి సేతువు, చవితియాదిగ నేను♦దివసములను
బంధించి దాఁటి త♦ద్వాసరంబున సంజ, నెక్కె సువేల దా ♦ నేపు మీఱ
తే. బహుళపక్షంబునవమిని♦ద్వంద్వమైన, రణమునకుఁ బూని యానాఁటి♦రాత్రినాగ
పాశబంధనమోక్షముల్ ♦ప్రాప్తి రామ, చంద్రుఁడునటించెలక్ష్మణ♦సహితుఁడగుచు

మ. అని ధూమ్రాక్షుఁడు వజ్రదంష్ట్రుఁడును దు♦ష్టాకంపనామాత్యకు
ల్దిన మొక్కొంటను మిత్రభృత్యతనయా♦ళిం గూడుచుం బోరినన్
హాననం బొప్పఁగఁజేయ వానరులు దై♦త్యాధీశుఁ డేతేర వా
నిని బాణప్రవిభిన్నగాత్రునిఁగ నెం♦తేకోపియై తోలినన్. ౯౮

ఉ. రామశరార్తిఁ గుంది యవు♦రా యని తమ్మునిఁ గుంభకర్ణుని
న్రాము జయింపఁ బంపఁగ ర♦ణంబునఁ దాదశమిన్ వధించినన్
హామికఁ బంక్తికంఠుఁడు న♦రాంతకకుంభనికుంభముఖ్యులన్
దీమస మొప్పఁ బంపఁ గడ♦తేర్చెను వారల వానరావళుల్. ౯౯

సీ. పదునాల్గువర్షముల్ ♦ పనిఁబూని నిద్రయు, నాహార మెఱుఁగని ♦ యధికుచేత
మరణంబు నొందంగ ♦ వరముగాంచినమేఘ, నాహారి లక్ష్మణ♦స్వామి తోడ
నేకాదశియుమొద ♦ లేకంబుగా మూఁడు,దినములుఘోరఁ ద్ర♦తీయదినము
నందును జాంద్రమా♦నానుసారంబుగ, వ్రతమైన సావన♦పద్ధతులను
తే. మున్నె పదునాల్గువర్షముల్ ♦ చన్నకతనఁ, ద్రుంచెసౌమిత్రిలోకంబు ♦ లెంచనవల
మూలబలమెల్లనయ్యెని♦ర్మూలబలము, మఱుసటిదినానదశరథ♦మహిపసుతుఁడు.

చం. అమవసఁ ద్రుంచె రావణు జి♦తాఖిలశాత్రవుఁ డైనరాముఁడున్
విమలమతిన్ ఘటించెను వి♦భీషణు నేలికగాఁగ లంకకున్
విమనను సీత నగ్నిని బ్ర♦వేశముసేయఁ దృతీయఁ బంచి యా
యమఁ గయికొంచు నేగెను ర♦యానఁ జతుర్థిని బుష్పకంబునన్. ౧౦౧

కం. పంచమిని భరద్వాజు, న్గాంచి మఱుదినంబునందు ♦ నంద్రిగ్రామం
బంచితగతిఁ జేరి జడల్, దించెను దమ్ముండుఁ దాను ♦ దెప్పున నంతన్. ౧౦౨

సీ. వాసిమీఱఁగ ధాతు♦వత్సరచైత్రమా,సమునను శుద్ధస♦ప్తమిని దమిని
సుగ్రీవముఖులెల్ల ♦ సొంపుమీఱ నయోధ్యఁ, బురజనులెల్లరుఁ ♦ బొగడుచుండఁ
జతురంబునిధివర♦జలములు దెప్పింపఁ, బట్టాభిషేకంబు♦పటిమ మెఱయ
నరులువానరు లార్య♦వరులును సురలును, సంతోషయుక్తులై ♦ సంభ్రమింప

తే. ముగురుదమ్ములుఁ జామర♦ములను బూన, వందిమాగధులెల్ల మి♦న్నందిపొగడ
రాముఁ డలరారెఁ బట్టాభి♦రాముఁ డగుచుఁ, వీఁక వెలయంగఁబట్టాభి♦షేక వేళ.

శా. సాక్షాత్కారము గాంచెనో శివు మిలన్♦సత్త్వంబు సాకారమై
లక్షింపందగెనో, దయారసమె యా♦విర్భూతమై మూర్తమై
లక్షింపంబడె నోక్కొ యంచును మహా♦హ్లాదంబు నిడన్ సహా
స్రాక్షప్రత్యక్షులై సేవచేసి రన నే♦లా యెన్న భూవాసులన్. ౧౦౪

సీ. మనవికై చేరంగ♦మచ్చరంబునఁ దల, వంచియెత్తిక యుండు♦వాఁడు గాఁడు
ఎత్తెఁబో వారు నో♦రెత్తక యే మున్న, బద్ధుగా గద్దించు♦వాఁడు గాఁడు
గద్దించెఁబో మఱి ♦ సుద్దుల విని పెడ,వాదంబులను ద్రోయు♦వాఁడు గాఁడు
వాదించెఁబో మీఁదఁ ♦ బౌరుషంబున కేని, పక్షపాతము సేయు♦వాఁడు గాఁడు

ఆ. విగతవిస్మయుండు ♦ విస్మయశీలుండు, మృదులపూర్వభాషి ♦ హితచరితుఁడు
సత్యధర్మరతుఁడు♦సాకేతనిలయుండు, మనుజమాత్రుఁడగునె ♦ మానవేంద్ర. ౧౦౫

తే. చక్రవర్తిస్ఫురత్కీర్తి♦శాలులైన, భూమిపాలురు వెలయరే ♦ భూమియందు
ప్రారిప్రభుతకు దేనికే ♦ వచ్చెనోక్కొ, రామరాజ్య మటన్న యా♦నామ మధిప.

చం. చిలుకలఁ గోడెదూడలను ♦ జిన్నికుమారుల వీళ్లనూళ్లులం
బిలుచుచు రామ రామ యని ♦ పేరు లొసంగి యజస్రమున్ జనుల్
దలఁచుచు ముద్దులాడుచును ♦ దన్మయతన్ స్థిరసౌఖ్య మొందఁగాఁ
దెలుపఁగ శక్యమానె జగ♦తీవర! రాముదయామహత్త్వమున్. ౧౦౬

కం. పాపలు చన్నుంగుడువఁగ, దాపున రామా యటన్న♦ధ్వని వినఁబడినం
జూపులు నిడిగించుచు నలు, వైపులఁ జూచెద రిఁకేమి♦పలుక మహీశా! ౧౦౭

తే. నాఁటికిని నేఁటికి నిఁ కెన్ని ♦ నాళ్లకైన
భూమి నాపంచమ మదెట్టి ♦ మూఢులైన
"రామవాక్యంబు" మఱి "రామ♦రాజ్య" మనెడు
పలుకె సాక్ష్యంబు తన్మహా♦త్త్వమున కధిప! ౧౦౮

వ. ఇట్లు సాక్షాద్వైకుంఠధాముఁ డైనశ్రీరాముండు రావణమారణకారణంబుగధరణీ
స్థలిజనించి సురల సంతోషింపంజేసి నిజపావనకథాపావనిచేత లోకంబుల ధావ
నంబుసేసి రాజ్యంబు సేయుచుండె. ౧౦౯

ఉ. రాముఁడు ఘోరరాక్షసవి♦రాముఁడు భక్తజనావనక్రియో
ద్దాముఁడు కోటిచంద్రరుచి♦ధాముఁడు సేవితదివ్యవానర
స్తోముఁడు సూర్యవంశనృప♦సోముఁడు కారణరూపి యోగిహృ
ద్ధాముఁడు పాపమారకసు♦నాముఁడు నన్నుఁ గృతార్థుఁ జేయుతన్. ౧౧౦

ఉ. వారక కేలుమోడ్తు నని♦వారితవారిధిగర్వహర్తకున్
వారిజవాసినీహృదయ♦భర్తకు భక్తజనోపకర్తకున్

ఔరగహారమానసవి♦హర్తకు లోకకదంబకర్తకుం
గారణరూపధర్తకు న♦కల్మషవేదవచఃప్రవక్తకున్. ౧౧౨

సీ. మొలచుట్టు పులివాలు ♦ తలచుట్టు మిన్నేఱు, వెలిచట్టుదానుండ♦వేడ్కపట్టు
డబ్బుడబ్బనుడోలు ♦ గబ్బులీనెడుసాలు, ముమ్మొనల్ గలగోల ♦ మొనసికేల
గంగమ్మ తలనెక్క ♦ గౌరమ్మ నొకచక్క, గుజ్జుదేవరదంట ♦ కూడి వెంటఁ
బెనుచేదు కవణంబు ♦ విసదారి రవణంబు, ముందలనెలవంక ♦ ముద్దుజింక

తే. వెలయు జంగముదేవర♦వేడ్క మీఱ, మదిని గలకాల మెవ్వని♦స్మరణసేయు
నట్టినాపాలివేల్పు నా♦రాయణుండు, జానకీజాని నన్ను ర♦క్షణముసేయు. ౧౧౩

వ. అని ధ్యానించి నమస్కరించి శుకయోగీంద్రుండు పరిక్షిన్నృపాలున కెఱింగించిన
తెఱంగున నీకు విన్నవించితి. ౧౧౪

సీ. సత్యసంకల్ప నా♦జనయిత్రికోరిక, నెఱవేర్పఁ గనుట నీ♦నెనరుగాదె
నాకాఱియలలోన ♦ నీకృతి కొనసాగఁ, గాంచుటలెల్ల నీ♦కరుణగాదె
సుమతులైనట్టినా♦సుహృదులు గని సాధ్వ, భిప్రాయు లగుట నీ♦పేర్మిఁగాదె
చేజాఱిపడుచున్న ♦ జీవజీవనము లు,ద్ధారణమౌట నీ♦దయయకాదె

తే. మత్కృతులనెల్ల నీకిచ్చు ♦ మతిగలుగుట, నీదుప్రేమంబ యిన్నింట ♦ నీదుకృపకు
నర్హుఁడై నాఁడ నట్టి ధైర్య ♦ మబ్బెనింక, నెవ్వరేమన్ననంద్రు నా♦కేమికొదవ.

తే. యత్కరోషి కురుష్వ మ♦దర్పణమని, యన్ననుడి నమ్మి నీకు స♦మర్పణంబు
చేసితిని నింక నేమైనఁ♦జేయవయ్య, జానకీరామ శ్రీభద్ర♦శైలధామ ! ౧౧౫

కల్పితకల్పవల్లీభాస్కరవిలసితవృత్తము.

సారదతను జిత♦సారమసారా !♦సారసనగ ! హరి!♦సరసవిచారా !
హారకలితగళ! ♦ హారివిహారా ! ♦ హారిసురుచియుత♦యదుకులవీరా !
వారణమదహర ♦ పాపనివారా ! ♦ వారిధిగృహా ! సుర♦పరసువిదారా
కారితహరి ! మధు♦కైటభకారా ! ♦ కారణతనుగత♦కమఠశరీరా. ౧౧౬

ముక్తాహారబంధము—మౌక్తికమాలావృత్తము.

సారసనేత్రా ! య♦జ భవనాశా !
నారదకాయా ! మ♦ననపరత్రా !
గ్లారవినేత్రా ! య♦ఘభయనాశా !
నారదగేయా ! ఘ♦నసుపవిత్రా ! ౧౧౭

ఆందోళికాబంధము—కనకలతావృత్తము.

అరినికరహనన ! హరిహయ♦హరనుత ! గతసుతలా !
ఖరహర ! దరయుతకర ! కన♦కవసన ! శుభచరితా !
నరహిత!సుఖద!సరసముగ♦నను పసుఖతఁ గనుమా
కరుణచెలఁగ సుముఖతఁ గుము♦ఖతతి నణఁపఁ గనవే. ౧౧౮

కం. సా(హం)కృతిదుర్జనదూ, రా! హాంవీరారిపరశు♦రామస్మయవా
రా! హాటకచేల! నతాం, హేలాహాననా! ధవళనీర♦జోపమనయనా!

✱ శ్రీకంఠభూషణవృత్తము. ✱

ని(స్తు)లకరుణా♦నిధి! దాశరథీ!
ప్రస్తుతసుగుణా♦వధి! కీశరథీ!
ధ్వస్తవినత! సా♦దరధీ! విరథీ!
స్వస్తి యవిత పా♦వనధీ! వరధీ! ౧౨౧

✱ గద్యము ✱

ఇది శ్రీమద్రామచంద్రచరణారవిందమిళిందాయమానమానసత్వమహావైభవ వావిలికొలను రామచంద్రరాయతనూభవ సుజనవిధేయ సుబ్బరాయ నామధేయ ప్రణీతం బైన శ్రీకౌసల్యాపరిణయంబునందు

షష్ఠాశ్వాసము సంపూర్ణము.

శ్రీరామార్పణమస్తు.

Solden & Co., Madras, S.E.

బ్రహ్మశ్రీ వావిలికొలను సుబ్బరావుగారు

విద్యాన్నదాన కైంకర్యములకుఁగాను శ్రీమదొంటిమిట్ట కోదండరామస్వాములవారికి సర్వస్వాతంత్ర్యములతో సమర్పించిన

పుస్తకముల పట్టి.

వీనినిఁ గొని చదువువారు చదివించువారు తాము తమ బాలురు బాగుపడుటయేగాక భగవద్ధర్మ కార్యమునకు సహాయపడిన పుణ్యమార్జింతురు,

1. శ్రీమదాంధ్రవాల్మీకి రామాయణము. 4-వ కూర్పు లఘుటీకతోడ మొదటి

		రూ.	అ.	పై.
సంపుటము కాలికో బైండు	...	4	0	0
లఘుటీకతోడ రెండవ సంపుటము	...	4	0	0
మూఁడుసంపుటములు	...	10	0	0
ఏడుసంపుటములు	...	13	0	0
సుందరకాండము	...	1	0	0
2. శ్రీకృష్ణలీలామృతము (వచనకావ్యము) 1-వ భాగము	...	1	12	0
,, ,, 2-వ భాగము	...	2	4	0
,, ,, 3-వ భాగము	...	2	0	0
శ్రీకృష్ణావతారతత్త్వమంతయుఁ ప్రత్యేకపీఠికగాఁగల 4-వ భాగము	...	2	4	0
(ఇది నూతన వచన మహాగ్రంథము. నానా పురాణేతిహాసములఁగల కృష్ణచర్య యిందు సమకూర్పఁబడినది. సమస్తాంధ్ర స్త్రీ పురుషులకు నవశ్య పఠనీయము. ఇందుఁజిత్రపటములుగలవు. పైనాలుగు భాగముల నొక్కమారుగ కొనువారికి అట్టబైండుతో రూ. 7-8-0 నకే ఇయ్యఁబడును. కాలికోబైండుతో 2 సంపుటములుగ గిల్టు అక్షరముల పేరుతో గలది.	...	8	0	0
శ్రీకుమారాభ్యుదయము, 2-వ కూర్పు (రంగుకాగితము)	...	1	0	0
4. సుమనోల్లాసము, పైదానికి టీక (పునర్ముద్రణము కావలెను)				
5. శ్రీకౌసల్యాపరిణయము, 2-వ కూర్పు పెద్దయక్షరములు (నిండుకాలికో)		1	4	0
6. † సుభద్రావిజయము, 3-వ కూర్పు (నిండుకాలికో)				
7. కౌసల్యాపరిణయటీక ప్రథమాశ్వాసము	...	0	12	0
కౌసల్యాపరిణయముతోడఁ దీసికొనిన	...	0	6	0
8. బమ్మెర పోతన నికేతనచర్య	...	1	0	0
9. బమ్మెర పోతరాజ విజయము	...	0	12	0
N. B.—8-9 ఈ రెండును గ్రంథాలయములవారికి 0-14-0 కీయఁబడును.				
10. బమ్మెర పోతన గీతములు, రామనుతి, కృష్ణనుతి.	...	0	1	0
11. ఇవి టీకతోడఁ గలసిన నుతిత్రయము	...	0	4	0
12. బమ్మెరపోతన రత్నములు, (కాలికో, మూఁడవకూర్పు)	...	0	14	0

భాగవతములోని మంచిపద్యములన్నియు నేటి భక్తి, నీతి, స్తుతి, వైరాగ్యాదులు తరగతులుగ విభజించి కూర్పఁబడినవి. 500 కు మిక్కుటపద్యములు గలవు. ప్రత్యాంధ్రుఁడును నుదయమునఁ బఠింపఁదగినది.

		రూ.	అ.	పై.
13. శ్రీ కాళహస్తిమాహాత్మ్యము (ధూర్జటికవి ప్రణీతము)				
,, రెండవకూర్పు (పగముకాలికో)	...	1	0	0
14. భీమఖండము (శ్రీనాథప్రణీతము) పగము కాలికో)	...	1	0	0
15. కృష్ణమంజరి	...	0	1	0
16. † సులభవ్యాకరణము, 5-వ కూర్పు 1-వ భాగము	...	0	11	(
† ,, 3-వ ,, 2-వ ,,	...	1	12	0
† ,, 3-వ ,, 3-వ ,,	...	0	9	0

17. ఆర్యకథానిధి 8 భాగములు. 18. ఆర్యచరిత్ర రత్నావళిమాలికా గ్రంథములు. 19. భక్తి ప్రసూనమాలికా గ్రంథములు. 20 హితచర్యమాలికా గ్రంథములు ఈ వన్నియు యీ దిగువ విలాసమునకు దొరుకును.

21. ముముక్షుహితచర్య 2 భాగములు (కాలికో బైండు)	...	2	2	0
,, ప్రథమభాగము (రంగుకాగితమునకు)	...	0	14	0
,, ద్వితీయభాగము	...	0	14	(

౧. శ్రీరామజయమందిరము. నెం. ౨౧. రాజా హనుమంతలాలావీధి, తిరువళిక్కేణి, మదరాసు.

౨. శ్రీరామసేవాకుటీరము, ఒంటిమిట్ట, కడపజిల్లా.

౩. ఎం. పి. శర్మ ఆంధ్రగ్రంథాలయము, నెల్లూరు.

వీరిలో నెవరికైనను వ్రాసి తెప్పించుకొనవలయును.